

వేదాంగాలు

నిఘంటువు

విశ్వకోశము - సంస్కృతాంధ్ర నిఘంటువు




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2990100061942

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

విశ్వకోశము

(విశ్వ ప్రకాశము)

సంస్కృతాంధ్ర నిఘంటువు

కోశ కర్త

శ్రీ మహేశ్వర సూరి



రోహిణి పబ్లికేషన్స్

మెయిన్ రోడ్ రాజమండ్రి - 1

మనవి

సంస్కృత శబ్దకోశాల్లో అమరకోశం తర్వాత ఎన్నదగినది విశ్వకోశం

శ్లో॥ కోశం విశ్వ ప్రకాశాఖ్యం నిరమాచ్చీ మహేశ్వర

అనే శ్లోకాన్ని బట్టి సమస్తమును ప్రకాశింపజేయబడినది అనే అర్థం స్ఫురించే విధంగా కోశకర్త శ్రీ మహేశ్వరసూరి ఈ నిఘంటువుకు విశ్వప్రకాశము అన్న ఔచిత్యనామాన్ని ఏర్పరచాడు కాని సంజీవినీ వ్యాఖ్యాత శ్రీ మల్లినాధ సూరి తన వ్యాఖ్యానాలలో ఉచ్చారణ సౌలభ్యం కొరకు ఇతి విశ్వ అని పేర్కొనటంతో దీనిపేరు విశ్వకోశంగానే స్థిరపడిపోయింది

ప్రామాణిక పరంగా పరిశీలిస్తే రమారమి పది నిఘంటువులను సంప్రదించి నిర్మించటం వలన శబ్ద బాహుళ్యత సౌష్ఠవాలను సంతరించుకుని సప్రామాణిక నిఘంటువుగా నేటికీ నిలువగలిగింది

శ్లో॥ ఏతత్కవీంద్రైరథ పండితేంద్రై ప్రయోగ సంబోధ ఫల ధ్వయాప్త్యై
యైర్నామ కంఠాభరణం కృతంతై సర్వజ్ఞతా స్వప్రణయా కృతైవ

అనే శ్లోకాన్ని ప్రయోజన పరంగా పరిశీలిస్తే ఈ విశ్వకోశం కవీంద్రులకు పండితులకు విద్యార్థులకు మిక్కిలి మహోపకారిగా అవగతమవుతోంది

ఇటువంటి అత్యుత్తమమైన నిఘంటువును విద్వాంసులు విద్యార్థులు ఆదరిస్తారనీ విశ్వప్రకాశంతో విద్యార్థులు స్వయం ప్రకాశితులు అవశ్యం కాగలరని ఆశిస్తున్నాం

ధాతునామ సంవత్సరం
విజయ దశమి

రోహిణి పబ్లికేషన్స్

ఈ నిఘంటువునందు సూచించిన సంకేతములు

పు	పుంలింగము
స్త్రీ	స్త్రీలింగము
న	నపుంస లింగము
త్రి	త్రిలింగము
అ	అవ్యయము

శ్రీ

విశ్వకోశః

ముఖఖండ ప్రారంభః

స్తువీ మహా మహోమోవాక్లేశాంతక భిషగ్వరం।
త్రైధాతుకనిదానజం సర్వజం దు ఖహానయే॥ 1
కలావిలాసాన్మకరందబిందు ముద్రాం వినిద్రే హృదయారవిందే।
యా కల్పయంతీ రమతే కవీనాం దేవీం నమస్యామి సరస్వతీం తాం॥ 2
కవీంద్రకుముదానంద కందోదమసుధాకరం।
వాచస్పతిమతి స్పర్ధి శేముషీ చంద్రికోజ్వలం॥ 3
క్షుభ్యత్క్షీరాబికల్లోలమాలోల్లాస యశశ్శ్రియం।
గురుం వందే జగద్వంద్య గుణరత్నైక రోహణం॥ 4
శ్రీసాహసాంకనృపతే ర నవద్యవైద్య విద్యాతరంగ పదమద్వయమేవ బిభ్రత్।
యశ్చంద్రచారుచరితో హరిచంద్రనామా స్వవ్యాఖ్యయా చరకతంత్రమ లంచకార॥ 5
ఆసీద సీమ వసుధాధిప వందనీయే తస్యాన్వయే సకల వైద్యకులావతంస ।
శక్ర స్య దస్ర ఇవగాధిపురాధిపస్య శ్రీ కృష ఇత్యమల కీర్తిలతావితాన ॥ 3
సంకల్ప సంభవదనల్ప వికల్పజల్ప కల్పాన లాకులిత వాదిసహస్ర సంధు ।
తర్క త్రయత్రిణయన స్తనయో యదీయో దామోదర స్సమభవద్భిషజాం వరేణ్యా ॥ 7
తస్యాభవత్సూ నురుదారవాచో వాచస్పతి శ్రీలలనావిలాసీ।
సద్వైద్య విద్యానళినీదినేశ శ్రీమల్లణ స్సత్కుముదాకరేందు ॥ 8
యద్భ్రాతృజ స్సకలవైద్యక తత్వరత్న రత్నాకర శ్రియమవాప్య చ కేశవో భూష
కీర్తేర్నికేతన మనింద్యపదప్రమాణ వాక్య ప్రపంచరచనా చతురానన శ్రీ॥ 9
కృషస్య చా జని సుత స్మితపుండరీక షండాతపత్ర పరభాగయశ షగ క
శ్రీ బ్రహ్మా ఇత్యవికలాత్మ ముఖారవింద సోల్లాసలాసత రసార్ద్ర తసతీక ॥ 10
తస్యాత్మజ స్సరసకైరవ కాంతకీర్తి శ్రీమాన్మహేశ్వర ఇతి ప్రథిత విధ ।
నిశ్శేషవాఙ్మయ మహారవపారదృశ్వా శబాగమాంబురుహ షండ గ్యభావ॥ 11

య్య స్సావాసాంకచరితాది మహా(ప్రబంధ నిర్మాణనైపుణగుణాగత గౌరవ(శ్రీ ।
యో వైద్యక(త్రయ సరోజ సరోజబంధు బంధు స్సతాం సుకవికైరవ కాననేందు ॥ 12
ఇయం కృతి స్తస్య మహేశ్వరస్య వైదగ్ధ్యసంభో పురుషోత్తమానాం।
దేదీప్యతాంవ్యాత్కమలేషు నిత్య మాకల్ప మాకల్పిత కౌ స్తుభ(శ్రీ ॥ 13
లబ్ధై కథంచిదఖిజాత సువరకార లీలేన కోశవరరత్నధి శబరత్నై ।
విశ్వ(ప్రకాశ ఇతి కాంచనబంధ శోభాం ఖి(భన్మయా (త్రఘటితో ముఖఖంధ ఎష ॥ 14
క్షోణీశ్వరో దీరితశబకోశ రత్నాకరాలోడనలాల సానాం।
సేవ్య కథం నైష సువర శైలో విశ్వ(ప్రకాశో విబుధాధిపానాం॥ 15
భోగీం(ద్ర కాత్యాయన సాహసాంక వాచస్పతి వ్యాడి పురస్సరాణాం।
సవిశ్వరూపా మలమంగలానాం శుభాంగ వోపాలిత భాగురాణాం॥ 16
కోశావకాశా(త్ప కటు (ప్రభావ సంభావితా నర్ఘ్యగుణస్స ఎష ।
సంపాదయ స్నేష్యతి వాంఛితార్థా కథం న చింతామణితాం కవీనాం॥ 17
ఆమి(త్రశైల చరమాచలమే (క) ఖలా(ద్రి కైలాసభూమి పలయాద్య దిహాస్తికించిత్।
పీక(త్ర సంభృతమగోచర శబరత్న మాలోక్యతాంత దఖిలం సుధియ కవీం(ద్రా ॥ 18
యద్యస్తి వాఙ్మయమహారవ మంథనేచ్ఛా (ప్రాప్తుం పదం ఫణి పతేర్యది కౌతుకం వ ।
విశ్వ(ప్రకాశమనిశం తదిమం నిషేవ్య సంభావ్య తాం పరమశాబిక శేఖర(శ్రీ ॥ 19
సతాం పుస్తక సంభారభార మోక్ష కృతో మయా।
నామానుశాసనమిదం సంపూరం తన్వతాఽద్భుతం॥ 20
యద్యపూర్వతయా కించిన్నామా(త్ర (ప్రతిభాతి చ।
తత్తదన్విష్యతాం సద్భిర్నామ పారాయణాదిషు॥ 21
ఎతత్కవీం(ద్రై రథ పండితేం(ద్రై (ప్రయోగ సంబోధ ఫలద్వయాప్త్యై।
యైర్నామ కంఠాభరణం కృతం తై స్సర్వజతా స్వ(ప్రణయీ కృతైవ॥ 22
స్వైర(ప్రచారై పరికల్పితాభి శబార్థ సంబోధ కథా (ప్రధాభి ।
వ్యాఖ్యాభి ర(ప్రాప్తముదాం (ప్రమోదమాదాతు మ(త్రైష పరి(శ్రమోన ॥ 23
ఎతాంకృతిం కృతధియ కృతకృత్యభావ మాపాదయన్ను సదయం సదయంతు చేత ।
నిత్యం మహేశ్వరకవే పరిభావయంత సంత పరోన్నతిరతా వా భవంతి లోకే। 24
రామా నల వ్యోమ రూపైశ్శకకాలేఽ ఖిలక్షితే కోశం విశ్వ(ప్రకాశాఖ్యం నిరమా(ర్షీ మహేశ్వర ॥ 25

నియామా

మూ ఎకద్వ్యిత్రి చతు పంచ షడ్వరాను క్రమోజ్వలై
కాంతాదివరైర్నానార్థసంగ్రహూకయం వితన్యతే 1

టీ ఏక జ్వలై ఎక షట్ = ఒకటి మొదలుకొని యారు వరకు నైన వర్ణ = అక్షరముల యొక్క అనుక్రమ వరుసచేత ఉజ్వలై = ప్రకాశించుచున్న కాంతాది వరై = కాంతము మొదలగు వరములచేత అయం = ఈ నానార్థసంగ్రహ = అనేకార్ధ సంగ్రహము వితన్యతే = విస్తరింపబడుచున్నది

మూ నానార్థ ప్రథమాంతోత్ర సర్వత్రాదౌ ప్రదర్శిత
సప్తమ్యంతేషు శబేషు వర్త మాన స్సునిశ్చిత 2

టీ అత్ర = ఈ కోశమునందు సర్వత్ర = అంతట సప్తమ్యంతేషు = సప్తమీ విభక్తి యంతమందుగల శబేషు = శబములయందు వర్తమాన = వర్తించు చున్నయదియు సునిశ్చిత = సుష్టుగానిశ్చయింపబడినదియు ప్రథమాంత = ప్రథమావిభక్తియంతమందుగలదియు(నగు) నానార్థ = అనేకార్థశబము ఆదౌ= ముందుగా ప్రదర్శిత = చూపబడెను

మూ దృషాంతేన సహ క్వాఽ సప్తమ్యాధార ఎవ చ
స్పష్టాయ లింగభేదాయ క్వాప్యత్ర పునరుక్తతా 3

టీ క్వాఽ = ఒక్కొక్కచోట దృషాంతేన సహ=దృషాంతముతోగూడా సప్తమ్యాధారఏవ= సప్తమీ విభక్తి యాధారముగల శబము నందే (ప్రవర్తించు చున్నది) ఉ శ్లో దవో దావ ఇవ ఖ్యాతో దవాగ్ని వనయోరఽ అత్ర = ఈ కోశమునందు క్వాఽ= ఒక్కొక్కచోట పునరుక్తతా= (నానార్థపదముయొక్క)పునరుచ్చారణము స్పషాయ = స్పషమైన లింగభేదాయ = లింగవిభేదము కొఱకు (నగుచున్నది)

★ కాంత ఏకవర్ణ ★

కొబ్రహ్మాత్మా నిలార్కేషు
శమనే సర్వనామ్ని చ
పావకే చ మయూరేచ
సుఖ శీర్షజలేషు కం

క పు ఇది బ్రహ్మకును ఆత్మకును వాయువునకును సూర్యునకును యమునకును సర్వనామ వాచకముకును అగ్నికిని నెమలికిని న సుఖమునకును శిరమునకును జలమునకును పేరు

★ అథ కాంతోద్వివర ★

అకం పాపే చ దు ఖేచ
శకో రాజన్య దేశయో

అక న ఇది పాపమునకును దుఃఖమునకును పేరు **శక** పు ఇది రాజశ్రేషునకును (శాలివాహనాదులు) దేశవిశేషమునకును పేరు

బకస్తు బకపుష్పే స్యా
త్కుహ్వా శ్రీదే చ రక్షసి
శుకో వ్యాససుతే కీరే
రావణస్యచ మంత్రిణి
గ్రంధిపర్ణే శిరీషే చ
శుకం స్యాచ్ఛోణకే క్వచిత్
ద్వికః కాకే చ కోకే చ
సృకో బాణానిలోత్పలే

బక పు ఇది బకపుష్పపుచెటునకును వాలుకొంగకును కుబేరునకును బకాసురునకును పేరు
శుక పు ఇది శుకమహామునికిని చిలుకకును రావణుని మంత్రికిని న సాణేయమను గంధద్రవ్యమునకును దిరిశనచెటునకును దుండిగపుచెట్టునకును పేరు
ద్విక పు ఇది కాకికిని చక్రవాక పక్షికిని పేరు
సృక పు ఇది బాణమునకును వాయువునకును కలువకును పేరు

అర్కోऽర్కః పర్ణే స్ఫటికే
రవౌ తామ్రే దివస్పతౌ(7)
కర్కః కర్కో రాశిభేదే
శుక్లాశ్వేదర్పణే ఘటే
తర్కః కాంక్షావితర్కోహ
కర్మభేదేషు కీర్త్యతే
శ్లోకో యశసి పద్యే చ
లోకస్తుభువనే జనే
స్తోకోऽల్పే చాతకే

అర్క పు ఇది జిల్లేడుచెటునకును స్ఫటికమణికిని సూర్యునకును రాగికిని ఇంద్రునకును పేరు
కర్క పు ఇది పీతకును కర్కాటక రాశికిని వెల్ల గుఱ్ఱమునకును అదమునకును కుండకును పేరు
తర్క పు ఇది ఆశకును సంశయ వితర్కమునకును ఊహకును కర్మవిశేషమునకును పేరు
శ్లోక పు ఇది కీర్తికిని పద్యమునకును పేరు
లోక పు ఇది లోకముకును మనుజునకును పేరు **స్తోక** త్రి ఇది స్వల్పమైనదానికిని పు వానకోయిలకును పేరు

తోకం త్వపత్యే తనయే ఎచ॥(9)

తోక న ఇది స్త్రీ పుంరూప సంతానమునకును పుత్రునకును పేరు

కోకశ్చక్రేవృకే జ్యేష్ఠ్యాం
ఖర్జూరీద్రుమ భేకయో ।

కోక పు ఇది చక్రవాకపక్షికిని తోడేటికిని బల్లికిని ఖరూరపుచెటునకును కొంగకును పేరు

రోకో దీప్తౌ బిలే రోకం
నౌకా క్రయణభేదయో ॥

రోక పు ఇది ప్రకాశమునకును న రంధ్రము నకును ఓడకును కొనుటకును పేరు

ఛేకో విదగ్ధే ఛేకస్తు
విశ్వస్తమృగ పక్షిణో ।

ఛేక త్రి ఇది నేర్పరికిని విశ్వసింపజేయబడిన మృగపక్ష్యాదులకును పేరు

రేకో విరేకే శంకాయాం
రేక స్స్యాదవమేఽపి చ॥

రేక పు ఇది విరేచనమునకును శంకకును నీచునకును పేరు

కాక స్స్యాద్వాయసే వృక్ష
ప్రభేదే పీఠసర్పిణి।
కాకా స్యాత్కాకనాసాయాం
కాకోలీ కాక జంఘయో ॥(12)
రక్తికాయాం మలయ్యాంచ
కాకమాచ్యాంచ కీర్తితా।
కాకం స్త్రీరత బంధే స్యా
త్కాకానాం సంహతావపి॥(13)
వేశవారేచ ధృష్టేచ జ్యేష్ఠేచ
క్వచిదిష్యతే శిరోఽవ క్షాలనే।
మానవిశేష ద్వీపభేదయో ॥(14)

కాక పు ఇది కాకికిని కొండగోగుచెట్టునకును కుంటివానికిని స్త్రీ కాకిదొండచెటునకును తేలు మణిచెటునకును వెలుమసంధిచెటునకును కాచి చెటునకును న స్త్రీల రతిబంధవిశేషమునకును కాకులసమూహమునకును సంబారపుగుండకు ను దిటరికిని వృద్ధునకును తలరుదుకొనుటకు ను పరిమాణభేదమునకును ద్వీపభేదమునకును పేరు

పాకశ్శిశౌ జరానిష్ఠే
వచన క్లేదనే షు చ।

పాక పు ఇది ఎల్లవానికిని ముసలితనమునకును వండుటకును పండుటకును పేరు

శాకో ద్వీపాంతరే శక్తౌ
నృప ద్రుమవిశేషయో ॥ (15)
శాకం హారీతకే చాపి

శాక పు ఇది శాకద్వీపమునకును సామర్థ్యము నకును శాకరాజునకును శాకవృక్షమునకును కరకచెట్టునకును పేరు

నాకస్స్వరాంతరిక్షయో ।

నాక పు ఇది స్వరమునకును ఆకాశమునకును పేరు

మూకోఽపవాక్ఛ్రుతౌ దీనే

మూక పు ఇది మూగవానికిని దీనునకును పేరు

శూకో౽నుక్రోశ శృంగయో ॥(16)	**శూక** పు ఇది దయకును కొమ్మునకును పేరు
భూక శ్ఛిద్రే మరాళే చ	**భూక** పు ఇది రంధ్రమునకును హంసకును పేరు
భేకో మండూక మేఘయో ।	**భేక** పు ఇది కప్పకును మబ్బునకును పేరు
ఏకంతు కేవలే శ్రేష్ఠ	**ఏక** త్రి ఇది అసహాయమైనదానికిని శ్రేష్ఠమైన
ఇతరస్మింశ్చ వాచ్యవత్॥	దానికిని వేరైనదానికిని పేరు
శౌకం శుకసమూహేచ	**శౌక** న ఇది చిలుకల గుంపునకును స్త్రీల రతి
స్త్రీణాం చ కరణాంతరే।	బంధవిశేషమునకును పేరు
అంకస్థానే౽ంతికే మంతౌ	**అంక** పు ఇది ప్రదేశమునకును సమీపమున
రూపకో త్సంగలక్ష్మసు॥(18)	కును అపరాధమునకును నాటక విశేషమున
నాటకాది పరిచ్ఛేదే	కును తొడముందరి భాగమునకును చిహ్నమున
చిత్రయుద్ధేచ భూషణే।	కును నాటకమందలి భాగమునకును యుద్ధవి
	శేషమున కును అలంకారమునకును పేరు
కంకశ్ఛద్మద్విజే ఖ్యాతో	**కంక** పు ఇది బ్రాహ్మణవేషధారునకును రాపులు
లోహపృష్ఠ కృతాంతయో ॥(19)	గునకును యమునకును పేరు
వంక పల్యాణభాగే స్యా	**వంక** పు ఇది గుఱ్ఱపు కళ్ళెము యొక్క ముందరి
న్నదీపాత్రే చ భంగురే।	భాగమునకును నదీవక్రమునకును పేరు
టంక కపిత్థభేదే స్యా	**టంక** పు ఇది నల్లవెలగచెట్టునకును రెండుధరణ
న్మానాంతర ఖనిత్రయో ॥(20)	ముల ప్రమాణమునకును తవుగోలకును కోప
కోపే౽సికోశే జంఘాయాం	మునకును కత్తివరకును ఎక్కకును వెలిగార
టంకణో గ్రావధారణే।	మునకును ఱాళ్ళుమలచెడు యులికిని పేరు
రంకస్తు కృపణే మల్లే	**రంక** పు లోభికిని జటివానికిని పేరు
పంక కర్దమ పాపయో ॥	**పంక** పు ఇది బురదకును పాపమునకునుపేరు
న్యంకు ర్మృగే ఋషౌ	**న్యంకు** పు ఇది జింకపోతునకును మునివిశేషము నకును పేరు
నాకు ర్వామలూరో మునౌగిరౌ।	**నాకు** పు ఇది పుటకును మునివిశేషమునకును పర్వతమునకును పేరు
శంకు కీలే శివే౽స్త్రే చ	**శంకు** పు ఇదిమేకునకును శివునకును అస్త్రవి
సంఖ్యాపాదపభేదయో ॥	శేషమునకును సంఖ్యాభేదమునకును వృక్షవిశే

యాదౌ భేదేచ పాపేచ	షమునకును నీటిపందికిని పాపముకును
స్థైణావవ చ మేహనే।	కొమ్ములు లేనిమొరడుకును శిశ్నముకును పేరు
కల్కః పాపాశయె పాపే	**కల్క** పు ఇది దురాలోచనకును పాపముకును
దంభె విట్కిట్టయోరపి॥	కపటముకును పురీషమునకును చీమిడిమొదలగు
	పండ్రెండు విధములగు శారీరమలములకును పేరు
వల్కంతు వల్కలె ఖండె	**వల్క** పు ఇది నారపటకును తునుకకును పేరు
శల్కం శకలవల్కయో ।	**శల్క** పు ఇది తునుకకును నారపట్టకును పేరు
శుల్కం ఘట్టాది దెయెస్యా	**శుల్క** పు ఇది మారస్థులు ఘాటీల వదనిచ్చు
జ్జామాతుర్భంధకెఽ ఎ చ ॥ (24)	ద్రవ్యమునకును అల్లునివదపుచ్చుకొను ద్రవ్యము
	కును పేరు
నిష్కమష్టాధిక స్వర్ణ	**నిష్క** పు ఇది 108 స్వర్ణముల యెత్తు బంగారు
శతెదీ నారకర్షయో ।	నాణెమునకును 70 గురుగింజలయెత్తు ముద్రిక
వక్షాలంకరణె హెమ	కును కరమునకును వక్షమున ధరించు పతకమున
మాత్రె హెమపలెఽ ఎచ॥(25)	కును బంగారమునకును పలముయెత్తు బంగార
	మునకును పేరు
ముష్కంఽడ కోశె సంఘాతె	**ముష్క** పు ఇది వృషణముకును సమూహమున
ముష్కో మోక్షేచ పాదపె।	కును మోక్షముకును వృక్షవిశేషముకును పేరు
కిష్కుర్వితస్తౌ హస్తెచ	**కిష్కు** పు ఇది జానకును మూరకును ముంజే
ప్రకోష్ఠె కుత్సితె ఽ ఎ చ ॥ (26)	యికిని నిందితునకును పేరు
త్రికాకూపస్య నెమౌస్యా	**త్రికా** స్త్రీ ఇది నూతిమీది గిరుకకును న ముడి
త్రికం పృష్ఠాధరె త్రయె।	పూసకును మూడు వస్తువుల సమూహముకును
	పేరు
లంకా రక్ష పురీశాఖా	**లంకా** స్త్రీ ఇది రావణుని పట్టణమునకును
శాకినీ కులటాసుచ॥ (27)	కొమ్మకును శాకినీభూతమునకును వ్యభిచారిణి
	కిని పేరు
శంకా త్రాసె వితర్కెచ	**శంకా** స్త్రీ ఇది భయమునకును సందేహించుట
	కును పేరు
రాకాతు సరిదంతరె।	**రాకా** స్త్రీ ఇది నదీ విశేషముకును గజికిని

కచ్ఛ్యాన్నవరజ కన్యా పూర్ణేందుపూర్ణి మాసుచ॥(28)	క్రొత్తగా రజస్వలయైన పడుచుకును నిండుపున్న మకును పేరు
★ అథకాంత త్రివర్ణ ★	
కనకం చంపకే స్వర్ణే కింశుకె నాగకెసరె। దుత్తూరె కాంచనారెచ కాలెయెఽ ఎ క్వచిన్మతం॥ (29)	**కనక** న ఇది సంపెంగ పువ్వుకును బంగారుకును మోదుగచెట్టుకును నాగకేసర వృక్షముకును ఉమ్మెత్త చెటుకును దేవకాంచన వృక్షము నకును కృష్ణాగరుకును పేరు
కరకస్తు కరంకెస్యా ద్దాడి మెచ కమండలౌ ఎక్షిభెదె కరెచాఎ కరకాచ ఘనోపలె॥	**కరక** పు ఇది పుర్రెకును దానిమ్మ చెటుకును కమండలమునకును కరక పక్షికిని హస్తమున కును స్త్రీ వడగలికిని పేరు
నరకొ నిరయె దైత్యె	**నరక** పు ఇది నరకముకును నరకాసురునకును పేరు
సరకస్సీధుభాజనె। అభిన్నాధ్వగపంక్తౌచ సీధుపానెచ సీధుని॥(31)	**సరక** పు ఇది కల్లుకుండకును ఎడతెగని మార్గస్థుల వరుసకును కల్లుత్రాగుటకును కల్లుకును పేరు
ఖనక శ్చిత్తతత్వజ్ఞె ఎంధి (పధి) చొరెచ మూషకె।	**ఖనక** పు ఇది చిత్తతత్వముందెలిసిన వానికిని కన్నపు దొంగకును పందికొక్కుకును పేరు
జనక ఎత్పు రాజర్షౌ	**జనక** పు ఇది తండ్రికిని జనకమహారాజుకును పేరు
ర్యుతకం సంశయె యుగె॥	**యుతక** న ఇదిసంశయమునకును జంటకును
యౌతకె చలనాగ్రెచ స్త్రీ వస్త్రాంచలయుక్తయో ।	పెండ్లికూతునకిచ్చు బాలతొడవుకును చాటుకొనకును స్త్రీలపైటచంగుయొక్క అగ్రముకును కూడుకొన్న దానికిని పేరు
కృషక కర్షకెఫాలె (పాపె)	**కృషక** పు ఇది దున్నుకొని జీవించు వానికిని నాగటి కర్రుకును పేర్లు
రజకొ ధావకె శుకె॥(33)	**రజక** పు ఇదిచాకలి వానికిని చిలుకకును పేరు
మధుకొ వందిభెదెస్యా ద్యష్ట్యాహ్వె విహగాంతరె। మధుకొ మధుపర్ణ్యాంస్యా	**మధుక** పు ఇది స్తుతి పాఠకునకును యష్మధుకముకును పక్షివిశేషముకును తిప్పతీగెకును పేరు
దణుకొ నిపుణాల్పయో॥(34)	**అణుక** పు ఇది నేర్పరికిని అల్పునకును పేరు

ఎనుకశ్శివమల్యాం స్యా
దర్కపర్ణే చ రోమకే।
శిశుకశ్శింశుమారేస్యా
ద్బాలకే లూఎనోరవ॥(35)
క్రముక ఎట్టికా లోధ్రే
భద్రముస్తక పూగయో ।
ఫలేకార్పాసికాయాంచ
క్రముకో బ్రహ్మదారుణి॥(36)
బహుక కర్కటేఽర్కేచ
దాత్యూహే జలఖాతకే।
ధనిక స్సాధుధన్యాక
ధవేషు ధనికాస్త్రియాం॥ (37)
ప్రియక పీతసారేస్యా
న్నీపే చిత్రమృగేఽళిని।
కుంకుమేచ ప్రియంగౌచ
పృథుకశ్చిపటే శిశౌ॥ (38)
యమకం యమజే శబ్దా
లంకారే సంయమేఽపి చ।
మశక కధ్యతే క్షుద్ర
రోగజంతువిశేషయో ॥(39)
కులకంతు పటోలేస్యా
చ్ఛ్లోకసంబంధగుచ్ఛకే।
కులకస్యాత్కుల శ్రేష్ఠే
వల్మీకే కాకతిందుకే ॥ (40)
తిలకం చిత్రకే ప్రాహా
ర్లలామే తిలకాలకే।
రోగాశ్వ ద్రుమ భేదేషు
క్లోమ్నిసౌవర్చ లేఽపి చ॥ (41)

వసుక పు ఒక పుష్పపు చెటుకును జిల్లేడు చెటుకును రుమాకరపాంసులవణముకును పేరు

శిశుక పు ఇది ఎడక మొసలికిని శిశువుకును ఉలుచమీనుకును పేరు

క్రముక పు ఇది యెర్రలొదుగ చెటుకును భద్రతుంగముస్తకును పోకచెటుకును ప్రేంకణపు చెటుకును ప్రత్తిచెటుకును గంగరావిచెట్టుకును పేరు

బహుక పు ఇది పీతకును జిల్లేడు చెటుకును కూకురు గడంగి ఎటుకును సంగడికిని పేరు

ధనిక పు ఇది సజనునకును ధనియముకును పెనిమిటికిని స్త్రీ ఆడుదానికిని పేరు

ప్రియక పు ఇదివేగిమ్రానునకును కడిమిచెటుకును పలురంగుల వెంట్రుకలు గల ఇర్రికిని తుమ్మెదకును కుంకుమకును ప్రేంకణపు చెటు కునుపేరు

పృథుక పు ఇది అటుగులుకును ఎల్లవానికిని పేరు

యమక న ఇది కవల బిడలకును యమకాలంకారముకును తపస్సుకును పేరు

మశక పు ఇది అల్పరోగముకును దోమకును పేరు

కులక న ఇది పొట్లచెటుకును నాలుగుకంటె నధికమయిన ఏకాన్వయము గల శ్లోకములకును పు కులశ్రేషునకును పుటకును చిటతుమికి చెటుకును పేరు

తిలక న ఇది బొటుకును ముఖ్యవస్తువుకును పుటుమచ్చకును రోగవిశేషముకును గుఱ్ఱముకును తిలకవృక్షముకును గర్భమందు కుడిప్రక్కనుండెడి మాంస ఎండముకును సౌవర్చలవణముకును పేరు

కులికౌ నాగభేదే స్యా	**కులిక** పు ఇది సర్పవిశేషముకును వృక్షభేద
ద్ద్రుభేదే కులసత్తమే।	ముకును కులశ్రేష్ఠునకును పేరు
కుశిక స్స్యాన్మునౌ తైల	**కుశిక** పు ఇది కుశిక మహామునికిని నూని
శేషెసర్జా_క్షవృక్షయో ॥ (42)	మడికిని ఎఱచెట్లుకును తాడిచెటుకును పేరు
చషకంతు సురాపాత్రె	**చషక** న ఇది కల్లుకుండకును మేఘమునకును
మెఘుమద్య ప్రభేదయో ।	మద్య విశేషమునకును పేరు
చటక కలవింకె చ	**చటక** పు ఇది వూరఎచ్చుగకును స్త్రీ ఆడు
చటకా స్త్రీ త్స్ర్యపత్యయో ॥(43)	ఎచ్చుగకును ఆడుఎచ్చుగ పిల్లకును పేరు
కటకం వలయె సానౌ	**కటక** న ఇది కంకణముకును కొండచరియకును
రాజధానీ నితంబయో ।	రాజు నివశించు పటణమునకును ఎరుదుకును
సాముద్రలవణెదంత	సముద్రపు వుప్పుకును ఏనుగ దంతములయొక్క
మండనె దంతి నామవ॥(44)	యలంకారముకును పేరు
కటుకం కటు రోహాణ్యాం	**కటుక** న ఇది కటుకరోహిణికిని త్రికటుకలకును
వ్యోషెం కటుకం స్మృతం।	(అనగా శొంఠి ఎప్పలి మిరియాలు) పేరు
చులుక ప్రసృతౌ భాండ	**చులుక** పు ఇది చారెడుకును న చిన్న కుండ
భేదేచ చులుకం మతం॥ (45)	కును పేరు
పులక క్రిమి భేదె స్యా	**పులక** పు ఇది చెటువల్లపుట్టెడు ఒక విధమగు
ద్ధ్వర్ప_ మణిదొషయో ।	పురుగుకును పూలగుత్తికిని సూర్యకాంతమణి
గజాన ఎండె రోమాంచె	లోనిదోషముకును (అనగా పటలము) ఎనుగుకు
హరితాళె శిలాంతరె॥ (46)	ఇచ్చెడు అన్నకబళముకును గగురుపాటుకును
	హరిదళముకును వజ్రమునకును పేరు
రుచకం మంగళద్రవ్యె	**రుచక** న ఇది మంగళద్రవ్యమునకును హార
గ్రీవాభరణదంతయో ।	విశేషముకును దంతమునకును పేడుకకును
ఉత్క_స్తైబీజపూరెచ	మాదీఫలపుచెటుకును సౌవర్చలవణమునకును
సౌవర్చలవిడంగయో ॥ (47)	వాయువిడంగమునకును గోరోచనమునకును
రోచనాయాంచ రుచక	అశ్వాభరణమునకును పుష్పమాలకును పేరు
మశ్వాభరణ మాల్యయో ।	

క్షురక కొకిలాక్షె స్యా	**క్షురక** పు ఇది గొలిమిడి చెటుకును ఎనుగ
ద్గొక్షురె తిలకద్రుమె॥ (48)	పల్లేరుకును తిలక వృక్షముకును పేరు
కాముక కమన్యెశొక	**కాముక** పు ఇది స్త్రీలయందాసక్తిగల వానికిని
పాదపె చాతిముక్తకె।	అశోకవృక్షమునకును పూలగురివెందచెటుకును పేరు
పాతుక పతయాళౌస్యా	**పాతుక** పు ఇదిపడునటిస్వభావముగలవానికిని
త్ప్రపాతజలహస్తినొ ॥ (49)	కొండ చరియకును నీటి యేనుగకును పేరు
ఆనక ఎటహె భెర్యాం	**ఆనక** పు ఇదితప్పెటకును భేరికిని మదెలకును
మృదంగె స్వనదంబుదె।	గరించు మేఘమునకును పేరు
ఆఢకం మానభెదె స్యా	**అఢక** న కొలభేదమునకును ఈ స్త్రీ సురాష్ట్ర
త్తువర్యామాఢకీమతా॥ (50)	దేశమందు పుటిన తొవరిమన్నుకును పేరు
కారక కర్తరి (నటె) ప్రొక్త	**కారక** పు ఇదిపనిచేయువానికిని న పనులకును
కర్మాదావప కారకం।	పేరు
చారక పాలకెఽ శ్వాదె	**చారక** పు ఇది గజాశ్వాదులను పాలించు వాని
స్యాత్సంచారకబంధయొ ॥	కిని సంచరించుటకును మొండెముకును పేరు
తారక కర్ణధారెచ దైత్యెచ	**తారక** పు ఓడ నడుపువానికిని తారకాసురున
దృశితారకం కనీనికాయాం	కు ను న నేత్రముకును కంటి నల్లగ్రుడుకును
నక్షత్రె తారకం తారకెతిచ॥ (52)	నక్షత్రముకును పేరు
వారకొఽశ్వగతా వశ్వ	**వారక** పు ఇది గుర్రపు నడకకును అశ్వ విశేష
విశెషెఽప నిషెధకె।	మునకును నివారించు వానికిని పేరు
పావకొగ్నౌ సదాచారె	**పావక** పు ఇది అగ్నికిని ఆచారవంతునకును
వహ్నిమంధెచ చిత్రకె॥ (53)	నెల్లికూరకును చిత్రమూలమునకును జీడిచెటు
భల్లాతకె విడంగెచ	కును వాయువిడంగమునకును పేరు
సాయకశ్శరఖడ్గయొ ।	**సాయక** పు ఇది బాణముకును కత్తికిని పేరు
రల్లక కంబళమృగె	**రల్లక** పు ఇది మృగవిశేషముకును గొంగళికిని
కంబళెచ నిగద్యతె॥ (54)	పేరు
నాయకొ నెతరిశ్రేష్ఠె	**నాయక** పు ఇది రక్షకునకును శ్రేష్ఠునకును
హారమధ్యమణావప।	నాయక మణికిని పేరు
ప్రాణకస్సత్వజాతియ్యొ	**ప్రాణక** పు ఇది ప్రాణవాయువుకును పేగిస

జీవకద్రుమబోలయో ॥ (55)	చెటుకును బాలింత బోలుకును పేరు
జాలకం కొరకె ప్రోక్తం	**జాలక** న ఇది లేతమొగకును ఎటగూడుకును
కులాయె జాలినీఫలె।	పొట్లకాయకును వలకును గర్వముకును పేరు
ఆనాయెదంభభెదె చ	
వస్త్ర భేదేచజాలికా। (56)	**జాలికా** స్త్రీ ఇది వలవలె వెలితిగానేసిన బటకు పేరు
బాలకొ ऽ జ్ఞశశౌ కేశె	**బాలక** పు ఇది మూఢునకును ఎల్లవానికిని
వాజివారణవాలధౌ।	వెంట్రుకలకును గుఱ్ఱముయొక్క యేనుగు
లంగుళీయకహ్రీబెర	యొక్క తోకకుంచెకును న ఉంగరమునకును
పారిహార్యేఖబాలకం॥(57)	కురుపేరునకును బంగారుసూడిగాజుకును పేరు
వార్ధకం వృద్ధ సంఘాతె	**వార్ధక** న ఇది వృదుల సమూహముకును
వృద్ధత్వే వృద్ధకర్మణి।	ముసలితనముకును వారుచేయు కర్మకును పేరు
మామకం మమతాయుక్తె	**మామక** త్రి ఇది నాదియనుటకును పు మేన
మాతులె మామకస్మృత ॥	మామకును పేరు
యాజకొ యాజివిఖ్యాతొ	**యాజక** పు ఇది యజ్ఞము చేయించువానికిని
యాజకో రాజకుంజరె।	రాజెక్కెడి యేనుగకును పేరు
గ్రాహకొ ఘాతవిహగె	**గ్రాహక** పు ఇది కిరాతునిచేత చంపబడినపక్షికిని
వ్యాళానాంచ గృహీతరి॥ (59)	పాములవానికిని పేరు
దారకొ ऽ భేదకె ఎత్యే	**దారక** పు ఇది భేదించువానికి సంతానము నకునుపేరు
రాత్రకం పంచరాత్రకె।	**రాత్రక** న ఇది అయిదురాత్రుల సమూహము
యెనవెశ్యాగృహె నీతో	కును పు వేశ్యాగృహమందు సంవత్సరము నివసిం
వత్సరస్సతు రాత్రక ॥(60)	చినవానికిని పేరు
లాసకొ ऽలస కెలాస్య	**లాసక** పు ఇది బద్ధకునకును నృత్యము చేయు
కారిణ్యావ మయూరకె।	వానికిని నెమలికిని పేరు
శార్కక శర్కరా ఎండె	**శార్కక** పు ఇది ముద చక్కెరకును పాల నురగ
దుగ్ధఫెనె ऽ ఎశార్కక ॥(61)	కును పేరు
హారక కితవె చోరె	**హారక** పు ఇది జూదరికిని దొంగకును గద్య
గద్యవిజ్ఞాన భెదయో ।	కును జానవిశేషముకును పేరు

స్థాసకాఖ్యాతు చార్చి క్యే	**సాసక** పు ఇది చందనాదుల యొక్క మైపూత
జలాదేరప ఋద్బుదే॥ (62)	కును నీరు మొదలయిన వాట్ల బుడగకును పేరు
ద్రావకస్తు శిలాభేదే	**ద్రావక** పు ఇది అయస్కాంతములోని భేదము
విదగ్ధాఘ్నాషకే ఽ ప చ।	కును నేర్పరికిని చేతి బీరచెటుకును పేరు
భ్రామకో జంబుకే ధూర్తే	**భ్రామక** పు ఇది నక్కకును విటునకును సూర్య
సూర్యావర్తాశ్మ భేదయో ।	మండలముకును సూదిగంటురాతికిని పేరు
ఎణ్యాక స్సక్తకే (స్లక్తకె) వాంగో	**ఎణ్యాక** పు ఇది మైనముకును ఇంగువకును
తిలచూర్ణె (కల్కె) ప కుంకుమె।	తెలక ఎండికిని కుంకుమకును పేరు
ఎనాకో హరకోదండె	**ఎనాక** పు ఇది శివధనస్సుకును పరాగవర
పాంసువర్ష త్రిశూలయో ॥	ముకును త్రిశూలముకును పేరు
కావృక కృకవాకే స్యా	**కావృక** పు ఇది కోడికిని పచ్చతుంగముస్తకును
త్పీతముస్తకకోకయో ।	చక్రవాక పక్షికిని పేరు
క్షారక పక్షిమత్స్యాది	**క్షారక** పు ఇది పక్షులు మత్స్యములు చేయు
ఎటకే జాలకే ఽ ప చ॥(65)	బుటకును లేత మొగకును పేరు
పాటక స్యాన్మహాకిష్కో	**పాటక** పు ఇది నలుబదిరెండంగుళముల ప్రమాణ
కటకాంతర వాద్యయో ।	మునకును రాజు నివశించు పటణ మధ్యమున
అక్షాదిడొలనె మూల	కును వాద్యవిశేషముకును పాచికలు మొదలైన
ద్రవ్యపచయ (వెధసొ) రోధసా ॥	వాటిని దొర్లించుటకును మూల ద్రవ్యమునకును
	హీనమునకును ఒడుకును పేరు
వరాకస్సంగరె శొచ్యె (ప)	**వరాక** పు ఇది యుద్ధమునకును అనామధేయు
వరాకో వ్రతఖడ్గయో।	నకును వ్రతమునకును ఖడముకును పేరు
పులాకస్తుచ్ఛధాన్యె స్యా	**పులాక** పు ఇది పొల్లుకును సంక్షేపముకును
త్సంక్షెపె భక్తస్క్తకె॥ (67)	అన్నపు కణమునకును పేరు
ఎపాక కధ్యతె స్వాదౌ	**విపాక** పు ఇది రుచికిని పరిపాకముకును దుర
ఎరిణామె చ దుర్గతౌ।	వసకును వండుటకును చెమటకును దుష్కర్మ
విపాక ఎచనె స్వేదె	ఫలమునకును పేరు
వ్యసత్కర్మఫలె ఽ ప చ॥(68)	
లంపాకో లంఎటె దెశె	**లంపాక** పు ఇది ఆసక్తిగల వానికిని లంపటు

	దేశముకును పేరు
శింఫాక శ్శఖమూర్ధయో ।	**శింఫాక** పు ఇది అశ్వాదులదెక్కకును మూరున
శం (సం) పాకస్తర్క్కెధృష్టె	కును పేరు
(సం) శంపాక శ్చతురంగుళె॥(69)	**శంపాక** పు ఇది ఊహించువానికిని ధైర్య
	వంతునకును రేలచెటుకును పేరు
మోచక కదళీ శిగ్రు	**మోచక** పు ఇది అరటిచెటుకును మునుగచెటు
నిర్మోచక విరాగిషు।	కును మడమలు కప్పియుండు పాదరక్షకును
	సన్యాసికిని పేరు
పెచకో గజలాంగూల	**ఎచక** పు ఇది యేనుగతోక మొదటి ప్రదేశము
మూలపర్యంతఘూకయో (70)	కును గుడ్లగూబకును పేరు
మెచకొ బర్హిచంద్రె స్యా	**మెచక** పు ఇదినెమలి కన్నుకును నలుపునకును
న్మెచక శ్యామలె ఽ ఎ చ।	న చీకటికిని వి నల్లని వస్తువుకును పేరు
తిమిరె కృష్ణవర్ణె తు	
మెచకం వాచ్యవద్భవేత్॥(71)	
సూచక స్సీవనద్రవ్యె	**సూచక** పు ఇదిసూదికిని బోధించువానికిని ఎల్లికిని
బొధకె వృషదంశకె।	కొండెగానికిని కుక్కకును కాకికిని పేరు
ఎసునె శుని కాకె చ	
సెచక స్సెక్తృ మెఘయో ॥	**సేచక** పు ఇదితడిపెడువానికిని మేఘముకును పేరు
లొచకొ మాంసఎండెస్యా	**లోచక** పు ఇది మాంస ఎండముకును కను
దక్షితారెచ కజ్జలె (కంగులె)।	గ్రుడుకును కాటుగకును పాపటబొటుకును
లలాటాభరణె స్త్రీణాం	అరటిచెటుకును నల్లగుడకును బుదిహీనున
కదళీ నీలవస్త్రయో ॥ (73)	కును చెవికమ్మకును వింటినారికిని కనుబొమ్మ
నిర్బుద్ధౌ కర్ణపూరెచ	కును ముడతలు పడు చర్మమునకును పేరు
మౌర్వ్యాం భ్రూశ్లధచర్మ(ణి)ణో ।	
మోదకో వార్షకె జ్ఞెయ	**మోదక** పు ఇదిసంతోషముచేయువానికిని న
ఖాద్యభెదెఽపి మోదకం॥	ఉండ్రముకును పేరు
ఖెలక పాక వల్మీక	**ఖేలక** పు ఇది శిశువునకును పుట్టకును పోకగెల
పూగకొశ శిరస్త్రకె।	కును కుళ్ళాయికిని పేరు

గౌళకౌ విధవాపుత్రె జారాచ్చ మణికె గుడె॥ (75)	**గోళక** పు ఇ౹ మగడు చచ్చిన వెనుక జారత్వము వలనబుటినవానికిని పెదబానకును ఉండకును పేరు
కూపకౌ గుణవృక్షె స్యా త్తైలపాత్రే కుకుందరె। ఉదపానె (చ్య) చితాయాం చ	**కూపక** పు ఇది ఓడకొయ్యకును నూనె పాత్రకును స్త్రీ ఎరుదుల మీదిగుంటలకును బావికిని చితికిని పేరు
కూపికాంభోగతౌ పలె॥ (76)	**కూపికా** స్త్రీ ఇది నూతి నీళ్ళయందు మునిగిన రాతికి (అనగా ధర్మరాయి) పేరు
కూలక కృమిశైలె చ ప్రతీర స్తూపయోరపి।	**కూలక** పు ఇది లక్కపుటు పర్వతమునకును ఒడునకును దిబ్బకును పేరు
రూపకం నాటకె ధూర్తె కావ్యాలంకరణె విదు॥ (77)	**రూపక** న ఇది నాటకమునకును త్రి మోసగానికిని న రూపకాలంకారముకును పేరు
చూతక కూపకెప్యామ్రె	**చూతక** పు ఇది వాడకొయ్యకును తియ్య మామిడికిని పేరు
సూతకం రస జన్మనొ	**సూతక** న ఇది పాదరసముకును పుటుగకును పేరు
లూనక స్యాత్పశౌ భిన్నె	**లూనక** పు ఇది పశువునకును త్రి భేదింపబడిన దానికిని పేరు
శూకక ప్రావటె రసె॥ (78)	**శూకక** పు ఇది పెద గొయ్యికిని పాదరసముకును పేరు
కీచకౌ దైత్య భెదె చ శుష్కవంశె ద్రుమాంతరె।	**కీచక** పు ఇది కీచకుడను రాక్షసునకును బొంగు వెదురుకును వృక్షవిశేషముకును పేరు
కీటక కృమి భెదె స్యా న్నిష్ఠురె కీటకొ౽న్యవత్॥ (79)	**కీటక** పు ఇది పురుగుకును త్రి నిష్ఠురమైన దానికిని పేరు
జీవక పీత (సా రె) శాలె స్యాత్ క్షపణె వృద్ధిజీవిని। సెవిని ప్రాణకె ౽ ప్యాహి తుండికె పాదపాంతరె॥ (80)	**జీవక** పు ఇది పేగిమ్రానుకును క్షపణ మతసునకును వడీచేత జీవించువానికిని సేవించువానికిని పాములవానికిని వృక్షవిశేషమునకును పేరు
ఆజీవె జీవికామాహ్యార్జీ వంత్యామపి కుత్రచిత్।	**జీవికా** స్త్రీ ఇది జీవనోపాయమునకును పాల కూరకును పేరు

దీపకం వాగలంకారె	**దీపక** న ఇది అలంకారభేదముకును పు ప్రకా
దీపకొ దీప్తకారకె॥(81)	శమును చేయువానికిని పేరు
చీరకొ౽ధిక్రియా లెఖె	**చీరక** పు ఇది అధికార పత్రముకును మిడుత
పత్రంగ్యాం చీరకా మతా	కును పేరు
సెవకస్తు ప్రసెవె స్యా	**సేవక** పు ఇది వీణయొక్క కరిదెకును వి సేవ
దనుజీవిని వాచ్యవత్॥ (82)	వలన జీవించు వానికిని పేరు
లశోకొ వంజుళె మానె	**అశోక** పు ఇది అశోక వృక్షముకును గర్వవిశేష
ద్రుమని శోకయోర్మత ।	ముకును కంకేళి వృక్షముకును దుఃఖములేకుండు
లశొకా కటురొహిణ్యా	టకును స్త్రీ కటుకరోహిణికిని న పాదరసము
మశొకం పారదె స్మృతం॥ (83)	కును పేరు
ఆలొకొ దర్శనె ద్యొతె	**ఆలోక** పు ఇది చూచుటకును ప్రకాశకును
చాలొకొ వందిభాషణె।	చిత్తగింపులకును పేరు
పెటకం పుస్తకాదీనాం	**పెటక** న ఇది పుస్తకములు మొదలయిన వాట్ల
మంజూషాయాం కదంబకె॥	పెటెకును సమూహమునకును పేరు
హెరుకొ బుద్ధభెదె స్యా	**హేరుక** పు ఇది బుద్ధ విశేషునకును ఈశ్వరుని
న్మహాకాలగణె౽పి చ।	ప్రమథ గణమున్నకును పేరు
ధెనుకం కరణె స్త్రీణాం	**ధేనుక** న ఇది స్త్రీల రతిబంధ విశేషమునకును
ధెనూనామపి సంహతౌ॥ (85)	గోవుల సమూహమునకుపేరు
వివెక స్స్యాజ్జల ద్రోణ్యాం	**వివేక** పు ఇది నీళ్ళు తోడెడు చాద మొదలైన వాటికిని
విచారె౽పి రహాస్యపి।	బ్రహ్మవిచారణకును రహస్యమునకును పేరు
గైరికం కనకె ధాతౌ	**గైరిక** న ఇది బంగారునకును ధాతువిశేష
	ముకును పేరు
ప్రసెక స్స్రవనె చ్యుతౌ॥	**ప్రసేక** పు ఇది తడుపుటకును జారుటకును పేరు
వైజికం శిగ్రుతైలె చ	**వైజిక** న ఇది మునుగ నూనెకును హేతువున
హెతౌ సద్యో౽ంకురె౽పి చ।	కును పు అపుడుపుటిన మొలకకును పేరు
కొరకం కుట్మలె విద్యాత్త	**కోరక** న ఇది మొగకును తక్కోల ఫలమున
క్కోలక మృణాళయో ॥	కును తామరతూడుకును పేరు
కౌతుకం చాభిలాషె స్యా	**కౌతుక** న ఇది అపూర్వ వస్తువును కోరుటకును

దుత్సవె నర్మహర్షయో ।
పరంపరా సమాయాతం
మంగళెచ కుతూహలె॥ (88)
వివాహా సూత్రగీతాది
భోగకాలెషు చ స్మృతం।

ఉత్సవమునకును ప్రేమకును సంతోషమునకును పారంపర్యముగా వచ్చెడు మంగళములకును వేడుకకును వివాహాదులయందు హస్తమున ధరించు సూత్రముకును గానాదులకును భోగ సమయమునకును పేరు

కౌశికొ నకులె వ్యాళ
గ్రాహె గుగ్గులు శక్రయో ॥
విశ్వామిత్రె చ కౌశజ్ఞో
లూకయోరపి కౌశిక ।
కౌశికీచండికాయాం చ
నదీభెదెచ కౌశికీ॥ (90)

కౌశిక పు ఇది ముంగిసకును పాములవానికిని గుగులు వృక్షముకును దేవేంద్రునకును విశ్వామిత్ర మహామునికిని శబ్ద శాస్త్రము తెలిసిన వానికిని గుడ్లగూబకును ఈ స్త్రీ పార్వతికిని కౌశిక యను నదికిని పేరు

ప్రతీకొఽవ యవె ఖ్యాత
ప్రతికూల విలోమయో ।

ప్రతీక పు ఇది అవయవమునకును విరోధమునకును తలక్రిందగుటకును పేరు

భూ(తి)తీక మపి భూవింబె
దీవ్య కర్పూర కత్తృణె॥ (91)

భూతీక న ఇది నేలవేముకును ఓమముకును కర్పూరముకును కామంచి గడికిని పేరు

అభీక కాముకెక్రూరె
(శంభౌ)కవౌ చ భయవర్జితె

అభీక పు ఇది విటునకును దుష్టునకును కవికిని భయములేనివానికిని పేరు

వల్మీకొ వామలూరౌ స్యా
న్మని రొగ విశేషయో ॥

వల్మీక పు ఇది పుట్టకును వాల్మీకమహామునికిని రోగ విశేషమునకును పేరు

అనీకం తు రణె సైన్యె

అనీక న ఇది యుదమునకును సైన్య విశేషముకును పేరు

వ్యళీకొ నాగరె స్మృత ।
వ్యళీక మప్రియాకార్య
వైల క్ష్యేష్వపి పీడనె॥ (93)

వ్యళీక పు ఇది శొంఠికిని న ఇష్టములేని పనికిని దుష్కార్యముకును సిగ్గుకును పీడకును పేరు

నాళీకం (శరఖండె) పద్మ
షండెఽబ్జె నాళీక శ్శరశల్యయో ।

నాళీక న ఇది పద్మముల సమూహముకును పద్మముకును పు బాణముకును బాణపు అలుగుకును పేరు

అళీకమప్రియె(ప్రోక్తమ)ఫాలె
వ్యళీక మన్నృతె (దివి)ఽపిచ॥(94)

అళీక న ఇది అయిష్టముకును నుదుటికిని అబదముకును ఆకాశముకును పేరు

లనూకం తు కులె శీలె	**అనూక** న ఇది కులమునకును సత్త్వ భావము
వ్యనూకొ గతజన్మని।	నకును పు పూర్వజన్మకును పేరు
ఉలూక (కురవిందె) కురుయోధె	**ఉలూక** పు ఇది భారతయోధునకును గుడ్లగూబ
స్యాత్పెచకె జంభ భేదిని (95)	కును దేవేంద్రునకును పేరు
శంబూకొ గజకుంభాంతె	**శంబూక** పు ఇది యేనుగకుంభస్తలాగ్రమున
దైత్యభేదెచ ఘోంగకె।	కును శంబూకుడను రాక్షసునకును జలజంతువి
జలశుక్తౌ తు శంబోక	శేషముకును కప్పచిప్పకును పేరు
శ్శంబూకావి నిగద్యతె॥ (96)	
బంధూకొ బంధుజీవె స్యా	**బంధూక** పు ఇది మంకెనచెటుకును పేగిమ్రాను
ద్బందూక పీతసా (ర) లకె।	కును పేరు
మండూకొ బంధభేదెऽపి	**మండూక** పు ఇది బంధవిశేషముకును కప్ప
దర్దురె శౌణకె విదు ॥ (97)	కును దుండిగపు చెటుకును ఈ స్త్రీ మంజిష
మండూక ఎర్ణ్యాం మండూకీ	యనెడి గ్రంధ్యద్రవ్యముకును పేరు
వర్ణ కశ్చారణె స్మృత ।	**వర్ణక** పు ఇది నాట్యగానికిని న మైపూతకును
విలెపనె చందనేచ	మంచిగంధముకును పేరు
వర్ణకంస్యాధార్భక ॥ (98)	**అర్భక** పు ఇది ఎల్లవానికిని మూరునకును
డింభేమూర్ఖెకృశె భ్రూణె	కృశించిన వానికిని గర్భమునకును పేరు
వర్తకొऽశ్వఖురె ఖగె।	**వర్తక** పు ఇది గుఱ్ఱపు డెక్కకును మీనవల్లంకి
	పక్షికిని పేరు
పుష్పకం రీతికా నేత్ర	**పుష్పక** న ఇది కుసుమాంజనము నేత్రరోగ
రోగయో రత్నకంకణె ॥ (99)	విశేషముకును రత్నకంకణముకును కుబేరపుష్పక
కుబెరస్య విమానె చ	మునకును అన్నభేదికిని రసాంజనమునకును
కాశీశె చ రసాంజనె లో (హె)	లోహముతో గూడిన కంచుకును మటిఎంపటి
వాకాంస్యె మృదంగారశక	కిని పేరు
ట్యామపి పుష్పకం॥ (100)	
పూర్ణక స్స్వర్ణచూడె స్యాన్నాసా	**పూర్ణక** పు ఇది పాలపిటకును స్త్రీ ముక్కు వద
(ఘోణాయాం) ఛిన్నాయాంతు పూర్ణికా।	నరుకువలెనుండు పక్షి విశేషముకును పేరు
దర్శక స్యాత్ప్రతీహారె	**దరక** పు ఇది ద్వారపాలకునకును చూపించు

దర్శయిత్రృ ప్రవీణయో ॥(101)	వానికిని నేర్పరికిని పేరు
పద్మకం పద్మకాష్ఠే (ఽబ్జ) భ	**పద్మక** న ఇది తామరకాడకును యేనుగయొడలి
బిందుజాలక యోరపి।	యందలి తెల్లపొడమచ్చలకును పేరు
దీప్యకంచాజమోదాయాం	**దీప్యక** న ఇది ఓమముకును ఓమములోని భేదము
యవానీ బర్హి చూడయో ॥	కును మయూరశిఖియను గ్రంధ్యముకును పేరు
సస్యకస్స్యాన్మణౌ ఖడ్గే	**సస్యక** పు ఇది మాణిక్య విశేషముకును కత్తికిని
నారికెళస్య చాంతరె।	టెంకాయలోని భాగముకును పేరు
రక్తకోఽమ్లా (త) నబంధూక	**రక్తక** పు ఇది తెల్ల పెద గోరింటకును మంకెన
రక్తవస్త్రాను రాగిషు ॥ (103)	చెటుకును యెఱ్రబటకును అనురాగము గలవాని
	కిని పేరు
చిత్రకస్స్యాత్తరువ్యాఘ్ర	**చిత్రక** పు ఇది ఆముదపు చెటుకును చిరుత
భెదయోర్భెషజాంతరె।	పులికిని చిత్రమూలముకును పేరు
వృశ్చికస్తు ద్రుణౌ రాశౌ	**వృశ్చిక** పు ఇది తేలుకును వృశ్చిక రాశికిని
శూకకీటే తథౌషధె ॥ (104)	కందిరీగకును తెల్లగలిజేరుకును పేరు
ఆంశుంకం వస్త్రమాత్రేస్యా	**అంశుక** న ఇది వస్త్ర సామాన్యమునకును
త్సూక్ష్మ వస్త్రోత్తరీ యయో।	సన్నబటకును పైట చెంగుకును పేరు
ఽంతికం నికటె చుల్యా	**అంతిక** న ఇదిసమీపమునకును స్త్రీ పొయికిని
మంతికా శీతలౌషధె ॥ (105)	చలవచేయు ఔషధమునకును నాట్య పరిభాష
తథాజ్యేష్ఠ భగిన్యాంచ	యందు జ్యేషభగినికిని పేరు
నాట్యోక్తా కీర్త్యతేఽంతికా	
స్వస్తికో మంగళద్రవ్యె	**స్వస్తిక** పు ఇది మంగళద్రవ్యముకును నలువైపుల
చతుష్క గృహాభెదయో ॥(106)	చావడులు గల యింటికిని ద్వార భేదముచేత కట
పిష్టకస్య వికారె చ	బడిన రాజగృహ విశేషముకును పిండివంటులోని
స్వస్తికో రతతాళికె।	భేదముకును విటునకును పేరు
కంచుకో వారవాణౌ స్యా	**కంచుక** పు ఇది యుదభటులు తొడుగు చొక్కా
న్నిర్మోకెకవచేఽపిచ ॥ (107)	కును కుబుసముకును కవచమునకును చొక్కా
వర్ధాపక గృహీతాంగ	లోని భేదము (దూది బొంత చొక్కా అని కొందరు)
స్థితవస్త్రేచ చోలకె।	చొక్కాకును (లేక రవికెకును) ఈ స్త్రీ ఓషధి

ఔషధౌ కంచుకీ చాధ	విశేషముకును పేరు
వంచక ఖలధూర్తయో ॥	**వంచక** పు దురనునకును ధూర్తునకును నక్క-
జంబుకె గృహబభ్రౌచ	కును ఊరముంగిసకును పేరు
గృహ్యకశ్శేకనిఘ్నయో ।	**గృహ్యక** పు ఇది పెంపుడు మృగపక్ష్యాదులకును
	పరాధీనునకును పేరు
బంధకస్యాద్వినిమయె	**బంధక** పు ఇది ఒక దానినిచ్చి ఇంకొక దానిని
పుంశ్చల్యామపబంధకీ॥ (109)	పుచ్చుకొనుటకును (అనగా తాకటు మొదలగునవి)
	ఈ స్త్రీ లంజకును పేరు
గాంధికో లేఖకె ప్రాహు	**గాంధిక** పు ఇది వ్రాయువానికిని పరిమళ
స్సుగంధివ్యవహారిణి।	వస్తువుల నమ్మువానికిని పేరు
గ్రంధికం ఎప్పలీమూలె	**గ్రంథిక** న ఇది ఎప్పలి దుంపకును పు గుగులు
గ్రంధికో గుగ్గులుద్రుమె॥ (110)	వృక్షముకును సహదేవునకును వెదురు గుంపున
మాద్రేయేచ కరీరెచ	కును జ్యోతిష్కునకును పేరు
దైవజ్ఞేచ ప్రకీర్తిత ।	
బాహ్లీకో దేశభేదెఽశ్వె	**బాహ్లీక** పు ఇది దేశ విశేషముకును **బాహ్లీక**
బాహ్లీకం ధీరహింగునో ॥	బాహ్లీకదేశమున పుటిన గుర్రముకును న కుంకు
అనయోరప బాహ్లీకో	మకును ఇంగువకును పేరు
యాజ్ఞికౌ యాజకె శుకె।	**యాజ్ఞిక** పు ఇది ఋత్విజునకును చిలుకకును పేరు
వార్షికంత్రాయమాణాస్యా	**వార్షిక** న ఇది కలుత్రానుగు చెటుకును వి
ద్వర్షాకాలభవె ఽన్యవత్॥	వరాకాలమందైన దానికిని పేరు
ఖడ్గికో మహిషీ క్షీర	**ఖడ్గిక** పు ఇది గేదెపాలమీది నురగకును
ఫేనస్సైనికయోరపి।	దండుకొలిచే వానికిని పేరు
ఆహ్నికం దిననిర్వర్త్యె	**ఆహ్నిక** న ఇది ప్రతిదినమున్నూ చేయ తగపను
భోజనె నిత్య(దిన)కర్మణి॥(113)	లకున్ను భోజనముకును నిత్యకర్మలకును పేరు
గుండకో మలినె ధూళౌ	**గుండక** పు ఇది మలినముకును పరాగముకును
కలోక్తి స్నేహపాత్రయో ।	మధురభాషణముకును నూనె పాత్రకును పేరు
గండక ఖడ్గిని ఖ్యాత	**గండక** పు ఇది ఖడమృగమునకును సంఖ్యా
స్సంఖ్యావిద్యాప్రభేదయో ॥(114)	విశేషమునకును విద్యావిశేషమునకును విచ్ఛేద

లవచ్ఛేదేऽంత రాయె చ
గండకీ సరిదంతరే।

మునకును విఘ్నమునకును ఈ స్త్రీ గండకీ నదికిని పేరు

తండక ఖంజనె ఫెనె
సమాసప్రాయవాచిని॥ (115)
గృహదారౌ తరుస్కంధ
మాయాబహుళయోరపి।

తండక పు ఇది కాటుకఎటకును నురుగకును సమాసముతో గూడిన వాక్యముకును యింటి దూలముకును చెటు మొదలుకును మాయల మారి వానికిని పేరు

కంటక క్షుద్రశత్రౌ చ
కర్మస్థానక దోషయో । (116)
(రోమాంచె చద్రుమాంగెచ)
వేణౌ ద్రుమాంగెరోమాంచె
కంటకోమకరేऽ ఎ చ।

కంటక పు ఇది అల్పశత్రువుకును కార్యస్థానము నకును దోషవిశేషముకును వెదురుకును తుమ్మ మొదలైన వాటి ముల్లుకును గగుర్పాటుకును మొసలికిని పేరు

తక్షక ఫణబెదె స్యా
ద్వర్ధకిద్రుమభెదయో ॥ (117)

తక్షక పు ఇది తక్షకుడను సర్పరాజుకును వడ్లవానికిని వృక్షవిశేషముకును పేరు

పక్షక పార్శ్వ మాత్రెచ
(పార్శ్వద్వారసహాయయో)
పక్షద్వారె చ పక్షక ।

పక్షక పు ఇది పార్శ్వసామాన్యమునకును దిడివాకిలికిని పేరు

శంఖకం వలయె కంబౌ
శిరోరోగె చ శంఖక ॥ (118)

శంఖక న ఇది కడియమునకును శంఖమున కును శిరమునపుటిన రోగవిశేషమునకును పేరు

నందకో హరిఖడ్గె చ
హర్షకె కులపాలకె ।

నందక పు విష్ణుని ఖడమునకును సంతోషమును చేయువానికిని కులమును రక్షించువానికిని పేరు

శీతక శ్శీతకాలే చ
సుస్థితె దీర్ఘ సూత్రిణి॥ (119)

శీతక పు ఇది శీతకాలముకును సుఖవంతున కును మందునకును పేరు

ఉష్ణకస్తు నిదాఘె స్యా
దాతురె క్షిప్రకారిణి।

ఉష్ణక పు ఇది గ్రీష్మకాలముకును రోగపీడితు నకును శీఘ్రముగా పనిచేయువానికిని పేరు

దు(కు)చ్చకో గంధకుట్యాంస్యా
ద్విహారాభ్యవకాశయో ॥ (120)

దుచ్చక పు ఇది మురయను ఓషధికిని విహరించు టకును వ్యవధానమునకును పేరు

డుండు (దుండు) క
శోణకె క్రూరె

డుండుక పు ఇది దుండిగపుచెటుకును కుటిల హృదయమునకును పేరు

క్షుల్లక స్స్వల్పనీచయో ।	**క్షుల్లక** పు ఇదిస్వల్పముకును నీచునకును పేరు
ష్టకో నేత్రరోగే చ	**ఎష్టక** పు ఇది నేత్రరోగ విశేషముకును ధాన్య
ధాన్యాదిచమ సెऽ ఎ చ ॥ (121)	ముల ఎండితో చేసిన వాటికిని పేరు
భస్మకం రోగభేదె స్యా	**భస్మక** న ఇది రోగ విశేషముకును వాయు
ద్విడంగకలధౌతయో ।	విడంగముకును వెండికిని పేరు
చుంబక స్స్యాద్బహుగురు	**చుంబక** పు ఇది అనేకమంది గురువులు గలవాని
ధూర్తాయస్కాంతకాముకె॥	కిని వంచకునకును అయస్కాంత రాతికిని
	విటునకును పేరు
జంబుక (శ్వావదె) ఫరవెనీచె	**జంబుక** పు ఇది నక్కకును నీచునకును
ప్రతీచీదిక్పతా వపి।	వరుణ దేవునికిని పేరు
కార్ముకం వంశధనుషొ	**కార్ముక** న ఇదివెదురునకును ధనుస్సునకును
కర్మశక్తెతు వాచ్యవత్॥ (123)	వి కర్మయందు సమర్థునకును పేరు
నిర్మోకో మోక్షకె వ్యామ్ని	**నిర్మోక** పు ఇది మోక్షమునకును ఆకాశము
సన్నాహె సర్పకంచుకె।	నకును కవచమునకును పాము కుబుసమున
	కునుపేరు
హుడుక్కో వాద్యభేదె చ	**హుడుక్క** పు ఇది డక్కికిని కూకురు గడంగి
దాత్యూహె మదమత్తకె॥	ఎటుకును గంజాయి చెటుకును పేరు
తురుష్కా స్లాకె మ్లెచ్ఛ	**తురుష్క** పు ఇది అందుగ బంకతో చేసిన ధూప
జాతౌ శ్రీవాసకె క్వచిత్।	ద్రవ్యముకును ఉరకవానికిని దేవదారు బంకతో
	చేసిన ధూపద్రవ్యముకును పేరు
ఇక్ష్వాకు కటుతుంబ్యాంచ	**ఇక్ష్వాకు** పు ఇది చేతి ఆనపకాయకును ఇక్ష్వాకు
సూర్యవంశన్నృపెऽ ఎ చ॥	మహారాజుకును పేరు
కుతాకు (కుంరాకు) శ్ఛదు	**కుతాకు** పు ఇది పొందశక్యము కాని వానికిని
రాధర్షెదుశ్శీలె చ బిలెశయె।	దురాచారునకును సర్పముకును పేరు
కు(ధా)షాకుర్మర్కటెభానౌ	**కుషాకు** పు ఇది కోతికిని సూర్యునకును
పరోత్తాపని పావకె ॥ (126)	పరులను బాధించువానికిని అగ్నికిని పేరు
పృదాకు ర్వృశ్చికె వ్యాఘ్రె	**పృదాకు** పు ఇది తేలుకును పెద పులికిని
చిత్రకె చ సరీసృపె।	చిరుతపులికిని సర్పమునకును పేరు

సృదాకురనిలె వ(జె	**సృదాకు** పు ఇది వాయువునకును వ(జాయుధముకును
దావాగ్నౌ (ప్రతిసూర్యకే ॥ (127)	దావానలమునకును సూర్యపరివేషమునకును పేరు
గోరంకు పక్షిజాతౌ స్యా	**గోరంకు** పు ఇది పక్షి విశేషమునకును నగ్నక
ద్భువే న్నగ్నక వందినో ।	పక్షికిని స్తుతిపాఠకునకును పేరు
(త్రిశంకు శలభె రాజ	**త్రిశంకు** పు ఇది మిడతకును (త్రిశంకు మహా
విశేషే పృషదంశకె ॥ (128)	రాజునకును పిల్లికిని పేరు
పల్యంకో మంచ పర్యంక	**పల్యంక** పు ఇది మంచముకును పరుపుకును
బృషీ పర్యస్తికాసు చ ।	తివాసీకిని యోగపటకును పేరు
కరంకో మస్త (కెశస్య) కాష్టు స్యా	**కరంక** పు ఇది తలపుర్రెకును టెంకాయ బొరియ
న్నా రికెళఫలా ష్టని ॥ (129)	కును పేరు
కలంకో౽కే౽పవాదెచ	**కలంక** ఇది గురుతుకును అపవాదుకును ఇనుప
కాలాయసమలె౽ ఎచ ।	చిటముకును పేరు
భాలాం (జ్వాలా) క కరప(త్రె	**భాలాంక** పు ఇది రంపమునకును శాకవిశేషము
స్యాచ్ఛాకభెదె చరోవాతె ॥ (130)	కును (తోటకూరని కొందరు) యెరుపు వరము
మీహాలక్షణ సంపన్న	నకును గొప్ప సాముద్రిక లక్షణములు గలవాని
పురుషెకచ్ఛపెహరౌ ।	కిని తాబేటికిని విష్ణువునకును పేరు
వృషాంక శ్శంకరె సాధౌ	**వృషాంక** పు ఇది శిశువునకును సజ్జనునకును
భల్లాతక మ(హో క్ష) వాల్లయో ॥ (131)	జీడిచెటుకును అంత పురము కావలి వానికిని పేరు
మృగాంకోమారు తె చంద్రె	**మృగాంక** పు ఇది వాయువుకును చంద్రునికిని పేరు
స్తబక శు(భగుచ్ఛయో	**స్తబక** పు ఇది నిర్మలమైన దానికిని గుత్తికిని పేరు
ఆతంకో రోగ సంతాప	**ఆతంక** పు ఇది రోగవిశేషముకును పరితాపము
శంకాసు మురజధ్వనౌ ॥ (132)	కును శంకకును మదెలవాద్యముకును పేరు
పాలంక శల్లకీ శాకభెద	**పాలంక** పు ఇది అందుగు చెటుకును శాక
యో (ప్రాజి (వాజి) పక్షిణి ।	విశేషముకును పాలంకి పిటకును పేరు
ఉలర్కో ధవళార్కో స్యా	**అలర్క** పు ఇది తెల్లజిల్లేడుకును రోగముచేత
(ద్రోగోన్మాదిత(ని) కుర్క్ర(క్క్ర)రె (133)	వె(రిపటిన కుక్కకును పేరు

ఉదర్కః ఎష్యత్కాలీయ	**ఉదర్క** పు ఇది ఉత్తరకాల ఫలమునకును వృక్ష
ఫలే మదనకంటకే।	విశేషముకును పేరు
సంపర్కః స్సురతెప్యక్తా	**సంపర్క** పు ఇది రతికిని తాకుటకును పేరు
వితర్కస్సంశయోహాయో ॥(134)	**వితర్క** పు ఇదిసందేహముకును ఊహకును పేరు
అంబికా పార్వతీ పాండు	**అంబికా** స్త్రీ ఇది పార్వతికిని పాండురాజు
జనన్యోరపి మాతరి।	తల్లికిని తల్లికిని పేరు
అంధికా కైతవె మిశ్రె (శర్వర్యా)	**అంధికా** స్త్రీ ఇది జూదముకును కూడిన
సర్షప్యామపి కీర్త్యతె ॥ (135)	దానికిని కాటుగ ఎటుకును పేరు
లంబకో జనకె బాణనేత్ర	**అంబక** పు ఇది తండ్రికిని న బాణముకును
మండేషు చాంబకం।	నేత్రముకును మీగడకును పేరు
సండె రత్నె మహారత్నె	
ఘుటికా బద్ధపారదె ॥ (136)	**ఘుటికా** స్త్రీ ఇది ఉండకును రత్నమునకు
	నాయకమణికిని రసగుళికకును పేరు
అమ్లికా తింత్రిణీ (తిడీ) కా	**అమ్లికా** స్త్రీ ఇది చింతచెటుకును పులుసుకును
మ్లోదారచాంగేరికాసు చ।	పులిచింతయను వృక్షవిశేషముకును పేరు
యూధికా మ్లానకె పుష్ప	**యూథికా** స్త్రీ ఇది తెల్ల పెద గోరింటకును
విశె (షేపిచ యూధికా)	పుష్ప విశేషముకును అడవిమొల్లచెట్టుకును పేరు
షాంబష్ఠయోరపి ॥ (137)	
రాజికాపి చ కెదారె	**రాజికా** స్త్రీ ఇది వరిమడికిని నల్లావాలకును
రాజసర్షప రేఖయో ।	రేఖకును పేరు
రసకాపిర సాలాయాం	**రసకా** స్త్రీ ఇది తియ్యమామిడి చెటుకును
కాంచీరసనయోరపి ॥ (138)	మొలనూలుకును నాలుకకును పేరు
రుండికా ద్వార వీథ్యాం చ	**రుండికా** స్త్రీ ఇది ద్వారపంక్తికిని దూతికకును
దూతికియాంరణక్షితౌ।	యుదభూమికిని పేరు
భూమికా రచనాయాంస్యా	**భూమికా** స్త్రీ ఇదిచేయుటకును వేషమునకును
న్మూర్త్యంతరపరిగ్రహె ॥	పేరు
కర్ణికా కరిహస్తాగ్రె	**కర్ణికా** స్త్రీ ఇది యేనుగుతుండముకొనకును
కరమధ్యాంగుళావపి।	చేతినడిమి వ్రేలికిని పోకగెల మొదలయిన వాటి

క్రముకాదిఫలాంశే చ	గోలకకును చెవి యాభరణమునకును తామర
కర్ణికా కర్ణ భూషణె ॥ (140)	దుదుకును కుంటెనకత్తెకును పేరు
బీజకోశె సరోజస్య	
కుట్టన్యామపి కుత్రచిత్ ।	
కణికా కథ్యతె ऽ త్యంత	**కణికా** స్త్రీ ఇది మిక్కిలి సన్నని బట్టకును
సూక్ష్మవస్త్రాగ్ని మంథయో ॥	నెల్లికూరకును గోధుమరవ్వకును సూదికిని
గోధూమచూర్ణె సూచ్యాం చ	చిత్తరువులు మొదలగునవి వ్రాయుకుంచెకును
తూలికాయాం చ కీర్తితా ।	పేరు
గణాకా యూధికా వేశ్యా	**గణికా** స్త్రీ ఇది అడవిమొల్లచెటుకును భోగము
తర్కారీ కరిణీషు చ ॥ (142)	దానికిని తక్కెడు చెటుకును ఆడయేనుగకును
గణికో ऽ పి చ దైవజ్ఞె	పేరు **గణక** పు ఇది జ్యోతిష్కునకు పేరు
కారికా నటయోషితి ।	**కారికా** స్త్రీ ఇది నాట్యస్త్రీకిని వాగ్రూపకార్యము
కృతౌవివరణశ్లోకె	నకును సూత్రార్థమును తెలుపు శ్లోకమునకును
యాతనాయాంచకారికా॥(143)	తీవ్రవేదనకును మంగలి మొదలయిన వాళ్ళ పని
నాపితాదికశిల్పే ऽ పి	తనమునకును పేరు
జాలికా జాలినీఫలె ।	**జాలికా** స్త్రీ ఇది పొట్లకాయకును శిలా విశేషము
భటానామశ్మరచితాం	చే రచియించిన యుద్ధభటుల డాలు మొదలైన
గరక్షిణ్యాం చ జాలికా॥(144)	వాటికిని ఇనుమునకును జలగకును సేలసేరేడు
గిరిసారె జలూ కాయాం	చెటుకును మగడు చచ్చిన దానికిని పు గ్రామ
నాదేయ్యాం విధవ స్త్రీయాం	సమూహమునకును పల్లెవానికిని పేరు
జాలిక పునరుద్దిష్టో	
గ్రామకూటే చ ధీవరె॥ (145)	
నీలికానీలినీ క్షుద్ర	**నీలికా** స్త్రీ ఇది నీలిచెటుకును క్షుద్రరోగ విశేషము
రోగ శేఫాలికాసు చ॥ (146)	కును నల్లపువ్వుల వావిలి చెటుకును ఈగకును
మక్షికాయాం	పేరు
కాళికా తు స్వర్ణదోష పరస్పుతో ।	**కాళికా** స్త్రీ ఇది బంగారములోని దోషమునకును
కాళికా యోగినీభేదే	కల్లుకును యోగినీ విశేషమునకును నలుపునకును
కార్ష్ణ్యగౌర్యాం ఘనావళౌ॥	పార్వతికిని మేఘపంక్తికిని ప్రతినెలకూ నిచ్చువడీ

క్రమదెయవస్తుమూల్యే	మొదలగు వానికిని కిన్నరస్త్రీకిని కరిమబ్బుకును
ధూసరీ నవమెఖయో ।	పొట్లతీగకును రోమరాజికిని జటామాంసకిని
పటోల శాఖారోమాళీ	కాకికిని నాగదంతి చెట్టుకును పేరు
మాంసీ కాకీషు కధ్యతె ॥ (148)	
తధావృశ్చిక పత్రెఽ ప	
మాలికా సరిదంతరె గ్రివె	**మాలికా** స్త్రీ ఇది నదీ విశేషముకును కంఠహార
యె పుష్పమాలాయాం	విశేషముకును పూదండకును పక్షివిశేషముకును
పక్షిమల్లేఽ ప మాలికా ॥ (149)	పేరు
బా(వా) లికా వాలుకాబాలా	**బాలికా వాలికా** స్త్రీ ఇది యిసుకకును కన్య కును
(పచ్ఛ్ఛే) పంజోలా కర్ణభూషణె ।	మీనవలంకి పటకును చెవి యాభరణ విశేష ముకును పేరు
తూలికా కధితా లేఖ్యే	**తూలికా** స్త్రీ ఇది కలముకును చిత్రవులు వ్రాయు
కూర్చి కాతూలశయ్యయో	కుంచకును దూదిపురుపుకును పేరు
చూళికా నాటకస్యాంగే	**చూళికా** స్త్రీ ఇది నాటకమందలి యొకభాగ విశేషముకును
కర్ణమూలే చ దంతినాం ।	ఎనుగ చెవియొక్క మొదటి భాగము కును పేరు
మల్లికా తృణశూల్యేఽ ప	**మల్లికా** స్త్రీ ఇది మల్లిచెటుకును మత్స్య విశేషము
మీనమృత్పాత్రభేదయో ॥	కును మండిగ(లేకమూకుడు) కును పు హంస
మల్లికో హంసభేదే ఽ ధ	విశేషముకును పేరు
ఝల్లికా ఝిల్లికేత్యుభే ।	**ఝల్లికా ఝిల్లికా** స్త్రీ ఇది నలుగు పెటిన
విలేపనమలే ఝిల్యా	ఎండికిని చిమ్మెటకును యెండయొక్క కాంతికిని
మాతపస్య రుచిస్మృతా ॥ (152)	పేరు
వాలుకా సికతాసు స్యా	**వాలుకా** స్త్రీ ఇది యిసుకకును న కూతురు
ద్వాలుకం త్వేలవాలుకె ।	బుడమ చెటుకును పేరు
నగ్నికా తు కుమార్యాంస్యా	**నగ్నికా** స్త్రీ ఇది పెండ్లికాని పది సంవత్సరముల
దధ క్షపణ వందినో ॥	లోపు వయసు కల పడుచుకును పేరు
నగ్నకో ధేనుకా ధేనౌ	**నగ్నక** పు ఇది క్షపణ మతసునకును స్తుతిపార
స్త్రీకరే(ణు)ణ్వో ప్రసూతయో	కునకును పేరు **ధేనుకా** స్త్రీ ఇది గోవుకును
	ప్రసవించిన స్త్రీకిని ఆటి యేనుగకును పేరు
రేణుకా ప వారేణౌ స్యా	**రేణుకా** స్త్రీ ఇది రేణుకమను గంధద్రవ్యము

జ్జమదగ్నిస్త్రియామపి॥ (154)	కును పరశురాముని తల్లికిని పేరు
జతుకా జినపత్రాయాం	**జతుకా** స్త్రీ ఇది చీకురు వాయిపురుగుకును న
జతుకం హింగులాక్షయో	ఇంగువకును లక్కకును పేరు
కూర్చికా సూచికాయాం చ	**కూర్చికా** స్త్రీ ఇదిసూదికిని చిత్తరువులు వ్రాయు
తూలికాయాం చ కుట్మలే	కుంచెకును మొగకును కుంచెకోలమొదలయిన
కవాటకీలకే క్షీరవికృతావపికూర్చికా	వాటికిని జున్నుకును పేరు
మాతృకాధా (తృ) త్రికామాత్రో	**మాతృకా** స్త్రీ ఇది పెంపుడు తల్లికిని న నాట్య
ర్మాతృకం కరణే స్వరే॥ (156)	విశేషముకును స్వరముకును పేరు
పతాకా వైజయంత్యాంచ	**పతాకా** స్త్రీ ఇది టెక్కెము (లేక జండా) కును
సౌభాగ్యేऽంక ధ్వజేऽ పిచ	సంధూరముకును గురుతు జండాకును పేరు
స్యాత్పుత్రికా పుత్తళికా	**పుత్రికా** స్త్రీ ఇది వజ్రదంతాదులచేత చేయబడిన
దువాత్రో ర్యావతూలకే॥ (157)	బొమ్మకును కుమార్తెకును లత్తుక దూదికిని పేరు
పుత్రక శ్శలభే ధూర్తే	**పుత్రక** పు ఇది మిడతకును మోసకానికిని
శైలవృక్షప్రభేదయో ।	పర్వత విశేషముకును వృక్షవిశేషముకును పేరు
ఉష్ట్రికా మృత్తికాభాండ	**ఉష్ట్రికా** స్త్రీ ఇది మటికుండలోని భేదముకును
భేదేऽపి కరభస్త్రియాం॥	ఆడ ఒంటెకును పేరు
డింబికా జలబింబే స్యా	**డింబికా** స్త్రీ ఇది నీటి దొండ చెటుకును దుండి
త్స్యోనాకే కాముకస్త్రియాం	గపు చెట్టుకును కులటకును పేరు
స్యమీకా నీలికాయాం చ	**స్యమీకా** స్త్రీ ఇది నీలిచెటుకును పుటుకును
స్యమీకో నాకు వృక్షయో ॥	వృక్షవిశేషముకును పేరు
దూషికా తూలికాయాంచ	**దూషికా** స్త్రీ ఇది రంగులు వేయుకుంచకును
దూషికా నేత్రయోర్మలే।	కండ్లపుసికిని పేరు
ఊర్మికా త్వంగుళయే స్యా	**ఊర్మికా** స్త్రీ ఇది వ్రేలియుంగరమునకును
ద్వస్త్రభంగ తరంగయో ॥	బటుకుచ్చెళ్ళకును అలకును పేడుకకును సంగీత
తథోత్కంఠో ద్భాహులక	ధ్వని విశేషముకును తుమ్మెద ఝుంకారముకును
భృంగస్యానేషు చోర్మికా।సూచ్యాం	పేరు
శలాకా మదనశాలికా	**శలాకా** స్త్రీ ఇది సూదికిని మ్రంగ చెటుకును
శల్యయోశ్శలే ॥ (161)	గసగకును ఎదు పందిముల్లుకును గొడుగు

ఛత్రపంజర కాష్ఠ్యం చ	మొదలయిన వాటి కామకును పేరు
శ(స) ల్లకీ పశు వృక్షయో ।	**శల్లకీ** స్త్రీ ఇది ఎదుపందికిని **సల్లకీ** అందుగు చెటుకును పేరు
నర్తకీ లాఽకాయాంచ	**నర్తకీ** స్త్రీ ఇది నాట్యస్త్రీకిని ఆడ యేనుగకును
కరిణ్యామంచ నర్తకీ ॥ (162)	పు కత్తివాయి మొదలయిన వాటిపైన నృత్యము
నర్తక కేలకె పోటగళ	చేయువానికిని కిక్కిస గడికిని నాట్యగానికిని
చారణయో ర్నటే।	(అనగా కుశీలవుడు) దుండిగపు చెటుకును పేరు
చుల్లకీ శింశుమారే చ	**చుల్లకీ** స్త్రీ ఇది ఎడకమొసలికిని పాత్రవిశేషము
కుండీ భేదే కులాంతరే॥ (163)	కును కులవిశేషముకును పేరు
చతుష్కీ మశక హర్మ్యాం	**చతుష్కీ** స్త్రీ ఇది కప్పుకొను వస్త్రవిశేషముకును
చ తుష్కీ యష్టికాంతరే।	నాలుగు పేటుల ముక్తాహారముకును పేరు
జాహకో ఘోంఘు మార్జాల	**జాహక** పు ఇది జంతువిశేషముకును ఎల్లికిని
ఖట్వా కారుండి కాసు చ॥	మంచముకును నీటి కోడికిని పేరు
★ అథ కాంతశ్చతుర్వర ★	
అళిమక ఏకే భేకే	**అళిమక** పు కోకిలకును కప్పకును ఇప్ప
మధూకే పద్మకేసరే।	చెటుకును పద్మకింజల్కముకును పేరు
భవేదళిపకో భృంగే	**అళిపక** పు ఇది తుమ్మెదకును కోకిలకును
కోకిలే రతవాండకే॥ (165)	విటునకును పేరు
స్మృత కురవక శ్శోణా	**కురవక** పు ఇది యెఱ్ఱ పెద గోరింటకును
మ్లాన ఝింటీ ప్రభెదయో ।	ములుగోరింటకును పేరు
భవేన్మరువక పుష్ప	**మరువక** పు ఇది పుష్పవిశేషముకును (అనగా
విశేషేమదనద్రుమే॥ (166)	మరువక పుష్పము) మ్రంగచెటుకును పేరు
బలాహాకో గిరౌమేఘే	**బలాహక** పు ఇదిబలాహకపర్వతముకును బలాహక
దైత్యనాగవిశేషయో ।	మను మేఘముకును బలాహకుడను రక్కసునకును దేవయోని సర్పవిశేషముకును పేరు
భ్రమరకో జలే భృంగే	**భ్రమరక** పు ఇది జలమునకును తుమ్మెదకును
గిరికే చూర్ణకుంతలే ॥ (167)	చిటెలుకకును ముంగురులకును పేరు
వరాటక స్త్వాలరజ్జౌ	**వరాటక** పు ఇదిమోకుత్రాటికిని తామరపూస

పద్మబీజే కపర్దకే।	ఘను గవ్వకును పేరు
శృంగాటకో భవేద్వారి	**శృంగాటక** పు ఇది జలచర విశేషముకును
కంటకే చ చతుష్పథే॥ (168)	నాలుగు త్రోవలు కలిసిన దారికిని పేరు
గోకంటకో గోక్షురకే	**గోకంటక** పు ఇది ఎనుగ పల్లేరు చెట్టుకును
స్థపుటే చ గవాం ఖురే।	నిమ్నోన్నతమయిన దానికిని గోవులడెక్కకును పేరు
ఖట పు ఇది మిగులలోతుగల బావికిని శ్లేష్మముకును ఆయుధ విశేషముకును రాళ్ళు మలిచెడి వులికిని పేరు

భట పామరభేదే చ
వీరే చ ప్ర(గమే)గుణే భట ॥(2)

భట పు ఇది తుచ్ఛునకును యుద్ధ భటునకును తిన్నని వానికిని పేరు

ఘట స్సమాధి భే దేభ

ఘట పు ఇది కుంభకమను సమాధికిని ఎనుగ

శిర కూటకుటేషు చ।	శిరముయొక్క అగ్రముకును కడవకును స్త్రీ
ఘటా ఘటన గోష్ఠి భ	కూర్చుటకును సభకును యుద్ధాదులయందు
ఘటనాను చ దృశ్యతే॥ (3)	అనేక యేనుగుల నొకచోట కూర్చుటకును పేరు
కుట కోటే ఘటే గేహే	**కుట** పు ఇది కోటకును కడవకును గృహము
శిలాకుట్టకవూరుషే।	కును రాళ్ళు మలచు వానికిని పేరు
స్యాత్కుటీ కుంభదాస్యాం చ	**కుటీ** స్త్రీ ఇది నిళ్ళు మోసెడి దానికిని మురయను
మురాయాం చిత్రగుచ్ఛకే॥ (4)	గ్రంథ్యద్రవ్యముకును పలురంగులు గల గుత్తికిని పేరు
పట ప్రయాలవృక్షే చ	**పట** పు ఇధి మొరళి చెటుకును మంచి వలువ
సుచేలే చ పురస్కృతౌ।	కును ముందుగా జేయుటకును పేరు
లట ప్రమాదవచన	**లట** పు ఇది పొరబాటు మాటకును దోషము
దోషయోరప్యదాహృత ॥ (5)	కును పేరు
వటో గోళే గుళే భక్ష్యే	**వట** పు ఇది ఉండకును బెల్లముకును భక్ష్య
వట స్సామ్యవరాటయో ।	విశేషముకును సామ్యముకును గవ్వకును శివ
(వట కపర్దే న్యగ్రోధే	జటాజూటముకును మఱ్ఱి చెట్టుకును ఈ స్త్రీ
శుల్బ(వర్తి) రక్తికయోర్వటీ॥ (6)	దారముకును గురి వెంద పూసకును పేరు
విటోఽద్రౌ లవణే షదే	**విట** పు ఇది పర్వతమునకును ఉప్పుకును
మూషకే ఖదిరేఽపి చ।	విటునకును ఎలుకకును చంద్రచెటుకును పేరు
స్ఫుటో వ్యక్తే ప్రఫుల్లే చ	**స్ఫుట** త్రి స్ఫుటమయిన దానికిని వికసించిన
వ్యాప్తే చ కలితేఽన్యవత్॥ (7)	దానికిని విస్తరించిన దానికిని కూడుకొన్న దానికిని పేరు
నిర్భిన్న కర్కటీ సస్యే	**స్ఫుటి** స్త్రీ ఇది కోయబడిన దోసపైరుకును
పాద స్ఫోటే స్ఫుటిర్మతా।	కాలి బొబ్బరోగముకును పేరు
కూటం యంత్రేఽనృతేరాశౌ	**కూట** న ఇది యంత్ర విశేషముకును అసత్యము
నిశ్చలే లోహముద్గరే॥ (8)	కును ధాన్యాదుల రాశికిని కదలమికిని ఇనుప
మాయాద్రిశృంగయోస్తుచ్ఛే	గుదియకును మాయకును పర్వత శృంగము
సీరావయవదంభయో ।	కును నీచమయిన దానికిని నాగంటి కఱ్ఱుకును
పురద్వారే చ శంసంతి	దంభముకును పటణ ద్వారముకును పేరు
లాటో దేశాంతరే శుకే॥ (9)	**లాట** పు ఇది లాటదేశముకును చిలుకకును పేరు

ఝాటో నికుంజే కాంతా రే వ్రణసంమార్జనే ఽ ఏ చ।	**ఝాట** పు ఇది పొదరింటికిని అడవికిని గాయములను తుడుచు కుంచకును పేరు
వాటో వృతౌ చ మార్గే చ వాటీ తు గృహనిష్కు టే॥ (10)	**వాట** పు ఇది కంచె కోటకును మారముకును ఈ స్త్రీ గృహూద్యానముకును పేరు
చటు శ్చాటౌ ఎచండే చ వ్రతినా మాసనాంతరే।	**చటు** పు ఇది ప్రియవాక్యముకును ఉదయముకును యోగాసన విశేషముకును పేరు
కటుస్సుగంధౌ తీక్ష్ణే స్యా దకార్యే మత్సరే ఽ ప్రియే ॥ (11) కటు ప్రియంగు కటుకా రాజికాస్వథ దూషణే। కటు ప్రోక్తం	**కటు** త్రి ఇదిమంచి వాసన గల దానికిని తీవ్రమయిన దానికిని దుష్కార్యముకును దీర్ఘ క్రోధముకును అయిషముకును స్త్రీ ప్రేంకణపు చెటుకును కటక రోహిణికిని నల్లావాలకును న దూషించుటకును పేరు
పటు స్తీక్ష్ణే నీరోగే చతురే ఽ న్యవత్ ఎటు ॥ (12) ఎటో లపత్రే ఽ ఏ ఛత్రా లవణయో ఎటు ।	**పటు** త్రి ఇది వాడియయినదానికిని ఆరోగ్యము కలదానికిని నేర్పరికిని పు చేతిపొట్లచెట్టుకును సదాప చెటుకును ఉప్పుకును పేరు
ఖేట కఫే గ్రామభేదే నిందితే చ సునందకే॥ (13)	**ఖేట** పు ఇది శ్లేష్మముకును పల్లె గ్రామముకును త్రి తుచ్ఛమయినదానికిని పు బలరాముని గదాయుధముకును పేరు
అట్టం భక్తే చ శుష్కే చ క్షౌమేత్యర్థే గృహాంతరే।	**అట్ట** న ఇది అన్నముకును త్రి ఎండినదానికిని పు పట్టుబట్టకును అతిశయముకును కోటమీది చావిడికిని పేరు
ఎట్ట ఎషణపాషణే వ్రణాదీనాం చ బంధనే ॥ (14) చతుష్పథే చ రాజాది శాసనాంతరపీఠయో ॥	**పట్ట** పు ఇది సన్నికంటి రాతికిని గాయములకు వేయు పటీకిని నాలుత్రోవల మొగకును దానపటామొదలైన వాటికిని పీఠముకును పేరు
ఎట్టీ లలాట భూషాయాం ఎట్టీ లాక్షాప్రసా(ధ) దనే॥ (15)	**పట్టీ** స్త్రీ ఇది నొసటియలంకారముకును పు నాత యెర్రలొదుగకును పేరు
క్రుష్టం చ రోదనే రావే	**క్రుష్ట** న ఇది ఎడ్చుటకును ధ్వనికిని పేరు

కష్టం గహనకృచ్ఛ్రయో ।	**కష్ట** న ఇది అడవికిని ోషముకును పేరు
ఇష్టమాశంసతే పూజ్య (16)	**ఇష్ట** త్రి ఇది చెప్పబడిన దానికిని పూజించదగిన
తమే ప్రయతమేఽన్యవత్ ।	దానికిని ఇషమయినదానికిని న యజ్ఞముల
ఇష్టం సంస్కారయోగే చ	యందు సంస్కరించుటకును యజ్ఞముకును
యాగే చ క్రతుకర్మణి ।	హోమాదికర్మకును పేరు
రిష్టం క్షేమాశుభాభావ	**రిష్ట** న ఇది క్షేమముకును అమంగళముకును
కృపాణేషు ప్రయుజ్యతే ॥ (17)	లేకపోవుటకును పెద కత్తికిని పేరు
క్లిష్టమవ్యక్తవాచి స్యా	**క్లిష్ట** న ఇది స్పషము కానిమాటకును త్రి
న్నిష్టం మ్లానేఽన్యవన్మతం ।	వాడిన దానికిని పేరు
దిష్టందైవే చ కాలేస్యా	**దిష్ట** న ఇది దైవముకును పు కాలముకును పేరు
ద్దిష్ట స్సృష్టంతు నిర్మతే ॥ (18)	**సృష్ట** త్రి ఇది సృజించబడిన దానికిని కూడుకొన్న
యుక్తనిశ్చితయో ప్రాజ్యే	దానికిని నిశ్చయింపబడిన దానికిని విస్తారమయి
	న దానికిని పేరు
హృష్టో హృషితవన్మత ।	**హృష్ట** త్రి ఇది హృషితశబముువలెనే గగుర్పాటు
రోమాంచితే ప్రహసతే	ను బొందిన వానికిని నవ్విన వానికిని సంతోష
జాతహర్షేచ విస్మితే ॥ (19)	మును బొందినవానికిని ఆశ్చర్యమును బొందిన
	వానికిని పేరు
వ్యుష్టం దినే ప్రభాతే చ	**వ్యుష్ట** న ఇది దివముకును ప్రాత కాలముకును
ఫలేపర్యుషితేఽ ప చ ।	ఫలముకును తొలిరోజు పదారముకును పేరు
త్వష్టా శిల్పిని దేవానాం	**త్వష్టా** పు ఇది దేవతల శిల్పికిని వడ్రంగికిని
తధా వర్ధకి సూర్యయో ॥ (20)	సూర్యునకును పేరు
ఇష్టి స్స్యాదభిలాషేఽ ప	**ఇష్టి** స్త్రీ ఇది ఇచ్ఛకును సంక్షేపముగాచేయబడిన
సంగ్రహ శ్లోకయాగయో ।	శ్లోకముకును యజ్ఞముకును పేరు
విష్టి కర్మకరే భద్రే	**విష్టి** త్రి ఇది పనిచేయువానికిని స్త్రీ భద్రవాక
ప్రేషణే వేతనేఽ ప చ ॥ (21)	రణముకును పంపుటకును కూలికిని పేరు
దిష్టి పరీమాణముదో	**దిష్టి** స్త్రీ ఇది కొలతకును సంతోషముకును పేరు
దృష్టిర్ధీ దర్శనాక్షిషు ।	**దృష్టి** స్త్రీ ఇది బుద్ధికిని చూపుకును నేత్రము
	కును పేరు

ర్‌ష్టి ఖడే సమృద్ధౌ చ	**రిష్టి** పు ఇది కత్తికిని స్త్రీ సంపదకును పేరు
కృష్టి స్స్యాత్కర్షణే బుధే ॥ (22)	**కృష్టి** స్త్రీ ఇది దున్నుటకును పు విద్వాంసునకును పేరు
సృష్టి స్స్వభావే నిర్మాణే	**సృష్టి** స్త్రీ ఇది స్వభావముకును నిర్మించుటకును పేరు
పుష్టి ర్వృద్ధౌ చ పోషణే।	**పుష్టి** స్త్రీ ఇది వృద్ధిబొందుటకును పోషించుటకును పేరు
యష్టిర్హారలతా శస్త్ర భేదయోర్ధ్వజదండకే॥ (23) భా(ండ్యాం) ర్గ్యం చ మధుయష్ట్యాం చ	**యష్టి** స్త్రీ ఇది హారములయొక్క పేటకును ఆయుధ విశేషముకును జండా కర్రకును గంటు బారంగికిని యష్టమధుకముకును పేరు
ముష్టి ర్బద్ధకరే ఎలే	**ముష్టి** స్త్రీ ఇది ఎడికిలిని **4** తులముల పరిమాణముకును పేరు
వ్యుష్టిరుక్తా సమృద్ధౌ స్యా న్నియమాదిఫలేऽపి చ॥ (24)	**వ్యుష్టి** స్త్రీ ఇది సమృదికిని తపస్సు వ్రతములు మొదలయిన వాటి ఫలముకును పేరు
భృష్టిస్స్యాద్భర్జనే శూన్య వాటికాయాం చ కథ్యతే	**భృష్టి** స్త్రీ వేచుటకును శూన్యప్రదేశముకును పేరు
గృష్టి స్సకృత్ప్రసూతాగో వరాహాక్రాంతయోరపి॥ (25)	**గృష్టి** స్త్రీ ఇది తొలిచూలు యీనిన గోవుకును వృక్షవిశేషముకును పేరు
ఘృష్టి స్స్యా ద్ఘర్షణే విష్ణు క్రాంతాస్పర్ధాకిరిష్వపి।	**ఘృష్టి** స్త్రీ ఇది ఒరియుటకును విష్ణుక్రాంత వృక్షముకును వైరముకును పందికిని పేరు
జటా లగ్నకచే మూలే శ్లక్ష్మమాంసికయో ర్జటీ॥ (26)	**జటా** స్త్రీ ఇది జడకట్టిన వెంట్రుకలకును వేరుకును ఈ స్త్రీ జువ్విచెటుకును జటామాంసికిని పేరు
సటాజటా కేసరయో	**సటా** స్త్రీ ఇది జటకును సింహము మెడమీది వెంట్రుకలకును పేరు
స్ఫటా తు ఫణదంభయో ।	**స టా** స్త్రీ ఇది పడగకును డాంబికముకును పేరు
ఘోంటా స్యాద్బదరే పూగే	**ఘూంటా** స్త్రీ ఇదిరేగుచెటుకును పోకచెటుకును పేరు

ధటీ ఖండే చ వాసన ॥	**ధటీ** స్త్రీ ఇది బట్టతునక పేరు
పరీక్షార్థతులాయాం చ	
ధటస్స్యాదిభి రిష్యతే।	**ధట** పు ఇది త్రాసు (లేక తక్కెడ) పేరు
పటి పటవిశేషే స్యా	**పటి** స్త్రీ ఇది దుప్పటికిని క్రాలుగచ్చ చెట్టుకును
ద్వాగు(శా)జౌకుంభికాద్రుమే ॥ (28)	టేకు చెట్టుకును పేరు
స్యాత్కోటి రశ్రా చాపాగ్రే	**కోటి** స్త్రీ ఇది ఆయుధధారకును వింటికొన
సంఖ్యాభేద ప్రకర్షయో ।	కును కోటిసంఖ్యను ఉత్కర్షముకును పేరు
స్యాత్త్రుటిస్సంశయే లేశే	**త్రుటి** స్త్రీ ఇది సందేహముకును అల్పపరిమాణ
సూక్ష్మేలాకాలమానయో	ముకును సన్నయేలకులకును త్రుటికాలము
	కును పేరు
త్రోటి స్స్యాత్కట్ఫలే చం	**త్రోటి** స్త్రీ ఇది టేకు చెట్టుకును పక్షిముటికిని
చ్వ్యాం ఖగమీనవిశేషయో ।	పక్షివిశేషముకును మీన విశేషముకును పేరు
ఖాటి కిణే శవరథే	**ఖాటి** స్త్రీ ఇది గాయపు కాయకును కటుకకును
ఖాటి రేకగ్రహేऽ ఏ చ॥ (30)	బాలులకు సోకు గ్రహవిశేష ముకును పేరు
నటీహట్టవిలాసిన్యాం	**నటీ** స్త్రీ ఇది నఖమనెడు గంధద్రవ్యము కును
శోణకే నర్తకే నట ।	దుండిగపు చెట్టుకును నాట్యగాని కిని పేరు
★ అథటాంత త్రివర్ణ ★	
లవట స్స్యా (ద్బి) ట్టిలే గర్తే	**అవట** పు ఇది దున్నని భూమికిని గోతి కిని
కూపే కుహకజీవిని॥ (31)	నూతికిని మోసము చేసి జీవించు వానికిని పేరు
వికట స్సుందరే ప్రోక్తో	**వికట** త్రి సుందరమైన దానికిని విస్తారమైన
విశాల వికరాళయో ।	దానికిని మిక్కిలి భయంకరమైన దానికిని పేరు
కరటో గజగండే స్యా	**కరట** పు ఇది ఎనుగగండసలముకును కుసుంభ
త్కుసుంభే నింద్యజీవిని॥ (32)	వృక్షముకును నిందింపదగిన జీవనముగల వాని
ఏకాదశాహశ్రాద్ధేచ దుర్దు	కిని పదకొండవరోజు శ్రాదముకును నాస్తికున
రూటే చ వాయసే।	కును కాకికిని వాద్యవిశేషముకును పేరు
కరటో వాద్యభేదే ఏ	
నిర్ఘ టో నిర్దయే స్మృత ॥	**నిర్ఘట** త్రి ఇది దయలేని వానికిని పరా పవాద
పరాప వాదసంరక్తే	యందాసక్తి గల వానికిని ప్రయోజనములేని దాని

నిర్ఘటో ఽప్రయోజనే।	కిని పేరు
చిపటః ఖాద్యభేదేఽపి	**చిపట** పు ఇది అటుగులుకును త్రి విస్తరింప
చిపటో విస్తృతేఽన్యవత్॥(34)	చేయబడిన దానికిని పేరు
జకుటో (మలయే) యమలే	**జకుట** పు ఇది కవల బిడలకును వంగ పువ్వు
ఖ్యాతో వార్తాకకుసుమే శుని।	కును కుక్కకును పేరు
నిష్కుటస్తు గృహోద్యానే	**నిష్కుట** పు ఇది ఇంటి సమీపమందుండెడి పూల
కేదారక కవాటయోః॥	తోటకును పంటభూమికిని తలుపుకును పేరు
హార్ముటః కచ్ఛపే సూర్యే	**హర్ముట** పు ఇది తాబేటికిని సూర్యునకును పేరు
వ్యుత్కటః స్త్రీప్రమత్తయోః।	**ఉత్కట** త్రి ఇది వాడియయిన దానికిని మదించిన
	దానికిని పేరు
చర్పటః స్ఫారవిపుల	**చర్పట** పు చాచిన వ్రేళ్ళుగల హస్తముకును
చపేటే పర్పటేఽపి చ॥(36)	అప్పడముకును పేరు
పర్పటః పిష్టవికృతౌ	**పర్పట** పు ఇది అప్పడముకును పర్పాటకమును
పర్పటో భేషజాంతరే।	ఓషధికిని పేరు
పిచ్చటో నేత్రరోగే స్యా	**పిచ్చట** పు ఇది నేత్రరోగ విశేషముకును న తగ
త్పిచ్చటం త్రపుసీసయోః॥	రముకును నసముకును పేరు
త్ర్యంకటం శిక్యభేదేఽపి	**త్ర్యంకట** న ఇది ఉటెకును వృక్షవిశేషముకును
ధౌతాంజన్యామపి స్మృతం।	పేరు
కర్దటః కరహాటే స్యా	**కర్దట** పు ఇది తామరదుంపకును బురదకును
త్పంక పంకార యోరపి॥(38)	పాచితీగకును పేరు
కృపీటముదరే నీరే	**కృపీట** న ఇది బొజ్జకును జలముకును పేరు
కార్పటో జతుకాయినోః।	**కార్పట** పు ఇది లక్కకును పనిబూనిన వానికిని
	పేరు
కుక్కుటస్తామ్రచూడే స్యా	**కుక్కుట** పు ఇది కోడికిని బెళగువ్వకును అగ్నిక
త్కుక్కుభేఽగ్నికణేఽపి చ॥	ణముకును కిరాత పుత్రునకును శూద్రపుత్రున
నిషాదశూద్రయోః పుత్రే	కును న వాద్యతాళముయొక్క మధ్యకాలము
తాళమధ్యే తు కుక్కుటం।	కును ఈ స్త్రీ అబదపు చర్యకును పేరు
కుక్కుట్యనృత చర్యాయా	

ముచ్చటాదంభచర్యయో	**ఉచ్చటా** స్త్రీ ఇది కపటముకును చేష్టకును పేరు
కేశట శ్శోణకే విష్ణౌ	**కేశట** పు ఇది దుండిగపుచెట్టుకును విష్ణువుకును పేరు
వ (ర్యు) ర్గటో ంతర్గళే గళే।	**అర్గట** పు ఇది కంఠములోని భాగముకును కంఠముకును పేరు
కర్కటు కరణే స్త్రీణాం రాశిభేదకుళీరయో ॥ (41) శాల్మలీ ఫలవాల క్యో కర్కటీ కర్కటు ఖగే।	**కర్కట** పు ఇది స్త్రీలరతిబంధ విశేషముకును కర్కటకరాశికిని పీతకును బూరుగకాయకును ఈ స్త్రీ నక్క దోస చెట్టుకును పు రాబులుగుకును పేరు
కీకట స్తురగే నిస్వే దేశభేదే మితం పచే ॥ (42)	**కీకట** పు ఇది గుఱ్ఱముకును దరిద్రునకు ను కీకట దేశముకును లోభికిని పేరు
మోచాట కృష్ణజీరే స్యా ద్రంభాస్థి మలయోద్భవే।	**మోచాట** పు ఇది నల్లజీలకర్రకును అరటి దూటకును మంచి గంధముకును పేరు
చక్రాటో విషవైద్యేఽ ధూర్తదీనారయోర ఏ॥ (43)	**చక్రాట** పు ఇది పాములవానికిని వంచకునకు ను ముప్పది రెండు గురిగింజల యెత్తు బంగారు నాణెముకును పేరు
వర్ణాటో గాయనే చిత్ర కారే స్త్రీకృతజీవిని।	**వరాట** పు ఇది గానము చేయువానికిని చిత్తరువులు వ్రాయువానికిని ఆడదాని వలన జీవనము చేయువానికిని పేరు
భావాటో భావకే సాధు ని వేశే కాముకేఽపి చ॥ (44)	**భావాట** పు ఇది అభిప్రాయముకును సాధువుల యింటికిని విటునకును పేరు
శైలాటో దేవలే సింహా శ్శుక్లకాచ కిరాతయో ।	**శైలాట** పు ఇది పూజారికిని సింహముకును తెల్లగాజుకును బోయవానికిని పేరు
ద్రోహాట కథితో గాధా ప్రభేదే మృగలుబ్ధకే॥ (45) బైడాలవృత్తికే చాఽ	**ద్రోహాట** పు ఇది కథా విశేషముకును మృగములను వేటాడు వానికిని కపటపు తపస్సుచేయు వానికిని పేరు
ధారాట శ్చాతకాశ్వయో ।	**ధారాట** పు ఇది చాతకపక్షికిని అశ్వముకును పేరు
మోరటస్తు భవేదిక్షు మూలాంకోటప్రభేదయో ॥(46)	**మోరట** పు ఇది చెరుకు వేరుకును ఊడుగ చెట్టుకును స్త్రీ యీనియేడు రాత్రులయిన ఎమ్మట

స్వరాత్రాత్పరే క్షీరే
మూర్వికాయాంతు మోరటా।

ఎతికిన ఆవుపాల కును చాగచెటుకును పేరు

వేకట స్స్యాద్వైకటికే
తథా సంజాతయౌవనే॥ (47)

వేకట పు ఇది రత్నములు సానపటువానికిని యౌవనవంతునకును పేరు

వేరటో మిశ్రితే నీచే
వేరటం బదరీఫలే।

వేరట త్రి ఇది కలపబడిన దానికిని తుచ్ఛమైన దానికిని న రేగుపండుకును పేరు

త్రికూటం సంధులవణే
త్రికూటశ్చ సువేలకే॥ (48)

త్రికూట న ఇది సముద్రపు ఉప్పుకును పు సువేల పర్వతముకును పేరు

భాకూట కథ్యతే మీన
భేదే శైలాంతరే౽పి చ।

భాకూట పు ఇది మత్స్య విశేషముకును పర్వత విశేషముకును పేరు

లరిష్ట ఫేనిలే నింబే
లశునే కాకకంకయో ॥ (49)
అరిష్టం సూతికాగారే
తక్రే చిహ్నే శుభే౽శుభే।

అరిష్ట పు ఇది కుంకుడు చెటుకును వేప చెట్టుకును వెల్లుల్లికిని కాకికిని రాబులుగుకును న పురిటింటికిని మజ్జిగకును మరణచిహ్నకును శుభముకును అశుభముకును పేరు

సంస్పృష్టం సంగతే విద్యా
ద్విశుద్ధే వ(మ) సనాదినా॥

సంస్పృష్ట త్రి ఇది కూడుకొన్న దానికిని వస్త్రాదుల చేత పరిశుదమైన దానికిని పేరు

అవటు కథితో ఘాటా
కూపగర్తేషు సూరిభి।

అవటు ఇది ముచ్చిలగుంటకును నూతికిని గోతికిని పేరు

పరీష్టి పరిచర్యాయాం
ప్రాకామ్యే౽పి గవేషణే॥ (51)

పరీష్టి స్త్రీ ఇది పరిచారముకును శివుని యష్టైశ్వర్యములలో నొకదానికిని వెతకుటకును పేరు

వరటాహంసయోషాయాం
గంధోళ్యాం వరటాపి చ।

వరటా స్త్రీ ఇది ఆడుహంసకును కందిరీగకును పేరు

త్రిపుటా మల్లికాయాం చ
సూక్ష్మేలా త్రిపుతోరపి॥ (52)
సతీనకే చ తీరే చ
త్రిపుట సముదాహృత।

త్రిపుటా స్త్రీ ఇది వరాకాలపు మల్లికిని సన్నయేల కులకును తెల్లతెగడకును పు లంకలనెడు ధాన్యముకును ఒడుకును పేరు

వర్వటీ వ్రీహిభేదే స్యా
ద్వర్వటీ పణ్యయోషితి॥ (53)

వర్వటీ స్త్రీ ఇది ధాన్యవిశేషముకును వెలయాలికిని పేరు

ఎర్కటీ నూతనఫలే
పూగాదే ప్లక్షపాదపే।
పర్కటీ స్త్రీ ఇది పోకచెట్టు మొదలయిన వాటి పుచ్చెకును జువ్వి చెట్టుకును పేరు

మర్కటీ వానరీ శూక
శింబ్యో స్స్యాత్క రజాంతరే॥(54)
మర్కటీ స్త్రీ ఇది ఆడుకోతికిని దూల గొండి చెట్టుకును తీగక్రానుగచెట్టుకును పు సాలెపురుగుకును కోతికిని స్త్రీలరతి బంధ విశేషముకును పేరు

మర్కటస్యూర్ణనాభేపు
కపౌ స్త్రీకరణేపు చ।

కురటీ దారుపుత్ర్యాయం చ
కురంటో ఝిటికాంతరే॥
కురటీ స్త్రీ ఇది కొయ్యబొమ్మకును పు పుచ్చ పువ్వుల ములుగోరింటకును పేరు

చిరంటీ తు సువాసిన్యాం
స్యాద్ద్వితీయ వయస్త్రియాం।
చిరంటీ స్త్రీ ఇది ముత్తైదువకును యౌవన స్త్రీకిని పేరు

★ అథటాంత శ్చతుర్వర ★

శృతీకట ప్రాంచలో హే
ప్రాయశ్చిత్తభుజంగయో ॥
శృతీకట పు ఇది పాతలోహముకును పాపని వృత్తి కొరకుచేయు ప్రాయశ్చిత్తముకును సర్పముకును పేరు

ఉచ్చింగటో మీనభేదే
తథా కోపనపూరుష।
ఉచ్చిగంట పు ఇది తృణగండమను చేపకును కోపస్వభావము గలవానికిని పేరు

కుటంనటస్తు శోణాకే
కైవర్తీముస్తకేపు చ॥ (57)
కుటంనట పు ఇది దుండిగపు చెట్టుకును తుంగ ముస్తకును పేరు

ఖ (ంజ) డ్గారీటస్తుఫల
కాంధారావ్రతచారిణో ॥
ఖడారీట పు ఇది డాలుకును అంధారా వ్రతము చేత సంచరించువానికిని పేరు

కుండకీటస్తు చార్వాక
వచనాభిజ్ఞపూరుషే॥ (58)
జారజబ్రాహ్మణీ పుత్ర
దాసీకాముకయోరపి।
కుండకీట పు ఇది చార్వాకవాక్యములను గుర్తెరిగిన వానికిని బ్రాహ్మణ స్త్రీయందు జారత్వము వలన పుటిన వానికిని దాసిని సంగమించువానికిని పేరు

నారకీటో శ్మ (కూ) కీటే
స్యాత్స్వదత్తాశావిహంతరి॥
నాదకీట పు ఇది క్రిమి విశేషముకును ఆశపెట్టి భంగించు వానికిని పేరు

కార్య (పు) కూటస్తు కృపణో
న్మత్తానవర్థ కరేష్వపి।
కార్యకూట పు ఇది లోభికిని ఎచ్చివానికిని ఘాతకునకును పేరు

కామకూటస్తు వేశ్యాయా
ప్రియవిభ్రమయోర్మత ।

కామకూట పు ఇది వేశ్యావిటునకును దాని విలాసములకును పేరు

చక్రవాట క్రియారోహే
పర్యంతే చ శిఖాతరౌ ।

చక్రవాట పు ఇది పనిబూనిన వానికిని సమీపముకును దీపపుకుందెకును పేరు

వర్కరాట కటాక్షే స్యా
త్తరుణాదిత్యరోచిష ॥ (61)
స్త్రీణాం పయోధరోత్సంగ
కాంత దత్తనఖేఽపి చ ।

వర్కరాట పు ఇది క్రేగంటి ప్రసారముకును లేత యెండకును స్త్రీకుచాగ్రమందు ప్రియునిచేతచేయబడిన నఖక్షతముకును పేరు

కరహాటోఽబ్జకందే స్యా
త్పుష్పవృక్షప్రభేదయో ॥

కరహాట పు ఇది తామరదుంపకును పుష్పవిశేషముకును మంగ చెటుకును పేరు

పరపుష్ట పరభృతే
పరపుష్టా ఽఽపణ్యస్త్రియాం ।

పరపుష్ట పు ఇది కోకిలకును వెలయాలికిని పేరు

ప్రతికృష్టం మతం గుహ్యే
ద్విరావృత్యా చ కర్షితే ॥

ప్రతికృష్ట త్రి ఇది మర్మాంగముకును రెండుసార్లు దున్నిన భూమికిని పేరు

ప్రతిసృష్ట ప్రేషితే స్యా
త్ప్రత్యాఖ్యాతే చ వాచ్యవత్ ।

ప్రతిసృష్ట త్రి ఇది పంపబడిన దానికిని నిరసించబడిన దానికిని పేరు

శిపివిష్టస్తు ఖలతౌ
శివే దుశ్చర్మణి స్మృత ॥ (64)

శిపివిష్ట పు ఇది బటుతల వానికిని శివునకును కుషరోగికిని పేరు

చతుష్షష్టి ర్బహ్వృచే
చతుష్షష్టిక ళాస్వపి ।

చతుష్షష్టి స్త్రీ ఇది ఋగ్వేదముకును అరువది నాలుగు విద్యలకును పేరు

స్యాద్గాఢముష్టి కృపణే
కృపాణాదిషు చేష్యతే ॥ (65)

గాఢముష్టి పు ఇది లోభివానికిని గంద్ర గొడలి ఖడము మొదలయిన వాటికిని పేరు

అథ స్యాద్దశనోచ్ఛిష్టో
నిశ్వాసాధర చుంబయో ।

దశనోచ్ఛిష్ట పు ఇది నిటూర్పుగాలికిని అధరోష చుంబనముకును పేరు

★ అథ రాంతవర ★

కర స్స్వరబుచాంభేదే
స్యాత్తదధ్యేతృ వేదినో ॥

కర పు ఇది స్వరవిశేషముకును కర ఋక్కుల కును ఆ ఋక్కులనధ్యయనము జేసినవానికిని కరశాఖీయునకును కర మునికిని పేరు

మునావప వారో వారి	**హర** పు ఇది తూటికూరకును బలాత్కారము
పర్ణ్యాం స్యాత్ప్రసభేऽపి చ॥ (1)	కును పేరు
శరో మధ్యస్థపురుషే	**శర** పు ఇది వివాదాదులయందు మధ్యస్థమైన
శరో ధుత్తూరధూర్తయో ।	వానికిని ఉమ్మెత్త చెటుకును శృంగారనాయక
శరో లసే చ మూరే చ	విశేషముకును మందునకును మూరునకును పేరు
కుంరోऽకర్మణ్యమూర్ఖయో ॥	**కుంర** పు ఇది కార్యములయందు మందునకును
	మూరునకును పేరు
పారస్స్యాత్పరనే విద్ధ	**పార** పు ఇది పరించుటకును స్త్రీ పాటు చెటు
పర్ణ్యాం పారావ వర్యతే।	కును పేరు
కంరో గళే సంనిధానే	**కంర** పు ఇది మెడకును సమీపముకును ధ్వని
ద్వనౌ మదన పాదపే॥(3)	కిని ఉమ్మెత్త చెటుకును పేరు
వంర స్స్యాదకృతో ద్వాహే	**వంర** పు ఇది పెండ్లిలేనివానికిని పొటి వానికిని
ఖర్వేకుంతాయుధేऽప చ।	బల్లెముకును పేరు
వృష్ణం చరమమాత్రే	**పృష్ఠ** న ఇది పశ్చాద్భాగసామాన్యము కును
స్యాద్దేహస్యావయవాంతరే॥(4)	శరీరముయొక్క వెనుక ప్రక్కకును పేరు
కోష్ఠ కుసూలే చాత్మీయే	**కోష్ఠ** పు ఇది పౌణక (లేక గాదె) కును త్రి తన
కుక్షే రంతర్గృహస్య చ।	సంబంధమైన దానికిని పు ఉదరము యొక్క మధ్య
	భాగముకును గృహ మధ్యకును పేరు
కుష్ఠో రోగే సుగంధే చ	**కుష్ఠ** పు ఇది కుషరోగముకును సుగంధి పాల
	చెటుకును పేరు
గోష్ఠం గోస్థానకేऽప చ॥	**గోష్ఠ** న ఇది పశువుల దొడికిని ఈ స్త్రీ ఓలగము
గోష్ఠీ నభాయాం నంలాపే	కును ప్రీతిచేతనయిన పరస్పర సంభాషణము
	నకును దుర్వినీతునకును పేరు
దుష్ఠు స్స్యాద్దుర్బలేऽథమే।	**దుష్ఠు** త్రి బలహీనునకును దుర్వినీతునకును పేరు
ప్రష్ఠ శ్శ్రేష్ఠాగ్రయోరుక్త	**ప్రష్ఠ** త్రి ఇది శ్రేష్ఠమైన దానికిని ముందుగానైన
ప్రష్ఠా చండాలికౌషధౌ॥ (6)	దానికిని స్త్రీ ఓషథ విశేషముకును పేరు
జ్యేష్ఠ శ్శ్రేష్ఠేऽతివృద్ధే చ	**జ్యేష్ఠ** త్రి ఇది శ్రేష్ఠమయిన దానికిని మిగుల
జ్యేష్ఠ మాసాంతరేऽప చ।	వయసు కలదానికిని పు జ్యేష మాసముకును

గృహగోధక్ష యో జ్యేష్ఠా శ్రేష్ఠో వైశ్రవణే వరే ॥	స్త్రీ బల్లికిని జ్యేష్ఠానక్షత్రమునకును పేరు **శ్రేష్ఠ** పు ఇది కుబేరునకును త్రి శ్రేష్ఠమైన దానికిని పేరు
కాష్ఠా దారువారిద్రాయాం కాలమాన ప్రకర్షయో । స్యాద్దిశి స్థానమాత్రే చ కాష్ఠమాఖ్యాతమింధనే॥(8)	**కాష్ఠా** స్త్రీ ఇది మానిపసపునకును 18 నిముషముల కాలముకును దిక్కుకును ప్రదేశముకును న కటెపుల్లకును పేరు
నిష్ఠా నిష్పత్తి నా శాంత యాచ్నా నిర్వహణేషు చ।	**నిష్ఠా** స్త్రీ ఇది కార్యందికిని నాశనముకును అవసానముకును యాచనకును నిర్వాహించుటకును పేరు
షష్ఠీ షణ్ణాం చ పూరణ్యాం కాత్యాయన్యా మపీష్యతే॥	**షష్ఠీ** త్రి షట్సంఖ్యను పూరించుదానికిని (అనగా నారవదియనుట) పార్వతికిని పేరు
★ అథరాంత త్రివర ★	
కమర కచ్ఛపే భాండ భేదే చ కమరం మతం।	**కమర** పు ఇది తాబేటికిని న యోగులు బిచ్చమెత్తు పాత్రకును పేరు
జరర కర్కశే పాండౌ జరట కరిన్యేన్యవత్ ॥ (10)	**జరర** త్రి కరుకయిన దానికిని తెల్లువర్ణము గల దానికిని కరినమయిన దానికిని పేరు
నర్మర శ్చూచుకే షదే	**నర్మర** పు ఇది చనుమొనకును విటునకును పేరు
వైకుంర కృష్ణశక్రయో ।	**వైకుంర** పు ఇది కృష్ణునకును ఇంద్రునకును పేరు
శ్రీకంర ఖండపరశౌ శ్రీకంర కురుజాంగలే ॥ (11)	**శ్రీకంర** పు ఇది శివునకును కురుదేశపు మరుభూమికిని పేరు
వరిష్ఠ స్స్యాదురుతరే ప్రవరే తిత్తిరావపి। వరిష్ఠం మరిచే తామ్రే	**వరిష్ఠ** త్రి ఇది మిక్కిలి విస్తారమయిన దానికిని మిగుల శ్రేష్ఠమైన దానికిని తిత్తిరిపక్షికిని న మిర్యాలకును రాగికిని పేరు
సాధిష్ఠా తిదృఢార్యయో ॥	**సాధిష్ఠ** పు ఇది మిగుల దృఢమైన దాని కిని మిగుల పూజ్యునకును పేరు
లంబష్ఠో దేశభేదే ఎ విప్రాద్వైశ్యాయు తే ఎ చ।	**అంబష్ఠ** పు ఇది దేశవిశేషముకును బ్రాహ్మణుని వలనవైశ్య స్త్రీయందు పుటినవానికిని స్త్రీ పులిచింత

అంబష్ఠా చామ్లలోణ్యాంస్యా త్పారాయూధికయోరపి॥(13)	కును పాటచెటుకును అడవిమొల్ల చెటుకును పేరు
కనిష్ఠోఽల్పేఽను జేయూని కనిష్ఠా దుర్బలాంగుళౌ।	**కనిష్ఠ** త్రి ఇది స్వల్పమైన దానికిని వెనుకపుట్టిన దానికిని ఎన్నువయసు దానికిని స్త్రీ చిటికెన వ్రేలికిని పేరు
లఘిష్ఠోఽత్యల్పకే భేలే	**లఘిష్ఠ** త్రి ఇది మిగుల చుల్కనయైన దానికిని పు తెప్పకును పేరు
పృపష్ఠ కాల వామయో॥	**అపష్ఠు** పు ఇది కాలముకును త్రి ఎడమపైపు దానికిని పేరు
ప్రకోష్ఠో విస్తృతకరే భూప కక్షాంతరేఽపి చ। కూర్పరాదధరే చాఽ ప్రతిష్ఠాస్థానమాత్రకే॥(15)	**ప్రకోష్ఠ** పు చాచిన హస్తముకును రాజ గృహ మందలి తొట్టి కటుకును మణిబంధము మొదలు హస్తము క్రింది భాగముకును పేరు
గౌరవే యాగనిష్పత్తి చతు రక్షరపద్యయో।	**ప్రతిష్ఠా** స్త్రీ ఇది ప్రదేశముకును గౌరవముకును యాగసిద్ధికిని నాలుగు వరముల ఛందస్సుగల పద్యముకును పేరు
మకుష్ఠో వ్రీహిభేదే స్యా న్మకుష్ఠో మంధరేఽన్యవత్॥	**మకుష్ఠ** పు ఇది అడవి పెసలకును త్రి మెల్లగా నడచు వానికిని పేరు

★ **అథ రాంత శ్చతుర్వర్ణ** ★

దంతశర స్స్యాజ్జం బీరే కపిత్థే కర్మరంగకే। నాగరంగే ఎ చాంగేర్యాం స్మృతా దందశరా బుధై॥(17)	**దంతశర** పు ఇది నిమ్మచెటుకును వెలగ చెటుకును ఫలవృక్షవిశేషముకున నారింజచెటుకును స్త్రీ పులి చింత చెటుకును పేరు
సూత్రకంఠో ద్విజే ప్రోక్త ఖంజరీటకపోతయో।	**సూత్రకంఠ** పు ఇది బ్రాహ్మణునకును కాటుగ ఎటుకును పావురముకును పేరు
హారికంఠ పరభృతే హారాన్వితగళేఽ ఎ చ॥(18)	**హారికంఠ** పు ఇది కోకిలకును హారము లు గల మెడకును పేరు
కాలకంఠస్తు దాత్యూహే కలవింకే చ ఖంజనే।	**కాలకంఠ** పు ఇది కూకురు గిడంగి **నీలకంఠ** ఎటుకును ఊరపచుగకును కాటుగ

నతా పాంగే హరే పీత
సారకే నీలకంఠవత్॥ (19)
కలకంఠ కలధ్వానే
హంసే పారావతే ఎకే।
(ప్రాతి) దేవకాష్ఠం తు సరళ
దెవదారు మహీరుహో ॥
కాలపృష్ఠం భవేత్కర్ణ
చాపే కోదండమాత్రకే।
కాల పృష్ఠస్తు సారంగ
విశేషే కం కపక్షిణి ॥ (21)

ఎటుకును నెమలికిని శివునకును మలయ పర్వత మున బుట్టిన పీతచందన ముకును పేరు
కలకంఠ పు ఇది అవ్యక్తమధుర ధ్వనికిని హంస కును పావురముకును కోకిలకు ను పేరు
దేవకాష్ఠ న ఇది సరళదేవదారు వృక్షము కును దేవదారు వృక్షముకును పేరు
కాలపృష్ఠ న ఇది కర్ణుని ధనస్సుకును ధను సామాన్యముకును పు జింకలలోనిభేదముకును రాబందు పక్షికిని పేరు

★ అథ డాంతవరః ★

గుడ స్స్యాద్గోళకే హస్తి
సన్నాహే క్షువికారయో ।
గుడా స్నుహీ గుళికయో
ర్గడో మీనాంతరాయయో ॥

గుడ పు ఇది వర్తులాకారముకును ఏనుగకు వేయు కవచాదులకును బెల్లముకును స్త్రీ చెముడు చెటుకును ఉండకును పేరు
గడ పు ఇది మత్స్యవిశేషమ్యుక్షను విఘ్నముకును పేరు

జడో మూర్ఖే హిమగ్రస్తే
శూకశింబ్యాం జడా మతా।
గడు పృష్ఠగుడే కుబ్జే
షడ పేయాంతరే భిది॥
వ్యాడో హింస్రపశౌ సర్పే

జడ పు ఇది మూఢునకును చలిచేత కొరడు బారినవానికిని స్త్రీ దూలగొండిచెట్టుకును పేరు
గడు పు ఇది వీపుకంతికిని గూనుకును పేరు
షడ పు ఇది పానీయ విశేషముకును భేదముకును పేరు **వ్యాడ** పు ఇది ఘాతుక మృగముకును పాము కును పేరు

తాడస్తాడన ఘోషయో ।
ముష్టిమేయతృణాదౌ చ
తాడీ తాళదళద్రుమే॥ (3)
నీడం స్థానే కులాయే చ
సకారపూర్వకస్త్వంతికే।

తాడ పు ఇది కొట్టుటకును శబముకు ను ఎడి కెడు గడి మొదలయినవాటికిని ఈ స్త్రీ తాడిచెట్టు కును పేరు
నీడ ఇది ప్రదేశముకును పక్షిగూటికిని సకారము పూర్వమందుగల నీడశబము సమీపము నకును పేరు

క్రోడ స్సూకర పాతంగ్యో
క్రోడం క్రోడా చ వక్షసీ॥

క్రోడ పు ఇది పందికిని శనిగ్రహము కును స్న బాహు మధ్యముకును పేరు

చోడ కూర్పాసకే దేశభే
దే ప్రావరణాంతరే।

చోడ పు ఇది రవికకును చోళదేశము కును ఉత్తరీయ వస్త్రముకును పేరు

క్ష్వేడ కర్ణా మయే ధ్వానే
గరళే కుటిలేఽపి చ ॥ (5)
లోహితార్క ఫలే క్ష్వేడం
ఘోషపుష్పే దురాసదే।
యోధానాం సింహనాదేతు
క్ష్వేడాస్యాద్వంశశల్యకే ॥ (6)

క్ష్వేడ పు ఇది కర్ణరోగ విశేషముకును ధ్వనికిని కాలకూటవిషముకును త్రి వక్రమయినదానికిని న యెఱ్ఱజిల్లేడు కాయకును ఆవడపుష్పముకును త్రి పొందశక్యముగానిదానికిని స్త్రీ భటులసింహనాదముకును వెదురు గణిగకును పేరు

అండం ఖగాది కోశే స్యా
న్ముష్కే వీర్యేఽపిచ క్వచిత్।

అండ న ఇది పక్ష్యాదుల గ్రుడ్డుకును వృషణముకును రేతస్సుకును పేరు

స్యాత్ఖండ శ్శకలే చేక్షు
వికార మణిదోషయో ॥ (7)

ఖండ పు తునకకును ఖండచక్కెరకును రత్నదోషముకును పేరు

గండ కపోలే పిటకే
యోగభేదే చ గండకే।
గండ ప్రవీరే చిహ్నేస్యా
దశ్వభూషణబుద్బుదే॥ (8)

గండ పు ఇది గండస్థలముకును కురుపుబొబ్బకును గండనామయోగముకును వీరునకును గురుతుకును అశ్వాభరణ విశేషముకును నీటిబుగకును పేరు

చండో దైత్యాంతరే తీవ్రే
చండో దాసే యమస్య చ।
ధనహారీ శంఖపుష్ప్యో
శ్చండా చండ్యతి కోపనే॥ (9)

చండ పు ఇది చండాసురునకును త్రి తీవ్రమయిన దానికిని పు చండుడను యమదూతకును స్త్రీ నల్లకచోరముకును శంఖమాలినీవృక్షముకును త్రి మిగులకోపముగలదానికిని పేరు

చండీ కాత్యాయనీ హింస్రా
కోపనస్త్రీషు సమ్మతా।

చండీ స్త్రీ ఇది పార్వతికిని హింసించు స్వభావము గల దానికిని కోపముగల స్త్రీకిని పేరు

షండం పద్మాది సంఘాతే
షండ స్స్యాద్గోపతావపి॥ (10)
షండ క్లీబే వంశసరే
భార్గవే వంధ్యపూరుషే।

షండ న ఇది కమలములు మొదలయిన వాటి సమూహముకును పు ఆబోతుకును నపుంసకునకును అంతఃపురము కాచుకొజావానికిని శుక్రాచార్యునకును వ్యర్థమైనరేతస్సుగలవానికిని పేరు

కుండం దేవజలాధారే
ఎరరేఽథ కమండలౌ॥(11)
కుండీ కుండ స్మృతో జారా
త్పతివత్న్యుతే ఎ చ।

కుండ న ఇదిస్వరమందలితటాకముకును పాత్రకును ఈ త్రీ కమండలముకును పు భర్తజీవించి యుండగా జారుని వలన పుటిన వానికిని పేరు

దండో యమే మానభేదే
లగుడే దమసైన్యయో ॥(12)
వ్యూహభేదే ప్రకాండేఽశ్వే
కోణ మంథానయోరపి।
లభిమానే గ్రహే దండ
శ్చండాంశో పారిపార్శ్వకే॥

దండ పు ఇది యమధర్మరాజుకును తక్కెడ దండికిని దుడుకును దండోపాయముకును సేనకును దండవ్యూహముకును చెటుయొక్క కొమ్మల క్రిందిభాగముకును గుర్రముకును వాయించుకర్రకును కవ్వముకును అభిమానముకును గ్రహవిశేషముకును సూర్యునిప్రక్కనుండు విఘ్నదేవతకును పేరు

(గా) గోండ పామరజా తౌ చ
వృద్ధనాభౌ చ వాచ్యవత్।

గోండ పు ఇది పామరజాతి విశేషముకును త్రి పెద బొడుగల వానికిని పేరు

ఎండం సాంద్రే బలె బో లే
గృహాంం శేజీవనా యసో ॥(14)
ఎండో దేహే జపాపుష్పే
నివాపే స్వ్లకేఽప చ।
ఎండే స్యాత్తగరే లాబు
ఖర్జూరీ భేదయోరపి॥(15)

ఎండ న ఇదిదటువకును బలముకును బాలింత బోలుకును గృహమందలి యొక భాగముకును జీవనాధారముకును ఇనుముకును పు శరీరముకును మంకెన పువ్వుకును పార్వణ ఎండముకును అందుగబంకకును ఈ త్రీ గ్రంధితగరముకును అనుగచెటుకును ఖరూరవృక్షముకును పేరు

పండ ష్షండే ధియాం ఎండా
పాండు కుంతీపతౌ సతే।

పండ పు ఇది నపుంసకునకును త్రీ బుద్ధికిని పేరు **పాండు** పు ఇది పాండురాజుకును త్రి తెలుపు వర్ణముగల దానికిని పేరు

మండం మస్తుని శాకే చ
మండ స్స్యాత్సార ఎచ్చయో ॥(16)
ఎరండే భూషణే చాధ
మండా ధాత్ర్యా ముదీరితా।

మండ న ఇదిపెరుగు మీగడకును కూరకును పు చేవకును జిగటకును ఆముదపుచెటుకును అలంకారముకును త్రీ భూమికిని పేరు

ముండో దైత్యాంతరే రాహౌ
మూర్ధముండితయోరపి॥(17)

ముండ పు ఇది ముండాసురునకును రాహునకును శిరస్సుకును బోడితలవానికిని పేరు

శౌండో మత్తేఽపి విఖ్యాత
శౌండీ ఎప్పలి చవ్యయో ।

శౌండ త్రి ఇదిసురాదులచేతమదించినవానికిని ఈ స్త్రీ ఎప్పలిచెటుకును చవ్యమను గ్రంధద్రవ్యముకును పేరు

కాండం నాళే తరుస్కంధే
బాణేఽవసర నీరయో ॥
కుత్సితే రహాస స్తంబే
కాండం గర్వేఽశ్వవర్గయో ।

కాండ న ఇదికాడకును చెటుమానుకును బాణముకును సమయముకును జలముకును కౌటిల్యముకును రహస్యముకును స్తంభముకును గర్వముకును గుఱ్ఱముకును సమూహముకును పేరు

భాండం భూషణమాత్రేఽపి
భాడం మూలవణిగ్ధనే॥ (19)
నదీపాత్రే తురంగాణాం
భూషణే భాజనేఽపి చ।

భాండ న ఇది అలంకార సామాన్యము కును వర్తకమందలి పెటుబడి సొమ్ముకు ను నదియొక్క గట్లనడిమి భాగముకును అశ్వభూషణముకును కుండకును పేరు

ఇడా వాచి గవిక్షోణ్యా
మిడా చ బుధయోషితి॥

ఇడా స్త్రీ ఇది మాటకును గోవుకును భూమికిని బుధుని భార్యకును పేరు

క్రీడా కేళిప్రకారే స్యా
త్ఖేలా వజ్ఞానయోరపి।

క్రీడా స్త్రీ ఇది స్త్రీపురుషుల వన విహారాదు లకును కందుకాది క్రీడకును పరిహాసముకును పేరు

చూడా శిఖాయాం వలభౌ
చూడా బాహువిభూషణే॥

చూడా స్త్రీ ఇది మగవాని శిరోమధ్యస్థమైన జుటుకును ముంజూరుకును దండ కడియముకును పేరు

పీడా కృపా శిరోమాలా
వమర్ద సరళద్రుమః।

పీడా స్త్రీ ఇది దయకును శిరస్సున చుటిన పూలదండకును పీడపెటుటకును సరళదేవదారు వృక్షముకును పేరు

నాడీ నాళే శిరా గండదూర్వయో
స్స్యా ద్వ్రణాం తరే।నాడీ షట్ క్షణ
కాలేఽపి చర్యాయాం కుహకస్య చ।

నాడీ స్త్రీ ఇదిగొటముకును బోలునరముకును గరికెలోని భేదముకును గాయముకును ఆరు క్షణముల కాలముకును కుత్సితునిచేష్టకును పేరు

రండా మూషకపర్ణ్యాం చ
రండా విధవయోషితి॥

రండా స్త్రీ ఇది ఎలుక చెవిచెటుకును మగడు చచ్చిన దానికిని పేరు

వండాఽపి పాంసులాయాం
స్యాద్వండో హస్తాదివజి తే।

వండా స్త్రీ ఇది రంకులాడికిని పు చేతులు మొదలగు నవయములు లేని వానికిని పేరు

శుండాఽపి జలహాస్తిన్యాం

శుండా స్త్రీ ఇది నీటియేనుగకును కల్లుకును

మదిరా కరివాస్త్రయో ॥
నళిన్యాం వారయోషాయాం
శుండస్తు మదనిర్ఝరే।

ఏనుగతుండముకును తామర లతకును వేశ్య కును పు మదప్రవాహముకును పేరు

★ అథ డాంత త్రివర ★

గారుడం స్యాన్మరక తే
విషశాస్త్రేపి గారుడం॥

గారుడ న ఇది మరకతమణికిని విషమును దింపవేయు మంత్రశాస్త్రముకును పేరు

ద్రావిడ స్స్యాజ్జనపదే వే
(ధ) దముఖ్యక శంఖయో॥

ద్రావిడ పు ఇది ద్రావిడదేశముకును కచ్చోరము కును శఖముకును పేరు

ప్రచండో దుర్వహే శ్వేత
కరవీరే ప్రతాపని॥

ప్రచండ త్రి అసాధ్యమైన దానికిని పు తెల్ల గన్నేరుకును త్రి ప్రతాపముగల వానికిని పేరు

ఎచండ ముదరే విద్యా
త్పశో రవయవే ౬ ఎ చ।

ఎచండ న ఇది కడుపునకును పశువుల యవ యవముకును పేరు

తరండో బడిశీసూత్ర
బద్దవ స్తుని భేలకే॥

తరండ పు ఇది గేలపు త్రాటికి కటిన బెండు కర్రమొదలయిన వాటికిని తెప్పకును పేరు

వరండో౬ప్యంతరావేద్యాం
సందోహ ముఖరోగయో ।

వరండ పు ఇది పేడియొక్క మధ్యభాగ ముకును సమూహముకును ముఖరోగ విశేషముకును పేరు

పూత్యండో గంధకీటే౬ప
తధా గంధమృగే౬ప చ॥

పూత్యండ పు ఇది పక్షివిశేషముకును జవ్వాది ఎల్లికిని పేరు

మార్తండ స్తపనే క్రోడే

మార్తాండ పు ఇదిసూర్యునకును పందికిని పేరు

శిఖండో బర్హ చూడయో ।

శిఖండ పు ఇది నెమలి పురికిని జుటుకును పేరు

ప్రకాండో విటపే శస్తే
మూలస్కంధాంతరేతరో ॥

ప్రకాండ పు ఇదికొమ్మకును త్రి శ్రేష్ఠమైనదానికిని చెటుయొక్క కొమ్మల క్రింది భాగము కును పేరు

కోదండో భ్రూలతాయాం
స్యాద్దేశ భదే చ కార్ముకే।

కోదండ పు ఇది కనుబొమ్మకును కోదండ దేశముకును న ధనస్సుకును పేరు

సరండ స్సరటే ధూర్తే
సరండో భూషణాంతరే॥ (30)

సరండ పు ఇదితొండకును ధూర్తునకును భూషణ విశేషణముకును పేరు

మారుండో ండో భుజంగానాం
మార్గే గోమయమండలే।

మారుండ పు ఇది పాము గ్రుడుకును త్రోవకును గోమయముచేత నలికిన భూమికిని పేరు

కరండో మధుకోశే ఎ
కారండేఖు దలాడకే ॥ (31)

కరండ పు ఇది తేనెపట్టుకును ఖడము కును కన్నెలేడుఎటుకును తనంతట పుటిన నువ్వు చెటు కును పేరు

కూష్మాండో గణభేదేస్యా
ద్భ్రూణే కర్కారుకేప్యవ చ।

కూష్మాండ పు ఇది ఈ పేరుగల దేవతా గణముకును గర్భముకును గుమ్మడి చెటు కును పేరు

భేరుండా దేవతా భేదే
పక్షి భేదే చ భీషణే ॥ (32)

భేరుండా స్త్రీ ఇది దేవతావిశేషముకును పు భేరుండ పక్షికిని త్రి భయంకరమైనదానికిని పేరు

వారుండ స్సేకపాత్రేస్యా
న్మలే దృక్కర్ణయోరపి।
ఫణిస్త్రి రాజే వారుండీ
ద్వారపండ్యాముదీరితా॥ (33)

వారుండ పు ఇది ఓడలోని నీళ్ళు చిమ్ము డు పాత్రకును కంటి పుసికిని గులిమికిని శేషున కును ఈ స్త్రీ గడపకు పేరు

తిత్తిడో భూరుహే కాల
దాసే దైత్యాంతరేప్యవ చ।

తిత్తిడ పు ఇది చింతచెటుకును యమదూత కును రాక్షసవిశేషముకును పేరు

తింతిడ స్తింతిడీ తు స్యా
చ్చించా వృక్షామ్లయోరపి॥

తింతిడ పు ఇవి చింతచెటుకును **తింతిడీ** స్త్రీ చింత పండుకును పేర్లు

వరండా శారికా వర్తి
ఖడ ధేనుష్ఖు వర్తతే।

వరండా స్త్రీ ఇది గోరింకకును వత్తిడికిని కత్తికిని గోవుకును పేరు

వితండా వాద భేదే స్యా
త్కర్చ్చీశాకే శిలాహ్వయే॥
వితండా కరవీర్యాం చ

వితండా స్త్రీ ఇది తనపక్షమునుసమరించు కొనక పరపక్షమును దూషించుటకును శాక విశేషము కును శిలాజిత్తు సను గన్నే రుచెటుకును పేరు

నిర్గుండీ సింధువారకే।
నీలశేఫాలికాయాం చ
కరహాటేప్యవ కుత్రచిత్॥ (36)

నిర్గుండీ స్త్రీ ఇది వావిలిచెటుకును నల్లపువ్వుల వావిలిచెటుకును తామర దుంపకు ను పేరు

★ అథ డాంతశ్చతుర్వర ★

భవేద్వాత(ఖు)ధుడోవాత్యా
వామయో ర్వాతశోణితే।
ఎచ్ఛిలస్ఫోటికాయాంచ

వాతధుడ స్త్రీ ఇది వాయు సంఘము కును స్త్రీకిని రోగవిశేషముకును జిడువస్తువుల బుడగ కును పేరు

దేవతాడస్తు ఘోషకే॥ (37)

దేవతాడ పు ఇది ఆవడచెటుకును రాహు

సైంహికేయగ్రహే చాపి	గ్రహముకును అగ్నికిని పేరు
దేవతాడో హుతాశనే।	
చక్రవాడో ద్రిభేద్యే స్యా	**చక్రవాడ** పు ఇది లోకాలోకపర్వతముకును
చ్చక్రవాడం తు మండలే	న వర్తులాకారముకును పేరు
జలరుండో జలావర్తే	**జలరుండ** పు ఇది నీటిసుడికిని నీటి తుంపర
ఽయోరెణౌ భుజంగమే	కును సర్పముకును పేరు
ఽపోగండస్తు శిశుకే	**అపోగండ** త్రి ఇది ఎల్లవానికిని హెచ్చు తగులైన
వికలాంగ్యేతిభీరుకే॥ (39)	యవయవములుగల వానికిని మిగుల భయ
	స్వభావము గలవానికిని పేరు

★ అథఢాంతవర ★

దృఢ స్థూలే భృశే శక్తే	**దృఢ** త్రి ఇది లావైనదానికిని విస్తారమైన దానికిని
ప్రగాఢేఽపి దృఢో మత।	బలమైనదానికిని మిక్కిలియను టకును పేరు
బాఢం దృఢే ప్రతిజ్ఞాయాం	**బాఢ** న ఇది మిక్కిలియనుటకును అంగీకార
	ముకును పేరు (అవ్యయమని కొందరు)
మూఢస్తన్ద్రిత బాలయో॥	**మూఢ** పు ఇది అవివేకికిని బాలునకును పేరు
గూఢం రహసి గుహ్యే చ	**గూఢ** న ఇది రహస్యముకును మర్మాంగము
సంవృతే పునరన్యవత్।	కును త్రి దాగియున్న దాని కిని పేరు
వ్యూఢ స్సంహతవిన్యస్త	**వ్యూఢ** త్రి ఇది దటనైనదానికిని రచనాదులచేత
పృథులేషు చ భేద్యవత్॥ (2)	నుంచబడినసేనకును విస్తారమైన దానికిని పేరు
షండో వర్షవరేక్లీబే	**షండ** పు ఇది కొజావానికిని నపుంసకునకును
గోపతౌ వంధ్యపూరుషే।	ఆబోతుకును వ్యర్థమైనరేతస్సుగలవానికిని పేరు
వోఢా స్యాద్భారితే సూతే	**వోఢా** పు ఇది భారమును వహించినవానికిని
	సారథికిని పేరు
సోఢామర్షణశక్తయో॥ (3)	**సోఢా** త్రి ఇది ఓరిమిగలవానికిని సమర్థమైన
	వానికిని పేరు
రాఢాసూక్ష్మే చ శోభాయాం	**రాఢా** స్త్రీ ఇదిసూక్ష్మముకును కాంతికిని పేరు
దాఢా దంష్ట్రాభిలాషయో।	**దాఢా** స్త్రీ ఇది కోరకును కోరికకునకు పేరు
మాఢి పత్రాదిభం(గా)గేస్యా	**మాఢి** స్త్రీ ఇది మకరికాపత్రాదులకును దీనత్వ

న్మఢి ర్దైన్య ప్రకాశనే॥	మును ప్రకాశింపజేయుటకును పేరు

★ అథడాంత త్రివర్ణ ★

ఆషాఢో వ్రతినాం దండే మాసే మలయపర్వతే।	**ఆషాఢ** పు ఇది బ్రహ్మచారులు ధరించు పలాశ దండముకును ఆషాఢమాసముకును మలయ పర్వతముకును పేరు
వారూఢా శ్శంబలేఽపి స్యా ద్వస్త్రాంచలకపాటయో॥ (5) పంజరే పావకే చాథ	**వారూఢ** పు ఇది దారి బత్యముకును పైటి చంగుకును తలుపుకును శుకాదుల పంజరముకును అగ్నికిని పేరు
ప్రరూఢో జరఠే న్మృత। బద్ధమూలే	**ప్రరూఢ** పు ఇది ఉదరముకును త్రి దృఢముగా నాటుకొన్నదానికిని పేరు
విరూఢస్తు సంజాతేఽకురి త్యేన్యవత్॥ (6)	**విరూఢ** త్రి పుటిన దానికిని అపుడు మొలచిన దానికిని పేరు
సమూఢ పుంజితే భుగ్నే సద్యోజాతేఽనుపప్లుతే।	**సమూఢ** త్రి ఇది రాశిగా చేయబడిన దానికిని విరిగిన దానికిని అపుడు పుటినదానికిని ఉపద్రవ శూన్యమైనదానికిని పేరు
ఉదూఢ ఊఢే స్థూలే స్యా	**ఉదూఢ** త్రి ఇది వివాహమైనదానికిని లావైన దానికిని పేరు
దుపోఢో నికటోఢయో॥ (7)	**ఉపోఢ** త్రి ఇది సమీపమైనదానికిని వివాహమైనదానికిని పేరు
నిగూఢో గర్హితే గుప్తే	**నిగూఢ** త్రి ఇది నింద్యమైనదానికిని దాచబడిన దానికిని పేరు
ప్రమీఢో మూత్రితే ఘనే।	**ప్రమీఢ** త్రి ఇది అతిమూత్రరోగికిని అధికమైన దానికిని పేరు
సంరూఢోఽంకురితే ప్రౌఢే	**సంరూఢ** త్రి ఇది అంకురించినదానికిని గంభీరమైనదానికిన పేరు
ప్రగాఢో దృఢకృచ్ఛ్రయో॥	**ప్రగాఢ** త్రి ఇది దృఢమైనదానికిని కష్టముకును పేరు
ఆధ్యూఢా కృత సాపత్న్యాం నార్యా మధ్యూఢ ఈశ్వరే।	**అధ్యూఢా** స్త్రీ ఇది పెద భార్యకును పు ప్రభువుకును పేరు

అద్యారూఢం సమూరూఢే	**అధ్యారూఢ** త్రి ఇది అధిష్ఠించినదానికిని విస్తార
ऽత్యధికే చాప భేద్యవత్ ॥ (9)	మైనదానికిని పేరు
★ అథ ణాంత వర ★	
కణోऽతి సూక్ష్మే ధాన్యాంశే	**కణ** పు ఇది మిక్కిలి సూక్ష్మమైనదానికిని నూక
కృష్ణా జీరకయో కణా।	కును స్త్రీ ఎప్పళ్ళకును జీలకఱ్ఱకు ను పేరు
పణో వరాకమానే స్యా	**పణ** పు ఇది గవ్వప్రమాణముకును వెలకును
న్మూల్యే కార్షపణేగ్లహే॥	గురిగింజల యెత్తు రాగిముద్రకును పందెముకును
క్రయ్యశాకాదికే ద్యూతే	కొనదగిన శాకాదులకును జూదముకును వ్యవహార
వ్యవహారే భృతౌ ధనే।	ముకును జీతముకును ధనమునకును పేరు
	గణ పు ఇది సమూహముకును శివాను చరు
గణ స్సమూహే ప్రమథే	లయ్యి ప్రమథ గణములకును సంఖ్యావిశేషముకు
సంఖ్యా సైన్యప్రభేదయో ॥	ను సైన్యవిశేషముకును
ఘ్రాణం ఘ్రాతే చ నాసాయాం	**ఘ్రాణ** త్రి ఇది వాసన చూడబడినదానికిని న
	ముక్కుకును పేరు
కాణ కాకై కచక్షుషో ।	**కాణ** పు ఇది కాకికిని ఒక కన్నుగలవానికిని పేరు
బాణస్స్యాత్కేవలే కాండే	**బాణ** పు ఇది ఒక్కటైనదానికిని బాణముకును
కాండావయవ దైత్యయో ॥	అలుగుకును బాణాసురునకును స్త్రీ నల్లపువ్వు
బాణా ఝింట్యాం మతాధీరై	లపెద గోరింటకును పేరు
శ్శణో మాషచతుష్టయే।	**శణ** పు ఇది నాలుగు మాషముల యెత్తు పరిమాణ
కషణే కరపత్రే చ	ముకును ఒరుపుడు రాతికిని రంపముకును ఈ
శాణేప్రావరణాంతరే॥ (4)	స్త్రీ వస్త్రవిశేషముకును పేరు
త్రాణాతు త్రాయమాణాయాం	**త్రాణా** స్త్రీ ఇది కలుక్రానుగ చెటుకును త్రి
రక్షితే రక్షణేऽపిచ।	రక్షించబడినదానికిని న రక్షించుటకును పేరు
ప్రాణో హృన్మారుతే బోలే	**ప్రాణ** పు ఇది ప్రాణవాయువకును బాలింత
కావ్యజీవేऽనిలే బలే॥	బోలుకును కావ్యప్రాణముకును వాయువకు
వాచ్యవత్పూరితే ప్రాణం	ను బలముకును త్రి పూరించబడిన దానికిని
ప్రాణాశ్చాసుషుకీర్తితా ।	బ పంచప్రాణములకును పేరు
ద్రుణంచాపే చ ఖడ్గేచ	**ద్రుణ** న ఇది ధనుస్సుకును కత్తికిని పు తేలు

ద్రుణో వృశ్చికభృంగయో ॥(6)
ద్రుయీ కచ్ఛపికాయాం చ
జలద్రోణ్యాముదాహృత ।
ద్రోణ కృపీపతౌ కృష్ణ
కాకే వృశ్చిక ఆఢకే ॥ (7)
ఆఢకానాం చ తుష్కేఽపి
ద్రోణే స్యాన్నీవృదంతరే।
ద్రోణీకాష్ఠాంబువాహిన్యాం
గవాం ఖాంభువి స్మృతా ॥
మోణశ్శుష్కఫలే నక్ర
మక్షికా వాకరండయో ।
కోణో వాద్యప్రభేదే స్యా
త్కోణోఽశ్రౌలగుడేఽర్కజే ॥ (9)
వీణాదివాదనోపాయేఽ
ప్యేకదేశే గృహస్యచ ।
శోణ స్స్యోనాక నదయో
శ్శోణ కోకనదచ్ఛవౌ ॥ (10)
లోహితాశ్వే కృశానౌ చ
భ్రూణ స్త్రీగర్భ
డింభయో ।
తీక్ష్ణం సాముద్రలవణే
విషలోహాగ్ని ముష్కకే ॥ (11)
తీక్ష్ణ (సారే) క్షారే చ తిగ్మాత్మ
త్యాగినో ర్వాచ్యవద్భవేత్ ।
కర్ణ పృధాజ్యేష్ఠసుతే
సువర్ణాళౌ శ్రుతావపి ॥ (12)
జర్ణశ్చంద్రే చ వృక్షే చ
వర్ణ కాంచన యజ్ఞయో

కును తుమ్మెదకును ఈ స్త్రీ క్షుద్రరోగ విశేషముకును నూతియొద్ద నీళ్ళు పోవుటకు కటిన గాడికిని పేరు

ద్రోణ పు ఇది ద్రోణాచార్యునకును బొంత కాకికిని తేలుకును తూముపరిమాణముకును నాలుగు తూముల పరిమాణముకును ఈ స్త్రీ దేశవిశేషముకును దోనెకును గోవులుమేతమేయు భూమికిని పేరు

మోణ పు ఇది ఎండు కాయకును నీటి పటు యీగకును పాముల పెటెకును పేరు

కోణ పు ఇది వాద్యవిశేషముకును ఆయుధధారకును దుడుకును శనిగ్రహముకును వీణాదులను వాయించు కొడుపుమొదలైనవాటికిని యింటి మూలకును పేరు

శోణ పు ఇదిచుండిగపుచెటుకును శోణనదముకును యెఱ్రకలువ వర్ణము వంటి వరమునకును యెరుపు వరముకగల గుఱ్ఱముకును అగ్నికిని పేరు

భ్రూణ పు ఇది స్త్రీలు దాల్చు గర్భముకును బాలునకును పేరు

తీక్ష్ణ న ఇది సముద్రపు వుప్పుకును విషముకును ఇనుముకును పు అగ్నికిని ముక్కపు చెటుకును యవక్షారముకును త్రి తీవ్రమైన దానికిని జీవమును విడుచువానికిని పేరు

కర్ణ పు ఇది కరునకును సువరాళివృక్షముకును చెవికిని పేరు

జర్ణ పు ఇది చంద్రునకును వృక్షముకును పేరు

వర్ణ పు ఇది బంగారుకును యజ్ఞముకును

వర్ణోద్విజాదౌ శుక్లాదౌ	బ్రాహ్మణాది వరములకును శ్వేతాదివరము
స్తుతౌ రూపయశో౽క్షరే ॥(13)	లకును స్తుతికిని ఆకారముకును కీర్తికిని కకారా
విలేపనే కుదాయాం చ	ద్యక్షరములకును పూతకును పు ఎనుగ వీపున
వర్ణ స్స్యాద్గుణ (శోభ)	వేయు చిత్ర కంబళికిని గుణముకును భేదము
భేదయో ।	కును పేరు
వర్ణం స్యాత్కుంకుమే పత్రే	**పర్ణ** పు ఇది మోదుగచెటుకును న ఆకుకును పేరు
శీర్ణం తను విశీర్ణయో ॥	**శీర్ణ** త్రి ఇది సూక్ష్మమైనదానికిని శిథిలమైని దానికిని పేరు
పూర్ణ శ్శక్తే సమగ్రేచ	**పూర్ణ** త్రి ఇది సమరమయినదానికిని అంతయు
పూరితే చాప వాచ్యవత్।	ననుటకును జలాదులచేత నింపబడిన కలశకును పేరు
చూర్ణ క్షోదేక్షారభేదే	**చూర్ణ** పు ఇది గుండకును సున్నముకును న
చూర్ణాని వాసయుక్తిషు॥	పరిమళించు గంధపుపొడిమొదలైన వాటికిని పేరు
కీర్ణం ఛన్నే పరిక్షిప్తే	**కీర్ణ** త్రి ఇది కప్పబడినదానికిని చిమ్మబడిన
హింసితే చాప వాచ్యవత్।	దానికిని హింసింపబడిన దానికిని పేరు
జీర్ణం పక్వే పురాణే చ	**జీర్ణ** త్రి ఇది పండినదానికిని పురాతనమైనదాని కిని పేరు
దీర్ణం దారిత భీతయో ॥	**దీర్ణ** త్రి ఇది ఛేదింపబడినదానికిని భయమును పొందిన దానికిని పేరు
ఉష్ణ స్స్యాదాతపే	**ఉష్ణ** పు ఇది ఎండకును గ్రీష్మఋతువుకును
గ్రీష్మదక్షే	త్రి నేర్పరికిని పేరు
కృష్ణస్తు కేశవే।వ్యాసే	**కృష్ణ** పు ఇది కృష్ణునకును వ్యాసమునికిని
౽ర్జునే కోకిలే చ కృష్ణం	అరునునకును కోకిలకును న మిరియాలకును
మరిచ లోహయో ॥ (17)	ఇనుముకును స్త్రీ ద్రౌపదికిని నీలిచెటుకును
కృష్ణా తు ద్రౌపదీ నీలీహార	ద్రాక్షలతకును త్రి నల్లనిదానికిని పేరు
హూ రాసు కథ్యతే।	
వాచ్యవన్మేచకే కృష్ణం	
జిష్ణు శ్శక్రే ధనంజయే॥	**జిష్ణు** పు ఇది ఇంద్రునకును అరునునకును
జిత్వరే చాథ	త్రి జయశీలునకును పేరు

విష్ణు స్స్యాత్పృష్ణే ర్కే-	**విష్ణు** పు ఇది విష్ణువుకును ద్వాదశాదిత్యులలో
వసుదైవతే।	నొకనికిని ధనిష్ఠానక్షత్రముకు ను పేరు
గేష్ణు ర్నటే గాయనే చ	**గేష్ణు** పు ఇది నటువవానికిని గానము చేయు
	వానికిని పేరు
దేష్ణు ర్దాతరి దుర్దమే॥	**దేష్ణు** పు దాతకును త్రి పొందశక్యముగానిదాని
	కిని పేరు
వృష్ణిస్తు యాదవే మేషే	**వృష్ణి** పు ఇది యాదవునకును పొటేలుకును
వృష్ణి పాషండ చండయో ।	త్రి పాషండమతసునకును తీవ్రమైనదానికిని పేరు
పార్ష్ణి పాశ్చాత్యభాగేస్యా	**పార్ష్ణి** పు ఇదివెనుకభాగముకును చీలమండకు
త్పాదమూలోన్మద	క్రిందిభాగముకును (మడిమె) స్త్రీ ఎచ్చిపడిన స్త్రీ
స్త్రియో ॥(20)సేనాపృష్ణే	కిని సైన్యముయొక్క వెనుకభాగముకును కుంతీ
చ కుం (భ్యాం) త్యాంచ	దేవికిని పేరు
తృష్ణాలిప్సా ఎపాసయో ।	**తృష్ణా** స్త్రీ ఇది ఆశకును దప్పికకును పేరు
ఊర్ణా మేషాదిలోమ్నిస్యా	**ఊరా** స్త్రీ ఇది మేకబోచ్చుకును కనుబొమల
దంతరావర్తకే భ్రువో ॥	నడుమనుండు సుడికిని పేరు
మణిరోళే మేవానాగ్రే	**మణి** ఇది ఉండకును శిశ్నాగ్రముకును రత్న
రత్నే చాజాగళస్తనే।	జాతికిని మేక మెడక్రింది స్తనముకును పేరు
లణి రాణివదషా గ్ర	**అణి (ఆణి)** ఇవి బండిచక్రము కొననుండు
కీలేస్యాదస సీమయో ॥ (22)	చీలకును ఖడదారకును పొలిమేరకును పేర్లు
కుణి స్తున్నకవృక్షే చ	**కుణి** పు ఇది నందివృక్షముకును త్రి ఈచపోయి
కుణిస్స్యాత్కుకరేన్యవత్।	న చేతులు గలవానికిని పేరు
ఝూణి క్రముకభేదేవ	**ఝూణి** స్త్రీ ఇది పోకచెటుకును కరినుచకును
దుష్టదైవశ్రుతావవ॥ (23)	పేరు
శ్రేణి పంక్తౌ సేకపాత్రే	**శ్రేణి** ఇది వృక్షాదుల వరుసకును ఓడలోని
శ్రేణి స్స్యాత్కారుసంహతౌ।	నీళ్ళుతోడెడిపాత్రకును వడ్రంగి చాకలి మంగలి
	మొదలగు శిల్పులయొక్క సజాతీయసమూహము
	కును పేరు
వాణి స్స్యాద్వ్యూతి భ రత్యో	**వాణి** స్త్రీ ఇది నేతకును సరస్వతికిని పు వెల

ర్వాణి ర్మ్యాల్యే ఎలావాకే ॥ (24) కును మేఘముకును పేరు

వేణీ కచస్య బంధేస్యా
న్నదీనాం మేళకేఽ చ।
దేవతాడేచ

వేణీ స్త్రీ ఇది సర్పాకారముగా వల్లినజడకును నదీప్రవాహముల యొక్క సమ్మేళనమునకును దేవతాడ చెట్టుకును పేరు

తూణీతు నీల్యాం
తూణీనిఘం గకే॥ (25)

తూణీ పు ఇది నీలిచెటుకును స్త్రీ అమ్ములపొది కిని పేరు

ఘృణా జుగుప్సాకృపయో
ఫాణి ర్గుడ కరంభయో ।

ఘృణా స్త్రీ ఇది నిందకును దయకును పేరు

ఫాణి స్త్రీ ఇది బెల్లముకును పెరుగుతో కలిఎన పేపుడు ఎండికిని పేరు

శ్రాణా యవాగ్వ్యాం
పక్వేతు శ్రాణాం।

శ్రాణా స్త్రీ ఇది గంజికిని త్రి పచనము చేయబడిన దానికిని పేరు

స్థూణా యసస్మృతా
ప్రతిమాయాం గృహస్తంబే

స్థూణా స్త్రీ ఇది లోహపుబొమ్మకును ఇంటి స్తంభముకును పేరు

వీణా వల్లకి విద్యుతో ।
వేణు ర్నృపాంతరే వంశే
స్థాణు కీలే స్థిరే హరే ॥

వీణా స్త్రీ ఇది వీణకును మెరుపునకును పేరు

వేణు పు ఇదివేణురాజుకును వెదురుకును పేరు

స్థాణు ఇదిమొరడుకును త్రి నరమైనదానికిని పు శివునకును పేరు

రేణు ఎర్పటకే
ధూళ్యామ (ల్పే)
ధాణు ప్రీహ సూక్ష్మయో ।

రేణు పు ఇది పర్పాటకమను గంధద్రవ్యము కును పరాగముకును పేరు

అణు పు ఇదిసన్నధాన్యముకును త్రి సూక్ష్మమై నదానికిని పేరు

★ అథ ణాంత త్రివర ★

లరుణో వ్యక్తరాగే ర్కే
సంధ్యారాగే ర్కసారధౌ
నిశ్శబ్దే కపిలే కుష్ఠ
ద్రవ్యేవాచ్యవదిష్యతే।
అరుణాతివిషే శ్యామా
మంజిష్ఠా త్రివృతాసుచ॥ (29)

అరుణ పు ఇది ఇంచుక రక్తవర్ణముకును సూర్యు నకును సంధ్యాకాలరక్తిమకును అనూరునకును ధ్వనిలేకుండుటకును కపిలవర్ణముకును కుష్ఠ రోగముకును త్రి యెరుపు వరము గల ద్రవ్యము కును స్త్రీ అతివకును నల్లతెగడకును మంజిష లతకును తెల్లతెగడకును పేరు

కరుణస్తు రసే వృక్షే	**కరుణ** పు ఇది కరుణరసముకును వృక్షవిశేషము
కృపాయాం కరుణామతా।	కును స్త్రీ దయకును పేరు
వరుణ స్సమ్మతో నీరే	**వరుణ** పు ఇది జలముకును స్వరలోకముకును
స్వర్లోకే పరమేష్ఠిని ॥ (30)	బ్రహ్మకును ఉలిమిరి చెటుకును వరుణ దేవున
వరుణస్తరుభేదేఽ	కును సూర్యునకును పేరు
ప్రతీచీఽతి సూర్యయో ।	
వరణ స్తక్తశాకేఽ	**వరణ** పు ఇది ఉలిమిరి చెటుకును కోటకును
ప్రాకారే వరణంవృతా ॥ (31)	న ఊరుచుటుపేసన కంచెకోటకును పేరు
తరుణ స్స్యాన్నవే యూని	**తరుణ** త్రి ఇది నూతనమైనదానికిని ఎన్న
కుబ్జపుష్పే రుబూకయో	వయసు వానికిని న కుబక పుష్పముకు పు
	ఆముదపు చెటుకును పేరు
చరణం బహ్వ్బచాదౌచ	**చరణ** ఇది ఋక్శాకయజుశాఖమొదలైనవాటికిని
మూలే గోత్రే పదేఽ చ॥ (32)	పేరుకును కులముకును పాదముకును న
చరణం భ్రమణేత్తా చ	తిరుగుటకును భక్షించుటకును పేరు
రవణం రాసభధ్వనౌ।	**రవణ** న ఇది గాడిదకూతకును పు ఒంటెకును
రవణ కరభే భృంగే	తుమ్మెదకును పేరు
రావణో రాక్షసాధిపే ॥ (33)	**రావణ** ఇది రావణాసురునకును గుంపులో
ప్రధానకుంజరే ఘోరే	ముందునడచు ఎనుగకును త్రి భయంకరునకును
రావణో నాదకే ఽన్యవత్ ।	ధ్వనిచేయు వానికిని పేరు
లవణో రస రక్షోఽబ్ధి	**లవణ** పు ఇది ఉప్పునకును లవణాసురునకును
భేదేషు లవణాన్వితే ॥ (34)	లవణసముద్రముకును త్రి ఉప్పనివస్తువకును పేరు
కరణం సాధన క్షేత్ర	**కరణ** న ఇదిసాధనముకును పంటభూమికిని
కాయకాయస్థకర్మసు।	శరీరముకును గ్రామాదాయ వ్యయములు వ్రాయు
గీతాంగహార సంవేశే	కరణముకును కర్మ కును గానవిశేషముకును
క్రియాభేదేంద్రియే షుచ ॥ (35)	శరీరమును విదల్చుటకును ఆసనముకును కార్య
బాలవాదౌ చకరణ	ముకును నేత్రాదీంద్రియముకు బవాదిపంచాంగ
స్సృత శ్శూద్రా విశోస్సుతే।	కరణముకును పు శూద్రస్త్రీయందువైశ్యునివలన
	పుటిన వానికిని పేరు

జరణం జీరకాఽ జాజి	**జరణ** న ఇది జీలకర్రకును తెల్ల జీలకర్రకును
వాంగు సౌవర్చ లేష్వప॥ (36)	ఇంగువకును పు సౌవర్చల వణముకును పేరు
ధరణం మానభేదేఽపి	**ధరణ** న ఇది **24** గురిగింజల ప్రమాణముకును
ధారణే ధరణీ భువి।	ధరించుటకును ఈ స్త్రీ భూమికిని పేరు
రమణం స్యాత్పటోలస్య	**రమణ** న ఇది పొట్లపేరుకును పు భర్తకును
మూలేఽపి రమణ ప్రియే॥	పేరు
శరణం వధ రక్షిత్రో	**శరణ** న ఇది చంపుటకును రక్షించువానికిని
శ్శరణం రక్షణే గృహే।	రక్షించుటకును గృహముకును పేరు
కత్తృణం తృణభేదేఽపి	**కత్తృణ** న ఇది కామంచి గడికిని తూటికూరకును
వారిపర్ణ్యాం చ కత్తృణం॥ (38)	పేరు
యంత్రణం స్యాన్నియమనే	**యంత్రణ** న ఇది నియమించుటకును కట్టుట
బంధనే రక్షణేఽపి చ।	కును రక్షించుటకును పేరు
ప్రఘణస్తామ్రకుంభే స్యా	**ప్రఘణ** పు ఇది రాగిబిందెకును ఇంటిముందర
దళిందె లోహాముద్గరే॥ (39)	వాకిలికిని ఇనుప గుదియకును పేరు
ద్రుఘణో ముద్గరేఽపి స్యా	**ద్రుఘణ** పు ఇది ఇనుప గుదియకును గండ్రగొడలి
ద్రుఘణా చ పరశ్వధే।	వంటి యాకృతిగల యస్త్రవిశేషము కును పేరు
ప్రవణ క్రమనిమ్నోర్వ్యా	**ప్రవణ** త్రి క్రమముగా పల్లమైన భూమికిని విస్తార
మాయ(త్తే)తే చ చతుష్పథే॥	మైనదానికిని పు నాలుగు త్రోవలు కలసిన రచ్చకు
ప్రగుణే చ క్షణేఽపి స్యా	ను త్రి తిన్నని దానికిని క్షయముకును పేరు
దీరిణం శూన్య ఊషరే।	**ఈరిణ** త్రి శూన్యమయినదానికిని చవిటి నేల
	కును పేరు
గ్రహణం తూపలబ్దౌ స్యా	**గ్రహణ** న ఇది పొందబడుటకును ఆదరముకు
దాదరే గ్రహణం కరే ॥ (41)	ను హస్తముకును సూర్యాది గ్రహణముకును
గ్రహాపరాగ స్వీకార (బం)	చేకొనుటకును ఖైదు కును పేరు
వందిషు గ్రహణం మతం।	
ఈక్షణం దర్శనే దృష్టౌ	**ఈక్షణ** న ఇది చూచుటకును నేత్రముకును పేరు
ప్రోక్షణం సేచనే వధే ॥ (42)	**ప్రోక్షణ** న ఇది తడుపుటకును చంపుట కును పరు
లక్షణం నామ్ని చిహ్నాచ	**లక్షణ** న ఇది పేరుకును గురుతుకును పు

సౌమిత్రే చాప లక్షణ ।	లక్షణస్వామికిని పేరు
లక్ష్మణం లాంఛనే నామ్ని	**లక్ష్మణ** న ఇది గురుతుకును పేరుకును పు
రామభ్రాతరి లక్ష్మణ ॥ (43)	లక్ష్మణస్వామికిని త్రీ ఓషధివిశేషముకును (నాగ
లక్ష్మణౌషధి సారస్యో	పత్రిచెట్టు అని చెప్పుదురు) ఆడసారస పక్షికిని
స్సశ్రీకే చాభిధేయవత్।	త్రి లక్ష్మీవంతునకును పేరు
దక్షిణ స్సరళోవామ	**దక్షిణ** త్రి ఇది యోగ్యమయినదానికిని కుడిప్ర
ఎరచ్ఛందానువర్తిషు ॥ (44)	క్కదానికిని పరులచిత్తము గుర్తెరిగి ప్రవర్తించు
వాచ్యవద్దక్షిణోవాచీ	వానికిని త్రీ దక్షిణ దిక్కుకును యాగ దక్షిణకు
యజ్ఞదాన ప్రతిఎయో ।	ను ఖ్యాతికిని పేరు
ద్రవిణం కాంచనే విత్తే	**ద్రవిణ** చ ఇది బంగారుకును ధనముకును
ద్రవిణం చ పరాక్రమే ॥ (45)	పోటరితనముకును పేరు
మస్నృ(ణ)ణోకర్కశే స్నిగ్ధే	**మసృణ** త్రి ఇది మెత్తని దానికిని నున్నని
క్షుమాయాం మసృణా మతా।	దానికిని త్రీ నల్లగిసె చెట్టుకును పేరు
ఊషణం మరిచే ఖ్యాతం	**ఊషణ** న ఇది మిరియాలకును త్రీ ఎప్పళ్ళకును
కణాయా మూషణా మతా ॥	పేరు
ధిషణ స్త్రిదశాచార్యే	**ధిషణ** పు ఇది బృహస్పతికిని త్రీ బుదికిని
ధిషణా ధియి సమ్మతా।	పేరు
ధర్షణం స్యాత్పరిభవే	**ధర్షణ** న ఇది తిరస్కరించుటకును సురతము
రతేసత్యాం తు ధర్షణీ ॥ (47)	కును ఈ త్రీ రంకులాడికిని పేరు
భీషయో దారుణో (రుద్రే)	**భీషణ** త్రి ఇది భయంకరమయినదానికిని గాఢ
గాఢే భీషణో శల్లకీ రసే।	మయినదానికిని పు అందుగచెట్టుకును భయా
	నకరసము కును పేరు
హరణం యౌ(తు)తకద్రవ్యే	**హరణ** న ఇది వివాహకాలమందు వధూవరుల
భుజేఏవ హరణం స్మృతా॥ (48)	కిచ్చు ద్రవ్యముకును భుజముకును హరించుట
	కును పేరు
హరిణ స్స్యాత్కురంగేఏవ	**హరిణ** పు ఇది జింకకును త్రి తెల్లనిదానికిని
హరిణ పాండురేన్యవత్।	పేరు
హరిణీ హరితాయాం చ	**హరిణీ** త్రీ ఇది పచ్చవన్నెగలదానికిని సుందర

చారు స్త్రీ వృత్తభేదయో ॥	మయిన స్త్రీకిని హరిణీవృత్త ముకును బంగారు
సువర్ణ ప్రతిమాయాంచ	బొమ్మకును పేరు
హార్షణో క్షీరుగంతరే।	**హర్షణ** పు ఇది నేత్రరోగవిశేషముకును త్రి
హార్షకే యోగభేదేచ	సంతోషమును జేయువానికిని 14వ పంచాంగ
శ్రాద్ధదేవే ఎచ క్వచిత్ ॥ (50)	యోగముకును యమునికి పేరు
శ్రవణం స్యాద్భ్రక్షభేదే	**శ్రవణ** శ్రవణానక్షత్రముకును న వినుటకును
శ్రవణం శృతి కర్ణయో ।	చెవికిని పేరు
శ్రావణో మాస పాషండే	**శ్రావణ** పు ఇది శ్రావణమాసముకును పాషండ
దద్యాళ్యాంశ్రావణామాతా॥	మతస్తునికిని స్త్రీ వృక్షవిశేషముకును పేరు
శ్రమణో యతి భేదేఽప	**శ్రమణ** పు ఇది బుదసన్యాసికిని త్రి నింద్య
శ్రమణో నింధ్యజీవిని।	మయిన జీవనము గలవానికిని స్త్రీ ఓషధివిశేషము
సుదర్శనా ముండితికా	కును అలంబుషమను వృక్ష విశేషముకును జటా
మాంసీషు శ్రమణాం విదు (52)	మాంసికిని పేరు
కళ్యాణ మక్షయే స్వర్ణే	**కల్యాణ** న ఇది నాశనము లేకపోవుటకును
కళ్యాణం మంగళేఽప చ।	బంగారుకును వివాహాది శుభముల కును పేరు
కృపాణోఽసౌ కృపాణీతు	**కృపాణ** పు ఇది పెదకత్తికిని ఈ స్త్రీ చూరక
ఛురికాయాం చ కర్త రౌ॥ (53)	త్తికిని కత్తెరకును పేరు
సంహాణం కాచపాత్రే చ	**సంహాణ** న ఇది గాజుపాత్రకును ఇనుపచిటుము
లోహా నాసక యోర్మలే।	కును చీమిడికిని పేరు
పురాణం వాచ్యవ త్ప్రత్నే	**పురాణ** త్రి ఇది పురాతనమైనదానికిని మత్స్యాది
పురాణం ఎంచలక్షణే ॥ (54)	పురాణములకును పేరు
ప్రమాణం నిత్యమర్యాదా	**ప్రమాణ** న ఇది నిత్యమయిన దానికిని హదుకు
సత్యవాది ప్రమాతృషు।	ను నిజమును చెప్పువానికిని కొలిచే వానికిని
ఎకతాయా మియత్తాయాం	ఎకత్వముకును ఇంతమాత్రమ నుటకును కారణ
హా(తు)తౌ శాస్త్రషు చ స్మృత ॥ (55)	ము కును శాస్త్రములకును పేరు
నిర్యాణం వారణాపాంగ	**నిర్యాణ** న ఇది యేనుగ క్రేగంటి ప్రదేశముకును
దేశే మోక్షే చ నిరమే।	మోక్షముకును బయలు దేరుటకును పేరు
నిర్మాణం నిర్మితౌ సారే	**నిర్మాణ** న ఇది నిర్మించుటకును బలముకును

నిర్మాణం చ సమంజసే ॥(56)	సరియగుటకును పేరు
నిర్వాణమస్తంగమనే	**నిర్వాణ** న ఇది నశించుటకును సుఖముకును
నిర్వృతౌ గజమజ్జనే।	యేనుగ నీటమునుగులాడుటకును మోక్షముకు
అపవర్గే చ	ను పేరు
కుర్వాణో భృత్య	**కుర్వాణ** త్రి ఇది సేవించువానికిని చేయించు
కారక యోరపి ॥ (57)	వానికిని పేరు
దౌర్వాణం మృష్టపర్ణే స్యా	**దౌర్వాణ** న ఇది మిరియపు చెటుకును గరికె
ద్దూర్వాయాం స్వరసేపిచ।	కును దూర్వారసముకును పేరు
వారణం ప్రతి షేధే స్యా	**వారణ** న ఇది నివారించుటకును పు ఏనుగ
ద్వారణశ్చ మతంగజే ॥(58)	కును పేరు
కారణం కరణే హేతు	**కారణ** న ప్రధానసాధనముకును హేతువు
వధయోరపి కారణం।	కును చంపుటకును స్త్రీ తీవ్రవేదనకును పేరు
కారణా యాతనాయాం చ	
కృపణ కుత్సితే కృమే ॥ (59)	**కృపణ** త్రి కుటిలమైనదానికిని పు పురుగుకును పేరు
కార్మణం మంత్ర తంత్రాది	**కార్మణ** న ఇది మంత్రములు మొదలగువాటి చే
యోజనే కర్మకారకే।	తను స్తంభనమోహనాదులను చేయుటకును త్రి
	కర్మను చేయించుటకును పేరు
మార్గణం యాచనేఽన్వేష్యే	**మార్గణ** న ఇది యాచించుటకును వెతకుట
మార్గణో యాచకే శరే ॥ (60)	కును పు యాచకునకును బాణముకును పేరు
మత్కుణో నిర్విషాణేభే	**మత్కుణ** పు ఇది దంతములు లేని యేనుగ
నిశ్మశ్రుపురుషేఽపి చ।	కును పేడి మూతికిని నల్లికిని కొబ్బరిచెటుకును
ఉద్దంశే నారికేళే చ	పేరు
ధర్మణోఽపా ద్రుభేదయో ॥	**ధర్మణ** పు ఇది సర్పవిశేషముకును వృక్షవిశేష
	ముకును పేరు
కోంకణో దేశభే దేస్యా	**కోంకణ** పు ఇది కొంకణదేశముకును న శస్త్ర
చ్ఛస్త్రభేదేతు కోంకణం।	విశేషముకును పేరు
కంకణం శేఖరే వాస్త	**కంకణ** న ఇది శిరోభూషణముకును దీక్షాదులయందు
సూత్ర మండనయోరపి ॥ (62)	కటిన వాస్తసూత్రమునకును కడియమునకును పేరు

పూరణ పూరకే వృష్టి
భేదే పూరణమిష్యతే।
వటారంభకమాత్రే చ
శాల్మలౌ పూరణీ మతా॥(63)

పూరణ త్రి ఇదిపూరించువానికిని న ఎండివంటు లలోని భేదముకును ఈ స్త్రీ బటుపుంజమున కును బూరుగు చెటుకును పేరు

సుషేణ కరమర్దే ఎ
విష్ణుసుగ్రీవవైద్యయో ।
రోషణ పారదే హేమ
ఘర్షణోపలయోస్తథా ॥ (64)

సుషేణ పు కలవిచెటుకును విష్ణువుకును సుగ్రీవుని వైద్యుడగు సుషేణునకును పేరు

రోషణ పు ఇది పాదరసమునకును బంగారు కును ఒరుపుడు రాతికిని పేరు

రోషణో౽ ఎ విషాణం తు
క్రోడద్విరదదన్తయోః
పశోశ్శృంగే విషాణ తు
మేషశృంగ్యాం ప్రకీర్తితా ॥ (65)

విషాణ న ఇది పందికోరకును గజ దంతము కును పశువుల కొమ్ముకును ఈ స్త్రీ కర్కాటక శృంగికిని పేరు

కరేణు రజ వాస్తన్యో
కర్ణికారే ఎ చ క్వచిత్।
హరేణుస్తు ఎతీ(నే) లే స్యా
ద్రేణుకా కులయోషితో ।
సువర్ణం స్వర్ణమాత్రే స్యా
త్సువర్ణం కర్షవిత్తయో ।
సువర్ణశ్చ సువర్ణాలు
కృష్ణాగురు మఖాంతరే ॥ (67)

కరేణు పు ఇది ఎనుగకును స్త్రీ ఆడ యేనుగ కును పు కొండగోగుచెటుకును పేరు

హరేణు పు ఇది లంక లనెడు ధాన్యముకును స్త్రీ రేణుకయనెడి గంధద్రవ్యము కును కులస్త్రీకిని పేరు

సువర్ణ న ఇది బంగారుకును కరమెత్తు బంగారు నాణెముకును ధనముకును పు వృక్ష విషము కును కృష్ణాగరుకును యజవిశేషముకును పేరు

సుపర్ణ స్స్వర్ణచూడే స్యా
ద్గరుడే కృతమాలకే।
సుపర్ణా కమలిన్యాం చ
సుప (ర్ణా) ర్ణీతార్క్ష్య మాతరి॥(68)

సుపర్ణ పు ఇది పొలఘటుకును గరుడునకును రేలచెటుకును స్త్రీ పద్మలతకును ఈ గరుడుని తల్లికిని పేరు

శ్రీపర్ణ మగ్నిమం థే బ్జే
శ్రీపర్ణీ శాల్మలౌ హరే।
దుర్వర్ణం చ కువర్ణే స్యా
ద్వాస్తుకే రజతే౽ఎ చ ॥ (69)

శ్రీపర్ణ న ఇది కూరనెల్లిచెటుకును పద్మముకును ఈ స్త్రీ బూరుగచెటుకును తూడి కూరకును పేరు

దుర్వర్ణ త్రి ఇది దుషవర్ణము గలదానికిని న చక్రవర్తి కూరకును వెండికిని పేరు

పత్రోర్ణం ధౌత కౌశేయే
పత్రోర్ణ శ్శోణకేఽపి చ।
సంకీర్ణం నిచితే ప్రోక్త
మశుద్ధేచాపి భేద్యవత్ ॥ (70)
గోకర్ణో శ్వతరే సర్పే
సారంగే ప్రమధాంతరే।
అంగుష్ఠానామి కోన్మానే
గోకర్ణీమూర్వికౌషధౌ ॥ (71)
అరణి ర్వహ్నిమంథేఽపి
స్మృతో నిర్మంథ్య దారుణి।
తరణి స్తరణో భానౌకుమా
ర్యోషధి నౌకయో ॥
విపణి పణ్యవీథ్యాం చ భ
వేదాపణ పణ్యయో ।
ప్రవేణీ ర్వేణీ కుథయో

స్సరణి పంక్తివర్త్మనో ॥
నిశ్శ్రేణా స్త్వధిరోహిణ్యాం
ఖర్జూరీపాదపేఽపిచ।
భరణీ శోణకే (ఘోషకే)
ఋక్షే భరణం వేతనే భృతౌ ॥
గంధమాదన మిత్యాహు ర్గంధకేవానరాంతరే॥ (208) అద్రిభేదే చ భృంగే చ సురాయాం గంధమాదనీ।	**గంధమాదన** పు ఇది గంధకముకును వానర విశేషముకును గంధమాదన పర్వతముకును తుమ్మెదకును ఈ స్త్రీ కల్లుకును పేరు
స్యాదనువాసనం స్నేహ కర్మ ధూపనయోరపి॥ (209)	**అనువాసన** న ఇదితైలముచేత మరించు టకును పరిమళింపజేయుటకును పేరు
శ్వేతవాహన ఇత్యాఖ్యా సుధాధామ్ని ధనంజయే।	**శ్వేతవాహన** పు చంద్రునకును అరునకును పేరు
హరివాహన ఇత్యుక్త శ్శచీపతి వివస్వతో ॥ (210)	**హరివాహన** పు ఇంద్రునకును సూర్యునకును పేరు
అభినిష్ఠాన శబ్దోఽ పి విసర్జనీయే క్షరే మత ।	**అభినిష్ఠాన** పు ఇది విసరకును అక్షరముకును పేరు
ధూమకేతన మిచ్ఛంతి హుతాశ గ్రహభేదయో ॥	**ధూమకేతన** పు ఇదిఅగ్నికిని తోకచుక్కకును పేరు
స్యాదుపస్పర్శనం స్పర్శే స్నానాచమనయోరపి।	**ఉపసరన** న ఇదిస్పృశించుటకును స్నానము కును ఆచమనముకును పేరు
శివకీర్తన నామాపి భృంగరీటే మురద్విషి॥ (213)	**శివకీర్తన** పు భృంగరిటియను శివద్వారపాలున కును విష్ణునకును పేరు
శాలంకాయన శబ్దస్స్యా దృషభేదే చ నందిని।	**శాలంకాయన** పు ఈ పేరుగల మునికిని నంది కేశ్వరునకును పేరు
పద్మలాంఛన శబ్దోయం విధాలోకేశ్వరార్కయో ॥	**పద్మలాంఛన** ఇది బ్రహ్మకును చక్రవర్తికిని సూర్యునకును కుబేరునకును స్త్రీ సరస్వతికిని

ధనదే చ సరస్వత్యాం | **తా**రకును లక్ష్మికిని పేరు
తారాలక్ష్మ్యోరపి స్మృతం।
స్యాత్షష్టిహాయనో ధాన్య | **షష్టిహాయన** పు ఇది ధాన్యవిశేషముకును ఎనుగ
విశేషేఽపి మతంగజే॥ | కును పేరు
జానీయాదుపసంపన్నం | **ఉపసంపన్న** త్రి ఇది ఉంచబడిన దానికిని సంస్క
నిహాతే చ సుసంస్కృతే। | రింపబడిన దానికిని పేరు
విశ్వకర్మా దేవశిల్పి | **విశ్వకర్మా** పు ఇది దేవశిల్పికిని ప్రభాసుడను
మునిభేదో ష్ణరశ్మిషు॥ (216) | మునిపుత్రునకును సూర్యునకును పేరు
కృష్ణవర్త్మా హుతాశేస్యా | **కృష్ణవర్త్మా** ఇది అగ్నికిని దురాచారవంతునకును
ద్దురాచారే విధుంతుదే। | రాహుగ్రహముకును పేరు
అగ్రజన్మా ద్విజే జ్యేష్ఠ | **అగ్రజన్మా** పు ఇది బ్రాహ్మణునకును అన్న
భ్రాతరిబ్రహ్మణి స్మృత ॥ | కును బ్రహ్మకును పేరు
శ్వేతధామా కళానాధే | **శ్వేతధామా** పు ఇది చంద్రునకును కర్పూరము
ఘనసారాబ్ధి ఫేనయో । | కును సముద్రపు నురగకును పేరు
తిక్తపర్వాతు యష్ట్యాహ్వే | **తిక్తపర్వా** పు ఇది యష్టిమధుకముకును తిప్ప
గుడూచీ హాలమోచిష్వ॥(218) | తీగకును చక్రవర్తికూరకును పేరు
కిష్కుపర్వా భవేదిక్షౌ | **కిష్కుపర్వా** పు ఇదిచెరుకునకును వెదురుకును
వేణౌ పోటగళేఽపిచ। | కిక్కిసగడికిని పేరు
వృషపర్వాహరే దైత్యే | **వృషపర్వా** పు ఇది శివునకును వృషపర్వుడను రక్కసు
భృంగారుణిక శేరుణి॥(219) | నకును వృక్షవిశేషముకును తుంగముస్తకును పేరు
వ్యోమచారీ ఖగే దేవే | **వ్యోమచారీ** పు సూర్యునకును దేవునకును పేరు
చిరజీవీ ద్వికాజయో । | **చిరజీవీ** పు ఇది కాకికిని బ్రహ్మకును పేరు
కారంధమీ కాంస్యకారే | **కారంధమీ** పు ఇది కంచుపనివానికిని ధాతు
ధాతువాదరతేఽపిచ ॥ (220) | వాదమందాసక్తిగల వానికిని పేరు
వనమాలీతు గోవిందే | **వనమాలీ** పు ఇది శ్రీకృష్ణునకును **వనమాలినీ** స్త్రీ
వారాహ్యాం వనమాలినీ। | బ్రాహ్మ్యాది సప్తమాతృకలలో నొకతెకును పేరు
ప్రచలాకీ భుజంగే స్యా | **ప్రచలాకీ** పు ఇదిసర్పముకును నెమలికిని పేరు
చ్చిత్రమే ఖలకేఽపిచ ॥ (221)

సంప్రయోగీ కలాకేళౌ	**సంప్రయోగీ** పు ఇది మన్మథునకును విటున
కాముకే సంప్రయోజకే।	కును సురతముచేయు వానికిని పేరు
అంతేవాసీ భవేచ్ఛిష్యే	**అంతేవాసీ** పు ఇది శిష్యునకును మాదిగ వాని
చండాలే ప్రాంతగేఽపిచ॥	కిని సమీపమందున్న వానికిని పేరు
విఘ్నకారీ స్మృతో ఘోర	**విఘ్నకారీ** పు ఇది భయంకరాకారునకును
దర్శనేఽపి విఘాతిని।	ఘాతుకునకును పేరు
కామచారీ తు కమనే	**కామచారీ** పు ఇది విటునకును ఇషము వచ్చి
స్వచ్ఛంద కలవింకయో ॥(223)	నట్లు విహరించువానికిని ఊరపిచ్చుకకును పేరు
పృష్ఠశృంగీ భవేద్దంశ	**పృష్ఠశృంగీ** పు ఇది మహాషముకును నపుంసకు
భీరౌ షండే వృకోదరే।	నకును భీమునకుమ పేరు
శకులాదన్యభిఖ్యా తు	**శకులాదనీ** స్త్రీ ఇది జటామాంసకిని ఎఱ్ఱయను
మాంసీకించులికాఖ్యయో ॥	జంతువుకును కటకరోహిణికి ని నీటిఎప్పలికిని
కటుకాజలపిప్పల్యో	పేరు
కథ్యతే శకులాదనీ।	
స్యాద్వరవర్ణినీ లాక్షా	**వరవర్ణినీ** స్త్రీ ఇది లక్కకును పసపునకును
హరిద్రారోచనాసు చ॥	గోరోచనముకును శ్రేష్ఠమైన స్త్రీకిని ప్రేంకణపు
స్త్రీరత్నే చ ఫలిన్యాం చ	చెటుకును పేరు
దృశ్యతే వరవర్ణినీ।	
★ అథనాంత షడ్వర ★	
అంతావసాయీ శ్వపచే	**అంతావసాయీ** పు చండాలునకును ఒకముని
మునిభేదేఽపి నాపితే॥	కిని మంగలి వానికిని పేరు
జాయానుజీవ తు నటే	**జాయానుజీవీ** పు నాట్యగానికిని దరిద్రునకును
దుర్గ తేఽపి ప్రకీర్తిత।	పేరు
సహస్రవేధీ స్యాదామ్ల	**సహస్రవేధీ** పు ఇది పుల్లప్రబ్బలి చెటుకును
వేతసే రామఠేఽపిచ॥(227)	ఇంగువకును పేరు
కలానునాదీ రోలంబే	**కలానువాదీ** పు ఇది తుమ్మెదకును పిచ్చుక
కలవింకే కపింజలే।	కును కాటుక పిటకును పేరు

★ అథ పాంతవర ★

రూపం స్వభావే సౌంద ర్యే
నాణకే పశు శబ్దయో ।
గ్రంథావృత్తౌ నాటకాదా
వాకార శ్లోకయోరపి॥ (1)

రూప న ఇది స్వభావముకును చక్కదనము కును రూపాయి వెండి బంగారు నాణెముకును చతుష్పాద జంతువుకును సంస్కృతాదిశబము కును గ్రంథమును చింతనజేయుకును నాటకాదు లకును ఆకృతికిని శ్లోకముకును పేరు

రేప స్స్యాన్నిందితే క్రూరే
రోపో రోపణ బాణయో ।
సూపో వ్యంజనభేదే చ
సూపకారే చ కీర్తిత ॥(2)

రేప త్రి నిందించబడినవానికిని క్రూరునకును పేరు
రోప పు ఇదిఆరోపించుటకును బాణముకును పేరు
సూప పు ఇది పప్పుకును వంటల వానికిని పేరు

ఘుప క్షుపస్స్పర్శ నయో
శ్చ్ఛుప పవన యుద్ధయో ।
కూప కూపక గర్తాంధు
మ్మాన్మాన గుణవృక్షకే॥(3)

ఘుప పు ఇది గుజు(మానుకును స్పృశించుట కును వాయువుకును యుదముకును పేరు
కూప పు ఆడుదాని ఎరుదులమీది చిరు గుంట కును గోతికిని నూతికిని మటికొలత కొరకు పెటిన కొలిమి గోతికిని ఓడకంబముకును పేరు

తాపో పతాపే దవధౌ
తాపీ తు సరిదంతరే।
శాప శ్శపధ ఆక్రోశే
త్రపు సీసక రంగయో ॥
స్వాప స్సుర్శా జ్ఞతా నిద్రా
శయనాజ్ఞాతమాత్రకే।
నీపో ధూళికదంబే స్యా
న్నీలాశోకే చ ధన్వని॥ (5)
గోపో గ్రామౌఘ గోష్ఠాధి
కృత యోర్వల్ల వే నృప।
గోపీ గోపాలమహిళా
శారిబారక్తి కాను చ ॥(6)
క్షేపో విలంబే నిందాయాం

తాప పు సంతానముకును జ్వరముకును ఈ స్త్రీ నదీ విశేషముకును పేరు
శాప పు ఇది ఒటుకును తిటుకును పేరు
త్రపు న ఇదిసీసముకును తగరముకును పేరు
స్వాప పు స్పర్శజ్ఞానము లేకుండటకును నిద్ర కును పండుకొనుటకును అజ్ఞానముకును పేరు
నీప పు ఇది వసంత కడిమిచెటుకును వల్ల యశోకవృక్షముకును మది చెటుకును పెరు
గోప పు అనేక గ్రామాధికారికిని గోవులగాచు వానికిని గొల్లవానికిని రాజుకును ఈ స్త్రీ గొల్లదానికిని గూడపాలచెటుకును గులివెందలత కును పేరు
క్షేప పు ఇది ఆలస్యముకును నిందకును స్త్రీల

హేలా ప్రేరణ లంఘనే	విలాసముకును ప్రేరేపించుటకును దాటుటకు
గర్వేఽపి	ను గర్వముకును పేరు
లేపస్తు సుధా	**లేప** పు ఇది సున్నముకును తినుటకును పూత
జేమనా లేపనేషు చ॥ (7)	కును పేరు
తల్పం తు శయనీయే స్యా	**తల** న ఇది పాన్పునకును కోట కొత్తళముపైన
త్తల్ప మట్టకళత్రయోః	గటిన శాలకును భార్యకును పేరు
కల్ప స్స్యాత్ప్రళయే న్యాయే	**కల** పు న్యాయముకును కల్పమను వేదాంగ
శాస్త్ర బ్రాహ్మదినే విధౌ॥ (8)	భూతమగు శాస్త్రముకును శ్వేతవరాహాది కల్పము
	కును వేదాది విధులకును పేరు
దర్పో హంకారకస్తూర్యో	**దర** పు ఇది గర్వముకును కస్తూరికిని పేరు
ర్బాష్పో నేత్రజలోష్మణోః ।	**బాష్ప** పు ఇది కన్నీటికిని ఆవిరికిని పేరు
పుష్పం వికాసే కుసుమే	**పుష్ప** న ఇది వికసించుటకును పూవుకును
స్త్రీణాం చ రజస్సృతం॥	ముటు రక్తముకును పేరు
శష్పం స్యాత్ప్రతిభాహానౌ	**శష్ప** న ఇది ప్రజ్ఞాభంగముకును లేత గడికిని
శష్పంబాలతృణేఽపిచ।	పేరు
శిల్పంస్స్రువేక్రియాయోగ్యే	**శిల** న ఇది స్రువముకును శిల్పముకును పేరు
ఖష్పు క్రోధే బలాత్కృతౌ॥(10)	**ఖష్ప** పు ఇదికోపముకును బలాత్కారముకును పేరు
కృపా దయాయాం వ్యా సర్షౌ	**కృపా** స్త్రీ ఇది దయకును పు వ్యాస మునికిని
కృపోభారతపూరుషః।	కృపాచార్యునకును పేరు
త్రపా లజ్జా కులటయో	**త్రపా** స్త్రీ ఇది లజకును లంజకును పేరు
ర్వపా వివర మేదసోః ॥ (11)	**వపా** స్త్రీ ఇది రంధ్రముకును నాభి సమీపమం
	దుండు వస్త్రరూపమగు మేదస్సుకును పేరు

★ అథ పాంత త్రివర ★

కుతప స్స్యాత్కుశే వాద్యే	**కుతప** పు దర్భకును వాద్య విశేషముకును
తపనే ఛాగకంబళే।	సూర్యునకును మేకబొచ్చుతోనేసిన కంబళికిని
కుతపో భాగినేయే స్యా	మేనల్లునకును పగటియందెనిమిదవ ముహూర్త
ద్దష్టమాంశే దివస్యచ॥ (12)	ముకును పేరు
కుటపో మానభేదే స్యా	**కుటప** పు ఇది మానెడు ప్రమాణముకును

త్కుటపో నిష్కుటే మునౌ।	గృహోద్యానముకును ఒకమునికిని పేరు
విటప ఎల్లవే ఎద్గే	**విటప** పు ఇది చిగురుకును విటశ్రేషునకును
విస్తారే స్తంబ శాఖయో ॥ (13)	చిగుళ్ళుకొమ్మలు మొదలగువాటి గుంపునకును
	కాడకును కొమ్మకును పేరు
ఉలపస్తృణభేదే స్యా	**ఉలప** పు ఇది బల్బజ గడికిని న దటముగా
ద్గుల్మిన్యా ములపం స్మృతం।	నల్లుకొన్నలతకును పేరు
కాశ్యప స్స్యున్మునౌ మీన	**కాశ్యప** పు ఇది కణాదుడను మునికిని మత్స్య
భేదే భూమౌ తు కాశ్య పీ॥(14)	విశేషముకును ఈ స్త్రీ భూమికిని పేరు
ఉడుప(ంతు) స్తు ప్లవే చంద్రే	**ఉడుప** పు ఇది తెప్పకును పు చంద్రునకును పేరు
ప్రతాప ఖేద తేజసో ।	**ప్రతాప** పు ఇది దు ఖముకును ప్రతాపముకును పేరు
రక్తపో రక్షుస ప్రోక్తో	**రక్తప** పు ఇది రాక్షసునకును స్త్రీ జలగకును
జలూకాయాం తు రక్తపా॥	పేరు
జిహ్వప శ్శుని మార్జారే	**జిహ్వప** పు ఇది కుక్కకును ఎల్లికిని పెదపులి
వ్యాఘ్ర చిత్రకయోరపి।	కిని చిరుతపులికిని పేరు
పాదప పాదపీఠేఽద్రౌ	**పాదప** పు ఇది పాదములుంచుకొను పీటకును
పాదుకాయాం తు పాదపా॥	స్త్రీ పాదుకకును పేరు
అనూపో మహిషే విద్యా	**అనూప** పు ఇది ఎనుబోతుకును త్రి నీరు
జ్జలప్రాయే తు వాచ్యవత్।	విస్తారముగానుంచు చోటుకును పేరు
ఆవాపో భాండ(పవనే) ఎవనే	**ఆవాప** పు క్షౌరముకును వ్యధపెటుటకును
పరిక్షేపాలవాలయో ॥	చెట్లపాదుకును పేరు
ఆక్షేపో భర్త్సనా కృష్టి	**ఆక్షేప** పు ఇది భయపెటుటకును ఆకరించుట
కావ్యాలంకృతిషు స్మృత ।	కును ఆక్షేపాలంకారముకును పేరు
ఏకోక్త్యా కశిపు ర్భక్తా	**కశిపు** పు ఇది ఏకోక్తి చేతను అన్న వస్త్రముల
చ్ఛాదనే చద్వయో పృధక్॥	కును పేరుగారెంటికిని పేరు ఏకోక్తియందు కశిపూ
	అని ద్వివచనము
ఆకల్ప కల్పనే వేషే	**ఆకల** పు ఇది కల్పించుటకును అలంకరించుట
	కును పేరు
వికల్పో భ్రాంతి పక్షయో ।	**వికల** పు ఇది భ్రమకును వికల్పముకును పేరు

కచ్ఛపీ వల్లకీభేదే	**కచ్ఛపీ** స్త్రీ ఇది సరస్వతివీణకును ఆడు తాబేటి
ధుల్యాంక్షుద్రగదాంతరే ॥ (19)	కిని క్షుద్రరోగ విశేషముకును జెటివాంద్రకుస్త్రీ
మల్ల బంధవిశేషేఽపి	పటుకును పేరు
కచ్ఛప కుణపీ పున ః	**కుణపీ** స్త్రీ ఇది పీతిగోరింకయను పక్షికిని పు
విట్సారి కాయాం కుణపం	దుగంధముకును శవముకును పేరు
పూతిగంధేశవేఽపిచ॥	
కలాపో భూషణే బర్హే	**కలాప** పు ఇది అలంకారముకును నెమలిపింఛ
తూణీరే సంహతావపి।	ముకును అమ్ములపొదికిని సమూహముకును పేరు
★ అథ పాంతశ్చతుర్వర ★	
ప్రాప్తరూపోబుధేరమ్యే	**ప్రాప్తరూప** త్రి ఇది అభిరూప సురూపశబముల
ప్యభిరూప సురూపవత్॥	వలెనే పండితునకును మనోజ్ఞమైనదానికిని పేరు
బహురూపశ్శివే విష్ణౌ	**బహురూప** పు ఇది శివునకును విష్ణువుకును
ధూన కే సరరే స్మరే।	సరరసమను ధూపద్రవ్యముకును తొండకును
	మన్మథునకును పేరు
వృకధూపస్తు సరళ	**వృకధూప** పు ఇది దేవదారుబంకతో చేసిన
ద్రవకృత్రిమధూపయో ॥(22)	ధూపద్రవ్యముకును అనేకసుగంధద్రవ్యములతో
	చేసిన ధూపద్రవ్యముకును పేరు
పరివాపస్తు పర్యుప్తౌ	**పరివాప** పు విత్తనములు చల్లుటకును నీళ్ళు
జలస్థానే పరిచ్ఛదే।	నిలుచుచోటుకును గుడారముకును పేరు
ఉపతాపస్త్వ రాయాంస్యా	**ఉపతాప** పు ఇది తొందరపాటుకును పరితాప
దుత్తాపగదయోరపి॥(23)	ముకును రోగముకును పేరు
అవలేపస్తు గర్వేస్యా	**అవలేప** పు ఇది గర్వముకును పూయుటకును
ల్లేపనే దూషణేఽపిచ।	దూషించుటకును పేరు
విప్రలాపో విరోధోక్తా	**విప్రలాప** పు విరోధవచనముకును అపార్థము
వపార్థ వచనేఽపిచ ॥ (24)	నిచ్చు వాక్యముకును పేరు
వృషాకపి శ్శివే విష్ణౌ	**వృషాకపి** పు శివునకును విష్ణువుకును అగ్నికిని
జ్వలనే చ వృషాకపి ః	పేరు
పరికంపో భయే కంపే	**పరికంప** పు ఇది భయముకును చలించుటకును పేరు

ऽపలాప ప్రేమ్ణ్యపహ్నవే॥	**అపలాప** పు ప్రేమకును కప్పుపుచ్చుటకును పేరు
బీజపుష్పం మరువకే	**బీజపుష్ప** న ఇది మరువముకును దమనము
తథా దమనకేऽ ఎచ।	కును పేరు
హేమపుష్పం జపాపుష్పే	**హేమపుష్ప** న ఇది మంకెనపువ్వుకును సంపెంగ
చంపకా శోకయోరపి॥	పువ్వుకును అశోక పుష్పముకును పేరు
నాగపుష్పస్తు పున్నాగ	**నాగపుష్ప** పు పొన్నచెట్టుకును నాగకేసరపు
నాగకేసర చంపకే।	చెట్టుకును సంపెంగ చెట్టుకును పేరు
పిండపుష్పమశోకేచ	**పిండపుష్ప** న ఇది అశోకపుష్పముకును మంకెన
జపాయాం చకుశేశయే॥ (27)	పూవుకును పద్మముకును పేరు
మేఘపుష్పంతు పిండాభ్రే	**మేఘపుష్ప** న ఇది వడగలికిని నదీజలముకును
నాదేయ జలయోరపి।	జలసామాన్యముకును పేరు
జలకూపీ కూపగర్తే	**జలకూపీ** స్త్రీ నూతికిని తటాకముకును పేరు
పుష్కరిణ్యాం చ కథ్యతే॥	
భవేచ్చామరపుష్పస్తు	**చామరపుష్ప** పు మామిడి చెట్టుకును మొగలి
చూతే కేతక కాశయో।	చెట్టుకును రెల్లుకును పేరు
★ అథ ఫాంత వర ★	
రేఫో రవర్ణే కథిత	**రేఫ** పు ఇది రేఫకును త్రి కుటిలునకును పేరు
కుత్సితే వాచ్యవన్మత।	
శఫం మూలే తరూణాం	**శఫ** న ఇది చెట్టుపేరుకును గోవుమొదలగువాటి
స్యాదవాదీనాం ఖురేऽ ఎచ॥	డెక్కకును పేరు
గుంఫ స్స్యాద్గుంఫనే బాహ్వో	**గుంఫ** పు ఇది పుష్పాదులను గుచ్చుటకును
రలంకారేऽ ఎ కీర్తిత।	బాహుపురికిని పేరు
శిఫా జటాయాం సరితి	**శిఫా** స్త్రీ ఇది చెట్టువూడకును శిఫానదికిని
మాంసికాయాం చ మాతరి॥ (2)	జటామాంసికిని తల్లికిని పేరు
★ అథ బాంతవర ★	
పూర్వాఖ్యా పూర్వజేష్వగ్ర్యే	**పూర్వ** త్రి. ఇది పూర్వమందుపుటిన దానికిని
దగ్రే ప్రాచి చ వాచ్యవత్।	ముందుజన్మనుటకును తూర్పు దిశకును పేరు
బింబం ఫలే బింబికాయాః	**బింబ** న దొండపండుకును ప్రతి బింబము

ప్రతిబింబే చ మండలే ॥(1)	కును పు సూర్యాదిమండలముకును పేరు
డింబ స్స్యాద్విప్లవ ప్లీహ్నో	**డింబ** పు ఇదిదేశోపద్రవముకును రొమ్మునకు
రేరండే పుష్పంచయే	నెడమ ప్రక్కనుండు మాంస విశేషముకును
	ఆముదపు చెటుకును పూలగుత్తికిని పేరు
స్తంబో గుచ్ఛే తృణాదీనా	**స్తంబ** పు ఇది గడి మొదలగువాటి దుబ్బుకును
మప్రకాండద్రుమేఽపిచ॥	మానులేని చెటుకును పేరు
శంబ స్స్యాన్ముసలాగ్రస్థ	**శంబ** పు ఇది రోకటిపొన్నుకును వజ్రాయుధ
లోహమండలకే ఎవా।	ముకును త్రి భాగ్యవంతునకును పేరు
శుభాన్వితే చ	
ఖర్వస్త్రిహ్రాస్వే సంఖ్యాం	**ఖర్వ** పు పొటివానికిని సంఖ్యాభేదముకును
తరేఽపిచ॥	పేరు
కంబు శ్శంబూకగజయో	**కంబు** పు ఇది నత్తగుల్లకును ఏనుగకును
గ్రీవావలయ శంఖయో ।	కంఠముకును శంఖముకును పేరు
జంబూ స్స్మేరుసరితి	**జంబూ** త్రి ఇది మేరుపర్వతమందలి నదికిని
ద్వీప ద్రుమవిశేషయో ॥(4)	జంబూద్వీపముకును నేరేడు చెట్టుకును పేరు
కంబి రంశే చ వంశస్య	**కంబి** త్రి ఇదివెదురులోని భాగముకును గరిటె
ఖజాకాయా మపీష్యతే।	కును పేరు
దర్వీ భవేత్ఖజాకాయాం	**దర్వీ** త్రి ఇది గరిటెకును పాముపడగకునుపేరు
ఫణాయా మురగస్య చ॥ (5)	
దార్వీ దారు వారిద్రాయాం	**దార్వీ** త్రి ఇది మానిపసపునకును దేవదారు
దేవదారు హరిద్రయో ।	చెటుకును పసపునకును పేరు
చార్వీతు శోభనా బుద్ధ్యో	**చార్వీ** త్రి పసపునకును బుదికిని పేరు
ర్లంబాశ్రీతిక్తతుంబయో ॥	**లంబా** త్రి ఇదిలక్ష్మికిని చేతియానుగచెటుకును పేరు
★ అథ బాంత త్రివరః ★	
కదంబ మాహు స్సద్ధార్ధే	**కదంబ** పు ఇది తెల్లావాలకును కడిమి చెటు
నీపేఽప నికురుంబకే।	కును సమూహముకును పేరు
కాదంబ కలహంసేష్వో।	
ర్ద్విజిహ్వోభుజగే ఖలే॥	**ద్విజిహ్వ** పు సర్పముకును దుర్మారునకును పేరు

గజాహ్వో కరిపిప్పల్యాం
గజాహ్వో హాస్తినాపురే।
నితంబో రోధస స్కంధే
శిఖరే చ కటీరకే ॥ (8)
హేరంబో విఘ్నరాజేస్యా
న్మహిషే శౌర్యగర్జితే।
కలంబ స్సాయకే నీపే
నాళిశాకే కలంబ్యపి ॥ (9)
ప్రలంబో దైత్యభేదే స్యా
త్తాలాంకురక శాఖయో ।
ప్రలంబో హారభేదే స్యా
త్త్రపుష్యేఽపి పయోధరే ॥ (10)
గంధర్వో మృగభేదే స్యా
త్పుంస్కోకిల తురంగయో ।
అంతరాభవసత్వే చ
గాయనే ఖేచరేఽపిచ ॥
గోతుంబశ్చిర్భ వృంతే స్యా
ద్గవాదన్యా ఫలేఽపిచ।
భూజంబూరపి గోధూమే
వికంకత ఫలేఽ పిచ ॥ (12)

గజాహ్వో స్త్రీ ఇది ఏనుగ ఎప్పలికిని హస్తినా పురికిని పేరు
నితంబ పు ఇది ఒడుకును చెటు మొదలుకును పర్వత శిఖరముకును స్త్రీల కటి ప్రదేశముకును పేరు
హేరంబ పు ఇది విఘ్నేశ్వరునకును ఎనుబోతుకును శౌర్యముచేత గరించుటకును పేరు
కలంబ పు ఇది బాణముకును కడిమిచెటుకును ఈ స్త్రీ తూటికూరకును పేరు
ప్రలంబ పు ప్రలంబాసురునకును తేగకును కొమ్మకును ముక్తాహారముకును సీసముకును కుచముకును పేరు
గంధర్వ పు ఇది కస్తూరి మృగముకును పురుష కోకిలకును అశ్వముకును అంతర పిశాచముకును గానము చేయువానికిని గంధర్వుడను దేవ యోని విశేషునకును పేరు
గోతుంబ పు ఇది నక్కదోసకాయకును ఎన్న సొపరకాయకును పేరు
భూజంబూ స్త్రీ ఇది గోధుమలకును పుల్ల వెలగపండుకును పేరు

★ అథ బాంతశ్చతుర్వర ★

చలజిహ్వో ఖతో వాంస్రే
క్రమేళక శునోరపి।
శతపర్వా చ దూర్వాయాం
భాగ వస్య స్త్రియామపి ॥ (13)
రాజజంబూస్తు జంబూభి
త్పిండఖర్జూరయోరపి।

చలజిహ్వా త్రి ఘాతుకునకును పు ఒంటెకును కుక్కకును పేరు
శతపర్వా స్త్రీ ఇది గరికెగడికిని శుక్రాచార్యుని భార్యకును పేరు
రాజజంబూ స్త్రీ ఇది అల్లనేరేడు చెటుకును ముద ఖరూరముకును పేరు

★ అథబాంతపంచవర్ణ ★

ధూళీకదంబో నీపే స్యా	**ధూళికదంబ** పు ఇది కడిమిచెట్టుకును నెమ్మి
త్తినిశే వరుణద్రుమే॥ (14)	చెట్టుకును ఉలిమిడిచెట్టుకును పేరు
గోరక్షజంబూ రోధూమే	**గోరక్షజంబూ** స్త్రీ ఇది గోధుమలకును జిబిలికె
తధా గోరక్షతండులే।	చెట్టుకును పేరు
సృగాలజంబూ రోతుంబే	**సృగాలజంబూ** స్త్రీ ఇది నక్కదోస చెట్టుకును
క్వాం ఘోంటాఫలే ఎ చ॥(15)	రేగుపండుకును పేరు

★ అథ భాంత వర ★

భస్స్యాచ్ఛుక్రే మయూఖే భా	**భ** పు ఇది శుక్రాచార్యునకును స్త్రీ కిరణము
భం నక్షత్రే ప్రకీర్తితం।	కును న నక్షత్రముకును పేరు
భూ పృధివ్యాం స్థానమాత్రే	**భూ** స్త్రీ ఇది భూమికిని ప్రదేశముకును పేరు

★ అథ భాంతో ద్వివర్ణ ★

స్వభూ ర్వేధస శార్జ్గిణో॥	**స్వభూ** పు ఇది బ్రహ్మకును విష్ణువుకును పేరు
శుభో యోగే శుభం క్షేమే।	**శుభ** పు పంచాంగయోగ విశేషముకును న మంగళముకును పేరు
నిభో వ్యాజసదృక్షయో	**నిభ** పు ఇది మిషకును త్రి ఉపమావాచకముకును పేరు
విభు శ్శివే ప్రభౌ నిత్యే।	**విభు** పు ఇది శివునకును ప్రభువుకును నిత్యునకును పేరు
శంభు ర్బ్రహ్మార్హతో ర్హరే॥ (2)	**శంభు** పు బ్రహ్మకును బుదదేవునకును శివునకును పేరు
దంభస్తు కైతవే కల్కే	**దంభ** పు ఇది మిషకును డాంబికవేషముకును పేరు
డింభో బాలిశ పోతయో	**డింభ** పు ఇది మూరునకును బాలునకును పేరు
జంభో దైత్యాంతరే దంభే	**జంభ** పు ఇది జంభాసురునకును కపటము
జంబీరే భక్షణేऽ ఎ చ॥ ( )	కును నిమ్మచెట్టుకును తినుటకును పేరు
కుంభ స్స్యాత్కుంభ కర్ణస్య	**కుంభ** పు ఇది కుంభాసురునకును విటునకును
సుతే వేశ్యాపతౌ ఘటే।	కడవకును కుంభరాశికిని ఏనుగ కుంభసలము
రాశిభేదే ద్విపాంగే చ	కును న తెల్లతెగడకును గుగిలపు చెట్టుకును

కుంభం త్రివృతిగుగ్గులౌ॥ (4) ఈ త్రీ పాటలవృక్షముకును నాచుకును ఎడతకును తేకు చెటుకును పేరు
కుంభీతు పాటలా వారి
పర్ణీ ఎరర కట్ఫలే।
గర్భో భ్రూ ణేऽర్భ కే కుక్షౌ **గర్భ** పు ఇది గర్భస ఎండముకును బాలునకును కడుపునకును గర్భ సంధియను వాటకాంగముకును వాతరోగముకును అన్నముకును అగ్నికిని పేరు
సంధౌ ఎవనసంకటేవే॥ (5)
లన్నే వహ్నౌ
వధో జృంభో ముఖఖేం **జృంభ** పు ఇది ఆవలింతకును వళ్ళు విరుపునకును వికసించుటకును పేరు
దాంగ భంగయో ।
జృంభో మతో వికాసే చ
స్తంభస్స్యాద్ణ జడత్వయో ॥(6) **స్తంభ** పు ఇది స్తంభముకును నిశ్చేష్టత్వముకును పేరు
రంభా కదళ్యప్సరసో **రంభా** త్రీ ఇది అరటిచెటుకును అప్సర త్రీకిని పు వెదురు కర్రకును పేరు
రంభోవైణవదండకే।
సభా సామాజికే ద్యూతే **సభా** త్రీ ఇది సభికునకును జూదముకును సభకును చావడికిని పేరు
గోష్ఠీ మందిరయోరపి॥ (7)
శోభా కాంతీ చ్ఛయోరుక్తా **శోభా** త్రీ కాంతికిని అభిలాషకును పేరు
దృగ్భూ పన్నగ వజ్రయో । **దృగూ** త్రీ ఇది సర్పముకును వజ్రాయుధముకును పేరు

నాభి ప్రాణ్యంగకే క్షత్రే **నాభి** ఇది ఉదరమందలిసుడికిని పు క్షత్రియునకును చక్రమునడిమి రంధ్రముకును చక్రవర్తికిని ప్రధానునకును కస్తూరికిని పేరు
చక్రాంత శ్చక్రవర్తినో ॥(8)
నాభి ప్రధానే కస్తూరీ
మదేచక్వచిదీరిత ।

★ **అథభాంత త్రివర్ణ** ★

కరభో మణిబంధాది **కరభ** పు ఇది మణిబంధము మొదలు చిటికిన వ్రేలివరకునుండు హస్తము బవా ప్రదేశముకును ఒంటెకును పేరు
కనిష్ఠాంతే క్రమేళకే॥ (9)

శరభ శ్శలభే చాష్టా **శరభ** పు ఇది మిడుతకును ఎనిమిది కాళ్ళగల శరభమను మృగముకును ఒంటెకును పేరు
ఎదేప్రోక్తో మృగాంతరే।
ఋషభ స్స్వరభేదే స్యా **ఋషభ** పు సప్తస్వరములయందలి ఋషభ

దష్టవరౌషధే వృషే॥(10)	స్వరముకును ఋషభమను ఓషధికిని ఎదుకును
శ్రేష్ఠార్థే చ వరాహాన్య	శ్రేషవాచకముకును పందితోకకును కణరంధ్ర
పుచ్ఛే రంధ్రే చ కర్ణయో ।	ముకును ఈ శ్రీ దూలగొండిచెటుకును మాచ
ఋషభీ శూకశంబ్యాం స్యా	కమ్మకును విధవకును వృక్షవిశేషముకును పేరు
న్నరాకార స్త్రియామపి॥(11)	
విధవాయాం శిరాలాయాం	
వృషభ పుంగవే వృషే।	**వృషభ** పు శ్రేషునకును ఎదుకును పేరు
వల్లభో దయితేఽధ్యక్షే	**వల్లభ** పు ఇది భర్తకును అధిపతికిని మంచి
కులీనా శ్వేఽపి వల్లభ ॥	జాతి గుఱ్ఱముకును పేరు
దుర్లభ కచ్చురే జ్ఞేయో	**దుర్లభ** పు ఇది కచ్చోరముకును త్రి పొంద
దుష్ప్రాపే వల్లభేఽ పి చ।	శక్యముగాని దానికిని ప్రియమైన దానికిని పేరు
నికుంభ కధితో దంత్యాం	**నికుంభ** పు ఇది నాగదంతిచెటుకును నికుంభా
కుంభకర్ణ సుతేఽపిచ ॥ (13)	సురునకును పేరు
కుసుంభో హేమని మహా	**కుసుంభ** పు ఇది బంగారుకును కుసుంభా
రజనే చ కమండలౌ।	పువ్వుకును కమండలముకును పేరు
విష్టంభ ప్రతి బంధేఽ పి	**విష్టంభ** పు ఇది ప్రతిబంధముకును రోగవిశేష
(వైధవ్యేచ ప్రయుజ్యతే)	ముకును పేరు
రోగభేదేఽపి కీర్తిత ॥ (14)	
విస్రంభ కేళికలహా	**విస్రంభ** పు ఇది ప్రణయకలహముకును విశ్వాస
విశ్వాసే ప్రణయేఽ పి చ।	ముకును ప్రేమకును పేరు
విష్కంభో యోగభేదేస్యా	**విష్కంభ** పు ఇది పంచాంగయోగవిశేషముకును
ద్విస్తార ప్రతిబంధయో ॥ (15)	విస్తారముకును విఘ్నముకును నాటకాంగము
రూపకాంగ ప్రభేదేచ	కును యోగబంధవిశేషముకును పేరు
బంధభేదే చ యోగినాం।	
కకుభో రాగభేదేఽ పి	**కకుభ** పు ఇది కకుభరాగముకును వీణకరిదె
వీణాంగేఽర్జున పాదపే॥(16)	కును కొడిశచెటుకును పేరు
ఆరంభస్తు త్వరాయాంస్యా	**ఆరంభ** పు ఇది వేగిరపాటుకును ప్రయత్నము
దుద్యమే వధదర్పయో ।	కును చంపుటకును దర్పముకును పేరు

సురభి శ్చంపకే స్వర్ణే జాతీఫలవసంతయో ॥ (17) గంధోపలే సౌరభేయ్యాం సల్లకీ మాతృభేదయో । సుగంధే చ మనోజ్ఞే చ వాచ్యవత్సురభి స్స్మృతం ॥ (18)	**సురభి** పు ఇది సంపెంగచెట్టుకును బంగారు కును జాజికాయకును వసంతఋతువుకును గంధపు గుళికె కును స్త్రీ కామధేనువుకును అందుగు చెట్టుకును మాతృ విశేషముకును త్రి పరిమళించు దానికిని మనోహరమైన దానికిని పేరు
సనాభి స్సదృ శే జ్ఞాతా	**సనాభి** త్రి ఇది సమానమైనదానికిని పు జాతికిని పేరు
వాత్మభూర్వేధస స్మరే ।	**ఆత్మభూ** పు ఇది బ్రహ్మకును మన్మథునకును పేరు
వర్షా భూ పునర్నవాయాం ప్లవే కించుళకేఽపిచ	**వర్షాభూ** పు ఇది గలిజేరుచెట్టుకును కప్పకును వానపాముకును పేరు
దుందుభి ర్దితిజే భేర్యా మక్షబిందుత్రికద్వయే ॥ (20)	**దుందుబి** పు ఇది రాక్షసునకును పాచిగ లాటలందలి ఇత్తిగకును పేరు
వైదర్భం వాక్య వక్రత్వే వైదర్భశ్చ నృపాంతరే।	**వైదర్భ** న ఇది వాక్యచమత్కారముకును పు విదర్భదేశపు రాజుకును పేరు
గర్దభో గంధభేదే స్యా దర్దభం కైరవేఖరే ॥ (21) గర్ద భో దర్గభీ క్షుద్ర రోగజంతువిశేషయో।	**గర్దభ** పు ఇది పరిమళవిశేషముకును న తెల్లకలు వకును పు గాడిదకును ఈ స్త్రీ రోగవిశేష ముకును జంతువిశేషముకును పేరు
కకుప్శోభా దిశో శ్శాస్త్రే ప్రవేణ్యాం చంపకస్రజి ॥ (22)	**కకుప్** స్త్రీ ఇది శోభకును దిక్కుకును శాస్త్రము కును ఎనుగమీదపరచెడు చిత్రకంబళికిని పేరు
★ అథభాంతశ్చతుర్వర్ణ ★	
లవష్టంభ సువర్ణే చ స్తంభ ప్రారంభయోరపి।	**అవష్టంభ** పు ఇది బంగారుకును నిశ్చేష్టత్వము కును ప్రారంభముకును పేరు
శాతకుంభం సువర్ణే స్యా చ్ఛాతకుంభోఽశ్వమారకే॥	**శాతకుంభ** న ఇది బంగారుకును కారెనుబోతు కును పేరు
★ అథ మాంత వర ★	
మశ్శివేమా రమాయాంస్యా న్మా ని షధే వ్యయంమతం।	**మ** పు ఇది శివునకును స్త్రీ లక్ష్మికిని నిషేధ ముకును పేరు

★ అధమాంతో ద్వివర ★

కిం వితర్కే పరిప్రశ్నే క్షేపేనిందాప్రకారయో ॥ (1)	**కిమ్** త్రి ఇది ఊహకును అడుగుటకును ఆక్షేపించుటకును నిందకును విధముకును పేరు
దమస్తు దమథే దండే కర్దమే దమనేఽపి చ।	**దమ** పు ఇది తపఃక్లేశాదులను సహించుటకును దండోపాయముకును బురదకును బాహ్యేంద్రియ నిగ్రహత్వముకును పేరు
గమో ద్యూత ప్రభేదేస్యా దపర్యాలోచనేఽధ్వని ॥	**గమ** పు ఇది ద్యూతభేదముకును ఆలోచించక పోవుటకును మార్గముకును పేరు
ద్రుమ స్తరౌ పారిజాతే ద్రుమ కింపురుషేశ్వరే।	**ద్రుమ** పు ఇది వృక్షముకును పారిజాతపుచెట్టుకును కింపురుషనాయకునకును పేరు
భ్రమోఽంబు నిర్గమే భ్రాంతౌ కుందాఖ్యే శిల్పి యంత్రకే ॥ (3) (మూర్ఛాయాం చ జలా వర్తే భ్రమణే చ భ్రమోవిదు)	**భ్రమ** పు ఇది నీటికాలువకును భ్రాంతికిని కుందమనెడి సానపట్టు చక్రముకును మూర్ఛరోగ విశేషముకును నీటిసుడికిని తిరుగుటకును పేరు
హిమం శీతే తుషారే చ చందనే చ హిమం విదు ॥	**హిమ** న ఇది చల్లదనముకును మంచుకును మంచిగంధముకును పేరు
రమాలక్ష్మ్యాం రమ కాంతే రక్తా శోక ద్రుమే స్మరే।	**రమా** స్త్రీ ఇది లక్ష్మికిని పు పెనిమిటికిని రక్తాశోక వృక్షముకును మన్మథునకును పేరు
యమో దండధరే ధ్వాంక్షే సంయమే యమజేఽపిచ ॥ (5) శరీర సాధనాపేక్ష నిత్యకర్మణి చోచ్యతే।	**యమ** పు ఇది దక్షిణదిక్పాలునకును జముడు కాకికిని నియమముకును త్రి కవలవాండ్లకును పు దేహసాధనమునపేక్షించునిత్యకర్మకును పేరు
క్రమ శ్శక్తౌ పరీపాట్యాం క్రమశ్చరణకంపయో ॥	**క్రమ** పు ఇది సామర్థ్యముకును పరిపాటికిని పాదముకును చలించుటకును పేరు
క్షౌమ మట్టే దుకూలే స్యా దత సీవసనేఽపి చ।	**క్షౌమ** న ఇది కోటబురుజుమీదిశాలకును వెలిపట్టు వస్త్రముకును అగిసెనారతోనేసినవస్త్రముకును పేరు
క్షేమం స్యాన్మంగళే లబ్ధ రక్షణే చోరకేఽపి చ ॥ (7)	**క్షేమ** న ఇది శుభముకును పొందబడినరక్షణ గలదానికిని చోరకమనుగంధద్రవ్యముకును త్రీ

క్షేమాధనహరీ గౌర్యో
క్షమ ఖ్యా క్షమాన్వితే।
క్షితిక్షాంత్యో క్షమాఖ్యాతా
వాతే శక్తే చ వాచ్యవత్॥(8)
ఆమో రోగే తద్విశేషేఽ
ప్యామోఽపక్వేతు వాచ్యవత్।
కామ స్మరేఽభిలాషే చ
కామో రేతో నికామయో ॥(9)
అవ్యయం త్వ భ్యనుజ్ఞయాం
యామస్తు ప్రహరేవ్రతే।

శ్యామ స్స్యాన్మేచకే వృద్ధ
దారకే హరితే ఘనే ॥ (10)
వటద్రుమే ప్రయాగస్య
శ్యామ శ్యామా తు వాగుజా।
అప్రసూతాంగనాయాం చ
తథా సోమలతౌషధౌ ॥ (11)
త్రివృతా శారిబాగుంద్రా
నిశాకృష్ణా ప్రియంగుషు।
శ్యామా నీల్యాం ఎ కే శ్యామం
మరిచే లవణాంతరే॥
శ్యామో దమనకే గంధ
తృణే శ్యామే భిధేయవత్।
గుల్మస్స్తంబే ప్లీహ్ని ఘట్ట
సైన్యయో స్సైన్య రక్షణే ॥(13)
గుల్మీ స్యాదామలక్యేలా
పర్ణికావస్త్రవేశ్మసు।

చండమనెడు గంధద్రవ్యముకును పార్వతికిని పేరు

క్షమ పు ఇది ఓరిమిగలవానికిని **క్షమా** స్త్రీ భూమికిని ఓరిమికిని త్రి ఇషమైనదానికిని సమర్థమైనదానికిని పేరు

ఆమ పు ఇది రోగముకును రోగవిశేషముకును త్రి వచనముగాని దానికిని పేరు

కామ పు ఇది మన్మథునకును కోరికకును రేతస్సుకును మిక్కిలియనుటకును అ అంగీకరించుటకును పేరు

యామ పు ఇది జాముకాలముకును నియమముకును పేరు

శ్యామ పు ఇది నలుపువరముకును బోదికూరకును ఆకుపచ్చవర్ణముకును మబ్బుకును ప్రయాగయందలి వటవృక్షముకును స్త్రీ క్రాలుచెటుకును సంతానముకలుగని స్త్రీకిని సోమలతకును తెల్ల తెగడకును నల్లసుగంధి పాలచెటుకును నాగముస్త కును పసుపునకును ఎప్పలిచెటుకును ప్రేంకణపుచెటుకును నీలిచెటుకును పు కోకిలకును న మిరియముకును సంధులవణముకును పు దమనవృక్షముకును సుగంధిచెటుకును త్రి నల్లనిదానికిని పేరు

గుల్మ పు ఇది దుబ్బకును వక్షముయొక్క ఎడమభాగమందుండు మాంసవిశేషముకును నీళ్ళరేవుకును సైన్యవిశేషముకును సేనానివేశముకువేయు ఆవరణకును స్త్రీ ఉసరిగచెటుకును ఎలచెటుకును గుడారముకును పేరు

జాల్మ స్స్యాత్పామరే(క్రూరే	**జాల్మ** త్రి ఇది మూఢునకును క్రూరునకును
జాల్మో౽సమీక్ష్య కారిణి॥(14)	ఆలోచించకపనిచేయువానికిని పేరు
గ్రామ స్స్వరే సంవసథే	**గ్రామ** పు ఇది సంగీతస్వరముకును పల్లెటూరు
బృందే శబ్దాదిపూర్వక ।	కును శబ్దాదులు పూర్వమందుగల గ్రామపదము
	కును సమూహముకును పేరు
భీమో౽మ్లవేత సే శంభౌ	**భీమ** పు ఇది పుల్లప్రబ్బలిచెట్టుకును శివునకును
ఘోరేచా౽ఎ వృక్షోదరే॥	భయానకరసముకును భీమునకును పేరు
యుధ్మస్సంగ్రామధనుషో	**యుధ్మ** పు ఇది యుద్ధముకును ధనుస్సుకును పేరు
రిష్మ కామ వసంతయో ।	**ఇష్మ** పు ఇది మన్మథునకును వసంతునకును పేరు
తోక్మం క్లర్ణ మలే తోక్మో	**తోక్మ** న ఇది గులిమికిని పచ్చవర్ణముకును
హరితే చ హరిద్యవే॥	పచ్చయవలకును పేరు
రుక్మం చ కాంచనే లోహే	**రుక్మ** న ఇది బంగారుకును నల్లఉక్కుకును పేరు
ఖర్మంక్షౌమే చ పౌరుషే।	**ఖర్మ** న ఇది పటుబటకును పౌరుషముకును పేరు
ధర్మ పుణ్యే యమే న్యాయే	**ధర్మ** పు ఇది అదృష్టముకును పు యమున
స్వభావా చారయో (క్రతౌ॥(17)	కును పు న్యాయముకును స్వభావముకును
ఉపమాయామహింసాయాం	ఆచారముకును యజ్ఞముకును ఉపమానము
చాపే చోప నిగద్యతే।	కును అహింసకును పు ధనుస్సుకును పేరు
ఘర్మ స్స్యాదాతపే గ్రీష్మే౽	**ఘర్మ** పు ఇది ఎండకును గ్రీష్మఋతువుకును
ప్యుష్ణ స్వేదాంభసోరపి॥(18)	వేడిమికిని చెమటకును పేరు
జిహ్మస్తుకుటిలే మందే	**జిహ్మ** త్రి ఇది కుత్సితముకును అలసునకును
జిహ్మస్తృగరుపాదపే।	పు ఇది గ్రంధితగరపు చెట్టుకును పేరు
సూక్ష్మ(స్యా)స్స్యాత్కతకో౽ధ్యాత్మే	**సూక్ష్మ** పు ఇది ఇండుగచెట్టుకును బ్రహ్మపదార్థ
ప్యణౌ సూక్ష్మో౽ల్పకే౽న్యవత్॥	ముకును నెరసుకును త్రి అల్పమైన దానికిని పేరు
భీష్మస్తు భీషణే రుద్రే	**భీష్మ** పు ఇది భయానకరసముకును శివునకును
గాంగేయే చ నిశాచరే।	భీష్మునకును రాక్షసునకును పేరు
శుష్మం తేజో౽ర్కయోరుక్తం	**శుష్మ** న ఇది ప్రకాశముకును పు సూర్యున
	కును పేరు
సూమం క్షీరే నభస్యమ॥	**సూమ** న ఇది క్షీరముకును ఆకాశముకును పేరు

దస్మస్తు యజమానే స్యా
దం చౌరే హుంతాశనే।

దస్మ పు ఇది యజ్ఞముచేయువానికిని దొంగ కును అగ్నికిని పేరు

రామ పశువిశేషే స్యా
జ్జామదగ్న్యే హలాయుధే ॥(21)
రాఘవే చాంత శ్వేత
మనోజ్ఞేషు చ వాచ్యవత్।
రామాంగనా వాంగుళయో
రామం వాస్తుకకుష్ఠయో ॥(22)

రామ పు ఇది వృకమారమను మృగముకును పరశురామునకును బలరామునకును శ్రీరాము నకును త్రి నల్లనిదానికిని తెల్లనిదానికిని మనో హరమైన దానికిని స్త్రీ ఆడుదానికిని ఇంగిలీ కముకును న చక్రవర్తికూరకును కుష్ఠవ్యాధికిని పేరు

వామం సవ్యేప్రతీపే చ
ద్రవిణే చాతిసుందరే।
పయోధరే హరే కామే
విద్యాద్వామాం చ స్త్రియాం॥(23)
వామీస్సృగాలీ కరభీ
రాసభీ బాడభీషు చ।

వామ న ఇదిఎడమభాగముకును ప్రతికూలము కును ధనముకును మిగులచక్క దనముకును పు మేఘముకును శివునకును మన్మథునకును స్త్రీ చక్కని స్త్రీకిని ఈ స్త్రీ ఆడజాతులైన నక్క కును ఒంటెకును గాడిదకును అశ్వముకును పేరు

పద్మ స్స్యాత్పన్నగే వ్యూహే
నిధౌ సంఖ్యాంతరేऽంబుజే॥
పద్మకే బిందుజాలేऽ ఎ
పద్మాభాంగే శియోరపి।

పద్మ పు ఇది సర్పవిశేషముకును పు పద్మవ్యూహము కును కుబేరునిపద్మనిధికిని సంఖ్యావిశేషముకును తామరపువ్వుకును న పద్మకాష్ఠమను ఓషధికిని ఎనుగ యొడలియందలి తెల్లపొడమచ్చలకును స్త్రీ పద్మ కాంతివంటి కాంతిగల స్త్రీకిని లక్ష్మికిని పేరు

సోమ కుబేరే ఎత్రుదేవతాయాం
వసుప్రభేదే చ సుధాకరే చ।
ద్రివ్యౌషధీ సోమలతా సమీర
కర్పూరనీ రేషు చ వానరే చ॥(25)

సోమ పు ఇది కుబేరునకును సోముడను ఎత్రు దేవతకును అష్టవసువులలోనొకదానికిని చంద్రున కును దేవలోకమందలి ఓషధికిని సోమలతకును వాయువుకును కర్పూరముకును జలముకును వానర విశేషముకును పేరు

భూమి క్షితౌ స్థానమాత్రే
వమి ర్వాంతౌ హుంతాశనే।
రశ్మిరంశౌ ప్రగ్రహే చ
జామి స్స్వసృకుల స్త్రియో ॥ (26)

భూమి స్త్రీ ఇది భూమికిని ప్రదేశముకును పేరు
వమి స్త్రీ ఇది వమనునకును అగ్నికిని పేరు
రశ్మి స్త్రీ ఇది కిరణముకును కళ్ళెముకును పేరు
జామి స్త్రీ ఇది తోబుట్టువుకును కులస్త్రీకిని పేరు

నేమి స్త్రీకాయాం కూపస్య
చక్రాంతే తినిశద్రుమే।

నేమి స్త్రీ ఇది నూతిమీద నీళ్ళు తీయుటకు కటిన గిలక మొదలయిన వాటికిని చక్రము యొక్క అంచుకును పు నెమ్మిచెటుకును పేరు

నేమ కాలేఽవధౌ గర్తే
ప్రకారే కైతవేఽప చ॥
క్రిమి స్స్యాత్కృమివత్కీటే
లాక్షాయాం కృమిలేఖరే।
కామి స్స్యాత్కాముకే రత్యాం
హోమి స్సర్పిషి పావకే॥
ఊర్మిస్తు రంగే పీడాయాం
వేగే భంగ ప్రకాశయో।
ఉత్కంఠా వస్త్రసంకోచ
లేఖయోరపి కీర్తితా॥ (29)

నేమ పు ఇది కాలముకును అంతముకును గోతికిని ప్రాకారముకును మిషకును పేరు
క్రిమి పు. ఇది పురుగుకును లక్కకును **కృమి** త్రి పురుగులు పటినదానికిని పు గాడిదకును పేరు
కామి పు ఇది విటునకును స్త్రీ రతీదేవికిని పేరు
హోమి పు ఇది నేతికిని అగ్నికిని పేరు
ఊర్మి ఇది అలకును బాధకును వేగముకును భంగముకును ప్రకాశముకును పేడుకకును (ఇషవస్తువయందాసక్తి) బటుకుచ్చెళ్ళపంక్తికిని పేరు

లక్ష్మీశ్శ్రీరివ సంపత్తి
శోభాపద్మాప్రియంగుషు।
కిర్మీ పలాలే శాలాయాం
లోహపుత్ర్యాము దీరితా॥
శమీసక్తు ఫలాయాం చ
శింబా యామప (వలులో)వాగుజా।
బ్రాహ్మీ తు భారతీ సోమ
వల్లరీ బ్రహ్మశక్తిషు॥ (31)
ఖంజికాపంక గడకా
శాకభేదేషు చ స్మృతా।

లక్ష్మీ స్త్రీ ఇది శ్రీ అను శబ్దమువలెనే సమృద్ధికిని కాంతికిని లక్ష్మికిని ప్రేంకణపుచెట్టుకును పేరు
కిర్మీ స్త్రీ ఇది మాంసముకును గృహవిశేషముకును లోహపుబొమ్మకును పేరు
శమీ స్త్రీ ఇది జమ్మిచెటుకును కాయధాన్యము లపొటుకును క్రాలుచెటుకును పేరు
బ్రాహ్మీ స్త్రీ ఇది సరస్వతికిని సోమలతకును శివుని సప్తమాతృకలలో నొకతెకును గంటుభారంగికిని మత్స్యవిశేషముకును పొన్నగంటికూరకును పేరు

సమా వర్షే సమంతుల్యే
సాధౌ సదృశేఽ న్యవత్॥(32)

సమా/ పు నిత్యబహువచనం ఇది సంవత్సరముకును త్రి ఉపమావాచకముకును యోగ్యమైన దానికిని సమానమైనదానికిని పేరు

సీమాఽఽఘాటే స్థితౌ క్షేత్రే
మర్యాదా వేలయోరపి।

సీమా స్త్రీ ఇది పొలిమేరకును ఉనికికిని వరిమడికిని హదుకును ఒడుకును పేరు

క్షుమా ऽతసీ నీలికయో	**క్షుమా** స్త్రీ ఇదిఅగిసెచెటుకును నిలిచెటుకు ను పేరు
(రుమా)ర్నుమా నామ్నివరద్యుతౌ॥(33)	**నుమా** స్త్రీ ఇద పేరుకును శ్రేషకాంతికిని పేరు
ఉమాతసీ హైమవతీ	**ఉమా** స్త్రీ ఇది అగిసెచెటుకును పార్వతికిని
హరిద్రాకీర్తి కాంతిషు।	పసపునకును కీర్తికిని ప్రకాశముకును పేరు
రుమా సుగ్రీవ దారేషు	**రుమా** స్త్రీ ఇదిసుగ్రీవుని భార్యకును సంబరీదేశ
విశిష్టలవణాకరే॥ (34)	మందలి ఉప్పుగనికిని పేరు
★ అథ మాంత త్రివర్ణ ★	
ఉత్తమా దుగ్ధికాయాంస్యా	**ఉత్తమా** స్త్రీ ఇది చిరుపాలచెటుకును త్రి
దుత్కృష్టే చోత్తమోऽన్యవత్।	శ్రేషమైనదానికిని యోగ్యమైనదానికిని పేరు
మధ్యమ స్స్యాత్స్వరే మధ్యే	**మధ్యమ** పు ఇది మధ్యమస్వరముకును నడుము
మధ్యదేశే చ మధ్యజే॥ (35)	కును పు మధ్యప్రదేశముకును త్రి మధ్యయందె
వాచ్య వన్మధ్యమాతూక్తా	నదానికిని స్త్రీ ఇది పౌర్ణమాస్యకును క్రొత్తగా
రాకా దృష్టరజ స్త్రియో ।	రజస్వలయైన స్త్రీకిని తామరదుదుకును 3 అక్షర
కర్ణి కా త్ర్యక్షరచ్ఛంద	ముల ఛందముకును చేతినడిమి వ్రేలికిని పేరు
కరమధ్యాంగుళీషుచ॥ (36)	
ऽధమ కుత్సితే న్యూనే	**అధమ** త్రి కుటిలమైనదానికిని తక్కువయైన దానికిని పేరు
ప్రక్రమోऽవసరేక్రమే।	**ప్రక్రమ** త్రి ఇదిసమయముకును వరుసకును పేరు
విక్రమ క్రాంతిమాత్రేస్యా	**విక్రమ** పు ఇదిఆక్రమించుటకును శౌర్యాతిశయ
ద్విక్రమ శ్శక్తిసంపది॥	ముకును పేరు
సంక్రమ క్రమణే సమ్య	**సంక్రమ** పు ఇదిఆక్రమించుటకును నీటికాలువ
గ్వారి సంచారయంత్రకే।	లు మొదలయిన వాటిపైని సంచరించుటకును కఠిన వంతెన మొదలయిన వాటికిని పేరు
నిష్క్రమో బుద్ధిసంపత్తౌ	**నిష్క్రమ** పు ఇది బుదిబలముకును బయలుదేరు
నిరమే దుష్కులేऽ ఎ చ॥	టకును చెడకులముకును పేరు
ఆగమ శ్శాస్త్ర ఆయాతే	**ఆగమ** పు ఇది శాస్త్రముకును వచ్చుటకును పేరు
విభ్రమో భ్రాంతి హావయో ।	**విభ్రమ** పు ఇది భ్రమకును స్త్రీలవిలాసవిశేష ముకును పేరు

సంభ్రమస్తు భయేఽఎ స్యా	**సంభ్రమ** పు ఖది భయముకును భయాదులచేత
త్సంవేగా దరయోరపి॥	నైన తొందరకును ఆదరముకును పేరు
విద్రుమో రత్నవృక్షేస్యా	**విద్రుమ** పు ఇది పగడపు చెట్టుకును పగడము
త్ప్రవాళే పల్లవేఽ ఎ చ।	కును చిగురు టాకుకును పేరు
ఆశ్రమో బ్రహ్మచర్యాది	**ఆశ్రమ** పు బ్రహ్మచర్యము మొదలగు 4ఆశ్రమము
చతుష్కేఽఎ మఠేఽ ఎచ॥(40)	లకును యత్యాదుల నివాస సానముకును పేరు
సత్తమశ్చాన్య వత్పూజ్యే	**సత్తమ** త్రి ఇది పూజ్యమైన దానికిని శ్రేష్ఠమైన
శ్రేష్ఠసా ధీయసోరపి।	దానికిని యోగ్యమైన దానికిని పేరు
నియమో యంత్రణాయాంస్యా	**నియమ** పు ఇది నియమించుటకును ప్రతిజ్ఞ
త్ప్రతిజ్ఞాయాంచ నంయమే॥(41)	కును వ్రతనిషకును పేరు
నిగమోవాణిజే పుర్యాం	**నిగమ** పు ఇది వర్తకునకును పట్టణముకును
పథి వేదే వణిక్పథే।	మార్గముకును వేదముకును బజారుకును పేరు
నైగమ స్స్యాదుప నిష	**నైగమ** పు ఇది ఉపనిషత్తుకును వర్తకునకును
ద్వణిజోర్నాగరేఽఎ చ॥(42)	శౌరికిని పేరు
కలమో లేఖినీ చౌర	**కలమ** పు ఇది వ్రాతకలముకును దొంగకును
శాలిలా క్షారసేషు చ।	కలమధాన్యముకును లాక్షారస ముకును పేరు
తలిమం కుట్టిమే తల్పే	**తలిమ** న ఇది రాతితో కట్టబడిన భూమికిని
చంద్రహాసే వితానకే॥(43)	శయ్యకును పెద కత్తికిని ఛాదినీకిని పేరు
పరమం స్యాదనుజ్ఞాతేఽ	**పరమ** అ ఇది అంగీకరించబడిన దానికిని త్రి
ప్యవ్యయం పరమంపరే।	శ్రేష్ఠమైన దానికిని ముఖ్యమైన దానికిని మొదటి
పరమం స్త్రాత్ప్రధానాద్యో	దానికిని ఓంకారముకును పేరు
రోంకారేఽఎ త ధోచ్యతే॥	
కుసుమం పుష్పఫలయో	**కుసుమ** న ఇది పుష్పముకును ఫలముకును
స్త్రీరజో నేత్రరోగయో ।	ముట్టురక్తముకును నేత్రరోగముకును పేరు
కృత్రిమం రచితే ప్రోక్తం	**కృత్రిమ** త్రి చెయ్యబడినదానికిని న అందుగబంకతో
స్సిల్హకే లవణాంతరే॥	చేసిన ధూపద్రవ్యముకును విడ్లవణ ముకును పేరు
సుషమం చారు సమయో	**సుషమ** త్రి సుందరమైన దానికిని సమమైన
స్సుషమా పరమద్యుతౌ।	దానికిని స్త్రీ ఉత్కృష్ట కాంతికిని పేరు

సుషమ శ్శిశిరే చారౌ
సుషీమ పన్నగాంతరే ।(46)

సుషీమ త్రి చల్లని దానికిని సుందరమైన దానికిని పు సర్పవిశేషముకును పేరు

పంచయో రాగభేదే స్యా
త్పంచానామపి పూరణే।
పంచమ శ్చతురే వ్యాద్యే
పంచమీ పాండవస్త్రియాం॥

పంచమ పు ఇది రాగవిశేషముకును ఐదవ దానికిని స్త్రీ నేర్పరికిని మనోహరమైన దానికిని ఈ స్త్రీ ద్రౌపదికిని పేరు

గౌతమ శ్శాక్యసింహే చ
మునిభేదేఽథ గౌతమీ।
రోచన్యామంబికాయాం చ
దాడిమ కరకైలయో ॥

గౌతమ పు ఇది బుదదేవునకును గౌతమ మునికిని ఈ స్త్రీ గోరోచనముకును పార్వతికిని పేరు

దాడిమ పు ఇది దానిమ్మ చెటుకును ఎలకి చెటుకును పేరు

గోధూమో నాగరంగే స్యా
ద్భేషజ వ్రీహిభేదయో ।
వ్యాయామోదుర్గ సంచారే
వ్యాయామ పౌరుషేఽపి చ।(49)

గోధూమ పు ఇది నారింజ చెటుకును ఓషధి విశేషముకును గోధుమ ధాన్యముకును పేరు

వ్యాయామ పు ఇది వంతెనకటుకును పౌరుషముకును పేరు

విలోమస్తు ప్రతీప స్యా
ద్భుజంగే వరుణేశుని।
ఆమలక్యాం విలోమీ చ
విలోమం చాఽరఘట్టకే।(50)

విలోమ త్రి ఇది ప్రతికూలమైన దానికిని పు సర్పముకును వరుణ దేవునకును కుక్కకును ఈ స్త్రీ ఉసిరిగచెటుకును న పెద బావికిని పేరు

గోలోమీ శ్వేతదూర్వాయాం
షడ్గ్రంధా వారయోషితో ।
ప్రతిమా దంతబంధే స్యా
దజస్యాను కృతావపి।(51)

గోలోమీ స్త్రీ ఇది తెల్లగరికెకును వసకును వేశ్యకును పేరు

ప్రతిమా స్త్రీ ఇది గజదంతము యొక్క కట్టుకును విష్ణు వినాయకాది ప్రతిమకును పేరు

★ అథమాంతశ్చతుర్వర్ణ ★

ప్లవంగమ కపౌ భేకేఽ
నుపమ స్సుందరేఽన్యవత్।
సుప్రతీకస్య యోషాయాం
భవేదనుపమామతా॥

ప్లవంగమ పు ఇది కోతికిని కప్పకును పేరు

అనుపమ త్రి ఇది సుందరమైనదానికిని స్త్రీ ఈశాన్యదిగజముయొక్క భార్యకును పేరు

అభ్యాగమో ంతికే ఘాతే విరోధా భ్యుద్గమాజిషు।	**అభ్యాగమ** పు ఇది సమీపముకును చంపుట కును వైరముకును అభిముఖముగా వచ్చుట కును యుద్ధముకును పేరు
యాత యామస్తు జీర్ణే స్యా త్పరిభుక్తోజ్ఝితే (ఘచ)ఽప చ॥(53)	**యాతయామ** త్రి ఇది శిథిలమైన దానికిని అను భవించబడిన దానికిని విడచిపెటబడిన దానికిని పేరు
దండయామస్తు కీనా శే దివసే కుంభసంభవే।	**దండయామ** పు ఇది యమునకును దినము కును అగస్త్యమునికిని పేరు
సార్వభౌమస్తు దిఙ్నాగే సర్వపృథ్వీపతావపి॥(54)	**సార్వభౌమ** పు ఇది ఉత్తర దిగజముకును చక్రవర్తి కిని పేరు
పరాక్రమో విక్రమేస్యా త్సామర్థ్యో ద్యోగయో రపి।	**పరాక్రమ** పు ఇది పరాక్రమముకును శరీరబల ముకును ప్రయత్నముకును పేరు
ఉపక్రమ స్స్యాదుపధా చికిత్సారంభ విక్రమే॥(55)	**ఉపక్రమ** పు మంత్రిమొదలగు వారిని రహస్యముగా ధర్మాదులచేత పరీక్షించుటకును రోగ చికిత్సకును ప్రారంభముకును పరాక్రముకును పేరు
జలగుల్మో జలావర్తే కచ్ఛపే జలచత్వరే।	**జలగుల్మ** పు ఇది నీటిసుడికిని తాబేటికిని నాలుకాలువలు కలిసినచోటుకును పేరు
మహాపద్మ స్స్మృతో నాగ నిధి సంఖ్యాంతరేఽ ప చ॥	**మహాపద్మ** పు ఇదిసర్పవిశేషముకును కుబేరుని నిధికిని సంఖ్యాభేదముకును పేరు
అభ్యుపగమ స్స్వీకారే సమీ పాగమనేఽ ప చ।	**అభ్యుపగమ** పు స్వీకరించుటకును దగరకు వచ్చుటకును పేరు
నక్షత్రనేమి శ్శీతాంశౌ రేవత్యాం చ ధృవే క్వచిత్॥	**నక్షత్రనేమి** పు చంద్రునకును స్త్రీ రేవతీ నక్షత్ర ముకును పు ధ్రువునకును పేరు

★ అథయాంతవర ★

య స్సర్వనామా నిలయో ర్జ్యా మౌర్వీమాతృభూమిషు। ద్యురగ్నౌ దివసేఽ పస్యా ద్ద్యౌస్స్వర్గ సురవర్త్మనో ॥(1)	**య** త్రి ఇదిసర్వనామముకును వాయువుకును పేరు **జ్యా** స్త్రీ ఇది వింటినారికిని తల్లికిని భూమికిని పేరు **ద్యు** పు ఇది అగ్నికిని న దినముకును పేరు **ద్యౌ** స్త్రీ ఇది స్వరముకును ఆకాశముకును పేరు

★ అథ యాంతో ద్వివర్ణ ★

జయో జయంతే విజయే	**జయ** పు ఇది ఇంద్రపుత్రునకును శత్రువులను
జయా దుర్గా గ్నిమంథయోః ।	పారదోలుటకును శ్రీ పార్వతికిని నెల్లికూరకును
జయంతీ తిథిభేదో మా	తక్కెడుచెట్టుకును అష్టమి మొదలగు జయంతులకును
సఖీ పథ్యాసు చ స్మృతా॥	పార్వతి చెలికత్తెకును కరకచెటుకును పేరు
చయస్సమూహే ప్రాకార	**చయ** పు ఇది సమూహముకును కందకము
మూలబంధే సమాహృతౌ।	నుంచి తీయబడిన మట్టితో పెట్టిన కోటపుటకును
	గ్రహించుటకును పేరు
నయో నీతౌ ద్యూతభేదే	**నయ** పు ఇది నీతికిని జూదములో నిభేదము కును పేరు
శయ శ్శయ్యా వా పాణిషు॥(3)	**శయ** పు ఇది పాన్పునకును సర్పముకును హస్తముకును పేరు
భయం ప్రతిభయే ఘోరే	**భయ** న ఇది పరులవలన కలిగిన అనిష్టముకును త్రి
ప్రసూనే కుబ్జకస్య చ।	భయంకరమైన దానికిని న కుబకపుష్పముకును పేరు
మయశ్శిల్పిని దైత్యానాం	**మయ** పు ఇది రాక్షసుల శిల్పికిని ఒంటెకును
కరభేఽశ్వతరేఽపి చ॥(4)	కంచరగాడిదకును పేరు
లయో వినాశే సంశ్లేషే	**లయ** పు ఇది నాశముకును కలుసుకొనుట
సామ్యే తౌర్యత్రికస్య చ।	కును నృత్తగీతవాద్యముల సమత్వముకును పేరు
స్మయో గర్వేఽద్భుతే	**స్మయ** పు ఇది గర్వముకును ఆశ్చర్యముకును పేరు
గేయో గాతవ్యే గాయనేఽపి చ।	**గేయ** త్రి ఇది కీర్తనలు మొదలగు వాటికిని గానము చేయువానికిని పేరు
క్షయో రోగాంతరే వేశ్మ	**క్షయ** పు ఇది క్షయరోగముకును గృహము
కల్పాంతాపచయేష్వపి।	కును ప్రళయముకును తక్కువకును పేరు
ప్రియో ధవే చ హృద్యేచ	**ప్రియ** పు ఇది భర్తకును త్రి మనోహరమైన
వృద్ధినామౌషధేఽపి చ॥	దానికిని బుదివృదియను ఓషధికిని పేరు
కాయః కదైవతే మూర్తౌ	**కాయ** పు ఇది బ్రహ్మతీరముకును శరీరము
సంఘే లక్ష్యస్వభావయోః ।	కును సమూహముకును గురికిని స్వభావము
కాయం మనుష్య తీర్థే ఽపి	కును న మనుష్యతీరముకును పేరు

సాయ కాండా ఎర్వాణ్ణాయో ॥(7)

సాయ పు ఇది బాణముకును దినముయొక్క కడపటి భాగముకును పేరు

దాయో దానేయాంతకాది
ధనే సోల్లుంఠభాషణే।
విభక్తవ్య ఎత్ప్రద్రవ్యే
దాయ మాహు ర్మనీషిణః ॥ (8)

దాయ పు ఇది దానముకును వివాహకాలమందల్లునకిచ్చు కట్నముమొదలగు ధనముకును ఎత్తిపొడుపు మాటకును పంచుకోదగిన ఎత్తారితమగు ధనముకును పేరు

ప్రాయశ్చానశనే మృత్యౌ
తుల్య బాహుళ్యయోరపి।

ప్రాయ పు ఇది మరణార్థమై భుజించకుండుటకును మరణముకును తుల్యార్థకముకును బాహుళ్యముకును పేరు

పేయం పానీయ ఎయసో
ఎయా శ్రాణాచ్ఛ మండయో ॥ (9)

పేయ త్రి ఇది పానముచేయదగిన దానికిని నఉదకముకును స్త్రీ గంజికిని స్వచ్ఛమైన మీగడకును పేరు

స్థేయో వివాదస్య పద
నిర్ణేతరి పురోహితే।

స్థేయ పు ఇది తగవరికిని పురోహితునకును పేరు

పీయు కాలే రవౌ ఘూకే

పీయు పు ఇది కాలముకును సూర్యునకును గుడ్లగూబకును పేరు

యయు క్రతుహయే హయే॥(10)

యయు పు ఇది యాగార్హమైన అశ్వముకును అశ్వసామాన్యముకును పేరు

మయు స్తురంగవదనే
మృగ్యే ఎ మయు రుచ్యతే।

మయు పు ఇది కిన్నరునకును జింకలలోని భేదముకును పేరు

మన్యు క్రోధే క్రతౌ దైన్యే

మన్యు పు ఇది కోపముకును యజ్ఞముకును దీనత్వముకును పేరు

మృత్యు ర్మరణ దైవయో ॥

మృత్యు పు ఇదిమరణముకును దైవముకును పేరు

దస్యు స్తనేచ శత్రౌచ

దస్యు పు ఇదిచోరునకును శత్రువుకును పేరు

జన్యు ప్రాణ్యగ్ని ధాతృషు।

జన్యు పు ఇది జంతువుకును అగ్నికిని బ్రహ్మకును పేరు

వన్యం వనభవే వన్యా
వనవారి సమూహయో ॥

వన్య త్రి ఇది వనమందుపుటిన దానికిని స్త్రీ వనసమూహముకును జలసంఘముకును పేరు

జన్యం హట్టే ఎరీవాదే ఒంయిగె జనకే పున । జన్య స్స్యాజ్జననీయే చ జన్యా మాతృ సఖీముదో ॥ (13) జన్యో (ర ఘా)నవవధూజ్ఞాతి ప్రియభృత్య హితేష చ ।	**జన్య** న ఇది బజారుకును అపవాదకును యుదముకును పు తండ్రికిని త్రి పుట్టించు దానికిని స్త్రీ తల్లిచెలికత్తెకును సంతోషముకును త్రి నూతన పరిణేత యొక్క జ్ఞాతికిని పెమినిటి యొక్క భృత్యునకును పెనిమిటి స్నేహితునకును పేరు
శూన్యాఖ్యా నిర్జనే నళ్యా	**శూన్య** త్రి ఇది జనరహితమైన దానికిని స్త్రీ గూవగుత్తికకును పేరు
మన్యో ఛిన్న నమానయో ॥(14)	**అన్య** త్రి ఇదివేరైన దానికిని సమమైనదానికినిపేరు
పాయ్యం పానీయకేనింద్యే	**పాయ్య** న ఇది జలముకును త్రి నింద్యార్థమైన దానికిని పేరు
పూజ్య శ్శ్వశ ర వంద్యయో ।	**పూజ్య** పు ఇది కూతునిచ్చిన మామకును త్రి పూజింపదగిన వానికిని పేరు
హార్యో విభీతక తరౌ హర్తవ్యే హార్యమన్యవత్॥	**హార్య** పు తాండ్రచెట్టుకును త్రి హరింపదగిన దానికిని పేరు
వీర్యం శు(క్రే) క్లే ప్రభావేచ తేజ స్సామర్థ్య యోరపి।	**వీర్య** న ఇదిరేతస్సుకును పరాక్రమముకును ప్రకాశముకును శరీర బలముకును పేరు
ఆర్య స్సాధౌ సౌవిదల్లే స్యార్యో మా వృత్తభేదయో ॥(16)	**ఆర్య** పు ఇది సజనునకును అంత పురమును గాచు వానికిని స్త్రీ పార్వతికిని ఆర్యావృత్తముకును పేరు
అర్య స్స్వామిని వైశ్యే చ	**అర్య** పు ఇది ప్రభువుకును కోమటికిని పేరు
కార్యం హేతౌ ప్రయోజనే।	**కార్య** న ఇది హేతువుకును ప్రయోజనము (పని) కును పేరు
సూర్య స్సూరే త(త్రి)యాయాం సూర్యాస్యాదో ష(ధీభిది) ధావు॥(17)	**సూర్య** పు ఇది సూర్యునకును స్త్రీ సూర్యుని భార్యకును ఎన్నపాపర చెట్టుకును పేరు
శౌర్యం చారభటీ శక్త్యో	**శౌర్య** న ఇదిదర్పముకును సామర్థ్యముకును పేరు
ర్వర్య స్స్మర వరేణ్యయో ।	**వర్య** పు ఇది మన్మథునకును శ్రేష్ఠునకును పేరు
గుహ్యం రహస్యుపస్థే చ గుహ్యా కమర దంభయో ॥	**గుహ్య** త్రి ఇది రహస్యముకును న స్త్రీ పురుషుల మర్మాంగముకును పు తాబేటికిని దంభముకును పేరు

సహ్యా శ్శైలాంతరా రోగ్య
సోఢవ్యేషు పచక్షతే।
గృహ్యం పురీషమార్గేఽప
భవేదస్వైర పక్షయో
గృహ్యే చ శాఖానగరే
గృహ్యా శ్చీకేఽప్యుదీరిత ।
యోగ్య ప్రవీణయోగార్హో
పాయి శక్తేషు వాచ్యవత్॥ (20)
యోగ్య మృ ద్ధ్యాఖ్య భైషజ్యే
యోగ్యా భ్యాసా ర్క యోషితో ।
భాగ్యం శుభాత్మకవిధౌ
స్యాచ్ఛుభా శుభకర్మణి ॥
పాక్యం (బి) విడాఖ్యలవణే
యవక్షారేఽప దృశ్యతే।
పధ్యం వాతే హరీత క్యాం
పధ్యా
రధ్యో రథో ద్వహే॥ (22)
రధ్యా రథౌఘే విశిఖా
వర్తనీ చత్వరేషు చ।
అర్ఘ్యం శిలాజితున్యర్ఘ్యో
బుధే న్యాయ్యే తువాచ్యవత్॥(23)
గ్రామ్యో జనేఽన్యవ గ్రామ్య
మశ్లీల రత బంధయో ।
సౌమ్యో బుధే మనోజ్ఞేస్యా
దనుగ్రే సోమదైవతే॥
ఇల్వలాను చ సౌమ్య స్స్వ
ల్పేచే బోధ్యే చ వాచ్యవత్।

సహ్య పు ఇది సహ్యాపర్వతముకును న ఆరోగ్యముకును త్రి సహింపదగిన దానికిని పేరు

గృహ్య న ఇది గుదస్థానముకును త్రి స్వతంత్రములేని దానికిని పక్షముకును స్త్రీ పేటకును పు పెంపుడు పక్షిమృగాదులకును పేరు

యోగ్య త్రి ఇది నేర్పరికిని యోగముకుదగిన వానికిని ఉపాయముగలవానికిని సమరునకును న ఋదివృదియను ఓషధికిని స్త్రీ అభ్యాసముకును సూర్యుని భార్యకును పేరు

భాగ్య న ఇది శుభరూపమగు నదృష్టముకును పురాకృత శుభాశుభకర్మకును పేరు

పాక్య న ఇది విడ్ లవణముకును యవక్షారముకును పేరు

పధ్య త్రి ఇష్టమైన దానికిని స్త్రీ కరకచెట్టుకును పేరు

రథ్య పు ఇది రథమును వహించు గుఱ్ఱముకును స్త్రీ రథసమూహముకును రాజవీథికిని మారముకును నాలువీథుల మొగకును పేరు

అర్ఘ న ఇది శిలాజిత్తుకును త్రి విద్వాంసునకును న్యాయముకును పేరు

గ్రామ్య పు ఇది మనుష్యునకును త్రి పామర వాక్యముకును రతిబంధ విశేషముకును పేరు

సౌమ్య పు ఇది బుధగ్రహముకును త్రి మనోహరమైనవానికిని శాంతమైనదానికిని చంద్రుడధిదేవత గాగల దానికిని పు ఇల్వలా నక్షత్రములైదింటికిని త్రి స్వల్పమైనదానికిని బోధింపదగిన వానికిని పేరు

రమ్యం మనోరమే రమ్యా రాత్రౌ రమ్యశ్చచంపకే ॥(25)	**రమ్య** త్రి మనోహరమైనదానికిని స్త్రీ రాత్రికిని పు సంపెంగ చెటుకును పేరు
సంఖ్యం సమితి సంఖ్యాస్యా దేక (త్వా) ద్వ్యాది విచారయో ।	**సంఖ్య** న ఇది యుదముకును స్త్రీ ఒకటిరెండు అనులెక్కకును విచారణకును పేరు
మధ్యం న్యాయ్యేఽ వకాశేఽ వలగ్నకే లగ్నకేఽ(వ) ధమే॥(26)	**మధ్య** త్రి ఇది న్యాయమైన దానికిని మధ్య యందైనదానికిని పు నడుముకును పు జామీను దారునకును నీచునకును పేరు
మేధ్యం శుచౌ మేదురేచ వాచ్యవన్మేధ్య మాశ్రమే। మేధ్యా ఎ శంఖపుష్ప్యాంస్యా ద్వచాయామప కీర్తితా॥ (27)	**మేధ్య** త్రి పవిత్రమైనదానికిని తరుచైనదానికిని న నివాసముకును స్త్రీ శంఖ పుష్పుచెటుకును వసకును పేరు
సాధ్యాభిఖ్యా సాధనీయే గణదైవత యోగయో ।	**సాధ్య** త్రి ఇది సాధించదగిన దానికిని సాధ్యులను దేవయోని విశేషులకును పంచాంగ యోగ భేదముకును పేరు
వంధ్యోఽఫలద్రుమే వంధ్యా త్వప్రజాత స్త్రియామప॥(28)	**వంధ్య** పు ఇది ఫలించనిచెటుకును స్త్రీ గొడ్రాలికిని పేరు
హృద్యం ధవళజీరే చ హృత్ప్రియే హృద్భవేఽపిచ। వశకృద్వేదమంత్రేచ హృద్యావృధ్యాఖ్య భేషజే ॥(29)	**హృద్య** న ఇది తెల్లజీలకర్రకును త్రి మనోహరమైన దానికిని హృదయమందుపుటిన దానికిని పు వశ్యమునుజేయు వేదమంత్రముకును స్త్రీ బుదివృదియను ఓషధికిని పేరు
చోద్యం స్యాదద్భుతే ప్రశ్నే చోదనార్హే తు వాచ్యవత్।	**చోద్య** న ఇది అచ్చెరువుకును అడుగుటకును త్రి ప్రేరేపించదగిన దానికిని పేరు
పద్యం శ్లోకే స్తుతౌ పద్యా పద్య శ్శూద్ర ఎదార్హయో ॥(30)	**పద్య** న ఇది శ్లోకముకును స్త్రీ స్తుతికిని పు శూద్రునకును త్రి పాదముకు తగిన దానికిని పేరు
పుణ్యం మనోజ్ఞేఽభిహితం తథా సుకృత ధర్మయో ।	**పుణ్య** త్రి మనోహరమైనదానికిని న పుణ్యముకును ధర్మముకును పేరు
ధిష్ణ్యం సద్మని నక్షత్రే స్థానే శక్తౌ చ పావకే ॥ (31)	**ధిష్ణ్య** న ఇది గృహముకును నక్షత్రముకును ప్రదేశముకును సామర్థ్యముకును అగ్నికిని పేరు

ధాన్యం వ్రీహిషు ధాన్యాకే
ధన్య పుణ్యవతి స్మృత ।
ధన్యా ధాన్యా మలక్యోశ్చ
కుడ్యం భిత్తౌ విలేపనే॥
కావ్యం గ్రంథే గ్రహే కావ్య
కావ్యా స్యాత్పూత నాధియో ।
చవ్యం తు చవికా చవ్యా
శతపర్వో గ్రగంధయో ॥
గవ్యం తు గోహితే గవ్యం
తథా క్షీరాదికే గవాం।
రాగద్రవ్యే చ గవ్యాతు
గోకులే కథితా బుధై ॥

ధాన్య న ఇది ధాన్యముకును ధనియముకును పేరు
ధన్య త్రి ఇది పుణ్యాత్మునకును స్త్రీ ధనియముకును ఉసిరిగ చెట్టుకును పేరు
కుడ్య న ఇది గోడకును పూతకును పేరు
కావ్య న ఇది కవిరచిత గ్రంథముకును పు శుక్ర గ్రహముకును స్త్రీ పూతనకును బుదికిని పేరు
చవ్య న ఇది చవ్యమను గంధద్రవ్యముకును స్త్రీ వృక్షవిశేషముకును వసకును పేరు
గవ్య త్రి ఇది గోవులకు హితమైన దానికిని గోసంబంధమగు క్షీరాదులకును న రంజకద్రవ్యముకును స్త్రీ గోసమూహముకును పేరు

ద్రవ్యం స్యాద్ద్రవిణే భవ్యే
పృథివ్యాదౌ చ ఎత్తళే ।
భేషజే వినయే చాప
జతుద్రుమవికారయో ॥(35)
భవ్యం సత్యే శుభే చాథ
భేద్యవద్యోగ్య భావినో ।
కర్మరంగతరౌ భవ్యో
భవ్యాకరికణోమయో ॥(36)

ద్రవ్య న ఇది ధనముకును మంగళముకును పృథివ్యాదినవద్రవ్యములకును ఇత్తడికిని ఔషధముకును వినయముకును లక్కకును వృక్షవికారమైన దానికిని పేరు
భవ్య న ఇది నిజముకును శుభముకును త్రి యోగ్యమైన దానికిని కాబోవు దానికిని పు కామారవృక్షముకును స్త్రీ గజపిప్పలికిని పార్వతికిని పేరు

దివ్యం లవంగకే దివ్యం
వలౌ దివిభవేఽన్యవత్ ।
ఆమలక్యాం స్మృతా దివ్యా
సవ్యం వామప్రతీపయో ॥

దివ్య న ఇది లవంగముకును త్రి సుందరమైన దానికిని స్వర్గమందైన దానికిని స్త్రీ ఉసిరిగ చెట్టుకును పేరు
సవ్య త్రి ఎడమవైపు దానికిని ప్రతికూలమైన దానికిని పేరు

సేవ్యం ప్రోక్తముశీరే చ
సేవార్హే పునరన్యవత్।
గోప్యో దాసీసుతే గోప్యో

సేవ్య న ఇది వటివేరుకును స్త్రీ సేవించదగిన దానికిని పేరు
గోప్య పు ఇది దాసీపుత్రునకును త్రి దాచదగిన

రక్షణీయేऽభిధేయవత్॥	దానికిని పేరు.
రూప్యం స్యాదాహత స్వర్ణ	**రూప్య** న ఇది ముద్రించబడిన బంగారు వెండి
రజతే రజతేऽ ఎ చ।	నాణెములకును వెండికిని త్రి శ్రేష్ఠమైనరూపము
రూప్యం ప్రశస్తరూపే తు	గల దానికిని పేరు
వాచ్యవత్సుముదాహృత ॥(37)	
ఇభ్య ఆఢ్యే కరేణ్వాంతు	**ఇభ్య** త్రి ఇది ధనవంతునకును స్త్రీ ఆడ ఎనుగ
భవేదిభ్యా తు సల్లకౌ।	కును అందుగ చెటుకును పేరు
లభ్యం యుక్తే చ లబ్ధవ్యే	**లభ్య** త్రి ఇది న్యాయమైన దానికిని పొందతగిన దానికిని పేరు
చార్ఘ్య మర్ఘార్థయోగ్యయో ॥(40)	**అర్ఘ్య** త్రి ఇది పూజార్థమైన దానికిని యోగ్యమైన దానికిని పేరు
చిత్యం మృతకచైత్యే స్యా	**చిత్య** న ఇది శవమును ఉంచెడు రచ్చచావడికిని
చ్చిత్యా మృతచితావపి।	స్త్రీ కాటికిని పేరు
చైత్య మాయతనే (బుద్ధబింబే)	**చైత్య** న ఇది దేవాలయముకును భౌద్దులగృహ
బుద్ధగేహే చోద్దేశ పాదపే॥(41)	ముకును రచ్చచెటుకును పేరు
దైత్యోऽసురే సురాయాంతు	**దైత్య** పు ఇది రాక్షసునకును స్త్రీ కల్లుకును
దైత్యా చండౌష ధావపి।	చండమను ఓషధికిని పేరు
భృత్యో దాసే భృతౌ భృత్యా	**భృత్య** పు ఇది సేవకునకును స్త్రీ కూలికిని పేరు
దంత్యోదంతభవేऽ ధమే॥	**దంత్య** త్రి దంతములవలనపుటిన వరాదులకును నీచునకును పేరు
సత్యం కృతే చ శపథే	**సత్య** న ఇది కృతయుగముకును ప్రతిజ్ఞకును
తథ్యే తద్వతి వాచ్యవత్।	నిజముకును త్రి నిజమైన దానికిని పు సత్య
తపో లోకాత్పరే ఎత్యో	లోకముకును పేరు
నిత్యం తు సతతే ధృవే॥	**నిత్య** త్రి శాశ్వతమైన దానికిని నిశ్చయమైన దానికిని పేరు
మూల్యం తు వేతనే వస్నే	**మూల్య** న ఇది కూలికిని వెలకును పేరు
మాల్యం మాలా ప్రసూనయో।	**మాల్య** న ఇదిపూలదండకును పుష్పముకును పేరు
బల్యం ప్రధా(న) నే ధాతౌస్యా	**బల్య** న ప్రధానముకును రేతస్సుకును త్రి

ద్భల్యం బలకరే ऽ ఎ చ॥	బలకరమ్మైన దానికిని పేరు
కల్యం సజ్జే ప్రభాతే చ	**కల్య** త్రి ఎదమ్మైన దానికిని న ప్రాత కాలము
కల్యో నీరోగదక్షయో ।	కును త్రి రోగములేని వానికిని సమర్థునకును
కల్యా కళ్యాణవాచి స్యా	స్త్రీ మంగళవాక్యముకును కల్లుకును పేరు
త్కాదంబర్యామపి స్మృతా॥	
శల్యం శంకా శరే వంశ	**శల్య** న ఇది మేకుకును బాణముకును వెదురు
కంబికా యాం చ తోమరే।	గళిగకును నేజాకత్తికిని పు ఎదుపందికిని మంగ
శల్యస్తు కథిత శ్శ్వావి	చెటుకును పేరు
న్మదనద్రుమయోరపి॥(46)	
కుల్య కులోద్భవే మాన్యే	**కుల్య** త్రి ఇది సత్కులమందుపుటిన వానికిని
కులస్వాతి వాతేऽ ఎ చ।	గౌరవనీయునకును కులముకు ఇష్టమైన వానికిని
కుల్యం స్యాత్కీకసేऽప్యష్ట	న నరముకును 8 ద్రోణముల పరిమాణము
ద్రోణీ శూర్పామిషేషు చ ॥(47)	కును చాటకును మాంసముకును స్త్రీ కాలువ
ఎయ ప్రణాళీ సరితో	కును నదీమాత్రముకును పాలకూరకును పేరు
కుల్యా జీవంతి కౌషధౌ।	
వేశ్యం వేశ్యాగృహే వేశ్యా	**వేశ్య** న ఇది భోగము దాని గృహముకును
గణికాయాముదీరితా॥	వెలయాలికిని పేరు
ఆస్యం వక్త్రే వక్త్ర మధ్యే	**ఆస్య** న ఇది ముఖముకును నోటికిని స్త్రీ
స్థితా వాస్యా చ విశ్రుతా।	ఉనికికిని పేరు
లాస్యం తౌర్యత్రికే నాట్యే	**లాస్య** న ఇది నృత్త గీత వాద్యములకును నృత్య
	ముకును పేరు
శస్యం శస్తే ఫలే గుణే॥	**శస్య** న ఇది ప్రశస్తముకును ఫలముకును
	గుణముకును పేరు
కశ్యం మధ్యే తురంగాణాం	**కశ్య** న ఇది అశ్వముయొక్క నడిమి భాగముకును
కశ్యంమద్య కశార్హయో ।	కల్లుకును త్రి కొరడా దెబ్బలకు తగిన దానికిని పేరు
కాంస్యం తు తైజసద్రవ్యే	**కాంస్య** న ఇది కంచుకును కంచు తాళముల
వాద్యభిత్పానపాత్రయో ॥	కును కంచుపాత్రముకును పేరు
మత్స్యో మీనాంతరేమీనే	**మత్స్య** పు చేపలలోని భేదముకును మీనసామాన్యము

విరాటాభిఖ్యయాదవే।

కును విరటరాజుకును యాదవ విశేషునకును పేరు

తిష్యః పుష్యే కలౌ ధాత్ర్యాం
తిష్యా పుష్య వదిష్యతే॥

తిష్య పు ఇవి పుష్యమి నక్షత్రముకును **పుష్య** కలియుగముకును స్త్రీ ఉసిరిగ చెటుకును పేరు

దూష్యం తు దూషణీయేస్యా
దూష్యం వస్త్రే చ తద్గృహే।

దూష్య త్రి దూషింపదగిన దానికిని న వలువ కును గుడారముకును పేరు

వీక్ష్యం తు విస్మయే దృశ్యే
వీక్ష్యో లాసక వాజినో ॥(52)

వీక్ష్య న ఇది అచ్చెరువుకును త్రి చూడదగిన దాని ని పు నాట్యగానికిని గుఱ్ఱముకును పేరు

తార్క్ష్య స్స్యా దశ్వకర్ణాఖ్య
వృక్షే రధ తురంగయో।
తార్క్ష్యం రసాంజనే తార్క్ష్యో
గరుడే గరుడాగ్రజే॥(53)

తార్క్ష్య పు ఇది ఎఱ చెటుకును రథముకును గుఱ్ఱముకును న రసాంజనముకును పు గరుడు నకును అనూరునకును పేరు

లక్ష్యం శరవ్యే సంఖ్యాయాం
లక్ష్యం ఛద్మని సమ్మతం।

లక్ష్య న ఇది గురికిని లెక్కకును మిషకును పేరు

యామ్యాఽవాచ్యాం భరణ్యాం చ
యామ్యోఽగస్త్యే చ చందనే॥(54)

యామ్యా స్త్రీ ఇది దక్షిణ దిక్కుకును భరణీ నక్షత్రముకును పు అగస్త్యమునికిని చందన వృక్షముకును పేరు

ఇజ్యాదానేఽధ్వరే ర్చాయాం
సంగే చేజ్యోగురౌమత ।

ఇజ్యా స్త్రీ ఇది ఈవికిని యజ్ఞముకును పూజ కును కలయికకును పు బృహస్పతికిని పేరు

వ్రజ్యా పర్యటనే ప్రోక్తా
వర ప్రస్థానయోరవ॥

వ్రజ్యా స్త్రీ ఇది తిరుగుటకును సజాతీయ సమూహముకును, ప్రయాణముకును పేరు.

శయ్యా తల్పే శబ్దగుంభే

శయ్యా స్త్రీ పాన్పునకును శబరచనకును పేరు

స్యాన్మాయా శాంబరీ ధియో ।
మాయా దంభే కృపాయాం చ
మాయ పీతాంబరేఽసురే॥(56)

మాయా స్త్రీ ఇది ఇంద్రజాలముకును బుదికిని కపటముకును దయకును పు విష్ణువుకును రాక్షసునకును పేరు

సురంధ్రే సుషిరోऽన్యవత్	**(అలుగోజా)** కును త్రి రంధ్రముగలదానికిని
సుషిరోऽగ్నౌ చ	పు అగ్నికిని పేరు
తిమిరం ధ్వాంతే	**తిమిర** న ఇదిచీకటికిని నేత్రరోగవిశేషముకును
నేత్రామ యేऽపి చ॥(132)	పేరు
ఛిదిర పావకే రజ్జౌ	**ఛిదిర** అ పు ఇది అగ్నికిని త్రాటికిని ఖడము
కరవాలే ఎరశ్వధే।	కును గండ్రగొడటికిని పేరు
దంతురం వాచ్యవద్విద్యా	**దంతుర** త్రి ఇది హెచ్చు తగుపండ్లుగలవానికిని
ద్విషమోన్నతదంతయో ॥	మిటపండ్లవానికిని పేరు
విదురో నాగరే ధీరే	**విదుర** పు ఇది నేర్పరికిని విద్వాంసునకును
కౌరవాణాం చ మంత్రిణి।	విదురునకును పేరు
విధురం స్యాత్ప్రవిశ్లేషే	**విధుర** న ఇది ఎడబాయుటకును త్రి వికలమైన

విధురో వికలేఽన్యవత్॥	దానికిని స్త్రీ ఓషధి విశేషముకును పేరు
విధురాఽ రసాలాయాం	
మధురస్తు రసే విషే।	**మధుర** పు ఇది మధురరసముకును న విషము
మధురం రసవత్స్వాదు	కును త్రి తీయని దానికిని రుచిగల దానికిని
ప్రయేష్టు మధురోఽన్యవత్॥(135)	ఇష్టమైన దానికిని స్త్రీ పెద సదాప చెటుకును
మధురా శతపుష్పాయాం	ఎన్నసదాప చెటుకును మధురాపటణముకును
మిశ్రేయా నగరీభిదో ।	తీయమాదీఫలపు చెటుకును మేదయను గంధ
మధు (కర టికా) కుక్కుటికామేదా	ద్రవ్యముకును ఓషధి విశేషముకును యష్టమధుక
మధూళీయ్ష్టకాసు చ॥(136)	ముకును పేరు
బంధూర బంధురౌ రమ్యే	**బంధూర బంధుర** త్రి ఈరెండును సుందరమైన
నమ్రే హంసే తు బంధుర ।	దానికిని వంగిన దానికిని బంధుర పు హంస
బంధూకే చ (విడంగే) విహంగే చ	కును మంకెనచెటుకును పక్షికిని స్త్రీ వెలయాలి
బంధురా పణ్యయోషితి॥(137)	కిని పేరు
బర్బర పామరే కేశ	**బర ర** పు ఇది నీచునకును కేశపాశముకును
విన్యాసే నీవృదంతరే।	బర్బరదేశముకును స్త్రీ గంటుభారంగికిని శాకవిశే
బర్బరా ఫం (వాం) వికాయాం తు	షముకును పుష్పవిశేషముకును పేరు
బర్బరా శాక పుష్పయో ॥(138)	
కర్బురం సలిలే హేమ్ని	**కరు ర** న ఇది జలముకును బంగారుకును
కర్బుర పాప రక్షసో ।	పు పాపముకును రాక్షసునకును స్త్రీ కలుగోటు
కర్బురా కృష్ణవృంతాయాం	చెటుకును త్రి కర్బుర వరముగల దానికిని పేరు
కిమ్మీరే కర్బురాన్యవత్॥	
కర్పర స్స్యాత్కపాలే చ	**కర ర** పు ఇది పుఱ్ఱెకును శస్త్రవిశేషముకును
శస్త్రభేద కటాహయో ।	గాబునకును పేరు
కూర్పరో జానుని ప్రోక్త	**కూర ర** పు ఇది మోకాలికిని మోచేతికిని పేరు
కఫోణావప కూర్పర ॥(140)	
ఖర్పర స్తస్కరే ధూర్తే	**ఖర్పర** పు ఇది చోరునకును విటునకును
భిక్షాపాత్ర కపాలయో ।	బిచ్చమెత్తుపాత్రముకును పుఱ్ఱెకును పేరు
గర్గరో మీనభేదే స్యా	**గర్గర** పు ఇది మత్స్యవిశేషముకును ఈ స్త్రీ

న్మంధన్యామపి గర్గరీ॥ (141)
ఘుర్ఘరస్తు చలద్వారి
ధ్వానే ఘూకే నదాంతరే।
ని(ర్ఝ)ర్ఝరస్తు సహస్రాంశు
తురంగే తుషపావకే॥(142)
ముర్మురస్తుషవహ్నౌస్యా
న్మన్మథే రవివాజిని।
జర్జరో వాచ్యవజ్జీర్ణే
జర్జరం వాసవధ్వజే॥(143)
నిర్జరస్తు జరాత్యక్తే
వాచ్యవన్నిర్జర స్సురే।
నిర్జరాతు గుడూచ్యాం స్యా
త్తాలపత్ర్యామపి క్వచిత్॥
ఝర్ఝర స్స్యాత్కలియుగే
వాద్యభాండే నదాంతరే।
దర్దురస్తు గిరా వీష
ద్భుగ్నవస్తునివాచ్యవత్॥(145)
దర్దురస్తోయదే భేకే
వాద్యభాండా(ద్రిభేదయో ।
దర్దురా చండికాయాం చ
గ్రామజాలే చ దర్దురం॥
వార్దరం దక్షిణావర్త
శంఖే క్రిమిజ నీరయో ।
కాక చించ్యాస్తు బీజే చ
వాచి వార్ద రమిష్యతే॥(148)
దుర్ధరం వాచ్యవద్దు ఖ
ధార్యే స్యాదృష భౌషధే।
దుర్ధరో నిర్ధరం సారే

పెరుగుతరిచెడు కడవకును పేరు

ఘుర్ఘర పు ఇది చరించుచున్న యుదక ధ్వనికిని గుడ్లగూబకును నదవిశేషముకును పేరు

నిర్ఝర పు ఇది సూర్యాశ్వముకును ఉమక నిప్పున కును పేరు

ముర్మర పు ఉమక నిప్పునకును మన్మథున కును సూర్యాశ్వముకును పేరు

జర్జర త్రి ఇది శిథిలమైన దానికిని న ఇంద్ర ధ్వజముకును పేరు

నిర్జర త్రి ఇది ముదిమిలేని దానికిని పు దేవున కును స్త్రీ తిప్పతీగకును మురయనెడు గంధ ద్రవ్యముకును పేరు

ఝర్ఝర పు ఇది కలియుగముకును వాయిం చెడి కుండకును నదవిశేషముకును పేరు

దర్దుర పు ఇది పర్వతముకును త్రి ఇంచుక శిథిలమైనదానికిని పు మేఘముకును కప్పకును వాద్యభాండవిశేషముకును దరుర పర్వతము కును స్త్రీ పార్వతికిని న గ్రామ సమూహము కును పేరు

వార్దర న ఇది దక్షిణావర్తశంఖముకును అగరు చెక్కకును ఉదకముకును గురివెందగింజకును వాక్కుకును పేరు

దుర్ధర త్రి ఇది అతికష్టముచేత ధరించదగిన దానికిని పు ఋషభమను ఓషధికిని పేరు

నిర్ధర న చేవకును త్రి భయములేని వానికిని

నిర్బ (రే)యే నిరవత్ర ఎ॥(149)	లజలేనివానికిని పేరు
కుంజరో౽నేకపే కేశే	**కుంజర** పు ఎనుగుకును జుట్టుకును త్రీ
ధాతక్యామపి కుంజరా।	పుష్పవృక్ష విశేషముకును పేరు
ఎంజరం కనకే వాజి	**పింజర** న ఇదిబంగారుకును పు అశ్వవిశేషము
భేదే పీతే చ ఎంజర ॥(150)	కును త్రి పచ్చని దానికిని పేరు
మందరో మంధశైలే స్యా	**మందర** పు ఇది మంథరపర్వతముకును స్వర
త్స్వర్గ మందారయోరపి।	ముకును కల్పవృక్షముకును కలమనెడి యోడ
మందరో వహనే మందే	కును అలసతకును పేరు
కందరో వివరే౽ంకుశే॥	**కందర** పు ఇది గుహకును అంకుశముకును పేరు
మందిరం నగరే౽గారే	**మందిర** న ఇది పటణమునకును గృహము
మందిరో మకరాలయే।	కును పు సముద్రముకును పేరు
వర్కర స్తరుణే మేషే	**వ(బ)ర్కర** పు లేగపశువుకును మేకకును పేరు
కర్కరో దర్పణే దృఢే॥	**కర్కర** పు ఇది అదముకును త్రి దృఢమైన దానికిని పేరు
కంధరో వారివాహే స్యా	**కంధర** పు ఇదిమేఘముకును త్రీ కంఠముకును
గ్రీవాయామపి కంధరా।	పేరు
వ(ల్ల)ల్లరం శాద్వలేప్రోక్తం	**వ(ల్ల)ల్లర** న ఇది పచ్చిక పట్టుకును మరు
నిర్జల స్థాన కుంజయో ॥(153)	భూమికిని లతాగృహముకును ఈ త్రీ బోయ
భిల్లక్షేత్రే చ మంజర్యాం	వాండ్ల గృహముకును పూలగుత్తికిని పేరు
వల్లరీతి ప్రకీర్తితా।	
మంథర స్సూచకే కోశే	**మంథర** పు ఇది కొండెగానికిని పుష్పాదుల
మంథానే చాథ మంథరం॥(154)	మధ్యభాగముకును కవ్వముకును న కుసుంభా
కుసుంభ్యాం మంథరో మందే	పువ్వుకును త్రి మందమైన దానికిని అధికమైన
పృథౌ వక్రే చవాచ్యవత్।	దానికిని వంకరయైన దానికిని పేరు
కంకరం కుత్సితే తక్రే	**కంకర** త్రి ఇది కుత్సితునకును న మజిగకును పేరు
చత్వరం స్థండిలే౽ంగణే॥(155)	**చత్వర** న అగ్న్యాదిసాపనముకొరకు సంస్కరించ బడిన ప్రదేశముకును ముంగిలికిని పేరు
ఛిత్వరం ఛేదనద్రవ్యే	**ఛిత్వర** న ఖడము మొదలగు వాటికిని పు

ఛిత్వరో ధూర్తవైరిణో । ఇత్వరోదుర్విధేనీచే పథికక్రూరకర్మణో ॥(156)	విటునకును శత్రువుకును పేరు **ఇత్వర** పు ఇది దరిద్రునకును నీచునకును తెరువరికిని దురనునకును పేరు
పుష్కరం పంకజే వ్యోమ్ని పయ కరికరాగ్రయో । ఔషధ ద్వీప విహగ తీర్థ రాజోరగాంతరే ॥(157) పుష్కరం తూర్యవక్త్రే చ కాండే ఖడ్గఫలేऽపి చ।	**పుష్కర** న ఇది పద్మముకును ఆకసముకును జలమునకును గజతుండాగ్రమునకును ఔషధ విశేషముకును పుష్కర ద్వీపముకును పు సారస పక్షికిని క్షేత్ర విశేషముకును పుష్కరుడను రాజుకును సర్పవిశేషముకును న మదెలమొదలగు వాటి ముఖముకును బాణముకును కత్తివాయికిని పేరు
డింగరో డంగరే క్షేపే	**డింగర** పు ఇది ఖురాసానిపుచ్చ చెటుకును చిమ్ముటకును పేరు
సంగరోऽంగీకృతౌ యుధి॥(158) విషాపదో క్రియకారే సంగరం తు శమీఫలే।	**సంగర** పు ఇది అంగీకారముకును యుదముకును విషముకును ఆపదకును నూతనముగా విద్యాభ్యాస ముజేయువానికిని న జమ్మికాయకును పేరు
గహ్వరం తు గుహా దంభ నికుంజ గహనేష్వపి॥	**గహ్వర** న ఇది గుహకును కపటముకును లతాగృహముకును వనముకును పేరు
కర్బుర కథితో వ్యాఘ్రే శివాయామపి కర్బురీ।	**కరర** పు ఇది పెదపులికిని ఈ స్త్రీ పార్వతికిని పేరు
చతుర శ్చాతుర (కవచ్చ) శ్చాపి చక్రగండా నియంతరి ॥ (160) ఎతౌ స్యాతాము భౌనేత్ర గోచరేచాటుకారిణి।	**చతుర చాతుర** పు ఇది వర్తులాకారమగు తలగడాకును రథసారథికిని త్రి దృశ్యమానమైన దానికిని నేర్పరికిని పేరు
ఈశ్వరో విభవైరాఢ్యే శంభౌస్వామిని మన్మధే॥ పార్వత్యా మీశ్వరామాహు	**ఈశ్వర** పు అధికసంపదగలవానికిని శివునకును ప్రభువుకును మన్మథునకును స్త్రీ పార్వతికిని పేరు
ర్ద్వాపర స్సంశయే యుగే।	**ద్వాపర** పు ఇది సందేహముకును ద్వాపర యుగముకును పేరు
ఆకరో నివహో త్పత్తి	**ఆకర** పు ఇదిసమూహముకును పుటినచోటు

ష్ఠాన శ్లేష్మఖనిష్వపి॥ (162)
భాస్కర స్త్వపి వహ్నౌ
ప్రభాకరసమ స్మృత ।
పార్వరో భక్తసిక్థే స్యా
త్క్షనాశే రాజయక్ష్మణి॥ (163)
జరాటే ఽపి కదంబస్య
కేసరేఽపి చ భస్మని।
శార్వరం త్వంధతమసే
శార్వరో ఘాతుకేఽన్యవత్॥
ప్రాంతరం విపినే దూర
శూన్యవర్త్మని కోటరే।
శార్కరో దుగ్ధఫేనే ఽపి
శర్కరాన్వితదేశవత్॥ (165)
శాక్వరో వృషభే ఛందో
విశేషే శాక్వరం మతం।
నాగరం ముస్తకే శుంఠ్యాం
విదగ్ధేనాగరోఽ న్యవత్॥(166)
శంసంతి నగరోద్భూతే
రతబంధే చనాగరం।
వాగరో వారకే శాణే
న్నిర్ణయే బాడబేవృకే॥ (167)
విశారదే ముముక్షౌ చ
గవామంకే చ వాగరం।
భ్రామరం గ్రావ మధునో
పామర ఖలనీచయో ॥
వాసరో దివసే నాగ
ప్రభేదేచాపి వాసర ।
కాంతారముప సర్గాదౌ

కును శ్లేషముకును రత్నాదుల గనికిని పేరు
భాస్కర ప్రభాకర పు ఇది సూర్యునకును అగ్నికిని పేరు
పార్వర పు ఇది అన్నకణముకును యమునకును క్షయరోగముకును వృద్ధునకును కడిమి చెట్టుకుయొక్క కేసరముకును బూడిదెకును పేరు
శార్వర న ఇది అంధకారముకును త్రి క్రూరమైన దానికిని పేరు
ప్రాంతర న ఇది అరణ్యముకును దూరమైన యడారిత్రోవకును చెట్టుతొఱ్ఱకును పేరు
శార్కర పు ఇది పాలనురుగకును ఇసుముగల భూమికిని పేరు
శాక్వర పు వృషభముకును న శాక్వరమను ఛందముకును పేరు
నాగర న ఇదితుంగముస్తకును శొంఠికిని త్రి నేర్పరికిని నగరమందు బుటిన దానికిని న స్త్రీలరత బంధవిశేషములకును పేరు
వాగర పు ఇది కేచవిరిగి చెట్టుకును ఒరుపుడు రాతికిని నిశ్చయించుటకును బడబానలవుకును తోడేలుకును పండితునకును మోక్షేచ్ఛగల వానికిని న పశురోగ విశేషముకును పేరు
భ్రామర న ఇది రాతికిని తెనెకును పేరు
పామర పు దుర్మారునకును నీచునకును పేరు
వాసర పు ఇది పగటికిని సర్పవిశేషముకును పేరు
కాంతార న ఇది దైవాదులవలన సంభవించిన

వనే దుర్గమ వర్త్మని॥(169)	యుపద్రవముకును అరణ్యముకును వెళ్ళరాని
ఇక్షుప్రభేదే కాంతార	మార్గముకును పు అడవి చెరుకునకును పేరు
పదార పాదధూళిషు	**పదార** పు పాదములయందలి పరాగముకును
పాదాళిందేऽథ	ఓడయొక్క అగ్రభాగముకును పేరు
మందార పారిభద్రార్క-	**మందార** పు ఇది బాడిదపు చెటుకును జిల్లేడు
ప్ర్ణయో ॥(170) సురద్రుమేऽపి	చెటుకును కల్పవృక్షముకును పేరు
గాంధార స్సింధూరే	**గాంధార** పు ఇది సింధూరముకును రాగ
రాగదేశయో ।	విశేషముకును గాంధారదేశముకును పేరు
ఆధార శ్చాధికరణేऽ	**ఆధార** పు ఇది ధరించి యుండుదానికిని
ప్యాలవాలేऽంబుధారణే॥(171)	పాదునకును తటాకాదులకును పేరు
ఆసార స్స్యాత్ప్రసరణే	**ఆసార** పు ఇది దండు విడుచుటకును ధారా
వేగవర్షే సుహృద్బలే।	వరముకును మిత్రసైన్యముకును పేరు
కేదార పర్వతే శంభౌ	**కేదార** పు ఇది ఈ పేరు గల పర్వతముకును
క్షేత్రభేదాలవాలయో ॥(172)	శివునకును జలాధారమువలన వరిపండెడు భూమికిని పాదునకును పేరు
ఉదారో దాతృమహతో	**ఉదార** త్రి ఇది దాతకును అధికమైన దానికిని
ర్దక్షిణేऽప్యభిధేయవత్।	తిన్నని బుద్ధిగలవానికిని పేరు
మదారో ద్విరదే ధూర్తే	**మదార** పు ఇది ఏనుగుకును విటునకును పేరు
విదారో దారణే రణే॥(173)	**విదార** పు ఇది భేదించుటకును యుద్ధముకును
విదారీ సాలపర్ణ్యాంచ	ఈ స్త్రీ ముయ్యాకుపొన్న చెటుకును భగంధర
రోగభేదేక్షుగంధయో ।	రోగముకును తెల్లనేలగుమ్ముడు చెటుకును పేరు
వికారో వికృతౌ రోగ	**వికార** పు రూపాంతరమును బొందుటకును రోగవిశేషముకును పేరు
ఆకార స్సంస్థితాంగయో ॥(174)	**ఆకార** పు ఇది మృతినొందిన వానికిని శరీరముకును పేరు
నికార స్స్యాత్పరిభవే	**నికార** పు తిరస్కారముకును రాశిచేయుటకై
ధాన్యస్యోత్క్షేపణేऽపి చ।	ధాన్యమును మీదికి చిమ్ముటకును పేరు
ప్రకార స్సదృశే భేదే	**ప్రకార** పు ఇది సామ్యముకును భేదముకును పేరు

టంకార శ్శింజినీ ధ్వనౌ॥(175)	**టంకార** పు వింటినారి యొక్క ధ్వనికిని
విస్మయే చ ప్రసద్ధౌ చ	ఆశ్చర్యముకును ప్రఖ్యాతికిని పేరు
దండార శ్శరయంత్రకే।	**దండార** పు ఇది బాణయంత్రముకును కుమ్మరి
కులాలచక్రే వహానే	వానిచక్రముకును వాహనముకును మదపుటేను
దండారో మత్తవారణే॥ (176)	గుకును పేరు
ఎండార క్షపణే క్షేపే	**ఎండార** పు ఇది క్షపణ మతస్థునకును చిమ్ము
మహాషీ రక్షకే ద్రుమే।	టకును బఱెలగాచువానికిని వృక్షవిశేషముకును పేరు
తుషారో హామభేదేఽపి	**తుషార** పు ఇది తుంపురులుగా గురియుమంచు
శీకరే శీతలే హామే ॥ (177)	కును తుంపురులకును త్రి చల్లని దానికిని పు
	మంచుకును పేరు
శునారస్తు శునీస్తన్యే	**శునార** పు ఇది కుక్కపాలకును పాముగ్రుడు
సర్పాండ కలవింకయో ।	కును ఊరపిచ్చుకకును పేరు
కుమారో బాలకే స్కందే	**కుమార** పు ఇది బాలునకును కుమారస్వామి
యువరాజేఽశ్వ(వా)చారకే॥(178)	కిని యువరాజున (నాట్యభాషయందు) కును
శుకేఽపి వరుణద్రౌ చ	అశ్వశిక్షకునకును చిలుకకును ఉలిమిడి చెటు
కుమారం జాత్యకాంచనే।	కును న మేలిమి బంగారుకును ఈ స్త్రీ నల్లఎన్న
కుమార రామ తరుణీ	గోరింట చెటుకును విరజాజి లతకును కుమారీ
నవమాల్యోర్నదీభిది ॥ (179)	నదికిని అవివాహిత స్త్రీకిని విష్ణుక్రాంతపు లత
కన్యాపరాజితాగౌరీ	కును పార్వతికిని జంబూద్వీపముకును పేరు
జంబూద్వీపేషు చస్మృతా।	
ఆహారో భోజనే హారే	**ఆహార** పు ఇది భక్షించుటకును అన్నముకును
భవేదాహరణేఽపి చ ॥(180)	హరించుటకును పేరు
విహారో విభ్రమే స్కంధే	**విహార** పు ఇది తిరుగుటకును భుజముకును
లీలాయాంసుగ తాలయే।	విలాసముకును బౌద్ధాలయముకును పేరు
కుటారం మైథునే విద్యా	**కుటార** న ఇది రతికిని గొంగళికిని పేరు
త్కుటారం కంబళేఽపి చ॥	
కోట్టారో నాగరే కూపే	**కోట్టార** పు ఇది శౌండికిని నూతికిని నలు
పుష్కరిణ్యా (ంచ) శ్చపాటకే।	చదరమైన కొలనుయొక్క ఒడుకును పేరు

కడార ఎంగళే దాసే
సంభార స్సంభృతౌ గణే॥

కడార పు ఇది ఎంగళవరముకును దాసునకును పేరు
సంభార పు ఇది పరికరముకును సమూహము కును పేరు

కేనార కుంభినరకే
శిర క(పో) పాల సంధిషు।
సంకారోऽగ్నిచటాత్కారే
సమ్మార్జ న్యవమార్జితే॥ (183)
నవదూషితకన్యాయాం
సంకారీ క్వాఽపి దృశ్యతే।

కేనార పు కుంభీపాకమను నరకముకును శిరస్సు కును పుఱెకును సంబంధ ప్రదేశముకును పేరు
సంకార పు ఇది అగ్నియొక్క చటచట ధ్వనికిని చీపురుచేత నూడవబడిన పెంటకును ఈ స్త్రీ క్రొత్తగా దూషితురాలగు కన్యకును పేరు

పంకార శ్శైవలే సేతౌ
సోపానే జలకుబ్జకే ॥ (184)

పంకార పు ఇది నాచుకును కటకును మెట్టు కును నీటి నెమ్మిచెట్టుకును పేరు

సంస్కార ప్రతి యత్నేస్యా
త్సంకల్పేऽనుభవేऽ ఎ చ।

సంస్కార పు ఇది ఒకవస్తువుకు గుణాతిశయము గలిగించుటకును మనోవ్యాపారముకును ఎఱుక కును పేరు

సాలారం స్యాద్దస్త నఖే
సోపానే ఎక్షిపంజరే॥ (185)

సాలార న ఇది పురద్వార సమీపమందు శత్రువులు లోన చొరకుండుటకై వేసిన మంటితిన్నెకును మెటుకును ఎటుల పంజరముకును పేరు

కంజారో జఠరే సూర్యే
విరించౌ వారణే మునౌ।
మార్జార ఓతౌ ఖట్వాసే
భృంగార కనకాలుకే॥ (186)
భృంగారీ ఝిల్లికాయాంస్యా
దంగారోऽలాత భౌమయో।

కంజార పు ఇది జఠరాగ్నికిని సూర్యునకును బ్రహ్మకును ఎనుగుకును మునికిని పేరు
మార్జార పు ఎల్లికిని జవ్వాదిఎల్లికిని పేరు
భృంగార పు ఇది బంగారు జలపాత్రముకును ఈ స్త్రీ చిమ్మెటకును పేరు
అంగార పు కొరవి నిప్పునకును అంగారక గ్రహముకును పేరు

శృంగార స్సురతే నా(ట్యేరసే) ట్య
రసేऽఎ గజమండ నే॥ (187)
శృంగారం చూర్ణ సందూర
లవంగకును మేషు చ।

శృంగార పు ఇది సురతముకును శృంగార రసముకును గజాలంకారముకును న బుక్కామొదలగు పరిమళ చూరముకును సంధూరముకును లవంగముకును పేరు

విస్తారో విస్తృతౌ స్తంబ
ఉద్ధార శ్చోద్ధృతావృణే॥
మారరో ద్విజ భేదే స్యా
ద్వ్యాసేఽర్క పరిపార్శ్వకే।

విస్తార పు ఇది విస్తరించుటకును దుబ్బునకును పేరు
ఉదార పు ఎత్తుటకును అప్పునకును పేరు
మారర పు ఇది ఒక బ్రాహ్మణునకును వేద వ్యాసునకును సూర్యునిపార్శ్వమందుండెడు ఒక దేవునకును పేరు

శాబర కధ్యతే లోధ్రే
తధాపాపాపరాధయో ॥
శాబరీ శూకశింబ్యాం చ
శారీరం దేహజే వృషే।

శాబర పు ఇది లొొదుగ చెటుకును పాపము కును నేరముకును ఈ స్త్రీ దూలగొండి చెటు కును పేరు
శారీర త్రి ఇది శరీర సంబంధమైన దానికిని వృషభముకును పేరు

కరీర కలశే వృక్ష
భేదే వంశాంకురేఽ ఎ చ॥ (190)
కరీరీ చీరికాయాం చ
దంతమూలే చ దంతినాం।

కరీర పు ఇది కుండకును వెణుతురు చెటుకును వెదురు బోడుకును ఈ స్త్రీ చిమ్మెటకును ఏనుగు దంతముయొక్క మొదటి భాగముకును పేరు

శణీరం శోణమధ్యస్థ
పులినేదర్దురీతటే ॥ (191)
జంబీర ప్రస్థపుష్పాఖ్య
శాకేదంతశఠేఽ ఎ చ।

శణీర న శోణనదమధ్యమందలి యిసుము తిన్నెకును దరురీనదియొడుకును పేరు
జంబీర పు ఇది మరువముకును నిమ్మచెటుకును పేరు

ఔశీరమాహు శ్చమరే
దండే చ శయనాసనే॥
సౌవీరం బదరే స్రోతే
ఽంజనే దేశే చ కాంజికే।

ఔశీర న ఇదిసురటీకిని దుడుకును పానుపుర కును పీఠముకును పేరు
సౌవీర న ఇది రేగుపండుకును సౌవీరాంజనము కును పు సౌవీరదేశముకును పులికడుగునకును పేరు

కి(మ్మీ)ర్మీర కర్బురేదైత్య
రాక్షసాంతరయోరవ ॥ (193)
కాశ్మీరం కుంకుమే ప్రోక్తం
టంక పుష్కరమూలయో ।

కిర్మీర పు ఇది కర్బురవరముకును రాక్షసామాన్య ముకును బకాసురుని తమ్మునకును పేరు
కాశ్మీర న ఇది కుంకుమముకును వులికిని పుష్కరమూలమనెడు గంధద్రవ్యముకును పేరు

పాటీరో వాతికేరంగే
ఎూలకేతితఉన్యవ॥ (194)

పాటీర పు ఇది సోమింఅ చెటుకును నసము కును మొల్లంగిదుంపకును జల్లిడకును మేఘము

ధారాధరేఽపి కేదారే	కును వరిపంటభూమికిని వెదురుగంధముకును
వేణుసారేఽపి చేష్యతే।	పేరు
అండీర పురుషశక్తే	**అండీర** పు ఇదిపురుషునకును సమరునకును పేరు
వాండీర పురుషే స్మృత ॥	**వాండీర** పు ఇదిపురుషునకును నురుగుకును
ఫేనే వాతింగణే చాథ	వంగచెటుకును పేరు
ధూసర పాండురే ఖరే।	**ధూసర** పు ధూసరవర్ణముకును గాడిదకును పేరు
కూబర కుబ్జకే చారౌ	**కూబర** పు ఇదినెమ్మిచెటుకును స్త్రీ సుందరమైన
కూబరశ్చ యుగంధరే॥	దానికిని పు రథమునకును కాడికిని మధ్యనుండెడి
	నొగలుకును పేరు
తూబరోఽశ్మశ్రుపురుషే	**తూబర** పు పేడిమూతివానికిని వయసుగలిగిన్ని
ప్రౌఢాశృంగవృషేఽపి చ।	కొమ్ములులేని యెదుకును పేరు
స్యాన్నీవరో వణిజకే	**నీవర** పు ఇది వర్తకునకును నివసించువానికిని
వాస్తవ్యేఽపి చ నీవర ॥ (197)	పేరు
పీవర కచ్ఛపే స్థూలే	**పీవర** పు ఇది తాబేటికిని స్త్రీ బలిసిన దానికిని పేరు
ధీవరో లుబ్ధకే బుధే।	**ధీవర** పు జాలరివానికిని విద్వాంసునకును పేరు
కేసరం హింగుని ప్రోక్తం	**కేసర** న ఇది ఇంగువకును పు నాగకేసరపు
కేసరో నాగకేసరే ॥ (198)	చెటుకును సింహముమెడమీదనుండు జటుకును
సింహాచ్ఛటయాం పున్నాగ	పొన్నచెటుకును పుష్పకింజల్కముకును పొగడ
కింజల్క వకుళేష్వపి।	చెటుకును పేరు
కిశోరస్తరుణావస్థే	**కిశోర** పు ఇది బాలునకును గుఱ్ఱపుపిల్లకును
హయశాబక సూర్యయో ॥(199)	సూర్యునకును చందన వృక్షముకును పేరు
తైలపర్ణ్యాం కుబేరస్తు	**కుబేర** పు నందిచెటుకును కుబేరునకును పేరు
నందివృక్షే ధనాధిపే।	
కణేరు స్స్యాద్వశావేశ్యా	**కణేరు గణేరు** స్త్రీ ఈ రెండును ఆడు ఏనుగు
కర్ణికారే గణేరువత్॥	కును వెలయాలికిని పు కొండగోగుచెటుకును పేరు
కోటీరశ్చక్రగోపేస్యా	**కోటీర** పు ఇది ఆర్ర పురుగునకును ఇంద్రున
చ్చక్రేప నకులేపిచ।	కును ముంగిసకును పేరు
అగురు స్స్యాచ్ఛింశుపాయాం	**అగురు** పు ఇది ఇరుగుడు చెటుకును అగరు

జోంగకే ఎ లఘున్యం॥	గంధముకును లఘ్వక్షరముకును పేరు
కింశారు స్సస్యశూకే ఎ	**కింశారు** పు వరిముల్లుకును బాణముకును
సాయకే కంకపక్షిణి।	రాబులుగుకును పేరు
భార్యారు శ్శైలభేదే స్యా	**భార్యారు** పు ఇది పర్వత విశేషముకును మృగ
న్మృగభేదే చ తత్ర చ॥(202)	విశేషముకును ఎవ్వడు పరస్త్రీయందు పుత్రుని
క్రీడయా పరభార్యాయాం	గనెనో వానికిని పేరు
పుత్రో యేనోపపాదిత।	
కురారు పాదపే కీశే	**కురారు** పు ఇది వృక్షముకును కోతికిని పేరు
కటప్రూ స్యాన్మహేనటే॥(203)	**కటప్రూ** పు ఇది శివునకును విద్యాధరునకును
విధ్యాధరే రక్షస చ	రాక్షసునకును పాచికలాటకును పేరు
కటప్రూరక్షదేవనే।	
దాసేరో దాసకా పుత్రే	**దాసేర** పు ఇది దాసీపుత్రునకును ఒంటెకును
దాసేర స్స్యాత్క్రమేళకే॥	పేరు
మయూరో బర్హిచూడాయా	**మయూర** పు సాణేయమను గంధ ద్రవ్యము
మపామార్గే శిఖండిని।	కును ఉత్తరేణి చెటుకును నెమలికిని పేరు
ఖర్జూరం రజతే విద్యా	**ఖదూర** న ఇదివెండికిని పు తేలుకును ఖరూర
ద్వృశ్చిక ద్రుమభేదయో॥(205)	వృక్షముకును పేరు
ఖర్జూరశ్చాధ	
కర్చూరం శటీ	**కర్చూర** న ఇది గంట్లకచోరముకును బంగారు
కాంచన యోరపి।	కును పేరు
సందూర స్తరుభేదే స్యా	**సందూర** పు ఇది సందూరపు చెట్టుకును న
త్సిందూరం రక్తచూర్ణకే॥(206)	సందూరముకును ఈ స్త్రీ కంఎల్లమనెడు గంధ
సందూరీ రోచనీరక్త	ద్రవ్యముకును ఎఱ్ఱని బటుకును ధాతకీపుష్ప
చేలికా ధాతకీషు చ।	మనెడి గంధద్రవ్యముకును పేరు
వల్లూరం స్యా ద్వనక్షేత్రే	**వల్లూర** త్రి ఇది అడవి భూమికిని వాహనము
వాహానోషరయోరప॥(207)	నకును చవిటి పఱభూమికిని ఎండిన మాంసము
వల్లూరమాహు స్సంశుష్క-	కును పందిమాంసముకును పేరు
మాంస సూకరమ ంసయో।	

ఏకాగ్ర మేకతానే స్యా	**ఏకాగ్ర** త్రి ఇదినిశ్చలచిత్తునకును ధైర్యశాలికిని
దేకాగ్రం త్రిష్వనాకులే॥(208)	పేరు
నరేంద్రో వార్తికే రాజ్ఞి	**నరేంద్ర** పు ఇది జాబులుమోయు వానికిని
విషవైద్యేఽపి కధ్యతే।	రాజునకును విషచికిత్సచేయు వానికిని పేరు
మహేంద్ర పర్వతే శక్రే	**మహేంద్ర** పు మహేంద్ర పర్వతమునకును
	ఇంద్రునకును పేరు
జలేంద్రో వరుణేఽంబుధౌ॥(209)	**జలేంద్ర** పు ఇది వరుణదేవునకును సముద్రము
జంభలేఽపి జలేంద్రస్స్యా	కును నిమ్మచెట్టుకును పేరు
త్సాముద్రం దేహలక్షణే	**సాముద్ర** న ఇది సముద్రునిచే జెప్పబడినదేహల
సాముద్రం చ సముద్రీయ	క్షణ శాస్త్రముకును త్రి సముద్రమందుబుటిన
లవణాదిషు భేద్యవత్ ।(210)	లవణాదులకును పేరు
ఖండాభ్రమభ్రలేశే స్యా	**ఖండాభ్ర** న ఇదిమేఘశకలముకును స్త్రీలదంత
త్స్త్రీణాం దంతక్షతాంతరే।	క్షత విశేషముకును పేరు
కటిత్రం రశనాయాం స్యా	**కటిత్ర** న ఇదిమొలనూలుకును కటిప్రదేశమం
చ్చ(ద్వ)ర్మాంగేకటివాససి॥(211)	దుండెడు పటకా మొదలగువాటికిని కటిప్రదేశ
	మందలి వస్త్రముకును పేరు
శిలీంధ్రం కదళీపుష్పే	**శిలీంధ్ర** న ఇదిఅరటిపువ్వుకును కుక్కగొడుగు
కవకత్రిపుటాఖ్యయో ।	నకును తెల్లతెగడకును పు నేలతాడిచెటుకును
శలీంధ్ర కధితో ధీరై	మత్స్య విశేషముకును ఈ స్త్రీ ఆడుకప్పకును
స్తరు మీన ప్రభేదయో ॥(212)	మంటికిని పక్షివిశేషముకును పేరు
గండూపద్యాం మహి ప్రోక్తా	
శలీంధ్రీ విహగేభిది ।	
తమిస్రం తిమిరే కోపే	**తమిస్ర** న ఇది చీకటికిని కోపమునకును స్త్రీ
తమిస్రా చ తమస్తతౌ॥ (213)	చీకట్లసమూహముకును కృషపక్షరాత్రికిని పేరు
కృష్ణపక్ష నిశాయాం చ	
త్వక్పత్రం తు వరాంగకే।	**త్వక త్ర** న ఇది లవంగపు చెక్కకును ఈ స్త్రీ
త్వక్పత్రీచైవ కారవ్యాం	ఇంగువచెటుకును పేరు
కళత్రం శ్రోణి భార్యయో ॥(214)	**కలత్ర** న ఇది కటిప్రదేశముకును భార్యకును

దుర్గస్థానే నృపాదీనాం	రాజునివసించెడు కోటకును పేరు
పవిత్రం వర్షణే కుశే	**పవిత్ర** న ఇది వరముకును దర్భకును రాగికిని
పవిత్రం తామ్ర పయసో	జలముకును త్రి పవిత్రమైన దానికిని పేరు
ర్మేధ్యే చాఽ తదన్యవత్॥	
సావిత్ర శ్శంకరే ప్రోక్త	**సావిత్ర** పు ఇది శివునకును ఈ త్రీ దేవతా
స్సావిత్రీ దేవతాంతరే।	విశేషముకును పేరు
దైత్యారి స్త్రిదశే విష్ణౌ	**దైత్యారి** పు ఇది దేవునకును విష్ణువుకును పేరు
తిత్తిరి ర్విహగే మునౌ॥	**తిత్తిరి** పు ఇది పక్షివిశేషముకును తిత్తిరిమునికిని పేరు
శాంకరి ర్విఘ్నపే స్కందే	**శాంకరి** పు ఇది ఎళ్ళారికిని కుమారస్వామికిని పేరు
జసురి పావకే పవౌ।	**జసురి** పు ఇది అగ్నికిని వజ్రాయుధముకును పేరు
మందు రా వాజిశాలాయాం	**మందురా** స్త్రీ ఇది గుఱ్ఱపుసాలకును సమీప
సమీపార్థే చ వస్తుని॥ (217)	మందైన వస్తువుకును పేరు
ఉర్వరా సర్వసస్యాఢ్య	**ఉర్వరా** స్త్రీ ఇది సస్యముతోగూడియున్న భూమి
భూమౌస్యాద్భూమిమాత్రకే।	కిని సామాన్యభూమికిని పేరు
అసురా రజనీ రాస్యా	**అసుర** స్త్రీ ఇది రాత్రికిని ఆడుయొంటెకును
రసురో దానవే రవౌ॥ (218)	పు రాక్షసునకును సూర్యునకును పేరు
వాసురా వాసితాయాం స్యా	**వాసురా** స్త్రీ ఇది స్త్రీసామాన్యముకును రాత్రి
ద్వాసరేయ్యాం మతా భువి।	కిని భూమికిని పేరు
మసూరా మసురా వ్రీహి	**మసూరా మసురా** పు ఈరెండును చిఱుసెనగ
ప్రభేదే పణ్యయోషితి॥ (219)	లకును వేశ్యకును పేరు
మసూర మసురౌ చద్వా	
వేతావ ప్యేతయోర్మతౌ।	
శర రా ఖండవిక్రుతా	**శర్కరా** స్త్రీ ఇది పంచదారకును మొరపరాతికిని
వుపలా కర్ప రాంశయో ॥(220)	పుఱ్ఱెయొక్క భాగముకును మొరపనేలకును
శర్కరాన్వితదేశేఽపి	రోగవిశేషముకును తునకకును పేరు
రుగ్భేదే శకలేఽపి చ।	
కచ్చురా శూకశింబ్యాంచ	**కచ్చురా** స్త్రీ ఇది దూలగొండి చెటుకును
శటీ దుష్పర్శ యోరపి॥ (221)	నల్లయతివసకును ఎన్నరేగటి దూలగొండి చెటు

కచ్చురం వాచ్యవత్స్రావా	కును స్త్రీ గజిపటినవానికిని జారునకును పేరు
పామనే పుంశ్చలేఽపి చ।	
గాయత్రీ కథితా ఛంద	**గాయత్రీ** స్త్రీ ఇది గాయత్రీ ఛందముకును
ప్రభేదే ఖదిరేఽపి చ॥(222)	చంద్ర చెటుకును పేరు
సైరంధ్రీ పరవేశ్మస్థ	**సైరంధ్రీ** స్త్రీ పరులగృహమందు పనులజేయుచూ
శిల్పకృత్స్వ వశస్త్రియాం।	స్వతంత్రముగా జీవించెడు స్త్రీకిని సంకరవరమందు
వర్ణ సంకర సంభూత	బుటినదానికిని పు అంత పురపరిచారకునకును
స్త్రీ మహల్లకయోరపి॥(223)	పేరు
ఖదిరీ శాకభేదేఽపి	**ఖదిరీ** స్త్రీ ఇది శాక విశేషవుకును పు
ఖదిరో దంతధవానే।	పెనిమిటికిని ఈ స్త్రీ స్త్రీకిని వృక్షవిశేషము కును
(వాచ్యవత్సుందరం రమ్యే	పేరు
ప్రయే ఎత్యే తు సుందర)	
సుందరీ స్త్రీ తరుభిదో	
శ్శర్వరీ రాత్రి యోషితో ॥(224)	**శర్వరీ** స్త్రీ ఇది రాత్రికిని స్త్రీసామాన్యముకును
హరిద్రాయాం చ	పసపునకును పేరు
కబరీ కేశశాకవిశేషయో ।	**కబరీ** స్త్రీ ఇది కొప్పునకును శాకభేదముకును
కబరం లవణేఽమ్లేచ	న ఉప్పునకును పులుసునకును పు కొత్తిమిరి
తుంబురీశరమర్దయో ॥	కిని ఓషధి విశేషముకును పేరు
మంజరీ వల్లరీ స్త్వాల	**మంజరీ** స్త్రీ ఇది పూలగుత్తికిని పెద ముత్యము
ముక్తా తిలక శాఖిషు।	కును తిలక వృక్షముకును పేరు
మర్మరీ పీతదారౌ స్యా	**మర్మరీ** స్త్రీ ఇది మానిపసపునకును పు వస్త్ర
ద్వస్త్ర భేదేఽపి మర్మర ॥	విశేషముకును పేరు
టట్టరీ స్యాన్మృషావాదే	**టట్టరీ** స్త్రీ ఇది అబదపుమాటకును లంపావాద్య
లంపా పటువాయోరపి।	ముకును ఢక్కావాద్యముకును పేరు
శక్వరీ మేఖలా నద్యో	**శక్వరీ** స్త్రీ ఇది మొలనూలుకును నదీ విశేషము
శ్ఛందో భేదేఽపి శక్వరీ॥	కును **14**వ ఛందముకును పేరు
ఝల్లరీ ఝలరీ చద్వే	**ఝల్లరీ ఝలరీ** స్త్రీ ఇది జేగంటకును చక్రాకార
హుడుక్కే (బాలచక్రకే) కేశ వక్రకే।	మైన వెండ్రుకలకును పేరు

కావేరీ స్యాత్సరిద్భేదే	**కావేరీ** స్త్రీ కావేరీనదికిని వెలయాలికిని పసుపున
ఎణ్యానారీ హరిద్రయో ॥	కును పేరు
★ **అథరాంతశ్చతుర్వర్ణ** ★	
భవేత్పరికరో వ్రాతే	**పరికర** పు ఇది సమూహముకును శయ్యకును
పర్యంక పరివారయో ।	పరిజనముకును గాఢాలింగన విశేషముకును
ప్రగాఢ గాత్రికాబంధే	జ్ఞానముకును ప్రారంభముకును పేరు
వివేకా రంభయోరపి॥ (229)	
వ్యతికర స్సమాఖ్యాతో	**వ్యతికర** పు ఇది దు ఖముకును పరస్పరసంమేళ
వ్యసన వ్యతిషంగయో ।	నముకును పేరు
విభాకరోఽగ్నౌ తపనే	**విభాకర** పు ఇది అగ్నికిని సూర్యునకును పేరు
వస్కరో గుహ్యాగూఢయో ॥(230)	**అవస్కర** పు మర్మాంగముకును రహస్యము
	కును పేరు
కర్మకరస్తు కీనాశే	**కర్మకర** పు ఇది యమునకును సేవకునకును
భృత్యే వేతన జీవిని।	జీతగానికిని ఈ స్త్రీ చాగచెటుకును పు దొండ
కర్మకరీతు మూర్వాయాం	చెటుకును పేరు
బింబికా యామపక్వచిత్॥(231)	
అరుష్కరో వ్రణకరే	**అరుష్కర** త్రి పుండుచేయుదానికిని న జీడిగింజ
భల్లాతే చాప్యరుష్కరం।	కును పేరు
భవేత్సహచరో ఝింట్యాం	**సహచర** పు ఇది నల్ల పెద గోరింటు చెటుకును
వయస్యే ప్రతిబింబకే॥ (232)	చెలికానికిని నీడకును పేరు
నిశాచర పేచకా వా	**నిశాచర** పు ఇది గుడ్లగూబకును పామున
యాతుధానేషు ఫేరవే।	కును రాక్షసునకును నక్కకును ఈ స్త్రీ రంకు
నిశాచరీ పాంసు (శు) లాయాం	లాడికిని పేరు
భవేత్ప క్షచరో విధౌ॥ (233)	**పక్షచర** పు చంద్రునకును కదుపునుంచి విడి
యూధభ్రష్ట ప్పృథక్చారి	యొంటరిగా సంచరించు యేనుగుకును పేరు
వార ణే ఎ ప్రకీర్తిత ।	
చరాచరం స్యాజ్జగతి	**చరాచర** న ఇది ప్రపంచముకును త్రి మనుష్య
వాచ్యవజ్జంగ మేంగయో ॥	పశుపక్ష్యాదులకును భావసూచకములగు భ్రూభం

	గాదులకును పేరు
విదుర్దశపురం దేశే	**దశపుర** న ఇది మాళవదేశమందలి యొక భాగము
ముస్తాయాం పట్టణేऽపి చ	కును తుంగముస్తకును పట్టణవిశేషముకును పేరు
అభిమరో వధే యుద్ధే	**అభిమర** పు ఇది చంపుటకును యుద్ధముకును
తథాస్వబలసాధ్వసే॥ (235)	స్వపక్ష సైన్యమువలని భయమునకును పేరు
ఆహ ప్రతిసరం హస్త	**ప్రతిసర** న ఇది దీక్షాదులయందు కట్టిన హస్త
సూత్రే మాల్యే చ మండనే।	సూత్రముకును పూలదండకును అలంకారము
వ్రణశుద్ధౌ చమూపృష్ఠ	కును వ్రణములను శుద్ధిచేయుటకును సేన
నియోజ్యారక్షకంకణే॥ (236)	యొక్క వెనుక భాగమునకు పు భృత్యునకును
మంత్రభేదే	ఏనుగు కుంభస్థలముయొక్క క్రింది భాగమునకు
	కటియమునకు మంత్ర విశేషమునకును పేరు
స్త్యవసరో వర్ష	**అవసర** పు ఇది వానకును కాలోచిత సమయ
ప్రస్తావయోరపి।	మునకు పేరు
స్మృత పరిసరో మృత్యౌ	**పరిసర** పు ఇది మృత్యువునకు దైవమునకు
దైవే ప్రాంత ప్రదేశయో॥	గ్రామాదుల సమీప ప్రదేశమునకు పేరు
దిగంబర స్స్యాత్క్షపణే	**దిగంబర** పు ఇది క్షపణ మతస్థునకును వస్త్ర
నగ్నే తమసి శంకరే।	విహీనునకును చీకటికిని శివునకును పేరు
పీతాంబర పద్మనాభే	**పీతాంబర** పు ఇది విష్ణువునకు నాట్యగానికిని
భవేత్పీతాంబరో నటే॥ (238)	పేరు
కాదంబరం తు దధ్యగ్ర	**కాదంబర** న ఇది పెరుగుమీగడకును కదంబ
మద్యభేదే చ సీధుని।	పుష్పములచేత చేయబడిన కల్లుకును సామాన్యపు
కాదంబరీ సరస్వత్యాం	కల్లుకును ఈ స్త్రీ ఆడుకోయిలకును సరస్వతి
శారికా హాలయోరపి॥ (239)	కిని గోరింకకును పేరు
ఉదుంబరస్తు దేహల్యాం	**ఉదుంబర** పు ఇది గడపకును మేడిచెట్టునకు
వృక్షజాతౌ చ షండకే।	నపుంసకునకును న రాగికిని పు కుష్ఠరోగ
ఉదుంబరం స్మృతం తామ్రే	విశేషమునకును పేరు
కుష్ఠభేదేऽప్యుదుంబర	
ఔదుంబర స్త్రాద్ధదేవే	**ఔదుంబర** పు యమునకును రోగ విశేషము

రోగభేదే చ కథ్యతే।	కును పేరు
నీలాంబర ప్రలంబఘ్నే	**నీలాంబర** పు ఇది బలరామునకును రాక్షసున
కోణపే క్రూరలోచనే॥	కును శనైశ్చరునకును పేరు
ఆడంబర స్సమారంభే	**ఆడంబర** పు తొందరపాటుకును బృంహిత
గజగర్జిత తూర్యయో ।	ధ్వనికిని చతుర్విధవాద్య ధ్వనికిని పేరు
నిషద్వరస్తు జంబాలే	**నిషద్వర** పు ఇది అడుసునకును ఈ స్త్రీ రాత్రి
నిశాయాంచనిషద్వరీ॥ (242)	కిని పేరు
ఉపహ్వరం సమీపే స్యా	**ఉపహ్వర** న ఇది సమీపముకును రహస్యము
దేకాంతే చాప్యుపహ్వరం।	కును పేరు
ఇందీవరం కువలయే	**ఇందీవర** న ఇది కలువకును ఈ స్త్రీ ఎల్లి ఎచ్చు
వర్యా మిందీవరీ మతా॥(243)	రకును పేరు
కాలంజరో యోగిచక్ర	**కాలంజర** పు ఇది యోగులు సంఘముగా గూడి
మేళకే భైరవే గిరౌ।	యుండుటకును శివునకును పర్వతవిశేషము
	కును పేరు
విశ్వంభరోఽచ్యుతేశక్రే	**విశ్వంభర** పు ఇది విష్ణువుకును ఇంద్రునకును
తథావిశ్వంభరా భువి।	స్త్రీ భూమికిని పేరు
దురోదరో ద్యూతకారే	**దురోదర** పు ఇది జూదమాడువానికిని న పందె
పణే ద్యూతే దురోదరం।	ముకును జూదముకును పేరు
లంబోదరో స్యా (దుధ్మాతే) దాద్యూనే	**లంబోదర** పు ఇది తనపొటను మాత్రము
గణానా మధిపేఽఏ చ॥ (245)	పోషించుకొనువానికిని విఘ్నేశ్వరునకును పేరు
అనుత్తర స్త్వుత శ్రేష్ఠే	**అనుత్తర** త్రి ఇది శ్రేష్ఠమైనదానికిని ప్రత్యుత్తరము
ప్రతిజల్ప వివర్జితే।	లేని వాక్యముకును పేరు
తులధరస్తులారాశౌ	**తులాధర** పు ఇది తులారాశికిని వర్తకునకును
భవేద్వాణిజకేఽఏ చ॥ (246)	పేరు
భవేత్తోయధరో మేఘే	**తోయధర** పు ఇది మేఘముకును చెంచలి కూర
సునిషణ్ణోష ధావపి।	కును పేరు
ధురంధరో ధవతరౌ	**ధురంధర** పు వృక్షవిశేషముకును త్రి భారవాహ
ధూర్వహేఽఏ ధురంధర॥	కునకును పేరు

చక్రధరో హరౌ సర్పే వాచ్యవ గ్రామజాలిని।	**చక్రధర** పు ఇది విష్ణువుకును పాముకును త్రి అనేక గ్రామములను పాలించువానికిని పేరు
అశ్వతరో వేసరే చ నాగ రాజాంతరేఽఎ చ ॥(248)	**అశ్వతర** పు ఇది కంచరగాడిదకును దేవయోని సర్పవిశేషముకును పేరు
విదుర్వీరతర శ్శ్రేష్ఠే శరవీరణయోరపి।	**వీరతర** పు ఇదిసమరునకును బాణముకును న ఆవురు గడికిని పేరు
నభశ్చరో ఘనే వాతే విద్యాధర విహంగయో ॥	**నభశ్చర** పు ఇది మేఘమునకును వాయువుకును విద్యాధరులను దేవయోని విశేషులకును పక్షికిని పేరు
ఉద్దంతుర స్స్యాదుత్తుంగే కరాళో త్కటదంతయో ।	**ఉద్దంతుర** త్రి పొడవైనదానికిని భయంకరమైన దానికిని మిటపండ్ల దానికిని పేరు
ద్వైమాతురో జరాసంధ వారణాన నయోర్మత ॥	**ద్వైమాతుర** పు ఇది జరాచంధునకును విఘ్నేశ్వరునకును పేరు
పరంఎర ప్రపౌత్రాదౌ మృగభేదే ఎరంపర । పరంఎరా ఎరీపాఠ్యాం సంతానేఽఎ వధే క్వచిత్॥(251)	**పరంపర** పు ప్రపౌత్రుడు మొదలుగా గల సంతతికిని మృగవిశేషముకును స్త్రీ అనుక్రమమునకును సంతతికిని వధకును పేరు
అవతారోఽవతరణే తీర్థేజన్మని చేష్యతే।	**అవతార** పు ఇది దాటుటకును నీళ్ళరేవునకును పుటుగకును పేరు
ధరాధర క్ష్మాభృతి చ క్రపాణౌ	**ధరాధర** పు ఇది ఎర్వతమునకును విష్ణువుకును పేరు
ధారాధర స్తోయధరే కృపాణే	**ధారాధర** పు మేఘముకును ఖడముకును పేరు
పయోధర స్స్యాత్కుచ కోశకారక శేరు కాంభో ధరనారికేళే ॥ (252)	**పయోధర** పు ఇది కుచమునకును చెరుకుల లోని భేదముకును తుంగముస్తకును మేఘముకును టెంకాయకును పేరు
కలికార కరంజేస్స్యా ద్ధ్వామ్యాటే పీతమస్తకే।	**కలికార** పు ఇదిదురంధముగల క్రానుగుచెటుకును కూకటి మూగఎటకును బంగారు ఎచ్చుక కును పేరు
అలంకార స్త్వాఎమాదౌ హారకేయూరకాదిషు॥(253)	**అలంకార** పు ఇది ఉపమాదికావ్యాలంకారములకును హారాది దేహాలంకారములకును పేరు

కర్ణికారశ్చ శంపాకే	**కర్ణికార** పు ఇది రేల చెటుకును కొండగోగు
కర్ణికారో ద్రుమోత్పలే।	చెటుకును పేరు
రథకారస్తు మాహిష్యా	**రథకార** పు ఇది వడ్లవానికిని వ[illegible]ముచేయు
త్కరణీ జేచతక్షణి॥ (254)	వానికిని పేరు
చర్మకారస్స్మృత పాదూ	**చర్మకార** పు ఇదిచెమారివానికిని ఈ స్త్రీ సంబ
కృతి చర్మకషౌషధౌ।	రేణియను ఓషధికిని పేరు
చర్మకారీతి కధితా	
ప్రతికార స్సమే భటే॥ (255)	**ప్రతికార** పు ఇది సమానమునకును యుద భటునకును పేరు
ఘనసారస్తు కర్పూరే	**ఘనసార** పు ఇది కర్పూరమునకును పాద
దక్షిణావర్తపారదే।	రసములోని భేదముకును పేరు
కృష్ణసారస్స్నుహీవృక్షే	**కృష్ణసార** పు ఇదిజెముడుచెటుకును నల్లయిరుగుడు
శింశుపామృగభేదయో ॥ (256)	చేవచెటుకును చిత్రవరముగల ఇఱికిని పేరు
గిరిసారో భవేల్లోహే	**గిరిసార** పు ఇది ఇనుమునకును శివలింగము
లింగేమలయపర్వతే।	నకును మలయపర్వతమునకును పేరు
పీతసారో మలయజే	**పీతసార** పు ఇది మంచిగంధపు చెటునకును
గోమేధికమణావపి॥ (257)	గోమేధిక మణికిని పేరు
(సా) శాలసారో ద్రుమేహింగౌ	**శాలసార** పు ఇదివృక్షమునకును ఇంగువకును పేరు
సూత్రధార శ్శచీపతౌ।	**సూత్రధార** పు ఇంద్రునకును నాంద్యంతమందు
నాంద్యనంతర సంచారి	నాటకకథాసూచనజేయు పాత్రవిశేషమునకును
పాత్ర శిల్పి ప్రభేదయో ॥ (258)	శిల్పి జాతివిశేషముకును పేరు
దండధరో యమే భూపే	**దండధర** పు ఇదియమునకును రాజునకును పేరు
సంప్రహారో రణే గతే	**సంప్రహార** పు ఇదియుద్ధమునకును గమనము నకును పేరు
ప్రతిహార ప్రతీహా(ర్యౌ) రా	**ప్రతిహార ప్రతీహార** పు ఇది ద్వారపాలునకును
ద్వాస్థేద్వారేఽప్యనంతరే॥ (259)	ద్వారమునకును వ్యవధి లేకుండుటకును పేరు
అభిహారో భియోగే చ	**అభిహార** పు అవమానితుడై ప్రభువులయెద
చౌర్యే సన్నహనేఽపిచ।	ఖర్యాయు చేయుటకును దొంగతనమునకును

సదముగానుండుటకును పేరు

వ్యవహారో ద్రుభేదే చ
వ్యవహార ఎణోస్థితౌ॥ (260)

వ్యవహార పు ఇది వృక్షవిశేషముకును పందెము నకును ఉనికికిని పేరు

అవహారస్స్వుతశ్చారే
ద్యూతయుద్ధాదివిశ్రమే।
నిమంత్రణో పనేతవ్య
ద్రవ్యేగ్రాహాఖ్యయాదసి॥ (261)

అవహార పు ఇది దొంగకును జూదము మొదలగు వాటియందు విశ్రమించుటకును నియోగించుటకును గ్రహాంచదగిన వస్తువునకును మొసలికిని పేరు

పరివార ఎరిజనే
ఖడ్గకోశే పరిచ్ఛదే।

పరివార పు ఇది పరిజనమునకును కత్తి వరకును కప్పియుండు వస్త్రాదులకును పేరు

పారావారస్సముద్రేచ
పారావారం తటద్వయే॥ (262)

పారావార పు సముద్రమునకును న ఆవలీవలి గట్లకును పేరు

అకూపారస్సముద్రేఽ ఎ
కూర్మరాజేఽపికీర్తిత।

అకూపార పు ఇది సముద్రముకును ఆది కూర్మమునకును పేరు

శిశుమారోఽంబుసంభూత
జంతౌ తారాత్మకాచ్యుతే॥ (263)

శిశుమార పు ఇది ఎడక మొసలికిని ధ్రువనక్షత్ర సమీపమందుండు నక్షత్రరూపమగు విష్ణువుకును పేరు

సుకుమారస్తుపుండ్రేక్షౌ
కోమలే త్వభిధేయవత్।

సుకుమార పు ఇది నామాల చెరుకునకును త్రి మృదువైన దానికిని పేరు

ధుంధుమారశ్శక్రగోపే
గృహాధూమే పదాలికే॥ (264)

ధుంధుమార పు ఇది ఆర్ద్రపురుగునకును ఇంటి పొగకును అనేక పాదములు గల జంతు విశేషముకును పేరు

కర్ణపూరోఽవతంసే స్యా
న్నీలోత్పలశిరీషయో।

కర్ణపూర పు ఇది కర్ణాలంకారమునకును న నల్లకలువకును దిరిశెన పువ్వునకును పేరు

కరవీర కృపాణేచ
దైత్యభేదా శ్వమారయో॥(265)
శ్రేష్ఠగవ్యాం పుత్రవత్యా
మదితౌకరవీర్యపి।

కరవీర పు ఇది కత్తికిని ఈ పేరుగల రాక్షసునకును వాడగన్నేరు చెటుకును ఈ స్త్రీ ఉత్తమ గోవునకును పుత్త్రులుగలస్త్రీకిని దేవమాతకును పేరు

మహావీర పవౌతార్క్ష్యే
శూరే సింహా చ కోకిలే॥(266)

మహావీర పు ఇది వజ్రాయుధమునకును గరుడునకును శూరునకును సింహమునకును కోయి

ఝఘానలే చ కర్కే చ	లకును యజ్ఞసంబంధమగు అగ్ని విశేషముకును
మహావీరో జరాటకే।	తెల్ల గుఱ్ఱముకును సంచానపక్షికిని పేరు
ఆత్మవీర ప్రాణవతి	**ఆత్మవీర** పు ఇది ప్రాణికిని భార్య తోడబుట్టిన
స్యాలే పుత్రే విదూషకే॥(267)	వానికిని పుత్రునకును విదూషకునకును పేరు
బార్బటీర స్త్రపా వామ్రా	**బార టీర** పు ఇది తగరమునకును మామిడి
ఙ్క్యంకురే గణికా సుతే।	టెంకకును మొలకకును వేశ్యాపుత్రునకును పేరు
చిత్రాటీరో విధౌ ఫాల	**చిత్రాటీర** పు చంద్రునకును ఘంటాకరుడను
మంకితం యేన తత్రచ॥ (268)	దేవుని బలికొరకు నరకబడిన పశురక్తముచేత నంకిత
ఘంటాకర్ణో మహోరాయ	మైన ఫాలముగల వానికిని పేరు
హతఛాగాస్రబిందుభి ।	
పాత్రటీరో బుద్ధైరుక్తో	**పాత్రటీర** పు ఇది అధికారమును విడిచిన మంత్రి
ముక్తవ్యాపారమంత్రిణి॥ (269)	కిని లోహపాత్రమునకును కంచుగిన్నెకును
లోహకాంస్య రజత్పాత్రే	వెండిగిన్నెకును గాజుగిన్నెకును అగ్నికిని పేరు
సం(ఘా) హాణే పావకేఽపిచ	
ధారాంకురస్తునాసీరే	**ధారాంకుర** పు ఇది సేనయొక్క ముందరి భాగ
సీకరేచ ఘనోపలే॥ (270)	మునకును జలకణమునకును వడగలికిని పేరు
సముద్రారు స్స్మృతో గ్రాహే	**సముద్రారు** పు మొసలికిని కటకును (వారధి
సేతుబంధే తిమింగిలే।	యని వాడుదురు) తిమింగిలమను చేపకును పేరు
విశ్వకద్రుస్స్మృతో ధ్వానే	**విశ్వకద్రు** పు ఇది దుష్టునకును ధ్వనికిని
స్యాదాఖేటికకుర్కురే॥ (271)	వేటకుక్కకును పేరు
లసపత్రో భవేత్కోశ	**అసపత్ర** పు ఇది చెరుకు చెటుకును నరక
కారే చ నరకాంతరె।	విశేషమునకును పేరు
శతపత్రో రాజకీరే	**శతపత్ర** పు ఇది చిలుకలలోని భేదమునకును
దార్వాఘాట మయూరయో ॥(272)	వడ్రంగి పిట్టకును నెమలికిని పద్మమునకును
రాజీవే శతపత్రంతు	పేరు
వాతపుత్రో హనూమతి।	**వాతపుత్ర** పు ఇది హనుమంతునకును మిక్కిలి
మహాధూర్తే చ భమే చ	మోసగానికిని భీమునకును పేరు
లక్ష్మీపుత్ర స్స్మరే హాయే॥(273)	**లక్ష్మీపుత్ర** పు మన్మథునకును అశ్వమునకును పేరు

పూర్ణపాత్రం వస్తుపూర్ణ	**పూర్ణపాత్ర** న ఇది వివాహోద్యుత్సవములయందు
పాత్రే వర్ధాపకేఽపి చ।	వస్త్రాలంకరణాదులచేత నిండింపబడిన పాత్రము
	నకును నాడీ విభాగముజేయువానికిని పేరు
మహామాత్రస్సమృద్ధే స్యా	**మహామాత్ర** పు ఇది పరిపూరు నకును మంత్రి
న్మాత్యే హస్తిపకాధిపః॥ (274)	కిని మావటివానికిని పేరు
బిందుతంత్రంవిదుస్సారి	**బిందుతంత్ర** న ఇది సొగటాలబల్లకును పు
ఫలకే చ తురంగకే।	అశ్వముకును పేరు
రాగసూత్రం తులాసూత్రే	**రాగసూత్ర** న ఇది తక్కెడత్రాటికిని పటుదారము
పట్టసూత్రేఽపిదృశ్యతే॥ (275)	నకును పేరు
తాళపత్రంతుతాటంకే	**తాళపత్ర** న ఇది చెవికమ్మకును ఈ స్త్రీ ఎలుక
రండాయాంతాళపత్ర్యపి।	చెవి చెటుకును పేరు
లగ్నిహోత్రోఽగ్నిహవిషో	**అగ్నిహోత్ర** పు ఇది అగ్నికిని హోమారమైన
	యన్నమునకును పేరు
ర్వీతిహోత్రోఽనలార్కయో ॥(276)	**వీతిహోత్ర** పు ఇది అగ్నికిని సూర్యునకును పేరు
వీరభద్రోఽశ్వమేధాశ్వే	**వీరభద్ర** పు ఇది అశ్వమేధమందు విడచినగుఱ్ఱము
వీరశ్రేష్ఠే చవీరణే।	నకును మహావీరునకును అవురుగడికిని పేరు
పారిభద్రస్తు మందార	**పారిభద్ర** పు ఇది పారిజాతవృక్షమునకును
నింబ పాదపయోర్మత ॥ (277)	బాడిదపు చెటునకును పేరు
బలభద్రోరౌహిణేయే	**బలభద్ర** పు బలరామునకును స్త్రీ కలుక్రానుగు
త్రాయమాణౌషధావపి।	చెటునక ను కలబంద చెటునకును పేరు
బలభద్రాకుమార్యం స్యా	
దర్ధచంద్రస్తు చంద్రకే॥ (278)	**అరచంద్ర** పు నెమలికన్నునకును మెడపటి
గళహస్తే బాణభేదే	గెంటుటకును అరచంద్రాకృతియైన అలుగుగల
ష్వర్ధ చంద్రాత్రివృద్భిది।	బాణమునకును స్త్రీ నల్ల తెగడకును పేరు
ధార్తరాష్ట్రో సితాస్యాంఘ్రి	**ధార్తరాష్ట్ర** పు నల్లని ముక్కును కాళ్ళును గల
హంస కౌరవభోగిషు॥ (279)	హంసమునకును ధృతరాష్ట్రుని పుత్రునకును
	సర్పమునకును పేరు
ధృతరాష్ట్రస్సురాజ్ఞిస్యా	**ధృతరాష్ట్ర** పు ఇది శ్రేష్ఠమైన రాజునకును పక్షి

తృక్షి క్షత్రియభేదయో ।	విశేషమునకును ధృతరాష్ట్రునకును ఈ స్త్రీ
ధృతరాష్ట్రీహంసఎత్ర్యాం	ఆడు హంసకును పేరు
స్థిరదంష్ట్రో భుజంగమే ॥ (280)	**స్థిరదంష్ట్ర** పు ఇది సర్పమునకును ఆదివరాహ
వరాహాకృతివిష్ణౌచ	మూర్తికిని పేరు
వక్రనక్రశ్శుకే ఖలే।	**వక్రనక్ర** పు చిలు కును దుర్మారునకును పేరు
కటంభరా ప్రసారణ్యాం	**కటంభరా** స్త్రీ ఇది గొంతెమగొమరు చెటున
రోహిణ్యాం గజయోషితి॥(281)	కును కటకరోహిణికిని ఆడుయేనుగకును తూటి
కలంబికాయాంగోలాయాం	కూరకును మణిశిలకును కొప్పకును చాగచెటున
వర్షాభూమూర్వయోరపి।	కును పేరు
మణిచ్ఛిద్రాతు మేదాయా	**మణిచ్ఛిద్రా** స్త్రీ ఇది మేదయను గంధద్రవ్యము
వృషభాఖ్యౌషధేऽపిచ॥ (282)	నకును ఋషభమను ఓషధికిని పేరు
తుంగభద్రా నదీ భేదే	**తుంగభద్రా** స్త్రీ ఇది నదీవిశేషమునకును పు
తుంగభద్రో మదోత్కటే।	మదపుటేనుగునకును పేరు
దండయాత్రా దిగ్విజయే	**దండయాత్రా** స్త్రీ ఇది దిక్కులను జయించుట
సంయానవరయాత్రయో ॥(283)	కును జంతికెలకును తోలువారునకును పేరు
దేహయాత్రా భోజనే స్యా	**దేహయాత్రా** స్త్రీ ఇది భోజనమునకును యమ
త్కృతాంత గమనేऽపి చ।	పురికి బోవుటకును పేరు
విభావరీ హరిద్రాయాం	**విభావరి** స్త్రీ ఇది పసపునకును రాత్రికిని
రజన్యాంచ విభావరీ॥ (284)	వివాదమునకును పటకుటీరమునకును **(డేరా)**
వివాదేవస్త్ర కుట్యాంచ	తార్పుడుకత్తెకును ఆడుచక్రవా మునకును పేరు
కుట్టన్యాంచక్రయోషితి।	
కుంభకారీకులాల్యాంస్యా	**కుంభకారీ** స్త్రీ కుమ్మరి దానికిని పు కుమ్మరి
త్కుంభకార కులాలకే॥ (285)	వానికిని పేరు
తుండికేరీతు కార్పాస్యాం	**తుండికేరీ** స్త్రీ ఇది ప్రత్తిచెటునకును దొండ
బింబికాయామపీష్యతే।	చెటునకును పేరు

★ అథరాంత పంచవర ★

పాంశు చామర ఇత్యేష	**పాంశుచామర** పు ఇదిగరికిమొలచినభూమికిని
దూర్వాంచిత తటీభువి॥ (286)	రాఁవిభాగముజేయు వానికిని స్తుతికిని రెక్కల

వర్షాపకే ప్రశంసాయాం
పురోటాధూళిగుచ్ఛకే।
స్యాత్పాదచ(తు) త్వరశ్చాగే
సైకతే ప్పులేఽపి చ ॥ (287)
కరకే పరదోషైక
భాజిపూరుషకేఽపి చ।
విప్రతీసారమిచ్ఛంతి
కాకృత్యేఽనుశయే రుషి॥ (288)
సమభిహారో భృశార్థే
చ పౌన పున్యేఽపి కథ్యతే।
పీతకావేరమిచ్ఛంతి
పత్తళే కుంకుమేఽపి చ॥ (289)
తాలీసపత్రం తాలీశే
తా మలక్యామపి స్మృతం।
భవేదుత్పలపత్రంత
తద్గళే స్త్రీనఖక్షతే॥ (290)
తమాలపత్రం తాపించే
పత్రకే తిలకేఽపి చ।
సర్వతోభద్ర ఇత్యుక్త
కావ్యచిత్రే గృహాంతరే॥ (291)
నింబేఽపి సర్వతోభద్రా
గంభారీ నటయోషితో ।
వస్వోకసారా శ్రీదస్య
శక్రస్య నళినీ పురో ॥ (292)
భవేత్కపిలధారాఖ్యా
స్స్వర్ణదీ తీర్థభేదయో ।
★ అథలాంతో ద్వివర ★
బలం గంధరసే యాపి

యొక్క ఝుంకారధ్వనికిని వస్త్రములను పరిమళింపజేయు పరిమళచూరమునకును పేరు

పాదచత్వర పు ఇదిమేకకును ఇసుకతిన్నెకును రావిచెటుకును వడగలికిని పరులదోషముల నెంచెడి వానికిని పేరు

విప్రతీసార న ఇదిచెడుకార్యమునకును పశ్చాత్తాపమునకును దీర్ఘక్రోధమునకును పేరు

సమభిహార పు మిక్కిలియనుటకును మాటిమాటికి యనుటకును పేరు

పీతకావేర న ఇది ఇత్తడికిని కుంకుమమునకును పేరు

తాలీసపత్ర న తాళిసపత్రికమునకును నేలవుశిరిగ చెటునకును పేరు

ఉత లపత్ర న కలువరేకునకును స్త్రీల నఖక్షత విశేషమునకును పేరు

తమాలపత్ర న ఇదిచికటిమానుకును మకరికా పత్రమునకును నుదుటి బొటునకును పేరు

సర్వతోభద్ర పు ఇదిసర్వతోభద్రమనెడుపద్యబంధమునకును నలువైపులను చావిళ్ళుగల భవంతికిని వేపచెటునకును స్త్రీ గుమ్ముడు చెటునకును నాట్యస్త్రీకిని పేరు

వస్వోకసారా స్త్రీ ఇది కుబేరుని పదికిని అలానా పటణమునకును ఆకాశగంగకును అమరావతి ని పేరు

కపిలధారా స్త్రీ ఇది ఆకాశగంగకును తీర విశేషమునకును పేరు

బల న ఇది వాలింత బోలునకును రూపమున

స్థామని స్థౌల్యసైన్యయో ।	కును శరీరసామర్థ్యమునకును లావునకును
బలో హలాయుధేదైత్య	రథాదిచతురంగసైన్యమునకును పు బలరామున
భేదే బలిని వాయసే ॥ (1)	కును బలాసురునకును బలవంతునకును కాకి
వాట్యాలకే బలాతూక్తా	కిని స్త్రీ ముత్తవపులగపు చెటుకును పేరు
పలం తూన్మాన మాంసయో ।	**పల** న ఇది నాలుగు కరముల యెత్తు తూనికె
ఫలం హేతుసముత్థే స్యా	గుండు మొదలగువాటికిని మాంసమునకును పేరు
త్ఫలకే వ్యుష్టి లాభయో ॥ (2)	**ఫల** న ఇది హేతువువలన పుటిన ప్రయోజనమున
జాతీఫలేఽపి తక్కోలే	కును సొగణాల బల్లకును ఫలమునకును లాభము
సస్య బాణాగ్రయోరపి।	నకును జాజికాయకును తక్కోల ఫలమునకును
ఫలిన్యాంతు ఫలాప్రాహు	సస్యమునకును అలుగునకును స్త్రీ ప్రేంకణపు
స్త్రిఫలాయాం ఫలంక్వచిత్॥ (3)	చెటునకును పు కరక ఉసరిక తాణికకును పేరు
జలం గోకలిలే నీరే	**జల** న ఇది గోవుయొక్క గర్భమందలి శుక్లశోణిత
హ్రీబేరే చ జడేఽన్యవత్।	మిశ్రమగు ఎండమునకును ఉదకమునకును
	కురువేరునకును త్రి స్తబునకును పేరు
ఖలం భూస్థాన కల్కేషు	**ఖల** న ఇది భూమికిని (కళ్ళము) ప్రదేశమునకును
క్రూరే నీచేఽధమేఖల ॥ (4)	12 విధములగు శారీర మలమునకును త్రి దుర్మారున
	కును అల్పునకును అధమునకును పేరు
గళ స్సర్జ రసే కంఠే	**గళ** పు యక్షధూపమనెడి ధూపద్రవ్యమునకును
	కంఠమునకును పేరు
చల కం(ప్రే) పే చలాశ్రయే।	**చల** పు ఇదివణకునకును త్రి చలించుదానికిని పేరు
దళం శస్త్రీచ్ఛదోత్సేధ	**దళ** న ఇది కత్తివరకును ఔన్నత్వమునకును
తద్ద్రవ్యేఖండ పర్ణయో ॥	త్రి ఉన్నతమైనదానికిని న తునకకును ఆకున
	కును పేరు
నల పోటగళే రాజ్ఞి	**నల** పు ఇది కిక్కిసగడికి నలమహారాజునకును
పితృదేవే కపీశ్వరే।	పితృదేవతలలో నొకనికిని నలుడను వానరున
నళీమన శ్శిలాయాంతు	కును ఈ స్త్రీ మణిశిలకును న పద్మమునకును
కమలే తు నళంమతం ॥ (6)	పేరు
తలం స్వరూపాధరయో	**తల** న ఇది ఆకృతికిని క్రింది భాగమునకును

ఖడ్గముష్టిచపేటయో	పు కత్తిపిడికిని చెంపకాయకును నారిదెబ్బ
జ్యాఘాతవారణేऽప్యస్యా	తగలకుండ చేతికి కటుకొనెడు యుడుముతోలు
త్తలస్తాళతరావవ॥ (7)	నకును తాడిచెటునకును పేరు
మలంకిట్టేపురీషే చ	**మల** న ఇది **12** విధములగు శారీర మలము
పాపే చ కృపణేమల ।	నకును పురీషమునకును పాపమునకును పు
	లోభికిని పేరు
శలంతుశల్లకేలోమ్ని	**శల** న ఇది ఎదుముంటికిని పు తుమ్మెదకును
శలోభృంగే గణే విధౌ॥ (8)	సమూహమునకును బ్రహ్మకును పేరు
ఖిలం భవేదప్రవాతే	**ఖిల** న దున్నని భూమికిని (బీడు) సారమును
సారసంక్షిప్తవేధసో ।	గ్రహించి క్లుప్తముగా జేయబడిన దానికిని విష్ణువు
	నకును పేరు
బిలం ఛిద్రే గుహాయాంచ	**బిల** న ఇది రంధ్రమునకును గుహకును పు
బిల ఉచ్చైశ్రవాహాయే॥	ఉచ్చైశ్రవమను ఇంద్రాశ్వమునకును పేరు
ఛలం తు స్ఖలితే వ్యాజే	**ఛల** న యుదమందు వెనుదీయుటకును మిష
	కును పేరు
ఫులం తు విఫులేऽన్యవత్।	**ఫుల** త్రి ఇది విస్తారమైనదానికిని పు గగుర్పాటు
ఫులస్స్యాత్పులకే చాప	నకును పేరు
కులం జనపదే గృహే॥ (10)	**కుల** న ఇది దేశమునకును గృహమునకును
సజాతీయగణే గోత్రే	సజాతీయప్రాణిసంఘమునకును వంశమున
దేహా ఏకధితం కులం।	కును శరీరమునకును పేరు
కాలో మృత్యౌ మహాకాలే	**కాల** పు ఇది మృత్యువునకును శివునకును
సమయే యమ కృష్ణయో ॥(11)	కాలమునకును యమునకును నీలవరమున
కృష్ణత్రివృతి కాలాతు	కును స్త్రీ నల్లతెగడకును నీలిచెటుకును మంజిష
నీలిమంజిష్టయోరప।	యను గంధద్రవ్యమునకును ఈ స్త్రీ పార్వతికిని
కాళీగౌర్యాంక్షీరకీటే	పాలవలన బుటు క్రిమి విశేషమునకును కాళికాదేవి
కాళికామాతృభేదయో ॥ (12)	కిని (అనగా పార్వతి లలాటమందు బుటుశక్తి)
నవాంబువాహబృందేऽప	మాతృకావిశేషమునకును నూతన మేఘమాల
ప(రి) రీవాదేऽప చ క్వచిత్।	కును అపవాదమునకును పేరు

భా(ఫా)లం లలాట మహసో
కాలస్కంధ మహీరుహే ॥ (13)

భాల న ఇది నుదుటికిని తేజస్సునకును చీకటి మానునకును పేరు

శాలో హాలనృపే మత్స్య
ప్రభేదే సర్జ క ద్రుమే।
శాలాగృహే తరుస్కంధ
శాఖాగారైక దేశయో ॥ (14)

శాల పు ఇది శాలివాహనుడను రాజునకును ఉరుజమీనునకును ఎంచెట్టుకును స్త్రీ గృహము నకును చెట్టు మొదటి కొమ్మకును చావడికిని పేరు

మాలంక్షేత్రే జనేమాలో
మాలాపుష్పాదిదామని।

మాల న ఇది ఈ పేరుగల మెట్టభూమికిని పు మనుజునకును స్త్రీ పుష్పాదులదండకును పేరు

సాల పాదపమాత్రేప
ప్రాకారేస్సర్జకద్రుమే॥ (15)

సాల పు ఇది వృక్షసామాన్యమునకును ఆవరణమునకును ఎం చెట్టునకును పేరు

తాల కరతలేऽంగుష్ఠ
మధ్యమాభ్యాం చ సమ్మితే
గీతకాల క్రియామానే
తాల ఖడ్గాదిముష్టిషు॥(16)
ద్రుమభేదే కరాస్ఫాలే
తాళంతు హరితాళకే।
వాద్యభాండేఎకాంస్యస్య
తాళచ్ఛదిష కంపనే ॥ (17)

తాల పు ఇది హస్తపుటమునకును లొడితెడు ప్రమాణమునకును అటాది తాళములకును కత్తి మొదలగువాటి ఎడికిని తాడిచెట్టునకును చేతులు చరచుటకును న అరదళమునకును వాయించు కుండకును కంచుతాళపు చిప్పకును చలించుటకును పేరు

జాలం గవాక్ష ఆనాయే
కోరకే దంభబృందయో ।
జాలో నీపద్రుమే జాలీ
కోశాత క్యాముదాహృతా॥

జాల న ఇది కిటికీకిని వలకును మొగకును కపటమునకును సమూహమునకును పు కడిమి చెట్టునకును ఈ స్త్రీ పొట్లతీగకును పేరు

వ్యాళో భుజంగమే క్రూరే
స్యాపదేదుష్టదంతిని।
నాళందండే సరోజాదే
ర్నాళీ శాకక(డం)లంబకే॥(19)

వ్యాళ పు ఇది సర్పమునకును క్రూరునకును పెద పులికిని దుష్ట స్వభావముగల యేనుగునకును పేరు

నాళ న ఇది పద్మాదుల కాడకును ఈ స్త్రీ శాకములతొడిమెకును పేరు

స్థాలం భాజనభేదేऽప
స్థాలీస్యాత్పాటలోఖయో

సాల న ఇది భోజనపాత్రమునకును ఈ స్త్రీ కలిగొట్టు చెట్టునకును వంటకుండకును పేరు

ఫాలం సీరోపకరణే
కార్పాసాదికవాససి ॥ (20)
బాల కచే శిశౌ మూర్ఖే
హ్రీబేరే శ్వేభపుచ్ఛయో ।
అలంకారాంతరే మేధా
బాలీ బాలా త్రుటిస్త్రియో ॥(21)
చేలో నీచేఽ న్యవచ్చేల
మంశుకే గర్హితేఽ న్యవత్ ।
భేల ప్లవే భీరుకే చ
నిర్బుద్ధిమునిభేదయో ॥(22)
కోల కపాలఉత్సంగే
భేలకే పోత్రిచిత్రయో
కోలాకణాయాం చవ్యే చ
కోలం తు బదరీఫలే ॥ (23)
శైలో భూభృతి శైలంతు
శైలేయే తార్క్ష్యశైలకే ।
శీలం స్వభావే సద్వృత్తే
నీల కృష్ణేనగాంతరే ॥ (24)
నీల కపీశ్వరే నీలీ
వృక్షలాంఛనభేదయో ।

కూలంస్తూపే తటాకేచ
సైన్యపృష్ఠప్రతీరయో ॥ (25)
తూల ఏచౌ భవేత్తూలం
బ్రహ్మదారు విహాయసో ।
మూలమాద్యేశిఫాయాంస్యా
ద్భనికుంజాంతికేఽపి చ ॥(26)

ఫాల న ఇది నాగటి కఱ్ఱునకును నూలు మొదలగువాటితో నేసిన వస్త్రమునకును పేరు

బాల పు ఇది జుట్టునకును త్రి ఎల్లవానికిని మూరునకును కురువేరునకును పు గుఱ్ఱపుతోకకును ఏనుగు తోకకును ఈ స్త్రీ ఉంగరమునకును మేడితోకకును ఆ స్త్రీ త్రుటికాలమునకును స్త్రీకిని పేరు

చేల స్త్రీ అధమునకును న వస్త్రమునకును త్రి నిందింపదగిన దానికిని పేరు

భేల పు ఇది తెప్పకును స్త్రీ భయ స్వభావము గలవానికిని బుద్ధిహీనునకును భేలమునికిని పేరు

కోల పు ఇది పుఱ్ఱెకును ఉపరిభాగముకును తెప్పకును పందికిని చిరుతపులికిని స్త్రీ నల్లజీలకఱ్ఱకును చవ్యమను గంధద్రవ్యమునకును న రేగు పండునకును పేరు

శైల పు ఇది పర్వతమునకును న రాతి పువ్వునకను రసాంజనమునకును పేరు

శీల న ఇవి స్వభావమునకును సద్వ్యాపారమునకును పేరు

నీల పు ఇది నలుపునకును నీల పర్వతమునకును నీలుడను వానరునకును ఈ స్త్రీ నీలిచెట్టుకును చిహ్నమునకును పేరు

కూల న ఇది దిబ్బకును చెరువునకును సేనకు వెనుకటి భాగమునకును ఒడ్డునకును పేరు

తూల పు ఇది దూదికిని న గంగరావిచెట్టుకును ఆకాశమునకును పేరు

మూల త్రి ఇది మొదటి దానికిని న వేరునకును మూలా నక్షత్రమునకును పొదరింటికిని సమీపమునకును పేరు

శూలం ప్రహరణేమృత్యౌ
కేతనే రోగయోగయో ।
శూలా దుష్టవధార్థాయ
కీలకే పణ్యయోషితి ॥ (27)
స్థూలం స్యాత్పీవరే కూటే
నిష్ప్రజ్ఞే పునరన్యవత్ ।
అమ్లోరసప్రభేదే స్యా
దమ్లీచాం గేరికౌషధౌ ॥ (28)
శుక్లోయోగాంతరే శ్వేతే
శుక్లం రజత రేతసో ।
మల్ల పాత్రే కపోలే చ
మత్స్యభేదే బలీయసి ॥ (29)
భల్లోభల్లీ చ బాణే స్యా
ద్భల్లో భల్లూక ఇష్యతే ।
భల్లాతక్యాం చ (ఫ) భల్లీస్యా
త్కాల ల్రద్రే చ సూరణే ॥ (30)
చుల్లచిల్లౌ మతౌక్లిన్న
నేత్రే క్లిన్నాక్షి ఎల్లవత్ ।
ఆతాప నిభవే చ్చిల్ల
శ్చిల్లీస్యాద్గొడవాస్తుకే ॥ (31)
చుల్లీ చితాయాముద్ధానే
క్వచిద్వాద్యే ప్యుదీరితా ।
వల్లీ వీరుధి సంతానే
వల్కలే కుసుమాంతరే ॥ (32)
ఖల్లీ హస్తపాదావ
మర్ద నాఖ్యరుజి స్మృతా ।
ఖల్లో వస్త్రప్రభేదేస్యా
న్నిమ్నే చర్మణి చాతకే ॥ (33)

శూల న ఇది శూలాయుధమునకును మృత్యువునకును ధ్వజమునకును శూలరోగమునకును 5వ పంచాంగయోగమునకును స్త్రీ కొఱతవేయు శూలమునకును వెలయాలికిని పేరు

స్థూల త్రి ఇది బలిసినదానికిని న సమూహమునకును మందబుదికిని పేరు

అమ్ల పు ఇది పులుసునకును ఈ స్త్రీ పులిచింతకును పేరు

శుక్ల పు ఇది పంచాంగయోగ విశేషమునకును తెలుపునకును న వెండికిని రేతస్సునకును పేరు

మల్ల పు ఇది ప్రమిదెకును గండ ప్రదేశమునకును మత్స్యవిశేషమునకును జెటివానికిని పేరు

భల్ల స్త్రీ ఇది బాణమునకును పు ఎలుగునకును ఈ స్త్రీ జీడి చెటునకును కాలవమునకును అల్లమునకును కందగెడకును పేరు

చుల్ల చిల్ల ఎల్ల స్త్రీ ఈ 3 ను పుసికండ్లవానికిని పుసికండ్లకును పేరు ఇందు **చిల్ల** పు ఇది చింద ఎటుకును పేరు **చిల్లి** స్త్రీ ఇది చక్రవర్తికూరకు పేరు

చుల్లి స్త్రీ ఇది చితికిని పొయ్యికిని వాద్య విశేషమునకును పేరు

వల్లి స్త్రీ ఇదిలతకును సంతతికిని నారచీరకును పుష్ప విశేషమునకును పేరు

ఖల్లి స్త్రీ ఇది రోగవిశేషమునకును పు వస్త్ర విశేషమునకును పల్లమునకును తోలునకును చాతక పక్షికిని పేరు

ఆలు రళంతికాయాం చ	**ఆలు** పు గళిగ ఎడతకును న ఈ పేరుగల
కందభేదేకు భేలకే।	దుంపకును తెప్పకును పేరు
పీల రజె ద్రుమె కాండే	**పీలు** పు ఇది ఏనుగునకున గోగుచెటునకును
పరమాణు ప్రసూనయో ॥(34)	బాణవ నకును లోకమందు దేనికంటె చిన్న
పీలుస్తాలా స్థఖండే చ	వస్తువులేదో దానికిని పుష్పమునకును తాటితుం
	డునకును పేరు
మాలు పత్రలతా స్త్రియో ।	**మాలు** పు ఇది మకరికాపత్రమునకును స్త్రీకిని పేరు
(సా)శాలు కషాయద్రవ్యే స్యా	**శాలు** పు ఇది వగరు వస్తువునకును చోరకమను
చ్చోరకాఖ్యౌషధేఽపి చ॥(35)	ఓషధికిని పేరు
బలి శ్చామరదండే (ఽపి) చ	**బలి** పు ఇది సురటీకర్రకును (వడి) స్త్రీ ముదిసిన
జరయా శ్లథచర్మణి।	చర్మమునకును కడుపుమీది ముడతలకును పు
ఉదరావయవే దైత్యే	బలిచక్రవర్తికిని పన్నునకును పూజార్హమైన ద్రవ్య
కరపూజో పహారయో ॥(36)	మునకును పంచమోపు కలుకును గంధకము
గృహదారు విశేషే చ	నకును పేరు
గంధకే చ క్వచిన్మత ।	
డోలా యానాంతరే నీల్యాం	**డోలా** స్త్రీ ఇది ఉయ్యాలకును నిలిచెటుకును పేరు
మేలాస్యాన్మేలకేమషౌ॥ (37)	**మేలా** స్త్రీ కలయికకును మసికిని పేరు
ఇలా కళత్రే సౌమ్యస్య	**ఇలా** స్త్రీ ఇది బుధుని భార్యకును భూమికిని
ధరిత్ర్యాం గవి వాచిచ।	గోవునకును వాక్కునకును పేరు
కీలా కఫోణినిర్ఘాతే	**కీలా** స్త్రీ మోచేతిదెబ్బకును మేకునకును స్త్రీ
శంకౌ జ్వాలే చ కీలవత్॥(38)	అగ్నిజ్వాలకును పేరు
శలా కునట్యాం దృషది	**శిలా** స్త్రీ ఇది సేపాళమణిశిలకును రాతికిని
ద్వారాధస్థతదారుణి।	గుమ్మము క్రింది త్రొక్కుడు పలకకును న
శిలంశిలీ భవేదుంఛే	ఉంఛవృత్తికిని ఈ స్త్రీ ఆడుయెద్దుకును పేరు
గండూపద్యాం యధాక్రమం॥(39)	
తులా పలశతే రాశౌ	**తులా** స్త్రీ ఇది నూరుపలములయెత్తు తూనిక
భాండే సాదృశ్య మానయో ।	గుండునకును తులారా కుండకును సామ్య
గృహాణాం దారుబద్ధాయాం	మునకును త్రాసునకును ఇంటి దూలముల

పీరికా యామపీప్యతే॥ (40)	అడుగునవేసెడు పీటదిమ్మకును పేరు
వేలా కాలే చ జలధే స్త్రీర నీర వికారయో । అక్లిష్ట మరణే రాగే సీమ్నివాచి బుధ స్త్రియాం॥(41) భోజనే పీశ్వరాణాం స్యా	**వేలా** స్త్రీ ఇది సమయమునకును చెలియలి కట్టకును ఉప్పెనకును అనాయాసమరణమునకును అనురాగమునకును పొలిమేరకును వాక్కునకును బుధుని భార్యకును ప్రభువుల యొక్క భోజనమునకును పేరు
ఝ్ఝులా దువాతరిస్మృతా। ఆతపోర్మౌ జలూకాయాం ఝూలీ క్వాప విలోక్యతే॥ (42)	**ఝులా** స్త్రీ కుమార్తెకును ఎండమావులకును ఈ స్త్రీ జలగకును పేరు
కలా స్యాన్మూలరైవృద్ధౌ శిల్పాదా వంశమాత్రకే। షోడశాంశే చ చంద్రస్య కలనా కాలభేదయో ॥(43) కలం శుక్రే కలోక్ జీర్ణే పృవ్యక్తమధురధ్వనౌ।	**కలా** స్త్రీ ఇది వడికిని శిల్పము మొదలగు విద్యలకును భాగమునకును చంద్రునియందు 16వ భాగమునకును కూర్పుటకును 9 ఘడియల కాలమునకును న రేతస్సునకును పు అజీరరోగమునకును అవ్యక్తమధుర ధ్వనికిని పేరు
లోలా జివ్హాకమలయో ర్లోల శ్చలసతృష్ణయో ॥ (44)	**లోలా** స్త్రీ ఇది నాలుకకును లక్ష్మికిని త్రి చంచలమైన దానికిని అభిలాషతోగూడిన దానికిని పేరు
లీలాం విదు కేళి విలా స ఖేలా శృంగార। భావ ప్రభవక్రియాసు	**లీలా** స్త్రీ ఇది ఆలింగనాది క్రీడకును చిత్తవిక్రియా విశేషమునకును వినోదార్థమైన యాటకును శృంగార చేషకును పేరు
హేలా మవజ్ఞాన విలాసయోశ్చ	**హాలా** స్త్రీ ఇది తిరస్కారమునకును స్త్రీల విలాసమునకును పేరు
హాలా సురాయాం నృపతౌ చ హాల ॥(45)	**హాలా** స్త్రీ ఇది కల్లునకును హాల రాజునకును పేరు
గోలా సఖీ వర్తులయో ర్గోలం లక్ష్యానుసారత । పత్రాంజనే కునట్యాం చ గోదావర్యాం చ మండలే॥ (46)	**గోలా** స్త్రీ ఇది చెలికత్తెకును త్రి వర్తులవయ్యైన దానికిని న పత్రాంజనమునకును (మసి) నేపాళ దేశపు మణిశిలకును స్త్రీ గోదావరీ నదికిని న మండలాకారమునకును పేరు
అళిస్సురాపుష్పలిహో	**అళి** స్త్రీ ఇది కల్లునకును తుమ్మెదకును పేరు

ఆళిస్తు విశదాశయే।	
ఆళి ఎంక్తౌ చ సఖ్యాం చ	**ఆళి** ఇది నిర్మలాంత కరణము గల వానికిని స్త్రీ
సేతౌ చ పరికీర్తితా॥ (47)	వృక్షాదులవరుసకును చెలికత్తెకును ప్రవాహాది
	బంధనమునకును పేరు
కలి స్స్యాత్కలహా శూరే	**కలి** పు ఇది వివాహమునకును శూరునకును
కలిరంత్యయుగే యుధి।	కలియుగమునకును యుదమునకును పేరు
ధూళి స్సంఖ్యాంతరే రేణౌ	**ధూళి** స్త్రీ ఇదిసంఖ్యాభేదమునకును పరాగము
	నకును పేరు
దులిస్తు కమఠే మునౌ॥ (48)	**దులి** పు ఇది తాబేటికిని దులి మహామునికిని పేరు
మౌళి కిరీటే ధమ్మిల్లేకం	**మౌళి** ఇది కిరీటమునకును కొప్పునకును పు
కేళిద్రుమ చూడయో ।	అశోకవృక్షమునకును మగవాని జుటునకును పేరు
శాలిస్తు గంధమార్జారే	**శాలి** పు ఇది జవ్వాది ఎల్లికిని వరి మొదలగు
కలమాదిషు చ స్మృత ॥ (49)	సస్యములకును పేరు
పాళి కర్ణలతాగ్రే ఽశ్రౌ	**పాళి** స్త్రీ ఇదిచెవితమ్మికిని ఆయుధ ధారకును
ఎంక్తావంక ప్రదేశయో ।	వరుసకును ప్రదేశమునకును కొండ చరియ
పాళి ప్రస్థే చ యూకాయాం	కును పేనుకును ముఖరోమములు గల స్త్రీకిని
జాతశ్మశ్రు స్త్రియామపి॥(50)	పేరు
ఝిల్లీ స్యాదాతపరుచౌ	**ఝిల్లి** స్త్రీ ఇది యెండయొక్క కాంతికిని వత్తికిని
వర్త్యా ముద్వర్తనాంశుకే।	వస్త్ర విశేషమునకును పేరు
వల్లీ స్యాదజమోదాయాం	**వల్లీ** స్త్రీ ఇది ఓమమునకును పుష్ప విశేషము
పుష్పభేదే ఽపి వీరుధి॥(51)	నకును లతకును పేరు
పల్లీ కుటీ గ్రామకయో	**పల్లీ** స్త్రీ ఇది గుడిశెకును అల్పగ్రామమునకును
పల్లి స్స్థాలకుసూలకే।	అ ధాన్యపు పాణకకును పేరు
తల్లీ తలున్యాం తల్లస్తు	**తల్లి** స్త్రీ ఇది యౌవన స్త్రీకిని అ పు తటాకము
జలాధారాంతరే ఽపి చ॥ (52)	నకును పేరు

★ అథ లాంత త్రివర ★

కమలం సలిలే తామ్రే	**కమల** న ఇది జలమునకును రాగికిని పద్మము
జలజే క్లోమ్ని భేషజే।	నకును వక్షమందలి కుడి ప్రక్కనుండు మాంస

మృగభేదేఽపి కమల	విశేషమునకును పు జింకలలోని భేదమునకును
కమలా శ్రీవరస్త్రియోః ॥ (53)	స్త్రీ లక్ష్మికిని ఉత్తమ స్త్రీకిని పేరు
చపల పారదే మీనే	**చపల** పు ఇది పాదరసమునకును చేపకును
చోరకే ప్రస్తరాంతరే।	చండయను గంధద్రవ్యమునకును ఒక విధమగు
చపలో వానరే నీచే	జాతికిని కోతికిని స్త్రీ నీచునకును దుర్మారున
దుర్వినీతేఽ నవస్థితే॥ (54)	కును సంచరించు దానికిని న క్షణమునకును
చపలం క్షణికే శీఘ్రే	శీఘ్రమునకును పు జుటునకును త్రి చలించు
చపలశ్చికురే చలే।	దానికిని స్త్రీ లక్ష్మికిని మెఱుపునకు కులట
చపలా కమలా విద్యు	కును ఎప్పలితీగకును పేరు
త్పుంశ్చలీ పిప్పలీషు చ॥ (55)	
ఉపల ప్రస్తరే రత్నే	**ఉపల** పు ఇది జాతికిని రత్నమునకును స్త్రీ
శర్కరాయాం స్మృతోపలా	మొఱపజాతికని పేరు
ఉత్పలం మాంసశూన్యే స్యా	**ఉత్పల** న ఇది కాల్చుటకైమాంసపు ఖండమును
త్కుష్ఠం దీవరయోరపి॥ (56)	గ్రుచ్చిన యినుపశలాకకును కుష్ఠరోగమునకును
	నల్ల కలువకును పేరు
అనలో వసుభేదే గ్నా	**అనల** పు అష్టవసువులలోనొకనికిని అగ్నికిని పేరు
వనిలో వసువాతయోః।	**అనిల** పు అష్టవసువులలో నొకనికిని వాయువున
	కును పేరు
శకలం త్వచి ఖండే స్యా	**శకల** న ఇది చర్మమునకును తునకకును
ద్రాగవస్తుని వల్కలే॥ (57)	రంజక ద్రవ్యమునకును నారచీరకును పేరు
గరళం తు విషే మానే	**గరళ** న ఇది విషమునకును పరిమాణమున
గరళం తృణపూలకే।	కును గడిమోపునకును పేరు
తరళశ్చపలే షిద్గే	**తరళ** త్రి చంచలమైన దానికిని జారునకును
హారమధ్యమణావపి॥ (58)	పు నాయకమణికిని త్రి మెఱయునటి దానికిని
భాసురే చాథ తరళా	స్త్రీ గంజికిని కల్లునకును పేరు
యవానీ సురయోర్మతా।	
నరళ పూతికాష్ఠే స్యా	**సరళ** పు ఇది సరళదేవదారు చెట్టునకును త్రి
దుదారా వక్రయోరపి॥ (59)	గంభీరమైన దానికిని తిన్నని దానికిని పేరు

కపిలో మునిభేదే స్యా	**కపిల** పు ఇది కపిలమహామునికిని అగ్నికిని
త్పావకే పారతంత్రకే।	కుక్కకును స్త్రీ కంపుయిరుగుడు చెటుకును
కపిలా శింశుపాయాం చ	రేణుకయను గంధద్రవ్యమునకును కపిలగోవున
రేణుకా గోవిశేషయో ॥(60)	కును పుండరీకమను దిగజముయొక్క భార్య
పుండరీక కరిణ్యాం చ	కును స్త్రీ కపిలవర్ణముగల దానికిని పేరు
ఎంగే తు కపిలోఽన్యవత్।	
పలలం తిలచూర్ణే స్యా	**పలల** న ఇది తెలకపిండికిని బురదకును
త్పాలం పంకమాంసయో॥(61)	మాంసమునకును పు రాక్షసునకును పేరు
పలలో యాతుధానే స్యాత్	
పటలం ఛదిష్యవజే।	**పటల** న ఇది ఇంటికప్పునకును సమూహమున
ఎటకే నేత్రరోగే చ	కును కురుపుబొబ్బకును నేత్రరోగమునకును
తిలకే చపరిచ్ఛదే॥(62)	నుదుటిబొటునకును పరివారమునకును పేరు
జగల ప్పష్టమద్యే చ	**జగల** పు ఇది ఎండిచేత జేయబడిన కల్లునకును
మేదకే మదనద్రుమే।	కల్లుమడికిని మంగచెటునకును స్త్రీ మోసగాని
కితవే ఛగల శ్ఛాగే	కిని పేరు
ఛగలీ ఛాగమాతరి॥ (63)	**ఛగల** పు ఇదిమేకకును ఈ స్త్రీ ఆడుమేకకును
వృద్ధదారక భైషజ్యే	బొదిచెటునకును న నల్లబటకును పేరు
ఛగలం నీలవాససి।	
ఎప్పలో బోధివృక్షే స్యా	**పిప్పల** పు రావిచెటునకును పక్షివిశేషముకును
త్పక్షిభేదే నిరంగుళే॥ (64)	(బాతు అని కొందరు) వ్రేళ్లు లేని వానికిని న
ఎప్పలం వసనచ్ఛేద	గుడకును ఉదకమునకును ఈ స్త్రీ ఎప్పలి తీగ
ప్రభేదే సలిలే మతం।	కును పేరు
కణాయాం ఎప్పలీప్రోక్తా	
ధవళ స్సుందరే ఎతే॥(65)	**ధవళ** స్త్రీ ఇది సుందరమైన దానికిని తెల్లని
మహోక్షే చాధ ధవళీ	దానికిని పు ఆబోతునకును ఈ స్త్రీ తెల్లని
సౌరభేయ్యా ముదీరితా।	యావునకును పేరు
కువలం చోత్పలే ముక్తా	**కువల** న ఇది కలువకును ముత్తెమునకును
ఫలేఽఎ బదరీఫలే॥(66)	రేగుపండునకును పేరు

కుశల శ్శిక్షితే క్షేమ
పర్యాప్త సుకృతేషుచ। కుశలం
ముసలం తుస్యాదయోఽగ్రే
ముసలీ మతా॥(67) తాళమూల్యా
మాఖుపర్ణీ గృహాగోధికయోరపి
నిచుళో వాజ్జలతరౌ
నిచుళస్తు నిచోలకే॥(68)
నిచుళ కవిభేదే స్యా
ద్వానీరే స్థలవేతసే।
ఎచులో ఝాబుకేతూలే
వాజ్జలే జలవాయసే॥(69)
విపుల పృధులేఽగాధే
మేరు పశ్చిమ భూధరే।

తుముల కలివృక్షే స్యా
త్తుములం రణసంకులే॥(70)
బహుళ కృష్ణపక్షేఽగ్నా
వసితే బహుళాగవి।
ఎలాయాం నీలికాయాం చ
బహుళా కృత్తికాసుచ॥(71)
బహుళం ప్రాజ్య నభసో
ర్మాతులో మదనద్రుమే।
మాతుర్భ్రా తరి ధుత్తూరే
వ్రీహిభేదేఽప మాతుల ॥(72)
కుటిలం వాచ్యవద్భుగ్నే
కుటిలా సరిదంతరే।
జటిలస్తు జటాయుక్తే
జటిలా మాంసి కౌషధౌ॥(73)

కుశల త్రి ఇది నేర్పరికిని న క్షేమమునకును సమృదికిని పుణ్యమునకును పేరు
ముసల న ఇది రోకలికిని ఈ త్రి నేలతాడి చెటునకును ఎలుకచెవిచెటునకును బల్లికిని పేరు

నిచుళ పు ఇది గన్నేరుచెటునకును గవిసెనకును (బురకా) నిచుళకవికిని నీటి ప్రబ్బ(లి) చెటున కును మెటుప్రబ్బ చెటుకును పేరు

ఎచుల పు ఇది సన్నపాకుల ప్రక్కె చెటునకును దూదికిని గన్నేరుచెటునకును నీటి కాకికిని పేరు
విపుల త్రి ఇది విస్తారమైన దానికిని లోతైన దానికిని పు మేరు పశ్చిమభాగమందలి విపుల పర్వతమునకును పేరు

తుముల పు ఇది తాండ్ర చెటునకును న యుదమందలి గొల్లునకును పేరు
బహుళ పు ఇది కృష్ణపక్షమునకును అగ్నికిని నలుపువర్ణమునకును త్రి గోవునకును ఎలకిలత కును నీలిచెటునకును నిత్య బహువచనము నకును కృత్తికానక్షత్రమునకును త్రి విస్తారమైన దానికిని న ఆకాశమునకును పేరు
మాతుల పు ఇది మంగచెటునకును మేనమామ కును ఉమ్మెత్తచెటునకును ధాన్య విశేషమునకును పేరు
కుటిల త్రి ఇది వంకరయైన దానికిని త్రీ నదీ విశేషమునకును పేరు
జటిల త్రి ఇది జటలుగల దానికిని త్రీ జటా మాంసికిని పేరు

సుతల ప్రతలౌ చేతి
పాతాలభువనద్వయే।
స్యాతామష్టాలికాబంధే
తతాంగుళికరే క్రమాత్॥ (74)

సుతల పు ఇది సుతలమనెడు యధోలోకమునకును కోటవాకిటిమీది యింటికిని పేరు **ప్రతల** పు ఇది ప్రతలమనెడి యధోలోకమునకును చాచిన ప్రేళ్ళుగల హస్తమునకును పేరు

ఎత్తళం తై జనద్రవ్యే
ఎత్తళ ఎత్తసంగతే।
ఎత్తళాతో యఽప్పల్యాం
నిస్తలంవర్తు లే చలే॥(75)

ఎత్తళ న ఇది ఇత్తడికిని త్రి పైత్యోద్రేకముగల వానికిని స్త్రీ నీటిఎప్పలికిని పేరు

నిస్తల త్రి ఇది వర్తులమైన దానికిని చలించు దానికిని పేరు

కుంతల స్స్యాద్యవే దేశే
కేశ లాంగలయోరపి।
కంబళో నాగరాజేస్యా
ద్గజప్రావరణే కృమౌ॥(76)
కంబళశ్చోత్తరాసంగే
కంబళం సలిలే మతం।

కుంతల పు ఇదియవధాన్యమునకును కుంతల దేశమునకును వెంట్రుకలకును నాగలికిని పేరు

కంబళ పు సర్పవిశేషమునకును ఏనుగుమీద పరచెడు చిత్రకంబళికిని కంబళీపురుగునకును ఉత్తరీయమునకును న ఉదకమునకును పేరు

శంబళం కూల పాథేయ
మత్సరేషు సమీరితం॥ (77)
కందళంతు కపాలే స్యా
దుపరాగే నవాంకురే।
కలధ్వనౌ కందళీతు
మృగవృక్ష విశేషయో॥(78)

శంబళ న ఇది ఒడునకును దారిబత్తెమునకును పరశ్రేయమును సహించకుండుటకును పేరు

కందళ న ఇదిపుఱెకును సూర్యాదిగ్రహణమునకును క్రొత్తమొలకకును అవ్యక్తమధురధ్వనికిని ఈ స్త్రీ జింకలలోనిభేదమునకును వృక్షవిశేషమునకును పేరు

ఎంగళ స్స్యన్మనౌ రుద్రే
చండాంశో పారిపార్శ్వకే।
నిధి భేదే క పావగ్నౌ
ఎంగళ కపిలే ఽన్యవత్॥(79)
కర్ణికాయాం చ వేశ్యాయాం
ఎంగళాకుముదస్త్రియాం।

ఎంగళ పు ఇది ఎంగళమునికిని ఈశ్వరునకును సూర్యుని పార్శ్వమందలి దేవతావిశేషమునకును కుబేరుని నిధి విశేషమునకును కోతికిని అగ్నికిని త్రి ఎంగళవర్ణమైన దానికిని స్త్రీ తామరదుదునకును వేశ్యకును దక్షిణ దిగజముయొక్క భార్యకును పేరు

జంగలో జలనిర్ముక్త

జంగల పు ఇది మరుభూమికిని న మాంసమున

దేశేమాంసేచ జంగలం॥(80)

కును పేరు

మంగళం(శ్రేయస శ్వేత
దూర్వాయామపి మంగళా।
సర్వార్థ రక్షణే చాపి
మంగళం మంగళ కుజే॥(81)

మంగళ న ఇది శ్రేయస్సునకును స్త్రీ తెల్లగరిక
కును న సర్వధనమును రక్షించుకొనుటకును
పు అంగారక గ్రహమునకును పేరు

కుండలంవలయే పాశే
కుండలం కర్ణ వేష్టనే।
గుడూచ్యాంకాంచ (నా) నద్రౌ చ
కుండలీసముదీరితా॥(82)

కుండల న ఇది చక్రాకారమునకును పాశము
నకును చెవియాభరణమునకును ఈ స్త్రీ తిప్ప
తీగకును ఎఱ్ఱకాంచనపు చెటునకును పేరు

స్యాన్మండలంద్వాదశ రాజకేచ
దేశేచ బింబేచ కదంబకేచ
కుష్ఠ ప్రభేదేऽప్యుప సూర్యకే చ
భుజంగ భేదేశు మండలస్స్యాత్(83)

మండల న ఇది ద్వాదశరాజమండలమునకును
20 యోజనములు వైశాల్యముగలదేశమునకును
సూర్యాదిబింబమునకును సమూహమునకును
కుష్ఠరోగవిశేషమునకును పరివేషమునకును పు
సర్పవిశేషమునకును కుక్క కును పేరు

స్యాదర్గళం తు కల్లోలే
దండే చాంత కవాటయో ।
నిర్మలం విశదే విద్యా
న్నిర్మాల్యాభ్రకయోరపి॥ (84)

అర్గళ న ఇది పెద తరంగమునకును తలుపు
గడియకును పేరు

నిర్మల స్త్రీ ఇది స్వచ్ఛమైన దానికిని పూజచేసి
విడచిన పుష్పాదులకును అభ్రకమునకును పేరు

శౌష్కల శ్శుష్కమాం సస్య
విణికే విశి తాశిని।

శౌష్కల పు ఇది ఎండిన మాంసముల నమ్మువాని
కిని రావణుని పురోహితునకు పేరు

పాంసుల పుంశ్చలే శంభౌ
ఖట్వాంగే పాంసులా భువి॥ (85)

పాంసుల పు ఇది విటునకును శివునకు ను
యాయుధవిశేషమునకును స్త్రీ భూమి కి పేరు

సంకులం వాచ్యవద్వ్యాప్తేऽ
విస్పష్టార్థ వచస్యపి।

సంకుల స్త్రీ ఇది వ్యాపించిన దాని కి స్పష్టము
కాని వాక్యమునకును పేరు

ఉజ్జ్వలో దీప్త శృంగార
విశదేషు వికాశని॥ (86)

ఉజ్జ్వల స్త్రీ ప్రకాశించు దానికిని పు శృంగార
రసమునకును స్త్రీ స్వచ్ఛమైనదానికిని వికసించు
దానికిని పేరు

వంజులో వేతసా

వంజుల పు ఇది ప్రబ్బచెటునకును లో వృక్ష

శోకలస్యేద్భుత	ము నకును వెమ్మిచెట్టునకును పేరు
మంజులం నికుంజే శబలె	**మంజుల** న ఇది పొదరింటికిని త్రి శబలవర్ణమైన
మ జౌ జలరంకౌ త మంజుల ॥(87)	దానికిని సుందరమైన దానికిని పు కూకురు గడంగి ఎటుకును పేరు
ఎంజలం తు వారిద్రాభే	**ఎంజల** త్రి ఇది పచ్చని కాంతి గలదానికిని న
కుశపత్రే ऽ ఎ ఎంజలం।	దర్భగడికిని పేరు
పుదల స్సుందరాకారే	**పుదల** త్రి సౌందర్యాకృతిగల దానికిని పు
పుదల శ్చాత్మ దేహాయో ॥(88)	పరమాత్మకును శరీరమునకును పేరు
జంభలో దేవతాభేదే	**జంభల** పు ఈ పేరుగల బుదదేవునకును నిమ్మ
జంబీరే చాఎ జంభల ।	చెటునకును పేరు
కుంభిల శ్శ్యాలకే చోరే	**కుంభిల** ఇది భార్యతో బుటిన వానికిని కన్నపు
శ్లోక చ్ఛాయాహారే ఝష॥ (89)	దొంగకును శ్లోకారములను దొంగిలించిన వానికిని మత్స్య విశేషమునకును పేరు
చండిలో నాపితేఖ్యాతో	**చండిల** పు ఇది మంగలివానికిని శివునవునకును
హరవా స్తుక శాకయో ।	చక్రవర్తి కూరకును పేరు
గ్రంధిలో గ్రంధిసంహతే	**గ్రంధిల** త్రి కణుపులు గలదానికిని పు వెణుతురు
కరీరద్రౌ వికంకతే॥ (90)	చెటునకును పుల్ల వెలగ చెటునకును పేరు
వామిలో దాంభికే వామే	**వామిల** త్రి డాంబికునకును ఎడమవైపుదానికిని పేరు
రామిలో రమణే స్మరే।	**రామిల** పు ఇది భర్తకును మన్మథునకును పేరు
వార్దలం దుర్దినే మేలానం	**వార్దల** న ఇది మేఘావరణమైన దినమునకును
దాయామపి వార్దల ॥(91)	పు మసిపాత్రమునకును పేరు
తండు(లాఖ్యా)లస్తువిడంగే స్యా	**తండుల** పు ఇది వాయువిగండమునకును
ద్ధాన్యాది నికరే ऽ పిచ	బియ్యమునకును పేరు
వృషల ధిత శ్శూద్రే	**వృషల** పు ఇది శూద్రునకును చంద్రగుప్తుడను
చంద్రగుప్తే చ వాజిని॥ (92)	రాజునకును అశ్వమునకును పేరు
నిష్కలస్తు కలాశూన్యే	**నిష్కల** త్రి ఇది తేజోవిహీనమైన దానికిని
నష్టభజే ఽల వాచ్యవత్।	వీర్యపటుత్వము లేని వానికిని పేరు
పాకలం కుష్ఠభైషజ్యే	**పాకల** న ఇది చెంగలి కోష్టునకును పు ఏనుగు

పాకలో కుంజర జ్వరే॥ (93)
పాచలో సాధన ద్రవ్యే
ప్యనలా నిలయోరపు।
మాచలోవంది చౌరేస్యా
ద్గ్రాహే రక్షస చామయే॥ (94)
పాటల శ్శ్వేతరక్తే స్యా
దాఘ్రవీహౌ చ పాటల।
పాటలౌ పాటలాప స్యా
దస్యా పుష్పేఽపపాటలం॥ (95)
లోహల శ్శృంఖ లాచార్యే
భవేదవ్యక్త వాచిని।
కోహళో వాద్య భేదేస్యా
త్కోహళశ్చమునావపు॥ (96)
తైతిలో గండకే ప్రోక్త
స్తైతిలం కరణాంతరే।
హేమల స్స్వర్ణకారేస్యా
త్కృకలాసేశిలాంతరే॥ (97)
శ్యామలో మేచకే శ్వద్దే
కోమలం మృదులే జలే।
కామల కాముకేరోగే
మరుదేశ వసంతయో ॥ (98)
పేశలోరుచిరే దక్షే
గోకిలోముసలే హలే।
కోకిల స్స్యాత్పరభృతి
కోకిలంబదరీఫలే॥ (99)
గౌరిలో లోహచూర్ణే స్యా

నకు వచ్చెడు జ్వరమునకును పేరు

పాచల పు సాధనమైన వస్తువునకును అగ్నికిని వాయువునకును పేరు

మాచల పు ఇది స్తుతిపాఠకునకును దొంగకును మొసలికిని రాక్షసునకును రోగమునకును పేరు

పాటల పు ఇది శ్వేతాధిక రక్తవర్ణమునకును ఎఱ్ఱజిలమ ధాన్యమునకును స్త్రీ కలిగొటు చెటునకును న దీని పుష్పమునకును పేరు

లోహల స్త్రీ ఇది గొలుసుచేత కటుబడిన దానికిని స్పషముగామాటలాడని వానికిని పేరు

కోహళ పు ఇది వాద్యవిశేషమునకును నాట్యశాస్త్రమును చేసిన కోహళమునికిని పేరు

తైతిల పు ఇది ఖడమృగమునకును న నాలవ పంచాగకరణమునకును పేరు

హామల పు ఇది కంసాలికిని తొండకును బంగారుగీటు పెటు రాతికిని పేరు

శ్యామల త్రి నల్లని దానికిని పు రావి చెటునకును పేరు **కోమల** త్రి మృదువైన దానికిని న జలమునకును పేరు

కామల పు విటునకును కామలారోగములకును నిరలభూమికిని వసంత ఋతువునకును పేరు

పేశల త్రి సుందరమైన దానికిని సమరునకును పేరు

గోకిల పు రోకటికిని నాగటికిని పేరు

కోకిల పు ఇది కోయిలకును న రేగుపండుకును పేరు

గౌరిల పు ఇది ఉక్కు పొడుమునకును తెల్లా

ద్గారిలో గౌరసర్షపే।	వాలకును పేరు
ఫనిల స్స్యాదరిష్టకే	**ఫనిల** పు ఇది కుంకుడు చెటునకును న రేగు
ఫేనిలంబదరీఫలే॥ (100)	పండునకును ఉమ్మెత్త కాయకును త్రి నురుగు
మదనస్యఫలే చావ	కలదానికిని పేరు
వాచ్యవత్ఫేనవత్యపి।	
శీవల్లాఖ్యాచ శైవాలేయే	**శీవల** న ఇది నాచునకును రాతిపువ్వునకును
శైలేయేపి చ శీవలం॥ (101)	పేరు
శైవలం పద్మకాష్ఠేవ	**శైవల** న ఇది తామరకాడకును నాచునకును
శైవలంచ జలాంచలే।	పేరు
శీతలంపుష్పకాసీసే	**శీతల** న ఇది పర్వత ధాతువిశేషమునకును
శైలజే మలయోద్భవే॥ (102)	రాతిపువ్వునకును చందనవమునకును పు
భవే దాసనపర్ణ్యాంచ	సోమెదపుచెటునకును త్రి చల్లనిదానికిని పేరు
శీతల శ్శిశిరే ऽ న్యవత్।	
కల్లోలో వార్ష ఉల్లోలే	**కల్లోల** పు సంతోషమునకును గొప్పతరంగము
కల్లోల పరి పంథిని॥ (103)	నకును త్రి శత్రువునకును పేరు
పటోల మోషధీవస్త్ర	**పటోల** న ఇది ఓషధి విశేషమునకును ఘూరర
భిదో ర్జ్యోత్స్న్యాం పటోల్యపి	దేశపు పటు వస్త్రమునకును ఈ స్త్రీ చేతిపొట్ల
	చెటుకును పేరు
కాకోలో విషభేదే స్యా	**కాకోల** పు ఇది గరళ విశేషమునకును బొంత
ద్ద్రోణకాక కులాలయో ॥ (104)	కాకికిని కుమ్మరివానికిని పేరు
తమాల స్తిలకేఖడ్గే	**తమాల** పు ఇదినుదుటిబొటునకును ఖడమ్రుగమున
తాపింఛే వరుణ ద్రుమే।	కును చీకటి మానికిని ఉలిమిడి చెటునకును పేరు
సువేల ప్రణతే శాంతే	**సువేల** త్రి ఇది నమ్రునకును శాంతునకును
సువేల పర్వతాం తరే॥ (105)	పు సువేలాద్రికిని పేరు
లవేల స్త్వపలాపే స్యా	**అవేల** పు ఇదిమోసపుమాటకును పోకచెక్కల
దవేలా పూగచూర్ణకే।	గుండకును పేరు
కపాలంశిరసో ఓస్థి స్యా	**కపాల** న ఇది పుఱ్ఱెకును కుండమొదలగు వాటి
ద్ఘటాదే శ్శకలే వ్రజే॥ (106)	పెంకునకును సమూహామునకును కుషురోగ

కుష్ఠరోగవిశేషే చ	భేదమునకును పేరు
గోపాలో గోప భూపయో ।	**గోపాల** పు గొల్లవానికిని రాజునకును పేరు
కిట్టాల స్తామ్రకలశే	**కిట్టాల** పు ఇది రాగిపాత్రమునకును ఇనుప
కిట్టాలో లోహగూథకే ॥(107)	చిట్టమునకును పేరు
పాతాళంనాగలోకేస్యా	**పాతాళ** న ఇది పాతాళలోకమునకును బడబాగ్ని
త్పాతాళం బడబానలే।	కిని పేరు
ప్రవాళో వల్లకీదండే	**ప్రవాళ** పు ఇది వీణాదండమునకును పగడము
విద్రుమే నవపల్లవే॥ (108)	నకును చిగురుటాకునకును పేరు
అరాళ కుటిలేసర్జ	**అరాళ** త్రి వక్రమైనదానికిని పు ధూపద్రవ్యము
రసేసమదదంతిని।	నకును మదపుటేనుగునకును పేరు
కరాళో దంతురే తుంగే	**కరాళ** త్రి ఇది మిట్టపండ్లవానికిని ఉన్నతమైన
కరాళం చ కురేరకే ॥(109)	దానికిని న గగెరచెట్టునకును పేరు పు అందుగ
కరాళా ధూణాతైలేఽఎ	బంకవలన దీయబడిన నూనెకును త్రి భయంకర
కరాళో భీషణేఽన్యవత్।	మైన దానికిని పేరు
శృగాలో జంబుకే దైత్యే	**శృగాల** పు ఇది నక్కకును రాక్షసునకును
శృగాలీండమరే విదు ॥(110)	ఈ స్త్రీ దేశోపద్రవమునకును పేరు
కులాల కుంభకారే స్యా	**కులాల** పు ఇది కుమ్మరి వానికిని గంపపులుగు
త్కుక్కుభే కౌశికే ఎ చ।	నకును గుడ్లగూబకును పేరు
కుద్దాలో యుగపత్రే స్యా	**కుదాల** పు ఇది దేవకాంచనపు చెట్టునకును
త్కుద్దాలో భూమిదారకే॥(111)	గుదలికిని పేరు
బిడాలో నేత్రఎండే చ	**బిడాల** పు ఇది కనుగ్రుడునకును ఎల్లికిని పేరు
బిడాలోఽ ఎమృగాంతరే।	
జంబాలం శైవలే పంకే	**జంబాల** న ఇది నాచునకును బురదకును పేరు
కీలాలంరుధిరేజలే॥(112)	**కీలాల** న ఇది నెత్తురునకును జలమునకును పేరు
వంరాలశ్శూరయుద్దే స్యా	**వంరాల** పు ఇది శూరుల యుదమునకును
న్నౌకాయాం చ ఖనిత్రకే।	ఓడకును తవ్వుగోలకును పేరు
ఆభీలం చైవ కృచ్ఛ్రే స్యా	**ఆభీల** న ఇది కష్టమునకును భయానక రసము
దాభీలం చ భయానకే॥(113)	నకును పేరు

నాభీలం నాభిగర్భాండే
వంక్షణేచోత్త మస్త్రియాం।
ఉత్ఫుల్ల కరణే స్త్రీణా
ముత్తాలే చ వికస్వరే॥ (114)
శయాళు స్స్యా దజగరే
నిద్రాశీలేఽ ఎ కుక్కురే।
శ్రద్ధాళు ర్ద్వో హాదిన్యాంచ
శ్రద్ధావతి తువాచ్యవత్ ॥ (115)
లాంగూలం మేహనే పుచ్ఛే
శార్దూలో రాక్షసాంతరే।
వ్యాఘ్రేచ ఎశుభేదే చ
ఎత్త మేతూత్తరస్థత ॥ (116)
వాతూలో వాత సంఘాతే
వాతలే మారుతాసహా।
కుకూలం శంకు సంకీర్ణ
శ్వభ్రే చాఎతుషానలే॥ (117)
కుకూల స్స్యాద్దుకూలంతు
క్షామే సూక్ష్మాంశుకేఽ ఎచ।
జంబూలో జంబు విటపే
జంబూల క్రకచ ఛదే॥ (118)
చత్వాలో హోమ
కుండేస్యా ద(ర్తే) ర్భే
చోత్తాల ఉత్కటే। శ్రేష్ఠేఽ ఎ
వికరాళేఽ ఎ స్యాదుత్తాల ప్లవంగమే।
చూడాలా తూచ్చటాయాం స్యా
చ్చూడావతి తు వాచ్యవత్।
విశాలాత్విం ద్రవారుణ్యాం

నాభీల న ఇది నాభిలోని కంతికిని ఉత్తమ
స్త్రీలయొుక్క యూరుసంధికిని పేరు
ఉతుల్ల పు స్త్రీల రతి బంధవిశేషమునకును త్రి
అధికమైన దానికిని వికసించిన దానికిని పేరు
శయాళు పు ఇది కొండచిలువకును త్రి నిద్రించు
స్వభావము గల దానికిని కుక్కకును పేరు
శ్రదాళు స్త్రీ ఇది వేవిళ్ళుగల స్త్రీకిని త్రి శ్రదగల
దానికిని పేరు
లాంగూల న ఇది శిశ్నమునకును తోకకును పేరు
శారూల పు ఒక రాక్షసునకును పెద పులికిని
శరభమృగమునకును సమాసోత్తరపదమైనపుడు
శ్రేష్ఠునకును పేరు
వాతూల పు ఇది వాయుసమూహమునకును
త్రి వాతపదారమునకును వాయువును సహించని
దానికిని పేరు
కుకూల న పశువులను కట్టుటకై గుంగతో నాటిన
గుంటకును పు ఉమకనిప్పునకును పేరు
దుకూల న ఇది పట్టుబట్టకును సన్నపు బట్టకును
పేరు
జంబూల పు ఇది నేరేడు చెట్టునకును మొగలి
చెట్టునకును పేరు
చత్వాల పు హోమకుండమునకును గర్భము
నకును పేరు
ఉత్తాల త్రి అధికమైన దానికిని శ్రేష్ఠమైన దానికిని
మిగుల విశాలమున్ను పొడవున్ను గలదానికిని పేరు
చూడాల త్రి ఇది గుండ్రతుంగముస్తకును త్రి
జుట్టుగల దానికిని పేరు
విశాలా స్త్రీ ఇది పెదపాపర చెట్టునకును

విశాలోజ్జ యినీపురి॥(120)	ఉజయినీ పటణమునకును పు వృక్ష విశేషమున
విశాలో వృక్షభేదేఽప	కును త్రి విస్తారమైన దానికిని పేరు
విశాల పృధులే న్యవత్।	
మేఖలా ఖడ్గ బంధే స్యా	**మేఖలా** స్త్రీ జారకుండుటకు చేతికిని కత్తిఎడికిని
త్కాంచీ శైలనితంబయో ॥(121)	గటిన త్రాటికిని మొలనూలికిని పర్వత మధ్య
	భాగమునకును పేరు
శృంఖలాపుంస్కటీవస్త్ర	**శృంఖల** స్త్రీ ఇది పురుషుల మొలత్రాటికిని
బంధేఽప నిగళే ఽప చ।	(లేక పటకా) గొలుసునకును పేరు
కుచేలా విద్ధపర్ణ్యాం స్యా	**కుచేలా** స్త్రీ ఇది పాట చెటునకును పు పాత
త్కుచేలస్తు కువాససి॥ (122)	గుడకును పేరు
అచలా వసుధాయాంస్యా	**అచలా** స్త్రీ ఇది భూమికిని పు పర్వతమునకును
దచలశ్శైల కీలయో ।	ఆవునుకట్టెడు కొయ్యకును పేరు
చంచలాతు తటిల్లక్ష్మ్యో	**చంచలా** స్త్రీ ఇది మెఱుపునకును లక్ష్మికిని పు
శ్చంచల కాముకే ఽనిలే ॥(123)	విటునకును వాయువునకును పేరు
ఇల్వలా స్తారకాభేద	**ఇల్వలా** స్త్రీ (నిత్యబహువచనం) మృగశిరా
ఇల్వలో దైత్యమత్స్యయో ।	నక్షత్రమునకు మీదనుండు 5చుక్కలకును పు
ఎచ్చిలా శాల్మలీసంధు	ఇల్వలుడను రాక్షసునకును (వాతాపిసోదరుడు)
భేద పోతకి కాను చ॥ (124)	మత్స్య విశేషమునకును పేరు
ఎచ్చిలాశింశుపాయాంచ	**ఎచ్చిలా** స్త్రీ ఇది బూరుగచెటునకును ఎచ్చిలా
ఎచ్చిలో విజిలేఽన్యవత్।	నదికిని ఆడుపిచ్చుకకును ఇరుగుడు చెటున
	కును త్రి జిడుగల దానికిని పేరు
సప్తలా పాటలాగుంజా	**సప్తలా** స్త్రీ ఇది కలిగిగొటు చెటునకును
నవమాలిక యోరపి॥ (125)	పూసగురివెందచెట్టునకును విరజాజిచెటునకును
భవేచ్చర్మ కషాయాంచ	సంబరేణి చెటునకును పేరు
మహిలా భీరు గుంద్రయో ।	**మహిలా** స్త్రీ ఇదిస్త్రీకిని ప్రేంఖణపుచెటునకును పేరు
సిధ్మలామత్స్య చూర్ణస్యా	**సిధ్మలా** స్త్రీ ఇది రొయ్యపప్పునకును త్రి
త్సిధ్మలశ్చ కిలాసని ॥ (126)	శోబెల రోగికిని పేరు
సంధిలాతుసురంగాయం	**సంధిలా** స్త్రీ ఇది కన్నమునకును నదికిని

నదీ మందిరయోరపి।	గృహమునకును పేరు
రసాలామార్జితాయాంస్యా	**రసాలా** స్త్రీ ఇది పెఱుగులో ననేక ద్రవ్యములు
జ్జిహ్వా దూర్వా విదారిషు॥(127)	గూర్చి చేసిన భోజన పదారమునకును నాలుక
రసాలం న్త్వల్ల కే చోలే	కును గరికెకును తెల్లనేలగుమ్ముడు చెట్టునకును
రసాల శ్చేక్షుచూతయో ।	న అందుగ బంకతో జేసిన ధూపద్రవ్యమునకును
	బాలింత బోలునకును పు చెఱుకునకును
	మామిడి చెట్టునకును పేరు
విమలా శీతలాయాంస్యా	**విమలా** స్త్రీ ఇది సోమెంద చెట్టునకును నిర్మల
ద్భువో భేదే చ నిర్మలే॥(128)	మైన భూవిశేషమునకును త్రి నిర్మలమైన దానికిని
విమలేచామలా లక్ష్మ్యా	పేరు
మమలం విశదే ఽభకే।	**అమలా** స్త్రీ ఇది లక్ష్మికిని త్రి స్వచ్ఛమైన దాని
	కిని న అభ్రక ధాతువునకును పేరు
శ్రీఫలీ నీలికా ధాత్ర్యో	**శ్రీఫలీ** స్త్రీ ఇది నీలిచెట్టునకును ఉసిరిగ చెట్టున
ర్మాలూరే శ్రీఫలస్స్మృత ॥(129)	కును అ పు మారేడు చెట్టునకును పేరు
పాతిలీవాగురాయాం స్యా	**పాతిలీ** స్త్రీ ఇది వలకును స్త్రీకిని మంటికుండల
న్నారీమృత్పాత్రభేదయో ।	లోని భేదమునకును పేరు
జాంగలీ శూకశింబ్యాంస్యా	**జాంగలీ** స్త్రీ ఇది దూలగొండి చెట్టునకును పు
జ్జాంగలశ్చ కపింజలే॥(130)	కాటుగ ఎటుకును పేరు
లాంగలీ జలపిప్పల్యాం	**లాంగలీ** స్త్రీ నీటి ఎప్పలికిని న పుష్ప విశేషము
లాంగలంకుసుమాంతరే।	నకును నాగటికిని తాడి చెట్టునకును ఇంటి
సీరేఽపి లాంగలం తాళ	దూలములలోని భేదమునకును పేరు
గృహదారువిశేషయో ॥(131)	
అంగులీ కరశాఖాయాం	**అంగుళీ** స్త్రీ ఇది వ్రేలికిని గజతుండాగ్రభాగమున
కర్ణికాయాం గజస్య చ।	కును పేరు
జాంగులీ విషవిద్యాయాం	**జాంగులీ** స్త్రీ ఇది విషమును దింపెడి మంత్ర
జాంగులం జాలినీఫలే॥ (132)	విద్యకును న బీరకాయకును పేరు
కదళీ వైజయంత్యాం చ	**కదళీ** స్త్రీ ఇది టెక్కెమునకును అరటి చెట్టున
రంభాయాం వారిణాంతరే।	కును జింకలలోని భేదమునకును ఆ స్త్రీ బూరుగ

దళాశాల్మలీ బ్రాహ్మీ	చెటునకును పొన్నగంటి కూరకును దుండిగపు
డింబికా సు చ కథ్యతే॥ (133)	చెటునకును పేరు
నకులీ కుక్కుటీ మాంస్యో	**నకులీ** స్త్రీ ఇది కోడిపెటకును జటామాంసికిని
ర్నకుల పాండవే పశౌ।	అ పు నకులునకు ముంగిసకును పేరు
నాకులీకుక్కుటీ కందే	**నాకులీ** స్త్రీ ఓషధి విశేషమునకును చవ్యమను
నాకులీచవ్యరాస్నయో ॥(134)	గంధద్రవ్యమునకును దుంపరాష్ట్రమునకును పేరు
నైపాళీ నవమాలీ మ	**నైపాళీ** స్త్రీ ఇది విరజాజి చెటునకును నేపాళ
నశ్శిలాసువహ్ను చ।	దేశపు మణిశిలకును నల్లిపువ్వుల వావిలి చెటున
	కును పేరు
తాంబూలీ నాగవల్ల్యాంచ	**తాంబూలీ** స్త్రీ ఇది ఆకు తీగకును న పోకచెక్క
తాంబూలం క్రముకేఽపిచ॥(135)	కును పేరు
పాంచాలీ పుత్రికారీత్యో	**పాంచాలీ** స్త్రీ ఇది వస్త్రాదులచేత జేయబడిన
పాంచాలో జన దేశయో ।	బొమ్మకును పాంచాలీరీతికిని అ పు పాంచాల
	దేశపు మనుష్యునకును ఆ దేశమునకును పేరు
శాల్మలీ తరుభేదే స్యా	**శాల్మలీ** స్త్రీ ఇది బూరుగ చెట్టునకును శాల్మలి
ద్ద్వీపభేదేఽపి శాల్మలీ॥ (136)	ద్వీపమునకును పేరు
కేవలీ జ్ఞానభేదే స్యా	**కేవలీ** స్త్రీ ఇది జ్ఞానవిశేషమునకును న ఒక్కటి
త్కేవలం చైక కృత్స్నయో ।	యనుటకును అంతయుననుటకును త్రి నిర్ణ
న్నిర్ణీతే కేవలం ప్రోక్తం	యింపబడిన దానికిని పు కుత్సితునకును పేరు
కేవల కుహనే క్వచిత్॥ (137)	
కాహళీ తు తరుణ్యాం స్యా	**కాహళీ** స్త్రీ ఇది యౌవన స్త్రీకిని న అతిశయము
త్కాహళం భృశ శుష్కయో ।	నకును త్రి ఎండిన దానికిని స్త్రీ వాయించు
వాద్యభాండ విశేషే తు	కుండకును త్రి దుర్మార్గునకును పేరు
కాహళా కాహళ ఖలే॥ (138)	
గండోలీ వరటా భద్రా	**గండోలీ** స్త్రీ ఇది కందిరీగకును భద్రముస్తకును
శరీషు కథితా బుధైః ।	ఉమ్మెత్త చెటునకును పేరు
అంజలీం కుడుపే విద్యా	**అంజలీ** స్త్రీ ఇది మానెడు ప్రమాణమునకును
దంజలి కరసంపుటే॥(139)	దోసిలికిని పేరు

★ అథలాంత శ్చతుర్వర్ణః ★

మదకల స్స్యాన్మత్తేభే
మదేనావ్యక్త వాచి చ।
భవేత్కలకల స్సర్జ
రసే కోలాహలేఽపి చ॥ (140)
స్మృతో విచికిలో మల్లీ
ప్రభేదే దమనేఽపి చ।
బృహన్నలో గుడాకేశే
మహాపోటగళేఽపి చ॥ (141)
పరిమళో విమర్దే చ
స్యాన్మనోహరగంధవత్।
రతోప మర్దవికస
ద్దేహరాగాది సౌరభే॥ (142)
యవఫలస్స్మృతో వేణౌ
మాంసీకుటజయోరపి।
ముక్తాఫలం తు కర్పూరే
మౌక్తికేలవలీఫలే॥ (143)
సదాఫల స్కంధఫలే
నారికేళేప్యుదుంబరే।
విదు కర్మఫలంకర్మ
రంగ కర్మవిపాకయో ॥ (144)
మృత్యుఫలో మహాకాలే
కదళ్యాం మృత్యుఫల్యపి।
భవేద్వాయుఫలం శక్ర
కార్ముకే కరకేఽపి చ॥ (145)
హాలాహలో విషే జ్యేష్ఠ్యాం
హయలాలావ్యయోరగే।
కుతూహలం కౌతుకే స్యా

మదకల పు ఇది మదపుటేనుగునకును మదము చేత వ్యక్తముగాని మాటకును పేరు

కలకల పు ఇది యక్షధూపమునకును కోలాహల ధ్వనికిని పేరు

విచికిల పు ఇది మల్లి చెట్లలోని భేదమునకును దమనమునకును పేరు

బృహన్నల పు అరునునకును పెదకిక్కిసగడ్డికిని పేరు

పరిమళ పు పరిమళద్రవ్య సమ్మేళనమునకును సువాసనకును రతిసమ్మర్దమువలన పుటిన చందనాదుల పరిమళమునకును పేరు

యవఫల పు ఇది వెదురునకును జటామాంసికిని కొడిశచెటునకును పేరు

ముక్తాఫల న ఇది కప్పురమునకును ముత్తెమునకును వెన్నెలతీగయొక్క పండునకును పేరు

సదాఫల పు ఇది కుక్కమేడిచెట్టునకును కొబ్బరి చెటునకును మేడి చెటునకును పేరు

కర్మఫల న ఇది కర్మరంగ ఫలమునకును కర్మఫలమునకును పేరు

మృత్యుఫల పు ఇది ముషిణిచెటునకును ఈ స్త్రీ అరటి చెటునకును పేరు

వాయుఫల న ఇది ఇంద్రధనస్సునకును వడగలికిని పేరు

హాలాహల పు ఇది విషమునకును బల్లికిని నల్లికెళ్ళపామునకును పేరు

కుతూహల న ఇది ఉత్సాహమునకును ప్రతి

త్ర్పశస్తే చ కుతూవాలం। (146)	శ్రేష్టమైన దానికిని పేరు
దళామళం దమనకే	**దళామల** న ఇది దమనమునకును మరువము
తథామరువకేఽ ఎ చ।	నకును పేరు
మహాబలం సీసకేఽ ఎ	**మహాబల** న ఇది సీసమునకును త్రి బలవంతున
బలాఢ్యేఽ ఎ నమీరణే॥ (147)	కును పు వాయువునకును స్త్రీ అతిబలయను
భవేదతి బలాయాం చ	చెటునకును పేరు
ఖతమాలో బలావాకే।	**ఖతమాల** పు ఇది మేఘమునకును పొగకును
ధూమేఽ ఎ	పేరు
కందరాళ స్స్యాత్పర్కటీ	**కందరాళ** పు ఇది జువ్వి చెటునకును కలజువ్వి
గర్ద భాండయో ॥ (148)	చెటునకును పేరు
మహాకాళ స్త్రిణయనే	**మహాకాళ** పు ఇది శివునకును ముషణి చెటు
కింపాకే ప్రమధాంతరే।	కును ప్రమథ గణములోనొకనికిని పేరు
మహానీలో భృంగరాజే	**మహానీల** పు ఇది గుంటగలగరచెటునకును
మణి నాగవిశేషయో ॥ (149)	నీలమణికిని మహానీలమను దేవయోని సర్పము
	నకును పేరు
భవేద్బహుఫలాభిఖ్యా	**బహుఫల** పు ఇది బ్రహ్మమేడిచెటునకును
మల(వూ)యూ నీప వృక్షయో ।	కడిమిచెటునకును పేరు
జలాంచలం న్మృతం వారి	**జలాంచల** న ఇది నీరుపోయెడి తూమునకును
నిర మే శైవలేఽ ఎ చ॥ (150)	నాచునకును పేరు
గండశైలో లలాటే స్యా	**గండశైల** పు ఇది నుదుటికిని పర్వతమునుంచి
చ్యుతస్థూలోపలే గిరే ।	జారిన పెదఱాతికిని పేరు
ఉలూఖలం గుగ్గులు ద్రౌ	**ఉలూఖల** న ఇది గుగిలపు చెటునకును ఱోటి
ఖండన్యద్రే ఽ ప్యులూఖలం॥ (151)	కిని పేరు
చక్రవాళోఽ ద్రిభేదేస్యా	**చక్రవాళ** పు లోకాలోక పర్వతమునకును న
చ్చక్రవాళం తు మండలే।	వర్తులాకారమునకును పేరు
న్మృత పోటగళ కాశే	**పోటగళ** పు ఇది రెల్లునకును కిక్కిస గడికిని
నళే పోట గళో ఝషే॥ (152)	చేపకును పేరు
హస్తిమల్లో(భమాతంగే	**హస్తిమల్ల** పు ఇది ఐరావతమునకును విఘ్నేశ్వ

వాస్త మల్లో వినాయకే	రునకును పేరు
భస్మతూలో గ్రామకూటే।	**భస్మతూల** పు ఇది గ్రామసమూహమునకును
పాంశువర్షే హిమే ऽ ప చ॥(153)	తుంపుఱులవరమునకును మంచునకును పేరు
వాతకేళి కలాలాపే	**వాతకేళి** పు ఇది తుమ్మెదకును విటులయొక్క
ష్విద్గానాం దంతలేఖనే।	దంతక్షతమునకును పేరు
కమండలు స్స్యాత్కరకే	**కమండలు** పు ఇది సన్యాసులయుదకపాత్రము
పర్కటీ పాదపేऽప చ॥ (154)	నకును జువ్విచెటునకును పేరు
అక్షమాలాక్ష సూత్రేస్యా	**అక్షమాలా** స్త్రీ ఇది రుద్రాక్షమాలికకును
దరుంధత్యా మప స్మృతా।	అరుంధతికిని పేరు
మణిమాలా స్మృతా హారే	**మణిమాలా** స్త్రీ రత్నమాలికకును స్త్రీల దంత
స్త్రీణాందంతక్షతాంతరే॥(155)	క్షతాభేదమునకును పేరు
ధ్వనిలాలా స్మృతా వేణౌ	**ధ్వనిలాలా** స్త్రీ ఇదివెదురునకును బూరాకును
కాహళా వీణయోరపి।	వీణకును పేరు
రజస్వలాపుష్పవత్యాం	**రజస్వలా** స్త్రీ ఇది రజస్వలా స్త్రీకిని పు దున్న
సైరిభేతు రజస్వల ॥(156)	పోతునకును పేరు
ఏకాష్ఠీలా మప ప్రాహు	**ఏకాష్ఠీలా** స్త్రీ ఇది ఒక పుష్పపు చెట్టునకును
శ్శివమల్ల్యోషధీభిదో ।	పాటచెటునకును పేరు
అతిబలా బలాభేదే	**అతిబలా** స్త్రీ ఇది చిటాముదపు చెట్లలోని
ప్రబలే తిబలో మత ॥(157)	భేదమునకును త్రి బలవంతునకును పేరు
భద్రకాళీ తు గంధోళ్యా	**భద్రకాళి** స్త్రీ ఇది కందిరీగకును పార్వతికిని
ముమాయా మోషధీభిది।	ఓషధి విశేషమునకునుపేరు
హరితాళీనభోరేఖా	**హరితాళి** స్త్రీ ఇదిఆకాశపురేఖకును గరకెగడికిని
దూర్వాఖడ్గలతాసు చ॥(158)	పెద కత్తికిని పేరు
అంకపాళీస్మృతా కోట్యాం	**అంకపాళి** స్త్రీ ఇది పేదికయును శాకవిశేషమున
ధాత్రికా పరిరంభయో ।	కును పెంపుడు తల్లికిని ఆలింగమునకును పేరు
గంధఫలీ ప్రియంగౌస్యా	**గంధఫలీ** స్త్రీ ఇది ప్రేంకణపు చెటునకును
త్కోరకే చంపకస్య చ॥(159)	సంపంగి మొగకును పేరు

★ అథలాంత పంచవర్ణ ★

అసుతీబల ఇత్యాఖ్యా కన్యాపాలక యజ్జ్వనో ।	**అసుతీబల** పు ఇది శూద్రజాతివిశేషమందు పుటిన కన్యాపాలుడనువానికిని యజ్ఞముజేసిన వానికిని పేరు
స్యాత్పాండు కంబలశ్శ్వేత కంబలే చ శిలాంతరే ॥ (160)	**పాండుకంబల** పు ఇది తెల్లని కంబళికిని శిలా విశేషమునకును పేరు
ఎకకుండల ఇత్యేష సౌనందిని ధనాధిపే।	**ఏకకుండల** పు ఇది బలరామునకును కుబేరు నకును పేరు
భవే దుద్దండ పాలస్తు సర్ప మత్స్య ప్రభేదయో ॥(161)	**ఉదండపాల** పు ఇది సర్పవిశేషమునకును మత్స్య విశేషమునకును పేరు
కృపేట పాలమిచ్ఛంతి కేనిపాతసముద్రయో ।	**కృపటపాల** పు ఇది ఓడతెడునకును సముద్రము నకును పేరు
భవేత్సురత తాళీ తు దూతికాయాం శిరస్స్రజి॥(162)	**సురతతాళీ** స్త్రీ ఇది తార్పుడకత్తెకును శిరమున ధరించు పుష్పమాలకును పేరు

★ అథవాంత ఎకవర ★

వంప్రచే తసజానీయా దివార్దే చ తదవ్యయం।	**వ** పు ఇది వరుణదేవునకును అవ్య ఇదారము నకును పేరు
స్వంజ్ఞాతా వాత్మ ధనయో రాత్మీయే చ ప్రచక్షతే॥ (1)	**స్వ** ఇది జ్ఞాతికిని ఆత్మకును (తాను) ధనము నకును త్రి తనసంబంధమైన దానికిని పేరు

★ అథవాంతో ద్వివర ★

భవస్సం సార సంప్రాప్తి శ్రేయ శ్శంకరజన్మసు।	**భవ** పు ఇదిసంసారమునకును పొందుటకును శుభమునకును శివునకును పుటువునకును పేరు
దవోదావ ఇవఖ్యాతో వనాగ్నివన యోరవ॥ (2)	**దవ దావ** పు ఈరెండును అరణ్యమందుబుటెడు దవానలమునకును వనమునకును పేరు
ద్రవ ప్రద్ర వరసయో ర్గతౌ నర్మణివిద్రవే।	**ద్రవ** పు ఇది పరుగెత్తుటకును నీరుగా నుండు పదారమునకును గమనమునకును స్త్రీపురుషుల విహారక్రీడకును పరిహాసమునకును పేరు
ధవ ఎత్యోనరే ధూర్తే	**దవ** పు ఇది పెనిమిటికిని మనుష్యునకును

వృక్షభేదేఽ ప కీర్తిత ॥ (3)
జవో వేగిని వేగేస్యా
దోఁడ్రపుష్పే జవామతా।
లవో లేశే విలాసే చ
ఛేదనే రామనందనే॥(4)

విటునకును నందివృక్షమునకును పేరు
జవ త్రి ఇది వేగముగలదానికిని పు వేగము నకును స్త్రీ దాసాని చెట్టునకును పేరు
లవ పు ఇది స్వల్ప పరిమాణమునకును విలాస మునకును తుంపుటకును రాముని పుత్రునకును పేరు

ప్లవ కారండవే భేకే
కులకే బేలకే కపౌ।
శబ్దేప్లుత గతౌ ప్లక్షే
చండాల జలకాకయో ॥ (5)
ప్లవం గంధతృణే ప్రోక్తం
కైవర్తీ ముస్తకేఽ ప చ।

ప్లవ పు ఇది నీటికోడికిని కప్పకును పుష్ప వృక్ష విశేషముకును తెప్పకును కోతికిని ధ్వని కిని దాటుటకును జువ్విచెటుకును మాదిగవాని కిని నీటికాకికిని న వాసనగడికిని తుంగముస్త లలోని భేదమునకును పేరు

హవో యజ్ఞేతధా హ్వానే
నిదేశేఽ ప వావో మత ॥ (6)
శవో మృతే శవం నీరే
సవ స్సంధానయజ్ఞయో ।

హవ పు ఇది యజ్ఞమునకును ఎలచుటకును ఆజ్ఞకును పేరు
శవ పు ఇది పీనుగునకును నీటికిని పేరు
సవ పు ఇది కూర్చుటకును యజ్ఞమునకును పేరు

క్షవ క్షుతే రాజికాయాం

క్షవ పు ఇది తుమ్మునకును నల్లావాలకును పేరు

నవంనవ్యే స్తవే లిదు ॥ (7)

నవ త్రి ఇది నూతనమైన దానికిని న స్తుతికిని పేరు

ధృ కీలే శివేశంకౌవ
సౌయోగే వటే మునౌ।
ధ్రువామూర్వాశాల పర్ణ్యో
ర్గీతి పృగ్భేదయోరపి॥ (8)
ధ్రువంతు నిశ్చితే తర్కే
నిశ్చలే శాశ్వతేఽ న్యవత్।

ధ్రువ పు ఇదిమేకునకును శివునకును మొరడు నకును అష్టవస్తువులలో నొకనికిని ధ్రువనామ యోగమునకును మఱ్ఱిచెటునకును ధ్రువముని కిని స్త్రీ చాగచెటునకును ముయ్యాకుపొన్నచెటు నకును ధ్రువాగానమునకును వటుపత్రాకార మగు యజపాత్ర విశేషమునకును త్రి నిశ్చయింప బడినదానికిని ఊహాంపబడినదానికిని చలించని

	దానికిని సరమ్మైన దానికిని పేరు
స్రువాఖ్యా సల్లకీమూర్వా స్రుగ్భేదేషు చ విశ్రుత ॥ (9)	**స్రువ** పు ఇది అందుగు చెట్టుకును చాగచెటున కును హోమపాత్ర విశేషమునకును పేరు
శివం మోక్షే సుఖేభద్రే సలిలే చ శివోహరే। వేదే యోగాంతరే కీలే వాలుకే గుగ్గులావపి॥(10) పుండరీక ద్రుమే చాథ శివా ఝూటమలౌషధౌ। అభయామలకీగౌరీ క్రోష్టి సక్తుఫలాసు చ॥ (11)	**శివ** న ఇది మోక్షమునకును సుఖమునకును మంగళమునకును జలమునకును పు శివున కును వేదమునకును శివనామయోగమున కును మేకునకును ఇనుమునకును గుగిలపు చెటునకును పుండరీక మను వృక్షమునకును స్త్రీ ఓషధి విశేషమునకును కరక చెట్టునకును ఉశిరిగచెటునకును పార్వతికిని ఆడు నక్కకును జమ్మి చెటునకును పేరు
దివంస్వర్గేఽంత రిక్షే చ	**దివ** న ఇది స్వరమునకును ఆకసమునకును పేరు
క్లీవష్షండేఽప్యపౌరుషే।	**క్లీవ** పు ఇది నపుంసకునకును పౌరుషహీనున కును పేరు
జీవో వృక్షప్రభేదే స్యా జ్జీవ ప్రాణిని గీష్పతౌ॥ (12) జీవ ప్రాణే ప్రాణధృతౌ జీవాత్మ న్యపి కీర్తిత । జీవాజీవంతికా భూమీ మౌర్వీశింజత వృత్తిషు॥(13) వచాయా మపి జీవా స్యా జ్జీవం స్యాజ్జీవితేఽ పి చ।	**జీవ** పు ఇది వేగిమ్రానికిని ప్రాణముగల దానికిని బృహస్పతికిని ప్రాణమునకును ప్రాణ ములను ధరించుటకును జీవాత్మకును స్త్రీ పాల కూరకును భూమికిని వింటినారికిని భూషణ ధ్వనికిని జీవనారవ్యాపారమునకును వసకును న బ్రతుకుటకును పేరు
భావ స్వభావేఽ భిప్రాయే చేష్టాసత్తా త్మజన్మసు॥ (14) క్రియాలీలా పదార్థేషు బుధ జంతు విభూతిషు।	**భావ** పు ఇది స్వభావమునకును అభిప్రాయము నకును చేషకును ఉండుటకును ఆత్మకును పుటుగకును క్రియకును విలాసమునకును శబారమునకును విద్వాంసునకును జంతువున కును సంపదకును పేరు

దేవ స్సురే ఘనే రాజ్ఞి	**దేవ** పు ఇది దేవతలకును మేఘమునకును
దేవ మాఖ్యాతిమింద్రియే॥(15)	రాజునకును న ఇంద్రియమునకును ఈ స్త్రీ
దేవీ భట్టారికాయాం చ	రాణికిని చాగ చెటునకును స్పృక్కయను గంధ
తేజనీ స్పృక్కయోరపి।	ద్రవ్యమునకును పేరు
సత్త్వంగుణే పిశాచాదౌ	**సత్త్వ** న ఇది సత్త్వగుణమునకును పిశాచాదుల
బలేద్రవ్య స్వభావయో ॥(16)	కును బలమునకును పృథివ్యాది ద్రవ్యముల
ఆత్మత్వే వ్యవసాయే చ	కును స్వభావమునకును తానగుటకును ప్రయ
చిత్తే ప్రాణేషు జంతుషు।	త్నమునకును మనస్సునకును ప్రాణములకును
	జంతు వులకును పేరు
సాంత్వం సామనిదాక్షిణ్యే	**సాంత్వ** న ప్రియవాక్యములు పలుకుటకును
	పరోపకారాసక్తికిని పేరు
కణ్వం పాపే మునౌ విదు ॥(17)	**కణ్వ** న ఇది పాపమునకును పు కణ్వమునికిని
	పేరు
కిణ్వం పాపే సురాబీజే	**కిణ్వ** న ఇది పాపమునకును కల్లుతీయు ద్రవ్య
	మునకును పేరు
బిల్వంతు శ్రీఫలే శలే।	**బిల్వ** న ఇది మారేడుకాయకును ఎదుముంటికిని
	పేరు
తత్త్వం వాద్యప్రభేదే స్యా	**తత్త్వ** న ఇది వాద్యవిశేషమునకును ఆకారమున
త్స్వరూపే పరమాత్మని॥(18)	కును పరమాత్మకును పేరు
హ్రస్వఖర్వావిమౌశబ్దా	**హ్రస్వ ఖర్వ** పు ఇవిస్వల్పమైనదానికిని కుఱుచ
వల్పార్థే వామనార్థకే।	యైన దానికిని పేళ్ళు
విశ్వంసమస్తే జగతి	**విశ్వ** ఇది సమస్తమునకును జగమునకును పు
విశ్వే దేవేఽపినాగరే॥(19)	విశ్వేదేవులను గణదేవతలకును శొంఠికిని స్త్రీ
విశ్వాచాతి విషాయాం స్యా	అతివసకును పేరు
దశ్వ పుంభేద వాజినో ।	**అశ్వ** పు ఇది అశ్వజాతిపురుషునకును గుఱ్ఱము
	నకును పేరు
పార్శ్వ కక్షాధరే చక్రో	**పార్శ్వ** ఇది చంకలక్రింది భాగమునకును న
పాంతే పర్శుగణేఽపి చ॥(20)	చక్రముయొక్క ప్రాంతభాగమునకును పెన్నెము

	కల గుంపునకును పేరు
ప్రాధ్వం సుప్రణతేచాతి దూరవర్త్మని బంధనే।	**ప్రాధ్వ** త్రి ఇది అనుకూలమైన దానికిని న మిక్కిలి దూరమారమునకును కట్టుటకును పేరు
పక్వంపరిణతేఽపి స్యా ద్వినాశాభిముఖేఽపి చ॥(21)	**పక్వ** త్రి ఇది పండిన దానికిని నశించుటకు నదమైన దానికిని పేరు
ద్వంద్వం రహస్యే కలహే ద్వంద్వం మిథునయుగ్మయో।	**ద్వంద్వ** న ఇది రహస్యమునకును ద్వంద్వ యుదమునకును స్త్రీపురుషులజోటికిని జోటికిని పేరు
ఊర్ధ్వం స్యాదు (త్థితే) చ్ఛ్రితేతుంగే చో పరిష్టాదపస్మృతం॥(22)	**ఊర్ధ్వ** త్రి ఇది పుటిన దానికిని ఉన్నతమైన దాని కిని మీదైన దానికిని పేరు
ద్యువద్ద్యోస్స్వర్గ లోకేఽపి గగనేఽపి ప్రచక్షతే।	**ద్యు** న ఇది స్వరమునకును **ద్యో** స్త్రీ అంత రిక్షముకును పేరు
అవిశ్శైలే రవౌమేషే భవేన్మ్నాఽకకంబళే॥(23) ఋతుమత్యామపప్రోక్తా	**అవి** పు ఇది పర్వతమునకును సూర్యునకును మేకకును కంబళ్ళలోని భేదమునకును స్త్రీ రజస్వలా స్త్రీకిని పేరు
శి(బి)వి ర్భూర్జే నృపాంతరే।	**శి(బి)వి** పు భుజపత్రి చెట్టునకును శిబి చక్రవర్తికిని పేరు
కవి కావ్యకరే సూరౌ కవి ర్వాల్మీకి శుక్రయో ॥ (24) కవీ ఖలీనే కథితా	**కవి** పు ఇది కావ్యమును రచియించిన వానికిని పండితునకును వాల్మీకి మునికిని శుక్రాచార్యున కును స్త్రీ కళ్ళెమునకును పేరు
ఛవిశ్శోభారుచోర్మతా।	**ఛవి** స్త్రీ ఇది శోభకును కాంతికిని పేరు
గ్రీవా తు కంధరాయాంస్యా త్తచ్ఛిరాయామపస్మృతా॥ (25)	**గ్రీవా** స్త్రీ ఇది కంఠమునకును మెడనరమున కును పేరు
లట్వాకరంజ భేదే స్యా త్ఫలే వాద్యే ఖగాంతరే।	**లట్వా** స్త్రీ ఇది క్రానుగుచెట్లలోని భేదమునకును బొంగరమునకును వాద్యవిశేషమునకును ఊరం పిచ్చుకకును పేరు
నీవీపరిపణే గ్రంథౌ స్త్రీణాంజఘనవాసస ॥(26)	**నీవీ** స్త్రీ ఇది మూలధనమునకును (పెట్టుబడి సొమ్ము) స్త్రీలకటియందలి పోకముడికిని పేరు

పృధ్వీ భూమౌపృధౌవాంగు	**పృథ్వీ** స్త్రీ ఇది భూమికిని విస్తారమైన దానికిని
పత్రికా కృష్ణజీరయో ।	ఇంగువచెటునకును నల్లజీలకఱ్ఱకును పేరు
లఘ్వీహ్రాస్వవివక్షాయాం	**లఘ్వీ** స్త్రీ ఇది హ్రస్వ పరిమాణముగల దానికిని
ప్రభేదే స్యందనస్యచ॥(27)	రథ విశేషమునకును పేరు
★ అథవాంత త్రివర ★	
ప్రభవో జలమూలే స్యా	**ప్రభవ** పు నీరుపుటిన చోటునకును జన్మస్థాన
జ్జన్మ భూమౌ పరాక్రమే।	మునకును పరాక్రమమునకును ప్రథమ జ్ఞాన
ఆద్యోప లబ్ధయే స్థానే	స్థానముకును పేరు
విభవోనివృతౌ ధనే॥ (28)	**విభవ** పు ఇది వివాహాద్యుత్సవమునకును ధన
	మునకును పేరు
ప్రసవస్తు ఫలే పుష్ప	**ప్రసవ** పు ఇది ఫలమునకును పువ్వునకును
వృక్షాణాం గర్భమోచనే।	బిడగనుటకును స్త్రీపుంరూపసంతాన జననమున
తోకోత్పాదేచ	కును పేరు
సచివ స్సహాయేమంత్రిణిస్మృత ॥	**సచివ** పు ఇదిసహాయునకును మంత్రికిని పేరు
కితవో ధూర్త వన్మత్తే	**కితవ** పు ఇది ధూర్తశబమువలెను మదించిన
వంచకే కనకాహ్వయే।	వానికిని మోసగానికిని ఉమ్మెత్త చెటునకును
త్రిదివ స్త్రిదశావాసే	పేరు
త్రిదివా సరిదంతరే॥(30)	**త్రిదివ** పు ఇదిస్వరమునకును స్త్రీ త్రిదివానది
	కిని పేరు
వల్లవ స్సూపకారే స్యా	**వల్లవ** పు ఇది వంటలవానికిని భీమునకును
ద్భీమసేనే చ గోదుహా।	గొల్లవానికిని పేరు
పల్లవ స్స్యాత్కిసలయే	**పల్లవ** ఇది చిగురునకును కొమ్మకును విస్తార
విటపే విస్తరే బలే॥(30)	మునకును బలమునకును శృంగారమునకును
శృంగారేలక్తరాగే చ	లాక్షారాగమునకును పేరు
విద్రవస్తు పలాయనే।	**విద్రవ** పు ఇది పఱుగెత్తుటకును యుదమున
యుద్దేచ	కును పేరు
పుంగవ శ్శ్రేష	**పుంగవ** పు ఇది సజాతీయ సమూహ శ్రేషు
వృషభే భేషజాంతరే॥(32)	నకును ఎదునకును ఓషధి విశేషమునకును పేరు

ఉద్ధవో మాతులే విష్ణో రుత్సవే క్రతుపావకే।	**ఉద్ధవ** పు ఇది కృష్ణునిమేనమామకును వివాహో ద్యుత్సవమునకును యజ్ఞమందలియగ్నికిని పేరు
ఉత్సవో మహ ఉత్సేక ఇచ్ఛాప్రసరకోపయో ॥ (33)	**ఉత వ** పు వివాహాదులకును గర్వమునకును ఆశించుటకును కోపమునకును పేరు
కేశవో వాసుదేవే స్యా త్పున్నాగే కేశవత్యపి।	**కేశవ** పు ఇది విష్ణువునకును పొన్నచెటునకును త్రి మంచి కేశములు గల వానికిని పేరు
కైతవం తు ఛలే ద్యూతే	**కైతవ** న ఇది మిషకును జూదమునకును పేరు
ఫేరవో జంబుకేऽ స్రపే॥ (34)	**ఫేరవ** పు ఇది నక్కకును రాక్షసునకును పేరు
రౌరవో నరకే ఘోరే	**రౌరవ** పు నరకవిశేషమునకును త్రి భయంకర మైన దానికిని పేరు
కైరవ కితవే రిపౌ। కైరవం కుముదే చోక్తం చంద్రికాయాంతు కైరవీ॥ (35)	**కైరవ** పు ఇది జూదరికిని శత్రునకును న తెల్లకలువకును ఈ స్త్రీ వెన్నెలకును పేరు
భైరవం భీషణేభర్గే భైరవ స్సముదాహృత।	**భైరవ** త్రి భయంకరమైనదానికిని పు ఈశ్వరునకును పేరు
సైంధవో మాణి(మంధే) బంధే స్యా త్సింధు దేశోద్భవాశ్వయో ॥(36)	**సైంధవ** ఇది సైంధవ లవణమునకును పు సింధుదేశమందుబుటిన దానికిని గుఱ్ఱముకును పేరు
బాడ(బం)వం కరణే స్త్రీణా మౌర్వే విప్రేఽప బాడవ। బాడవం బడబాసంఘే బాడవో రాగనాగయో ॥ (37)	**బాడ(బ)వ** న ఇది స్త్రీల రతి బంధ విశేషమునకును పు బడబాగ్నికిని బ్రాహ్మణునకును న అశ్వసంఘమునకును పు రాగవిశేషమునకును పాతాళమునకును పేరు
బడవాశ్వా కుంభదాస్యో స్త్రీ విశేషే ద్విజస్త్రియాం।	**బడవా** స్త్రీ ఆడుగుఱ్ఱమునకును నీళ్ళుమోసెడు దానికిని స్త్రీ విశేషమునకును బ్రాహ్మణ స్త్రీకిని పేరు
ఆశ్రవస్స్యాత్ప్రతిజ్ఞానే క్లేశే చ వచనస్థితే॥ (38)	**ఆశ్రవ** పు ఇది అంగీకారమునకును కష్టమునకును త్రి లెస్సగావాక్యమును [illegible]నానికిని పేరు

శాత్రవం భావ సంవాత్యో	**శాత్రవ** న ఇది శత్రుత్వమునకును శత్రుసంఘ
శ్శత్రూణాం శాత్రవో ద్విషః।	మునకును పు శత్రువునకును పేరు
మాధవస్తు వసంతే స్యా	**మాధవ** పు ఇది వసంతునకును వైశాఖమాసము
ద్వైశాఖే గరుడ ధ్వజే ॥(39)	నకును విష్ణువునకును ఈ స్త్రీ కల్లునకును
మాధవీ మదిరాయాం చ	తార్పుడు కత్తెకును పూలగురివెందలతగును కల్లు
కుట్టన్యా మతిముక్తకే।	బెల్లమునకును పేరు
మధున శ్శర్కరాయాం చ	
గాలవో ముని లోధ్రయో ॥(40)	**గాలవ** పు ఇది గాలవుడనుమునికిని లొద్దుగ
	చెటునకును పేరు
ఆర్తవం త్వృతుసంభూతే	**ఆర్తవ** త్రి ఋతువునందు ఋటిన దానికిని న
స్త్రీరజ పుష్పయోరవ।	ముటు రక్తమునకును పువ్వునకును పేరు
భార్గవ పర్శురామే చ	**భార్గవ** పు ఇది పరశురామునకును ఎనుగున
గజే శుక్రే సుధన్వని ॥ (41)	కును శుక్రాచార్యునకును మంచి విలుకానికిని
భార్గవీ హైమవత్యాం చ	ఈ స్త్రీ పార్వతికిని లక్ష్మికిని నల్లగరికెకును పేరు
కమలా సతదూర్వయో ।	
ఆహావ స్సంగరే యాగే	**ఆహవ** పు ఇది యుద్ధమునకును యజ్ఞము
	నకును పేరు
రాఘవో రఘువంశజే॥(42)	**రాఘవ** పు ఇది రఘువంశపురాజులకును
మహామీన ప్రభేదే చ	సముద్రమందలి గొప్ప చేపకును పేరు
జలధే రాఘవ స్మృత ।	
తాండవం కధితం నాట్యే	**తాండవ** ఇది పురుషనాట్యమునకును పు కసవు
తృణభేదేఽప తాండవ ॥(43)	లోని భేదమునకును పేరు
నిహ్నవం నికృతౌ విద్యా	**నిహ్నవ** పు ఇది తిరస్కారమునకును కపటము
దవిశ్వాసా ఎలాపయో ।	నకును మోసపు మాటకును పేరు
సంభవ కధితో హేతా	**సంభవ** పు ఇది కారణమునకును పుటుగకును
వుత్పత్తౌ మేళకేఽప చ॥(44)	కాంతికిని ఆధేయమాధారము నతిక్రమించకుండు
ఆధారా నతిరి క్తత్వ	టకును పేరు
ఆధేయస్య చ సంభవ ।	

బాంధవో బంధు సుహృదో	**బాంధవ** పు ఇది జ్ఞాతికిని స్నేహితునకును పేరు
పంచత్వం నిధనే స్మృతం॥(45)	**పంచత్వ** న ఇది మరణమునకును అయిదగుటకును పేరు
పంచానామప భావేఽథ	
ప్రభావశ్శక్తి తేజసోః	**ప్రభావ** పు ఇది సామర్థ్యమునకును ప్రతాపమునకును పేరు
అభావ స్స్యాదసత్తాయా మభావో నిధనేఽపి చ॥ (46)	**అభావ** పు ఇది లేకపోవుటకును మరణమునకును పేరు
విభావ స్స్యాత్పరిచితౌ కామస్యోద్దీపనేఽపి చ।	**విభావ** పు ఇది పరిచయమునకును కామోదీపకమగు ఆలంబనాది విభావములకును పేరు
నిష్పావ శ్శూర్పపవనే రాజమాషే కడంగరే॥(47) పవనే శింబికాయాం చ నిష్పావో నిర్వికల్పకే।	**నిష్పావ** పు ఇది చేటుగాలికిని బొబ్బర్లకును పొల్లునకును తూర్పెత్తుటకును కాయధాన్యముల పొట్టునకును త్రి వికల్పములేని దానికిని పేరు
సుగ్రీవ శ్శోభనగ్రీవే సుగ్రీవో వానరాధిపే॥ (48)	**సుగ్రీవ** త్రి సుందరమైన మెడగల దానికిని కిష్కింధాధిపతికిని పేరు
రాజీవాఖ్యా మృగే మత్స్యే పద్మే రాజోపజీవిని।	**రాజీవ** పు ఇది జింకలలోని భేదమునకును పెద కన్నులగల చేపకును న పద్మమునకును త్రి రాజువలన జీవించువానికిని పేరు
గాండీవం గాండివం జిష్ణో కోదండే కార్ముకేఽపి చ॥(49)	**గాండీవ గాండివ** న ఈరెండును అరునుని ధనస్సునకును సామాన్యధనస్సునకును పేర్లు
లక్షీ(బం)వం వశిరే విద్యా దమత్తేఽక్షీవ మన్యవత్।	**అక్షీవ** న ఇది తనకు తానే పుటిన సాముద్రలవణమునకును త్రి మత్తతలేని వానికిని పేరు
పార్థివో నృపతౌ భూమి వికారే పార్థివోఽన్యవత్॥(50) పార్థివీ స్యాత్ క్షమాయాం చ	**పార్థివ** పు ఇది రాజునకును త్రి మృద్వికారమైన దానికిని స్త్రీ భూమికిని పేరు
దీదివి ర్ధిషణాఽన్నయో ॥	**దీదివి** పు ఇది బృహస్పతికిని అన్నమునకును పేరు

ప్రసేవ కథితో ధీరై ర్వీణాంగ న్యూతయోరపి॥ (51)	**ప్రసేవ** పు ఇది వీణకరిదికిని దాగగరకును పేరు
కారవీ మధురా దీవ్య త్వక్పత్రీ కృష్ణజీరకే।	**కారవీ** స్త్రీ ఇది పెదసదాపచెటునకును ఓమము నకును ఇంగువచెటునకును నల్ల జీలకఱ్ఱకును పేరు
సుషవీ కారవల్యాం చ కృష్ణజీరక జీరయో ॥(52)	**సుషవీ** స్త్రీ ఇది కాకరతీగకును నల్లజీలకఱ్ఱకును జీలకఱకును పేరు
★ అథ వాంత శ్చతుర్వర ★	
భవేదభిష వ స్స్నానే మద్యసంధాన యజ్ఞయో ।	**అభిషవ** పు ఇది స్నానమునకును కల్లుదీయు టకు మాగబెటిన ద్రవ్యమునకును యజ్ఞమున కును పేరు
ఉపప్లవ స్సైంహికేయే విప్లవోత్పాతయోరపి॥ (53)	**ఉపప్లవ** పు ఇది రాహుగ్రహమునకును ఉప ద్రవమునకును ధూమకేతువుమొదలగువాటికిని పేరు
పరిప్లవ శ్చంచలే స్నా దాకులేऽ ప పరిప్లవ ।	**పరిప్లవ** త్రి ఇది చలించుదానికిని చెదరిన దాని కిని పేరు
కుశీలవస్తు వాల్మీకౌ నట యాచకయోరపి॥ (54)	**కుశీలవ** పు ఇది వాల్మీకి మహామునికిని నాట్యు గానికిని యాచకునకును పేరు
పహ్నవోऽపలాపేచ స్స్నె హాచా పహ్నవోమత ।	**అపహ్నవ** పు ఇది గూఢాభిప్రాయ వాక్యమున కును స్నేహమునకును పేరు
పరాభవ స్తిరస్కారే వినాశేऽ ప పరాభవ ॥ (55)	**పరాభవ** పు ఇది తిరస్కరించుటకును నశించు టకును పేరు
భవేత్పారశవో పారస్త్రేణే శూద్రాసుతే ద్విజాత్ శస్త్రే।	**పారశవ** పు ఇది పరస్త్రీయందు బుటిన వానికిని బ్రాహ్మణుని వలన శూద్రస్త్రీయందు బుట్టిన వాని కిని గండ్రగొడటికిని పేరు
స్యాదీనవో దోషే పరి క్లిష్ట దురంతయో ॥ (56)	**దీనవ** పు ఇది దోషమునకును కషమునకును స్త్రీ అంతమందు దు ఖముగలదానికిని పేరు
పిదు శ్శీతశివ శ్శమ్యాం	**శీతశివ** పు ఇది జమ్మిచెటునకును న రాతిపువ్వు

శైలేయ శత పుష్పయో ।	నకును పు పెదసదాపచెటునకును న సైంధవ
సైంధవేऽ ఎ	లవణమునకును పేరు
పుటగ్రీవో గరరీ	**పుటగ్రీవ** పు ఇది కవ్వమునకును రాగిపాత్రము
తామ్రకుంభయో ॥(57)	నకును పేరు
ధామార్గవ స్త్వపామార్గే	**ధామార్గవ** పు ఇది ఉత్తరేణిచెటునకును చేతి
మహాజాల్యా మప స్మృతా।	బీరచెటునకును పేరు
అనుభావ ప్రభావే స్యా	**అనుభావ** పు ఇది సామర్థ్యమునకును నిశ్చయ
న్నిశ్చయే భావసూచనే॥(58)	మునకును భ్రూభంగకటాక్షాదులచేత మనోభావ
	మును సూచించుటకును పేరు
బలదేవ స్మృతో వాతే	**బలదేవ** పు ఇది వాయువుకును బలరామున
కాళిందీ భేదనేऽ ఎ చ।	కును స్త్రీ కలుక్రానుగు చెటునకును పేరు
బలదేవాపు ప్రాహా	
త్రాయమాణౌషధే బుధా॥(59)	
జలబిల్వస్తు ఎంచాంగే	**జలబిల్వ** పు ఇది తాబేటికిని పీతకును నీరు
కర్కటే జలచత్వరే।	నిలచిన ప్రదేశమునకును పేరు
రో(లో)హితాశ్వో బృహద్భానౌ	**రోహితాశ్వ** పు ఇది అగ్నికిని హరిశ్చంద్రుని
హరిశ్చంద్ర నృపాత్మజే॥(60)	పుత్రునకును పేరు
సహాదేవా బలాదండో	**సహదేవా** స్త్రీ ఇది ముత్తవపులగపుచెటునకును
త్పలాశారిబ భేష జే।	తెల్లపువ్వులసహదేవిచెట్టునకును నల్లసుగంధిపాల
సహదేవీతు సర్పాక్ష్యాం	చెటునకును ఈ పౌన్నగంటికూరకును పు సహ
సహదేవశ్చ పాండవే॥(61)	దేవునకును పేరు
జీవంజివశ్చ కోరే స్యా	**జీవంజీవ** పు ఇది చకోరపక్షికిని వృక్షవిశేషము
ద్ద్రుమ పక్షివిశేషయో ।	నకును పక్షివిశేషమునకును పేరు
ఆశితంభవ మన్నాద్యే	**ఆశితంభవ** న ఇది అన్నము మొదలగు వాటికిని
తృప్తావప్యా శితంభవ ॥(62)	పు తృప్తికిని పేరు
★ అథశాంతో ద్వివర్ణ ★	
వశ(మా)ఆయత్తతాయాంస్సా	**వశ** పు ఇది అధీనమగుటకును న కోరికకును
ద్వశ మిచ్ఛా ప్రభుత్వయో ।	ఆధిపత్యమునకును స్త్రీ గొడ్రాలికిని కూతున

వశా వంధ్యాసుతా యోషా
స్త్రీగవీకరిణీషు చ॥ (1)

కును ఆడుదానికిని గోవునకును ఆడుయేనుగు
నకును పేరు

కుశో రామసుతే దర్భే
యోక్త్రే ద్వీపే కుశం జలే।
కుశీ ఫాలేఽప వలాయాం
కుశా పాప్ష్మి మత్తయో ॥ (2)

కుశ పు ఇది శ్రీరాముని పుత్రునకును దర్భ
కును పలుపు త్రాటికిని కుశద్వీపమునకును
న జలమునకును ఈ స్త్రీ నాగటి కఱ్ఱునకును
ఆ స్త్రీ కళ్ళెపువాగెకును త్రి పాపాత్మునకును
మదించిన వానికిని పేరు

కుశో వాచ్యవదాఖ్యాత
స్పశ ప్రణిధి యుద్ధయో ।
శశో గంధరసే లోధ్రే
స్యాత్పశా పురుషాంతరే॥ (3)

స శ పు ఇది దూతకును యుదముకును పేరు
శశ పు ఇది బాలింత బోలునకును లొదుగ
చెట్టునకును చెవులపిల్లికిని శశజాతిపురుషనకును
పేరు

దర్శస్తు సంగమే సూర్య
చంద్రయో రవలోకనే।
పక్షాంతే వైదికవిధౌ
దర్శశ్చ సముదాహృత ॥(4)

దర పు ఇదిఅమావాస్యకును చూచుటకును
దుర్శేషకిని పేరు

స్పర్శో రుజాయాం దానే చ
స్పర్శనే స్పర్శకేఽప చ।
విట్ స్మృతో వైశ్యమనుజ
ప్రవేశేషు మనీషిభి ॥ (5)
పాశ కచాంతే సంఘార్థ
కర్ణాంతే శోభనార్థక ।
ఛాత్రాద్యంతే చ నిందార్థ
పాశ పక్ష్యాదిబంధనే॥(6)

స ర పు ఇది రోగమునకును ఈవికిని తాకుట
కును త్రి స్పృశించు దానికిని పేరు
విట్ పు ఇది కోమటికిని మనుష్యునకును
ప్రవేశించుటకును పేరు
పాశ పు ఇది కేశారకపదాంతమందుండెనేని
సమూహారమునకును కరారకపదాంతమందుడె
నేని యోగ్యారవమునకును ఛాత్రాదిపదాంత
మందుండెనేని నిందారకమునకును ఉచ్చు త్రాటి
కిని పేరు

నాశ పలాయనే ప్రోక్తో
నిధనాఽను పలంభయో ।
కాశస్తృణే స్యాత్ క్షవధౌ
వారణాస్యాం తుకాశ్యప॥(7)

నాశ పు ఇది పఱుగెత్తుటకును మరణము
నకును ఎఱుగకుండుటకును పేరు
కాశ పు ఇది రెల్లుగడికిని దగునకును ఈ స్త్రీ
కాశీక్షేత్రమునకును పేరు

కేశో దైత్యాంతరే వాలే	**కేశ** పు ఇది కేశుడను రక్కసునకును జుటున
హ్రీబేరే చ ప్రచేతసి।	కును కురువేరునకును వరుణనకును పేరు
కీశో దిగంతరే ప్రోక్త	**కీశ** పు ఇది దిక్కులనడిమి భాగమునకును
కీశ శ్శాఖామృగేऽ ప చ॥ (8)	కోతికిని పేరు
ఈశ ప్రభౌ శంకరేస్యా	**ఈశ** పు ఇది ప్రభువునకును శివునకును
దీశా లాంగలదండకే।	ఎడికోలకును పేరు
వేశో వేశ్యాగృహే ప్రోక్తో	**వేశ** పు ఇది వేశ్యాగృహమునకును వేషము
నేపథ్యే గృహమాత్రకే॥ (9)	నకును గృహసామాన్యమునకును పేరు
క్లేశో దుఃఖేऽ ప రాగాదౌ	**క్లేశ** పు ఇది రోగాదులవలని దుఃఖమునకును
వ్యవసాయేऽ ప చ క్వచిత్।	రాగద్వేషాదులకును ప్రయత్నమునకును పేరు
వంశో వేణౌ కులే వర్గే	**వంశ** పు ఇది వెదురునకును కులమునకును
పృష్ఠస్యావయవేऽ ప చ॥ (10)	సమూహమునకును వెన్నెముకకును పేరు
దంశస్స్యాత్ఖండనే దోషే	**దంశ** పు ఇది ఖండించుటకును దోషముకును
దంశో మర్మణి కీర్తిత।	ఆయువు పట్టునకును పాముకాటునకును
సర్పక్షతేऽ ప సన్నాహే	కవచమునకును అడవియీగకును పేరు
వనమక్షికయోరపి॥ (11)	
అంశుర్లేశే రవౌ రశ్మౌ	**అంశు** పు ఇది కొంచెమునకును సూర్యునకును కిరణమునకును పేరు
వాశు వ్రీహౌచ సత్వరే।	**ఆశు** పు ఇదిఎఱ్ఱజిలమవడ్లకును వేగమునకును పేరు
పాంశుర్ధూళిషు సస్యార్థ	**పాంశు** పు ఇది దుమ్మునకును పంటచేలో
చిర సంచిత గోమయే॥ (12)	పోయు గెత్తమునకును పేరు
దృగ్దర్శనే లోచనే దృ	**దృక్** స్త్రీ ఇది చూచుటకును నేత్రమునకును
గ్బుద్ధౌ వీక్షకేऽ న్యవత్।	బుదికిని స్త్రీ చూచువానికిని పేరు
దశావర్తా వవస్థాయాం	**దశా** స్త్రీ ఇది దీపపు వత్తికిని అవసకును
వస్త్రాంతే స్యుర్దశా అపి॥(13)	నిత్యబహువచనాంతము బటుచివరబదికిని పేరు
నిశా దారుహారిద్రాయాం	**నిశా** స్త్రీ ఇది మానిపసపునకును రాత్రికిని
స్యాత్త్రియామా హారిద్రయో	పసపునకును పేరు

ఆశా తృష్ణాదిశో ప్రోక్తా	**ఆశా** స్త్రీ ఇది తిశకును దిక్కునకును పేరు
రాశి ర్మేషాది పుంజయో ॥(14)	**రాశి** పు ఇదిమేషాది రానులకును సమూహము కును పేరు
పేశీ ఎలలఎండ్యాం చ	**పేశీ** స్త్రీ ఇది మాంసపుముదకును జటామాంసి
మాంస్యాం ఖడ్గఎ ధానకే।	కిని కత్తివరకును గ్రుడునకును బాగుగా పండిన
అండభేదే ఽఎ పేశీ స్యా	వరిపండునకును పేరు
త్సువిక్వకణికే ఽఎ చ॥(15)	
వాశోఽటరూషేఽఎ ప్రోక్తో।	**వాశ** పు ఇది అడసరపు చెటునకును ఈ స్త్రీ
వాశీతక్ష్ణాంచసాధనే	వడ్లవాని బాడితికిని పేరు
★ అథశాంత త్రివర ★	
కపిశ స్న్లిల్ల కేశ్యామే	**కపిశ** పు అందుగ బంకకును త్రి నలుపు
మాధవ్యాం కపిశీ మతా॥(16)	పసపుగూడిన వర్ణమునకును ఈ స్త్రీ బండిగురి విందలతకును పేరు
కులిశో మత్స్య భేదేస్యా	**కులిశ** పు. ఇది మత్స్య విశేషమునకును న
ద్దం భోళా కులిశం మతం।	వజ్రాయుధమునకును పేరు
వివశస్స్యాద వశ్యాత్మా	**వివశ** త్రి ఇది పరవశమైన దానికిని కీడు
రిష్టదుష్టధియోరఎ॥(17)	సంభవించుటవలన వికలమైన చిత్తముగల దానికిని పేరు
నిస్త్రింశో నిర్దయే ఖడే	**నిస్త్రింశ** త్రి దయలేనివానికిని **32** అంగుళము లకంటె పెద కత్తికిని పేరు
